సంపుటము – 7
నెం. 4

17 ఏప్రిల్, 1995.
సోమవారము,
(శక సం. 1917,
ఫ్రెత్సము – 27

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ నెం.
1.	సభా కార్యక్రమము. ..	293
	జడ్చర్ల దగ్గర మద్యం లారీ పట్టుబడిన విషయం గురించి	
2.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. ..	307
3.	స్వల్ప వ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు. ..	327
4.	ప్రకటనలు: ..	331
	1. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిని బి.ఎ.సి. కి నామినేట్ చేయుట గురించి.	
	2. ఫైనాన్షియల్ కమిటీల ఎలక్షన్ను గురించి.	
	3. శాసన సభా కార్య విధానము మరియు నియమావళిపై శాసన సభ్యులకు సెమినార్ గురించి.	
5.	సంపూర్ణ మద్య నిషేధశాఖ మంత్రి వివరణ. ..	332
	మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల వద్ద మద్యమును తీసుకొనివెళుచున్న లారీని స్వాధీనపరచుకొనుటను గూర్చి.	
6.	సభా కార్యక్రమము. ..	345
7.	అర్జీల సమర్పణ. ..	351

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1995.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి
		శ్రీ ఎం. రాజయ్య
		శ్రీమతి వై. సీతాదేవి
		శ్రీ జి. అప్పల సూర్యనారాయణ
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేషన్
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి
ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎన్. స్నేలాస్
		శ్రీ బి. సుబ్బారావు
		శ్రీ ఎస్.డి. కమలాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ ఎమ్.వెచ్. కేశవరావు
		శ్రీ కె. తుల్జానందసింగ్
		శ్రీ అహమద్ అతావుల్లా
		శ్రీమతి టి. అంజనీబాయి
		శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఎన్. సువర్ణరాజు
		శ్రీ ఖాజామెయినుద్దీన్
		శ్రీ ఇ. నరసయ్య
		శ్రీ ఆర్. భాస్కరన్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. కాశిరాజు

సోమవారము, 17 ఏప్రిల్, 1995.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, అధ్యక్షా,....

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, సింగరేణి కాలరీస్‌లో కార్మికులు సమ్మె చేస్తున్నారు. చాలా అందోళనకర పరిస్థితి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, సింగరేణి కాలరీస్‌లో సమ్మె జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, అక్కడ సమ్మె జరుగుతున్నది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- జడ్జర్ల వగ్గర మద్యం లారీ పట్టుబడింది. దీని గురించి అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు నేను ఎలవ్ చేయను. క్వశ్చన్ అవర్ అయిన తరువాత మట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- చాలా అందోళనగా వున్నది. మేము ఇచ్చిన అడ్జర్నమెంట్ మోషన్‌ను రిజక్ట్ చేశారా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మద్యం రావాణాలో * * * సంబంధం వున్నది. ఈ విషయం నేను ముఖ్యమంత్రిగారికి మొన్ననే తెలియజేశాను. ఇది సీరియస్ ఇష్యూ ప్రతిపాదన ఎక్కడ వున్నది?

---

*An asterisk before the name indicates confirmation by the Member.

---

* * * Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పేది వినండి·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి (అత్మకూరు): దేశం ఎం·ఎల్·ఎ·లకు సంబంధం వున్నది· మద్యపాన నిషేధం అంటూ వారే మద్యం రవాణా చేస్తున్నారు·

శ్రీ ఎన్·టి· రామారావు:– అధ్యక్షా, మేము రు· 12 వందల కోట్ల ఆదాయాన్ని వదలుకుని ఈ రోజున మద్యపాన నిషేధాన్ని ప్రవేశ పెట్టాము· కాబట్టి····

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:– అవును· మద్యపాన నిషేధం ప్రవేశపెట్టారు కానీ ఈ రవాణాలో దేశం ఎం·ఎల్·ఎ· వున్నారు·

శ్రీ డి· నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– దేశం ఎం·ఎల్·ఎ· కాబట్టి రక్షిస్తున్నారు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– స్మగ్లింగ్ చేస్తున్నారు·

(కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు గౌరవ సభ్యులు లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ ఎన్· టి· రామారావు:– అధ్యక్షా, ఏ విషయంలో కూడా విస్మరించడం జరగదు· పూర్తిగా దీని విషయంలో చర్య తీసుకోవడం జరుగుతుంది· ఇంకా ఏమయినా వుంటే వివరాలు ఇవ్వండి·, అది కూడా విచారణ చేయించుదాము· ఇందులో ఎలాంటి సందేహం వుండవలసిన పని లేదు· మా వాళ్లను ఎవ్వరిని కాపాడుకోవడం లేదు· మా వాళ్లను రక్షించడం కూడా లేదు·

Sir, through you, I am making it very clear to the Hon'ble Members. The Government is acting very openly. If they got any additional information with them, let them make it available to the Government. Definitely I will get it inquired.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– * * *

Mr. Speaker:- Nothing will go on record. I am not allowing anything. Janardhan Reddy Garu, you please here me first. I have received two Adjournment Motions. One was with

---

* * * Expunged as ordered by the Chiar.

regard to the seizure of a lorry transporting liquor to Kurnool, given by Sri P. Janardhan Reddy and others. The other was given by Sri B. Venkateswara Rao, Sri P. Nageswara Rao and others regarding indefinite strike by workers of Singareni Colleries. Both the Adjournment Motions were rejected.

(Repeated Interruptions from the Congress benches)

Mr. Speaker:- I am not allowing anything. Please take your seats. If you want to say anything, you please raise it after Question Hour.

శ్రీ పి. నాగేశ్వరరావు: మేము 304 క్రింద ఇచ్చాము.

Mr. Speaker:- I have received that. I will admit it and post it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- * * *

Mr. Speaker:- If you want to raise the issue, you can do the same by giving a separate notice. You can come in another form. Since, I have already rejected your Adjournment Motion, no discussion regarding this issue will be allowed on the floor of the House. You please come in another form. Definitely, I will consider that.

శ్రీ డి. నాగేందర్:- డిస్‌ఎలవ్ చేయడానికి రీజన్స్ చెప్పండి.

Mr. Speaker:- I need not give you any reasons.

(Repeated interruptions from Congress benches)

Mr. Speaker:- Please here me first. I am not allowing anything. Do not interrupt the proceedings. Please resume your seats.

---

* * * Expunged as ordered by the Chair.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- * * *·

శ్రీ ఎన్·టి· రామారావు:- అధ్యక్షా, స్పీక్స్ అన్నీ సీజ్ చేయడం జరిగింది· విచారణ చేయిస్తాము· ఎప్పటికప్పుడు ఏ విధంగా జరుగుతుందనేది కూడా కావాలంటే తమరి ద్వారా తెలియపరుస్తాము· ఎవ్వరిని కూడా రిక్వించడం జరగదని చెబుతున్నాను·

శ్రీ ఇ· పట్టాభిరెడ్డి:- * * *·

Mr. Speaker:- I am not allowing anything. Please do not stall the proceedings. At this juncture, I wont allow anything.

శ్రీ పి· జనార్ధనరెడ్డి:- * * *·

Mr. Speaker:- Hear me first. You please resume your seat.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- * * *·

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారు కూర్చోండి·

If you do not listen to me, I have left with no option, but to proceed with Question Hour. I am repeatedly telling you that your Adjournment Motion regarding the seizure of a lorry transporting liquor, has been disallowed. So, you have not left with any option to raise the same issue, at this juncture.

Sri Gade Venkata Reddy:- Sir, we have taken permission to raise the name of Sri Bhooma Nagi Reddy.

Mr. Speaker:- You have given notice under 304. This is with regard to Adjournment Motion. I have disallowed the Adjournment Motion. So, you please come in another form. I will look into the matter.

---

* * * Expunged as ordered by the Chair.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఇది అత్యవసరమైన విషయం· మాకుమైకు ఇవ్వండి·

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు వారివారి స్థానాలలో లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగాడు)·

Mr. Speaker:- I am once again appealing to you to resume your seats. I already told you to raise the same thing in a different form.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- * * *

Mr. Speaker:- I am not allowing anything. Once the Adjournment Motion was disallowed, there is no question of raising it again.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, Members of the Opposition have given a notice under Adjournment Motion. You were kind enough to read it in the House and disallowed it. If they are so interested in raising it again, they can give appropriate notice under different rules. The Government's stand is very clear. It has clearly stated that any person who was found guilty, however, high he may be or to whichever political party he may belong to, may not be protected. So, I request them not to waste the time of the House and co-operate with us in running the House.

శ్రీ పి· జనార్ధనరెడ్డి:- * * *·

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారు మీరు అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు· అది డిస్‌ఎలవ్ అయింది· మీరు ఆ సబ్జక్ట్‌ను హౌస్‌లో డిస్కస్ చేయాలనుకుంటే వేరే ఫార్మలో రావచ్చు· అప్పుడు తప్పకుండా పర్మిషన్ ఇస్తాను· You, please come in a different form to raise the same on the floor of the House. I will definitely permit it.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- * * *

---

* * * Expunged as ordered by the Chair.

Mr. Speaker:- I am not allowing anything. You please resume your seat.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత కనీసం మాకు చెప్పడానికి అయినా అవకాశం ఇవ్వండి·

Mr. Speaker:- He has not given any statement.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మా బాధ వినండి·

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తరువాత చెప్పండి·

8·40 (ఇంటరప్షన్స్)
ఉ·

(గౌరవ కాంగ్రెసు శాసనసభ్యులు లేచి మాట్లాడడానికి ప్రయత్నం చేసారు·)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం· 450·

శ్రీమతి కె· ప్రతిభా భారతి:- అధ్యక్షా····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- యు కెన్ టెల్ ఆఫ్టర్ క్వశ్చన్ అవర్··· ప్లీడ్ బేక్ యువర్ సీట్···

శ్రీ ఎన్·టి· రామారావు:- అధ్యక్షా, నేను చర్య తీసుకున్నానని చెప్పాను· ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేస్తామని చెప్పాను· మా మాట మీద విశ్వాసము, ప్రభుత్వం మీద నమ్మకము ఈ మాత్రము లేదా అని నేను వారిని అడుగుతున్నాను· They have to believe the Government. The People of the State have believed it.

(కాంగ్రెసు సభ్యుల నుంచి అంతరాయం)

Mr. Speaker:- If you want to say anything on this issue, at this juncture, I am not going to allow it. Please co-operate with the Chair. You can raise the samething after Question Hour, but not now.

శ్రీ డి· నాగేందర్:- * * *·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా···

Mr. Speaker:- Once again I am appealing to you all to resume your seats. I am not going to allow you to raise this issue at this juncture. I am not allowing anybody. If you want to raise anything, you can do the same after Question Hour.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఇది మొదట తీసుకోండి సార్ అడ్జర్న్‌మెంటు మోషన్···

Mr. Speaker:- Your Adjournment Motion has been disallowed. I already told that you can raise it in a different form. please resume your seat.

శ్రీ ఎన్· నరసింహారెడ్డి:- అధ్యక్షా···

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- సార్, సార్···

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్···

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేము చెప్పింది రికార్డులోకి పోదాండీ?

Mr. Speaker:- Alongwith you another Adjournment Motion was given by some other Members, which has also been disallowed. So, I request you to take your seats. If you want to raise, you can raise the same after Question Hour.

Sri P. Janardhan Reddy:- Sir, that issue is different.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- రెండవ పక్షం వారు వున్నారనే అర్థం వచ్చింది· జీరో అవర్ వస్తుంది - అప్పుడు రేయిజ్‌చేయండి?····

---

* * * Expunged as ordered by the Chair.

Mr. Speaker:- You can give a notice. I will allow it and post it.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి: * * *·

శ్రీ డి· నాగేందర్:- * * *·

Mr. Speaker:- I am not allowing anything. There are other forms through which you can raise samething. Please do not stall the proceedings of the House. Take your seats.

(ఇంటరప్షన్స్)

కీరో అవర్ వస్తుంది – అప్పుడు రేయిజ్‌చేయండి?····

(ఇంటరప్షన్)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఇదేనా పద్ధతి? సమస్యను అర్థం చేసుకోండి?

Mr. Speaker:- Please do not interrupt the House. How long are you going to stall the proceedings? You come in a differnt form. I will definitely allow it. Your Adjournment Motion has been disallowed. If you want to raise, you can raise after question Hour.

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మా మాట వినండి?···

Mr. Speaker:- Except the suggestion, nothing will go on record You please keep that point in mind. I am appealing to you. If you want to make any suggestion, you can do that. Except the suggestions, nothing will go on record.

---

* * * Expunged as ordered by the Chair.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఒక్క నిముషం వినండి?····

Mr. Speaker:- Tell me, what is your suggestion?

(Interruptions)

శ్రీ డి· నాగేందర్:– అధ్యక్షా·····

Mr. Speaker:- Do not interrupt the business. I am not allowing anything. Please resume your seats.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:–* * *?

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పేది వినండి?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– * * *·

Sri K. Vidyadhara Rao:- What have you done during the last 5 years? అయిదు సంవత్సరాల నుంచి ఏమి చేశారు?

శ్రీ డి· నాగేందర్:– మీరు ఇక్కడ ఏమి చేశారు?···

శ్రీ కె· విద్యాధరరావు:– అదేనా సంస్కారము?····

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పేది వినండి? ఎడ్జరన్‌మెంటు మోషన్ డిస్‌ఎలో చేశాను· మీది కాకుండా రెండవది కూడా డిస్‌ఎలో చేశాను· దాని గురించి రెయిష్ చేయడానికి అవకశాం లేదు· ఏ విధమ్మైన ప్రిసిడెంట్సుగాని, రూల్సు గాని లేవు· అయినప్పటికీ ఏదైనా హౌసు రన్‌క్తావడానికి సజెసు్ఞ చేయండి? Only suggestions allowed. Except that nothing will go on record. I am alarming you on that.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు యిచ్చారు దీనిమీద·

Mr. Speaker:- He has not given any statement.

శ్రీ గాదె· వెంకటరెడ్డి:– న్యాయం అయితే వుంచండి? లేకుంటే తీసివేయండి? కాదు అనడం లేదు· దాని మీద ముఖ్యమంత్రిగారు స్పందించి స్టేట్‌మెంటు యిచ్చారు· మీ

* * * Expunged as ordered by the Chair.

లేడరును ఒక మాట చెప్పనీయండి? మేము హౌసును స్మూత్ చేయాలనిగాని, కార్యక్రమాన్ని జరగనీయకూడదనిగాని, స్పీకర్‌గారిని ధిక్కరించాలని గాని లేదు. మేము చెప్పడానికి మాకు సమయం యివ్వండి? మాకు యివ్వకముందే, మాట్లాడడానికి ముందే రికార్డులోకివోదు అనే ఆలోచనా విధానాన్ని కొంచెం తమరు సరిదిద్దుకోవాల్సిన అవసరంవున్నదనీ రెక్వెస్టు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- షీరు చాలా సంవత్సరాలు పానెల్ ఛెర్మన్‌గా వున్నారు. రూల్సు, ప్రిసిడెంట్స్, పోస్టీజరు చాలా వుంది మీకు తెలుసు. ఎడ్జర్నమెంటు మోషను డిస్‌ఎల్లో చేసిన తరువాత ఎట్లా పర్మిషన్ ఇస్తారు?

8-50 శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- * * *
ఉ.

Mr. Speaker:- When once the Adjournment Motion has been disallowed, will any Member get the opportunity to raise the same issue on the Floor of the House? You quote me any Rule or precedent. If you want to suggest how to run the House, your suggest. Except that I am not allowing anything.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ ఇష్యూ మీద మాట్లాడడానికి ఎలవ్ చెయ్యండి.

Mr. Speaker:- You come in another form, I will allow you.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అడ్జర్న్‌మెంట్ మోషన్ రిజెక్ట్ చేశారు అన్న దానిపై వివరించడానికి మాకు అవకాశం ఇవ్వండి. ఇది చాలా ప్రాముఖ్యత గల అంశం.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు కాదు. క్వశ్చన్ అవర్ అయిన తరువాత రెయిజ్ చేయండి.

(ఇంటరప్షన్స్)

You raise the issue after Question Hour. I don't allow any one to speak on the subject. Already we have wasted 20 minutes. I cannot permit you to speak on the subject.

---

* * * Expunged as ordered by the Chair.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను చెప్పేది వినండి· ఏం సబ్జెక్టో మీరు వినాలి కదా?

Mr. Speaker:- I will permit you to raise the issue after the completion of the Question Hour but not now. Please resume the seat.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఇట్లా నడిపిస్తే ఎట్లాగండీ?

Mr. Speaker:-(Addressing Hon'ble members belonging to Congres Party) Once again, I am appealing to you to take your seats. Don't stall the House. Already you have taken 20 minutes time. I cannot allow you to discuss on the same issue because your Adjournment Motion has been disallowed. Now, I am going to take up Question Hour.

(Interruptions)

I am not allowing any one to speak. Please take your seats.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– * * *·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– * * *·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· సుబ్బరాజు:– క్వశ్చన్ అవర్ కానివ్వండి·

శ్రీ ఎన్·టి· రామారావు:– అధ్యక్షా, ఇప్పటికే 27 నిమిషాలయింది· దీని బాధ్యత నేను తీసుకుంటాను అన్నాను· వివరాలు తెప్పిస్తాను అన్నాను· ఏమయినా ఉంటే ఇవ్వండి అన్నాను· ఇంకా ఈ విధంగా వారు సభను స్తాల్ చెయ్యడం కరెక్ట్ కాదు· సభ నిర్వహించబడాలి· ఇంకా ముఖ్యమైన విషయాలున్నాయి· ఇంకేం చెప్పాలి ప్రభుత్వం? I request all of you to see that the proceedings of the House go on.

---

* * * Expunged as ordered by the Chair.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా···

(అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- I am not allowing any one to speak. Please take your seats.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సభ్యులు అభ్యంతరం తెలుపసాగారు)

Mr. Speaker:- You see, because of you already 25 minutes we have wasted. I once again request all the Members to take their seats.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– సభా నాయకులు డిక్టేట్ చేస్తే నడిచేది కాదు· మాకు కూడా అవకాశం ఇవ్వాలి· ఇది పద్ధతి కాదు·

(ఇంటరప్షన్స్)

(అధికార పక్షానికి చెందిన సభ్యులు అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ నిహాష్· వితష్‌రెడ్డి:– దయచేసి వినండి·

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Now, I am going to take up Question Hour.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– క్వశ్చన్ అవర్ తరువాత అవకాశం ఇస్తారా అధ్యక్షా?

Mr. Speaker:- I once again appeal to the Members to take their seats. Please don't interrupt the House.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– నాకు మైకు ఇవ్వండి· మంచిగా అనిపిస్తే ఎలవ్ చేయ్యండి లేకపోతే లేదు అని చెప్పాను·

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం· 450·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఎస్యూరెన్స్ ఇవ్వండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– నాకు మైక్ ఇవ్వండి అధ్యక్షా·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– నేను చెప్పేది పిని ఇష్టం లేకపోతే తొలగించండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా···

శ్రీ డి· నాగేందర్:– ఇతర పార్టీల వారు అడిగితే మైక్ ఇస్తారు· మాకు ఇవ్వరు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఈ సభను నడుపుకోవాలి· ఎంత ప్రాధాన్యత గల అంశమయినా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి· మేమూ, వారూ కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము· మీరు డిస్‌ఎలౌ చేశారు· క్వశ్చన్ అవర్ తరువాత చెప్పమన్నారు· అంతటితో ఆగాలి వాళ్ళు· ఆగమని కోరుతున్నాను· We are also equally competent to stall the House. But we do not want to do it simply because we want to honour the Chair. There is some procedure to be adopted. The Government is keeping quiet when they (addressing Congress Party Members) are stalling the proceedings of the House. You have to protect our rights to raise our questions.

Sri P. Ashok Gajapathi Raju:- We are with you. We fully support the view that the proceedings of the House should be allowed to run smoothly and according to the Parliamentary procedures.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నాగేశ్వరరావుగారికి ఇచ్చారు· మాకూ ఇవ్వండి· హౌస్ ఆపాలనేది మా ఉద్దేశం కాదు· రెండు రోజుల క్రితం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము·

మిస్టర్ స్పీకర్:– అది డిస్‌ఎలౌ చేశాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అది అత్యవసరమైనది * * *·

---

* * * Expunged as ordered by the Chair.

Mr. Speaker:- That has been disallowed. There is no question of going back to that point. I am not allowing you so speak on that subject. That will not go on record.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము సి.ఎం.గారికి ఇన్‌ఫర్మేషన్ ఇచ్చాము.

Mr. Speaker:- Don't mis-use the mike. I have given you permission to suggest on how to run the House. You confine to that subject. Beyond that you are not permitted to speak.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఏం మిస్‌యూజ్ చేస్తున్నాను?

Mr. Speaker:- You are going back to the subject. That is a proof of misusing the mike.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది అత్యవరం. డిస్కస్ చేయ్యాలని అడుగుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, పద్ధతులు అంటే నేరు ఇచ్చి నోటీసు ఇవ్వాలి. ప్రభుత్వం నుంచి సమాచారం రాబట్టడానికి ఒక పరిమితి ఉంటుంది. అది దాటి ఈ రకంగా చెయ్యడం సరికాదు. ప్రధాన ప్రతిపక్షం వారు దయచేసి నిశబ్దంగా ఉండడం మంచిది. టైం ఇస్తామని అన్నా వినకపోతే ఎట్లా? ఇది మంచిది కాదు.

శ్రీ సివాజీ. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- ఈ విషయం మీద జనార్ధనరెడ్డిగారు సభ దృష్టికి తెచ్చారు. ముఖ్యమంత్రిగారు రెండు సార్లు జవాబు ఇచ్చారు. మద్యపాన నిషేధానికి సంబంధించిన సమస్య. మొత్తం అన్ని పార్టీల వారు ప్రభుత్వానికి చెప్పి, దీనిని సమర్ధవంతంగా అమలు చేసే ప్రయత్నం చెయ్యాలి. రాష్ట్రవ్యాప్తంగా సంతోషంగా ఉన్నారు. స్మగ్లర్స్ కూడా దొంగరావాణాకు సిద్ధంగా లేరు. రాజకీయ పార్టీలే కొన్ని ఉన్నట్లు స్పష్టం అవుతోంది. సభ దృష్టికి తెచ్చారు. అంతటితో సరిపోతుంది. మనందరం వర్షించవచ్చు. పదేపదే అడిగితే వారికికూడా నష్టమే. వారి పార్టీ విషయం కూడా వచ్చింది.

శ్రీ డి. నాగేందర్:- ఎవరైనా సరే చర్య తీసుకోవాలి.

శ్రీ సివాజీ. విద్యాసాగరరావు:- జనార్ధనరెడ్డిగారు సమర్ధవంతంగా సభ దృష్టికి తెచ్చారు. ఇంతటితో ఊరుకుని, ప్రభుత్వం ప్రకటన ఇస్తే సరిపోతుంది. ఈ సమస్యను ముగించి, క్వశ్చన్ అవర్ డిస్టర్బ్ చెయ్యకుండా ఉంటే హుందాతనంగా ఉంటుంది.

Mr. Speaker:- I am also along with the Floor Leaders of the House. I once again request you to take your seats. If you want to raise the issue, there are other methods. I will definitely permit you to raise the issue and you discuss the issue on the Floor of the House. 9.00 ఉ.

(At this juncture Hon'ble Speaker repeatedly requested the Hon'ble Members to resume their seats)

Please don't interrupt the House further. Now, I am going to take up Question Hour.

ప్రశ్నలు – వాగ్మూల సమాధానములు

నల్గొండ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో నిధుల విషయంలో జరిగిన మోసాన్ని కనిపెట్టినందుకు బహుమతి

123-

*458- సర్వశ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ), ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్), జె. రంగారెడ్డి (మీర్యాలగూడ), బి. వెంకటేశ్వరరావు (మధిర), ఎన్. వెంకట వీరయ్య (పాలేరు), ఎన్. రామమోహనరావు (మంగళగిరి):- సాంఘిక సంక్షేమం, మహిళా సంక్షేమం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ జిల్లాలో 70 లక్షల మెట్రిక్ అనంతర విద్యార్థి వేతనాల విషయంలో జరిగిన మోసాన్ని కనుగొన్న నల్గొండ సాంఘిక సంక్షేమశాఖ అధికారికి ప్రభుత్వం ఏదైనా బహుమతిని ఇచ్చినదా,

(ఆ) పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమి?

సాంఘీక సంక్షేమం, మహిళ సంక్షేమం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి):- (అ) ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

(ఆ) 3-4-1995 తేదీన సి.బి.సి.ఐ.డి., నుండి అందిన నివేదిక పరిశీలనలో ఉంది. నల్గొండ జాయింటు కలెక్టరు నుండి నివేదిక అందవలసివుంది.

శ్రీ ఎన్· నర్సింహారెడ్డి:– నల్లగొండ జిల్లాలో స్కాలర్‌షిప్పులకు సంబంధించి సి·బి·డి·ఐ·డి·, ఎంక్వయిరీ రెండు సంవత్సరాల క్రితం చేయడం జరిగింది· రెండు సంవత్సరాలు అలశ్యం అయింది· రిపోర్టు యివ్వడానికి రెండు సంవత్సరాలు పట్టింది· దానికి కారణం ఎమిటి? రెండవది యీ కుంభకోణం ఏవిధంగా జరిగింది? నిర్దిష్టమైన చర్య ఏమైనా తీసుకుంటారా? రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రభుత్వ దృష్టికి వచ్చిన కుంభకోణాల వివరాలు ఏమిటి? ఈ కుంభకోణానికి సంబంధించి ఎన్ని లక్షల రూపాయలు ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి?

శ్రీమతి కె ప్రతిభా భారతి:– 5–6–1993 తారీఖున సి·బి·సి·ఐ·డి· ఎంక్వయిరీని చేయడం జరిగింది 3–4–1995న సి·బి·సి·ఐ·డి· వారు రిపోర్టు యివ్వడం జరిగింది· జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎంక్వయిరీ చేసి పోలీసు స్టేషనులో కంప్లయింటు యివ్వడం జరిగింది· యీ సందర్భంగా 55·55 లక్షల రూపాయలు చెల్లించాల్సి వుండేది· కాని అది జరగలేదు· ముందుగా కనుకున్న కారణం చేత దుర్వినియోగం జరగకుండా అపడం జరిగిందని యీ సందర్భముగా తెలియచేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ కుంభకోణానికి సంబంధించి సి·బి·సి·ఐ·డి· వారు రెండు సంవత్సరాల నుంచి పరిశీలన చేస్తున్నారా? మేము ప్రశ్న వేసిన తరువాత ఈ నెల మూడవ తారీఖున సి·బి·సి·ఐ·డి· వారు రిపోర్ట్ పంపారనీ, పరిశీలిస్తున్నామని మీరు చెపుతున్నారు· జాయింట్ కలెక్టర్‌గార్ని ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేశారు· ఇప్పటివరకు రిపోర్ట్ రాలేదు· గత ప్రభుత్వం ఈ 70 లక్షల కుంభకోణాన్ని కనుక్కొన్నటువంటి అధికారికి పురస్కారం ఇవ్వడానికి బదులు ట్రాన్స్‌ఫర్ చేసింది· అయనే హాస్టల్స్‌లో ఉన్నటువంటి బోగస్ స్ట్రెంగ్త్‌ని పట్టుకోవడం వల్ల దాదాపు పది లక్షల రూపాయల ప్రజాధనాన్ని కాపాడారు· ఇదేమాదిరిగా ఇతర జిల్లాల్లో ఇటువంటి కుంభకోణాలు జరుగుతున్నాయని గత ప్రభుత్వం దృష్టికి మేము తీసుకువచ్చినప్పుడు అప్పటి మంత్రిగారు అన్ని జిల్లాలను పరిశీలిస్తామని అన్నారు· ఇప్పటివరకు ఎన్ని జిల్లాలను పరిశీలించారు? ఎన్నెన్ని కుంభకోణాలు జరిగాయి? ఈ విధంగా కోట్లాది రూపాయల ప్రజాధనము పోతోంది· చెందవలసిన వారికి చెందడం లేదు· మధ్యవర్తులు కాజేస్తున్నారు· అదే విధంగా ఆ అధికారికి ఎన్ని రోజులలో పురస్కారం ఇస్తారు? దోషులైన వారిపైన చర్య తీసుకొంటారా? దయచేసి చెప్పండి·

శ్రీ ఎన్·టి· రామారావు:– వారు అవకతవకలు ఉన్నాయని చెపుతున్నారు· ప్రజాధనం ఈ విధంగా దుర్వినియోగం కావడం ప్రభుత్వం సహించదు· వెంటనే మొత్తం రాష్ట్రంలో ఏ విధంగా అవకతవకలు జరుగుతున్నాయో అవన్నీ వివరాలు అందించడానికి, ఎవరైనాసరే దుర్వినియోగానికి పాల్పడుతున్నారో వారందరిని శిక్షించడానికి, ఒక హౌస్ కమిటీని వేయాలని మనవి చేస్తున్నాను·

Mr. Speaker:– I will constitute a House Committee on this subject.

శ్రీ సివెన్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటీ వేశారు చాలా సంతోషం. మంత్రి శ్రీమతి ప్రతిభా భారతిగారు సి.బి.సి.ఐ.డి. రిపోర్ట్ పరిశీలనలో ఉందని జవాబులో చెప్పారు. దాని ఆధారంగా ఎవరినన్నా సస్పెండ్ చేస్తున్నారా? యాక్షన్ తీసుకొంటున్నారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే రాఘవరెడ్డిగారు ఏడ్నెతే ప్రశ్న వేశారో ఒక్క నల్గొండ జిల్లానే కాకుండా మిగిలిన జిల్లాలలో ఎక్కడ్నైనా అవకతవకలు జరిగినాయా? జరిగితే ఎన్ని షీ దృష్టికి వచ్చాయన్న దానిపైన గౌరవనీయ ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటీ వేయడం జరిగిందని చెప్పడం జరిగింది. నల్గొండ జిల్లాకి సంబంధించి జాయింట్ కలెక్టరేని యింక్వయిరీ అధికారిగా నిమయించడం జరిగింది. సి.బి.సి.ఐ.డి. రిపోర్ట్ పరిశీలిస్తాము. 15 రోజులలో నివేదిక అందజేయాలని 7.4.1995న జాయింట్ కలెక్టర్ వారికి రిమ్మెండ్ చేయడం జరిగింది. రిపోర్ట్ వచ్చిన తరువాత ఆ జిల్లాకి సంబంధించిన అధికారులను కానీయండి, లేకపోతే ప్రయివేటు స్కూల్స్, గవర్నమెంటు స్కూల్స్ ఎక్కడ్నైతే ఫ్రాడ్ జరిగిందో అక్కడ వారిపైన చట్టపరంగా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వం కాకుండా అక్కడ ఉన్న డి.డి. ఎవర్నైతే ఈ ఫ్రాడ్ జరుగకుండా పట్టుకొన్నారో ఆయన విషయంలో కూడా జాయింట్ కలెక్టర్ గారి నేత రిపోర్ట్ తెప్పించుకొని తగిన న్యాయం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– జాయింట్ కలెక్టర్ రిపోర్ట్ 15 రోజులలో తెప్పించుకొని యాక్షన్ తీసుకొంటామ అంటున్నారు. ఇప్పటికి రెండు సంవత్సరాల్నెనప్పటికి ఇంకా విచారణలోనే ఉంటే ఈలాంటి కుంభకోణాలను ప్రభుత్వం ఏ రకంగా అరికడుతుంది. ఇంతకు ముందు ఒక కేసులో కోటి ఎనభై అయిదు లక్షల రూపాయలు ఫ్రాడ్ జరిగిందని ఈ సభ దృష్టికి తెస్తే ఎ.సి.బి. కి ఇచ్చామన్నారు. ఆ రిపోర్టు ఈ సభకి తెలియజేయలేదు. జిల్లాకి, తెలయలేదు. ఫ్రాడ్ చేసిన వారు మహారాజుల్లా తిరుగుతున్నారు. అలా అయితే ఈ చర్యలు అవి ఎందుకు.

శ్రీమతి. కె. ప్రతిభా భారతి:– గౌరవ సభ్యులు ఎడ్నెతే కుంభకోణం అంటున్నారో దానిపైన గౌరవ ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటీ వేయమని చెప్పడం జరిగింది. అంతే కాకుండా ఈ జిల్లాకి సంబంధించి జాయింట్ కలెక్టర్ దగ్గర నుంచి రిపోర్ట్ రాలేదు. మా దృష్టికి వచ్చిన వెంటన 15 రోజులలో రిపోర్టు పంపించమని ఆదేశించాము. ఆ రిపోర్టు వచ్చిన వెంటనే చర్యలు తీసుకొంటాము.

Sri Gade Venkata Reddy:- This is a question relating to detection of swindling of an amount of Rs. 70.00 Lakhs pertaining to Post Matric SCholarships in Nalgonda District.

గౌరవ ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటీ వేయమని అన్నారు· రాష్ట్రం మొత్తములో ఈ స్కాలర్‌షిప్‌ల మిస్ యూజ్ పైన కమిటీనా? లేక····

(అంతరాయం)

ఇతర జిల్లాలో ఈ విధంగా కుంభకోణం అనండి లేక డిటెక్షన్ అనండి ఏ పైనా కానీయండి ఇన్‌ఫర్‌మేషన్ ఉండాలనా?

శ్రీ ఎస్·బి· రామారావు:– అధ్యక్షా, ఇది ఒక్కో జిల్లాకే కాదు· ఏ జిల్లాలో అయినా ఇలాంటి దురాగతాలు జరగడం అన్నది ప్రభుత్వం సమర్థించదు· హౌస్ కమిటి అంటే అన్ని పార్టీల వారు ఉంటారు· కూలంకషంగా విచారించండి· అన్ని జిల్లాలు కూడా విచారించమని చెప్పాను· పేద ప్రజలకు అదించిన సహాయాన్ని మింగడం రాక్షసత్వం కాబట్టి మీరే ఆలోచించండి· మీరు నిర్ణయించండి· ఎవర్నైతే తప్పు చేసి ఉంటారో వారికి శిక్ష విధించాలి· తగిన శిక్ష విధించుదామని మీకు సవినయంగా మనవి చేస్తున్నాను·

Sri Gade Venkata Reddy:- Sir, there are several complaints received from other Districts also. I want a clarification whether this House Committee will probe into other cases also or will it confine to Nalgonda District?

(Interruptions)

మిస్టర్ స్పీకర్:– వెంకటరెడ్డిగారు, మొత్తం రాష్ట్రానికి సంబంధించిన హౌస్ కమిటీ ఇది·

శ్రీ గాదె· వెంకటరెడ్డి:– ఈ విధంగా మట్లాడడానికి అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? మాకు అవకాశం ఇవ్వండి· మేము మా అభిప్రాయం చెపుతాము· నేను అడిగేది ఒక్కటే· ఢీంట్లో కంప్లయింట్స్ వచ్చాయి· హౌస్ కమిటీ వేశామని అన్నారు· జరిగిన అవకతవకలపై అన్ని జిల్లాల నుంచి కంప్లయింట్స్ ఉన్నాయా? రిపోర్ట్స్ ఉన్నాయా? దేనిని బేసుకొని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు·

(అంతరాయం)

శ్రీ ఎస్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వాస్తవాలు ఒప్పుకొని కొన్ని అవకతవకలు జరిగినట్లు సమాచారం వచ్చిందని వాటన్నిటిపైన వాస్తవ పరిస్థితి రావాలంటే, క్లియర్‌గా ట్రాన్స్‌పరెన్సీ కోసం హౌస్ కమిటీ వేయండని, మీరే నిర్ణయించండి అని చెప్పిన తరువాత, మీరు లేచి దీనిపైన హౌస్ కమిటీ వేస్తున్నారు?

ఎందుకు వేస్తున్నారంటే అర్థం ఏమిటి? దీనంతటిని బట్టి చూస్తే ఏదో భయపడుతున్నట్లు ఉంది.

(అంతరాయం)

దయచేసి కూర్చోండి. ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత మీరు మాట్లాడడం భావ్యం కాదు. అది కరెక్ట్ కాదు. అన్ని జిల్లాల నుంచి కంప్లయింట్స్ వచ్చాయా అంటున్నారు. మీరు అపోజిషన్‌లో ఉన్నారు మీ దగ్గర వాచ్చాయా అంటున్నారు. మీరు అపోజిషన్‌లో ఉన్నారా మీ దగ్గర కంప్లయింట్స్ ఉంటే తెచ్చి యివ్వండి. అంతే కానీ ఎందుకు వేస్తారు? ఎవరి గురించి వేస్తారని అడగడం మంచిది కాదు. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, పేదవాడి ఎంగిలి కూడు తిని బ్రతుకుతున్నారు. ఎవర్నైతే ఏమి? ఎక్కడ్నైతే ఏమి? ఈ రాష్ట్రం మొత్తం విచారిద్దాం. ఎవరి తప్పు వున్నే వారిని పూర్తిగా బయటకు తీసుకొని వద్దాం అని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- హౌస్ కమిటీ వేశాక సప్లిమెంటరీ ఏమిటండీ? ప్లీజ్ టేక్ యువర్ సీట్. కూర్చోండి. 9.10 ఉ.

Sri Gade Venkata Reddy:- We are not against constitution of the House Committee. In fact, we are also appreciating, but we want clarifications.

Mr. Speaker:- Already, the Government has agreed to cosntitute a House Committee. What more you want?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేమేదో హౌస్ కమిటీ వద్దంటున్నట్లు, వాళ్లే కావాలంటునట్లు చెబుతున్నారు. కంప్లెంట్స్ వున్నాయనీ చెప్పడం తప్పా?

Mr. Speaker:- I also want it. There is nothing wrong in it. Let us not waste our time. The remaining questions have to be taken up.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- మీరెప్పుడైనా హౌస్ కమిటీ వేశారా?

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- నల్గొండ జిల్లాలో స్కాలర్‌షిప్పుల మీద, అవకతవకల మీద మొత్తం కిమటీని వేస్తామన్నారు. సంతోషం. మీ ద్వారా మనవి చేసేదేమంటే, ముఖ్యమంత్రిగారు చెప్పేక మళ్లీ చంద్రబాబునాయుడుగారు లేచి మాకర్థం కాలేదనుకుని వివరిస్తున్నారు.

Mr. Speaker:- I request all the Members to co-operate with the Chair.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఇది నల్గొండలో జరిగింది· కాంగ్రెసు హయాములో జరిగిందన్నారు· మేము అధికారంలో వున్నప్పుడు వరంగల్లులో కోట్లాది రూపాయలు హాస్పల్సులో దుర్వినియోగం జరిగేయని సస్పెండు చేయడం జరిగింది· వదలలేదు· మేము అధికారంలో వున్నప్పుడు తప్పు చేసిన అధికారుల మీద చర్యలు తీసుకోవడం జరిగింది· హౌస్ కమిటీ వేస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పేక కూడా చంద్రబాబునాయుడుగారు మళ్ళీ చెబుతున్నారు· అయనేమన్నా డెప్యూటీ సి·ఎం· నా?

Mr. Speaker:- It has been agreed to constitute House Committee to go into the allegations.

శ్రీమతి కె· ప్రతిభా భారతి:– అధ్యక్షా, 5 సంతవ్సరాలలో ఎన్నో సార్లు మిస్ ఎ ప్రాప్రియేషన్‌ను గురించి హౌసులో రెయిజ్ చేశాం· ఒక్క హౌస్ కమిటీ కూడా వేయలేదు· వేసే సాహసం లేకపోయింది· మిస్ ఎప్రాప్రియేషన్ జరిగిందని రాఘవరెడ్డిగారు చెప్పగానే వెంటనే ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటీ వేస్తున్నామన్నారు· ఎక్కడెక్కడ లూప్‌హోల్సు వున్నాయో అన్నీ బయటకు వస్తాయి· అది రావడం మంచిదే·

జంఝావతి ప్రాజెక్టు

124–

*266 సర్వశ్రీ ఎస్·వి·సిహెచ్·· అప్పల నాయుడు, (బొబ్బిలి), జి·ఎస్·ఎస్· శివాజి (సోంపేట్): మధ్యతరహా, చిన్నతరహా నీటి పారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జంఝావతి ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ముఖ్యమంత్రులు 31·12·1994 తేదీన ఒక ఒప్పందమునకు వచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు ఒప్పందపు వివరములెవ్వి?

మధ్యతరహా చిన్నతరహా, నీటిపారుదల శాఖామంత్రి (డా· ఎం· పెదరత్తయ్య):– అవునండీ:

(అ) జంఝావతి ప్రాజెక్టును ఒరిస్సా ప్రభుత్వం త్వరగా ఆమోదించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు కోరారు· అంతర్‌రాష్ట్ర సరిహద్దుల

ఉమ్మడి పరిశీలనను ఖరారు చేయాల్సిన అవసరం ఉన్నదని, అందువల్ల, ఇరు రాష్ట్రాలలోనూ ముంపుకుగురయ్యే అసలైన ప్రాంతాన్ని నిర్ధారించడానికి వీలవుతుందని ఒరిస్సా ప్రభుత్వాధికారులు పేర్కొన్నారు· 1983–84లో ఉమ్మడి పరిశీలనను నిర్వహించడమయింది· అంతర్‌రాష్ట్ర సరిహద్దుల ఉమ్మడి పరిశీలనా ఫలితాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించలేదు· ఈ విషయంలో విభేదాలను, ఇతరు రాష్ట్రాలకు చెందిన అధికారులు చర్చించుకోనడంద్వారా, ఆరు నెలలలోపల త్వరగా పరిష్కరించుకోవాలని చర్చలనంతరం నిర్ణయించడమయింది·

సర్వే, సెటిల్మెంట్లు, భూమి రికార్డుల శాఖ డైరెక్టరు తదుపరి చర్య తీసుకుంటున్నారు·

శ్రీ ఎస్·వి·సిహెచ్· అప్పలనాయుడు:– అధ్యక్షా, ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం ఎప్పుడు ప్రారంభించారు? ఇంతవరకూ ఎన్ని సంవత్సరాలయ్యింది? ఇదేమీ జటిలమైన సమస్యకాదు· కేవలం వెయ్యి ఎకరాలలోపు ఉమ్మడి రాష్ట్రాల మధ్య ఉన్నది· ఎందుకు జాప్యం జరుగుతోంది? ఆరు నెలలంటే ఎప్పటి నుంచి? ఎండింగ్ తేదీ ఎప్పుడు? ఇంతవరకూ ప్రాజెక్టు మీద ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? రెగ్యులేటర్ పని, కాలువలు త్రవ్వే పని ఎంతవరకూ పూర్తి అయ్యిందో తెలియజేయాలని కోరుతున్నాను·

డా· ఎం· పెదరత్తయ్య:– ఇంతవరకూ 17·84 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది· తరువాత, ఎర్త్ డ్యాం వర్కు ఫోగ్గెస్‌లో వుంది· స్పిల్‌వే రెగ్యులేటర్ వర్కు 75 శాతం కంప్లీట్ అయ్యింది· హెడ్ రెగ్యులేటర్ పని కూడా కంప్లీట్ అయ్యింది· రిపేర్సు కొరకు హైలెవల్ కెనాల్ 6 కిలోమీటర్ల వరకూ ఇన్‌వెస్టిగేషను పూర్తయింది· టెండర్లు పిలిచి త్వరలోనే పనులు మొదలుపెడతారు· లో లెవల్ కెనాల్‌కు జీరో పాయింట్ నుంచి 10·886 కిలోమీటర్ల వరకూ వర్కు కంప్లీట్ అయింది· 10·886 నుంచి 15·45 కిలోమీటర్ల వరకూ వర్కు ఫోగ్గెస్‌లో వుంది· మిగతాది 32 కి·మీ· వరకు ఇన్‌వెస్టిగేషనులో వుంది·

శ్రీ ఎస్·వి· సిహెచ్· అప్పలనాయుడు:– 10 కి·మీ· వరకు పని పూర్తయిందన్నారు· సమస్య తెగకుండా ఆ 10 ·కి·మీ· వరకు నీరు వదలడానికి అభ్యంతరం ఏమైనా వుందా?

డా·ఎం· పెదరత్తయ్య:– కెనాల్సు వరకు సమస్య లేదు· వర్కు జరుగుతోంది· అయితే రివర్‌లో రిజర్వాయరు వర్కు అగ్రిమెంటు పూర్తి కాకుండా చెపట్టడానికి వీలు లేదని ఒరిస్సా గవర్నమెంటు అభ్యంతరం పెట్టారు· అందువల్ల అది ఆపడం జరిగింది·

శ్రీ కె· అప్పలనాయుడు (ఉత్తరాపల్లి):– అధ్యక్షా జంజావతి ప్రాజెక్టు ఒక ప్రాంతానికే సంబంధించింది కాదు· ఇది విజయనగరం జిల్లాలో అత్యధిక భాగానికి

సంబంధించిన ప్రణాళికలో కూడుకున్నది· జంజావతి, వేగావతి, చంపావతి నదులలో నీటిని సంధానం చేసి విజయనగరంలో అత్యధిక భాగం త్రాగే నీటికి, వ్యవసాయ భూములకు నీరు అందించాలని ఒకప్పుడు ఆలోచన జరిగింది· 1988–89లో గౌరవ ముఖ్యమంత్రి ఎన్·టి· రామారావుగారు దీనికి ఎస్టిమేట్ తయారు చేయమని ఒక ఆర్డరు వేయడం జరిగింది· ఈ ఆర్డరు యింతవరకు అమలు కాలేదు· నేను మనవి చేసేది, గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఇరిగేషన్ మినిస్టరుగారికి మెమోరాండం యిచ్చాము· ముఖ్యమంత్రిగారు ఒరిస్సా వెళ్ళి జంజావతి ప్రాజెక్టు గురించి చర్చలు జరిపినందుకు ధన్యవాదాలు· మూడు నదులను అనుసంధానం చేసి తాటిపూడిలో కలిపితే విజయనగరం జిల్లాకు సంతృప్తికరమైన నీటి వసతి కలుగుతుందని, కాబట్టి ఆ రకమైన ఆలోచన చేసి ప్రణాళికను అమలు చేయాలని మీ ద్వారా కోరుతూ, ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని మనవి చేస్తున్నాను·

డా· ఎం· పెదరత్తయ్య:– జంజావతి నది నుంచి సర్‌ప్లస్ వాటరును సప్లయి చేయాల్సిన అవసరం వుంది· జంజావతి యింటర్‌స్టేట్ ప్రాబ్లంతో వుంది కనుక, అది క్లియర్ కానిదే దీనిని మొదలు పెట్టడానికి అభ్యంతరాలుంటాయి· అగ్రిమెంటు కావడానికి కూడా అవకాశం తక్కువ కాబట్టి, ప్రస్తుతానికి దానిని పక్కన పెట్టడం జరిగింది·

శ్రీ ఎస్·వి·సిహెచ్· అప్పలనాయుడు:– మంత్రిగారు చెప్పిన 6 నెలలు ఎప్పటి నుంచి? 6వ నెల ఎప్పటికి పూర్తవుతుంది? డిస్‌ప్యూట్ కాకుండా, అది పరిష్కారం కాకుండా రెండు కెనాల్సు దాదాపు 10 కి·మీ· పూర్తయినాయని అన్నారు· మెర్జి కాకుండానే వాటర్ రిలీజు చేయడానికి అవకాశం వుందని నేను భావిస్తున్నాను· ఆ విధంగా నీరు రిలీజు చేయడానికి అభ్యంతరమా?

డా· ఎం· పెదరత్తయ్య:– మన ముఖ్యమంత్రిగారు ఒరిస్సా ముఖ్యమంత్రి గారితో 31–12–1994న కలిశారు· ఆ రోజు నుంచి 6 నెలలని అన్నారు· తరువాత, ఒరిస్సా నుంచి ఛీఫ్ సెక్రటరీగారు 28–2–1995న యిక్కడకు రావలసి వుంది· కాని ఆ రోజు అక్కడికి ప్రధానమంత్రిగారు ఎన్నికల కార్యక్రమం మీద వస్తున్నందున అది పోస్టుపోన్ జరిగింది· తేదీ ఫిక్సు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం· డ్యాం వర్కు పూర్తి కానిదే కెనాల్‌లోకి నీరు వదలడానికి అస్కారం లేదని అనుకున్నాం· వీలుండేమో ఆలోచిస్తాము·

మూసీనది ప్రక్కనగల భూమి దురాక్రమణ

125–

*76– సర్వశ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్), కె·ఆర్· సురేష్‌రెడ్డి (బాలకొండ), జీ· వెంకటరెడ్డి (దుగ్గిరాల), జె·సి· దివాకరరెడ్డి (తాడిపత్రి), గాదె వెంకటరెడ్డి(పర్చూరు):– పురపాలన, పట్టణాభివృద్ధి శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మూసీనదికి ఇరుప్రక్కలగల భూమి దురాక్రమణ చేయబడుతున్న విషయం, అది అవాస ప్రాంతాలుగా మారుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా;

(ఆ) పరివాహక ప్రాంతాలలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని ఫాదర్‌ఘాట్, మూసారాంబాగ్ ప్రాంతాలలో అనధికార నిర్మాణములను జరిపిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, సదరు దురాక్రమణలపైన, అనధికార నిర్మాణములపైన ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి):- (అ) మూసీనదీ పరీవాహక ప్రాంతంలో అక్రమ అక్రమణల సమస్య ప్రభుత్వానికి తెలుసు.

(ఆ) అవునండీ. పెక్కు సంవత్సరాలుగా కొన్ని మురికివాడలతోపాటు అక్రమ అక్రమణలు ఉన్నాయి.

(ఇ) ఇండ్లు కట్టడం, గడ్డిని పెంచడం, శ్మశానాలు, చాకిరేవులు, దేవాలయాలు మున్నగువాటి రూపేణ అక్రమణ అక్రమణాలు జరిగిగాయి. అంతేకాకుండా, అక్కడ కమలానగర్, మూసినగర్, రసూల్‌పూరా, శంకర్‌నగర్, వాహెబ్‌నగర్, శ్రీ దుర్గానగర్ వంటి కొన్ని మురికివాడలు కూడా వున్నాయి. వీటిని మురికివాడలుగా ప్రకటించడమయింది.

హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను, రెవిన్యూ శాఖ అధికారులు లోగడ సుమారు 70 అక్రమ అక్రమణలను, అనధికార నిర్మాణాలను గుర్తించారు. వీటిని రెవిన్యూ శాఖ సహాయంతోనూ, పోలీసు శాఖ సహకారంతోనూ తొలగించడం జరిగింది. సాలార్‌జంగ్ వంతెన సమీపాన గుడిసెలను తొలగించడంవలన నష్టపోయిన కొంతమంది సిటీ సివిలు కోర్టుకు, హైకోర్టుకు వెళ్లి, అక్రమ అక్రమణల తొలగింపుపై స్టే ఉత్తరువులను పొందారు. హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను మూసీ నది పరీవాహక భూములపై నిఘావేసి, అక్రమ అక్రమణలను తొలగించడానికై చర్య తీసుకుంటున్నది.

నీటి ప్రవాహాన్ని సజావుగా ఏర్పాటుచేయడం, భూమిని చదునుచేసి ఉద్యానవనాలను పెంచడం మున్నగునటువంటి సమగ్ర నీటి అభివృద్ధి పనుల ద్వారా మూసినదిని మెరుగుపరిచి దీనిని మోగాసిటీ ప్రాజెక్టులో చేర్చడమవుతున్నది.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- స్పీకర్‌సర్, ఈ ప్రశ్న ఒక మునిసిపల్ 9.20 కార్పొరేషన్‌కు మాత్రమే సంబంధించింది కాదు. రెవిన్యూ డిపార్ట్‌మెంట్, పోలీసు ఉ. వ్యవస్థను సమన్వయపరచి తీసుకోవలసిన చర్య. ఇందులో గౌరవమంత్రిగారిని అడిగేది, మూసినదికి ఇరు ప్రక్కలా, మహసేన్‌సాగర్ ఇరుప్రక్కలా వున్న పేదవాళ్లకు ఇదివరకు

వసతులు ఏర్పాటుచేశారు· వర్షాకాలంలో వర్షాలు వచ్చినప్పుడు పేదవాళ్ల ఇండ్లు కొట్టుకు పోవడం, ఆస్తుల పోవడం జరుగుతోంది· కాబట్టి వీటికి బౌండరీస్ ఫిక్స్‌చేసి వాటిని దాటి పేదవారు ముందుకుపోకుండా కట్టుదిట్టమయిని చర్యలు తీసుకుంటారా? ఇటువంటి మూరికివాడలలో ఇంతకుముందు కొన్ని డిపార్ట్‌మెంట్ వాళ్లు డ్రైనేజీ, లెట్రిన్లు వేశారు· గౌరవనీయులైన మంత్రిగారు మెగాసిటీ క్రింద తీసుకుంటామని అంటున్నారు· కాబట్టి ఈ మూడు డిపార్ట్‌మెంట్లను సమన్వయపరచి ఒక నిర్ణయం తీసుకొని, ఆ పేదవారికి సురక్షిత ప్రాంతాలలో ఇండ్లు కట్టించి ఇస్తారా?

శ్రీ బి·వి· మోహన్‌రెడ్డి:– ఈ మూడు డిపార్ట్‌మెంట్లను కలిపి సమన్వయ పరచాలని ఆలోచిస్తున్నాము· ఈ ప్రాంతంలో ఒడిఎస్ స్కీం క్రింద 11 మురికివాడలను గుర్తించడం జరిగింది· వాటిలో 10 కి వసతులు ఏర్పాటుచేస్తున్నాము· ఒకటి పెండింగ్‌లో వుంది· వచ్చే సంవత్సరం దానిని కూడా తీసుకోవడం జరుగుతుంది· ఇంతకు పూర్వం ఈ మూడు డిపార్ట్‌మెంట్స్‌ను కలిపి 12·7·90న ఒక ఉన్నతస్థాయి సమావేశం ప్రభుత్వం అధ్వర్యంలో జరపడం, ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది· వారి నిర్ణయం ప్రకారం జరుగుతుందని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– అధ్యక్షా, ఇకముందు ఇటువంటి ఇబ్బంది రాకుండా, ప్రమాదస్థలాలలో బౌండరీస్ ఫిక్స్ చేస్తారా?

శ్రీ బి·వి· మోహన్‌రెడ్డి:– అధ్యక్షా, అక్కడ వున్న మునిసిపల్ అధికారులతో, రెవిన్యూ అధికారులతోనూ, పోలీసు అధికారులతోను చర్చించిన తరువాత ఆ విషయం పరిశీలిస్తాము·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, భాగ్యనగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి, మూసీనదికి ఇరుప్రక్కలా ప్రహరీగోడ నిర్మించే ఆలోచన మాస్టర్ ప్లాన్‌లో ఉంది· ఇప్పుడు వున్న ప్రహరిగోడ చాదర్‌ఘాట్ నుండి ముస్లింజంగ్‌హౌస్ వరకు ఉంది· అయితే దీనిని పూరానాహౌల్ నుండి లంగర్‌హౌస్ వరకు, చాగర్‌ఘాట్ నుండి అంబర్‌పేట్ వరకు ఇరుప్రక్కలా ప్రహరీగోడ నిర్మించవలసిన అవసరం ఉంది· ఇది మాస్టర్ ప్లాన్‌లో ఉందా? లేకపోతే కట్టడానికి చర్యలు తీసుకుంటారా? రెండవది, ఈ ప్రహరీగోడ మధ్యలో గ్యాస్‌గ్యాస్ అనే గడ్డి పెంచుతున్నారు· దీనివలన దోమల బెడద పెరుగుతుంది· దీనిని తొలగించడానికి ప్రభుత్వం తీసుకొనే చర్య ఏమిటి? అక్కడ పేద ప్రజలు గుడిసెలు వేసుకొని ఉంటున్నారు· మూసీ నదిని కాపాడడానికి వారందరని తొలగించి ఆల్టర్నేటివ్‌గా వారికి ఇండ్లస్థలాలు ఇస్తారా? ఎక్కడ ఇస్తారు? రోజు రోజుకు మూసినదిని భూ ఆక్రమణదారులు కబ్జాచేసుకొని ఇండ్లు కట్టుకుంటున్నారు· దానిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకొనే చర్యలు ఏమిటి?

శ్రీ బి·వి· మోహన్‌రెడ్డి:– అధ్యక్షా, భాగ్యనగరాన్ని మెగాసిటీగా చేసే కార్యక్రమంలో భాగంగా, మూసీనదికి ఇరుప్రక్కలా అందంగా తయారు చేయడానికి చెట్లు

నాటడం, ఉద్యానవనాలు ఏర్పాటుచేయడం జరుగుతుంది. మెగాసిటీ ఏర్పాటుచేయడం వలన అక్రమ కట్టడాలు తొలగించడం, అక్రమంగా గడ్డి పెంచేదానిని అరికట్టడం, దొమల వెడద తోలగించడం, మాత్రమే కాకుండా మెగాసిటికి కావలసిన పరిస్థితులు కల్పించడంతో భూ అక్రమణదారులకు కూడా అవకాశం లేకుండా పోతుందని ఆలోచించి ఈ మెగాసిటి కార్యక్రమంల చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

శ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్):– అధ్యక్షా, మూసినదికి ఇరుప్రక్కలా గడ్డిసాగుచేయడం ఇల్లీగల్ అంటున్నారు కానీ వందలాది కుటుంబాలు అక్కడ సుమారు వంద సంవత్సరాల నుండీ సాగుచేస్తున్నారు. పట్టాలు వున్నాయని వారు చెబుతున్నారు కాబట్టి, మంత్రిగారి దృష్టికి ఇది వచ్చిందా? ఇది ప్రాధానమయిన సమస్య, మూసీ నుండి అంబర్‌పేట వరకు మూసీ ప్రక్కనే గడ్డిసాగు చేసుకొంటున్నావారు మాకు పట్టాలు వున్నాయి, కోర్టుకు వెళ్ళాము అంటున్నారు. వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే వారికి నష్టపరిహారం ఇస్తారా?

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:– ఇది మాదృష్టికి వచ్చింది. ఇది పరిశీలనలో ఉంది. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొని అధికారులతో చర్చించి చర్య తీసుకుంటాము.

శ్రీ సి. కృష్ణయాదవ్:– కాంపెన్సేషన్ ఇస్తారా?

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:– మాదృష్టికి వచ్చింది. ఇంకా ప్రాసెస్ చేయలేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, "కూడా" వారు చెట్లు నాటే కార్యక్రమం తీసుకొని పూరానాపూల్ నుండి లంగర్‌హౌస్ వరకు మీరు ఇచ్చిన బౌండరీస్ ప్రకారం నాటుతున్నారు. అయితే అక్కడ కొంత మంది 10 సంవత్సరాల నాడు నాటిన చెట్లు నరికివేసి ఎన్‌క్రోచ్ అయి భూ అక్రమణదారులు గడ్డి పెంచడమే కాదు, ఇండ్లు కట్టడమే కాదు, విచ్చలవిడిగా స్వాధీనపరచుకుంటున్నా ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడంలేదు. దీనికి కార్పొరేషన్ అధికారులను, రెవిన్యూ అధికారులను సమావేశపరచి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని వీటిని అరికడుతుందా? మాస్టర్ ప్లాన్‌లో మూసీనదిలో నీరు నిలువ ఉండేవిధంగా సిమెంట్ కాంక్రీట్‌తో గోడలు కట్టి నదిలో పడవలు నడపాలని యోచిస్తున్నారు కాబట్టి అది ఎంతవరకు వచ్చింది? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను గౌరవ సభ్యులతో చెప్పాను. ఈ మూడు డిపార్ట్‌మెంట్స్ కూర్చొని ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. త్వరలో ఈ అధికారులను సమావేశపరచి, అనాధర్నైజ్డ్ కనస్ట్రక్షన్స్, గడ్డి, గుడిసెలు వేసుకొనే కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలని అనుకొంటున్నాము.

WAKF PROPERTY IN CHIRAG ALI LANE

126-

*304-Q- Sri Asaduddin Owaisi:- Will the Minister for Minorities, Wakf and Urdu Academy be pleased to state:

(a) whether is it a fact that the Wakf Board has won the case of disputed land admeasuring 1300 Sq. Yards at Chirag Ali Lan,e Abids, Hyderabad in the Court of Law against the so-called Mutavalli;

(b) whether it is also a fact that the Wakf Board, instead of filing execution petition, compromised with the case;

(c) whether it is also a fact that the Secretary, Wakf Board has appointed a person by name Shujauddin as Mutavalli without following the procedure i.e., by papers citation, calling objection petition and also without calling succession certificate from the competent authority; and

(d) if so, steps taken by the Wakf Board to restore the said property which is worth more than one crore rupees?

Minister for Minorities & Wakf Board (Sri Basheeruddin Babukhan):- (a) Yes, Sir.

- (b) The Board took possession of the land on 21-4-1980 by filing a E.P.NO. 2/80. However, the legal heir of the Mutavalli Mr. Shujaundin Khan submitted a proposal in February 1994. that he would accept the claim of the Board that the suit property in a Wakf property if the Board agreed to appoint him as Muthavalli. He was appointed as Mutavalli on April, 1994.

(c) Yes, Sir. It is true that the then Special Officer Wakf Board did not follow the prescribed procedure in

appointing Sri shujauddin Khan as Mutavalli However, the appointment of the said Mutavalli. is subject to certain conditions.

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, the answer 9.30 given by the Minister is very inconclusive and answer to 'D' is not given. The other points are:-

This case was filed by one Sri Shujauddin Khan against the Wakf Board before the Additional Judge of City Civil Court. There, this person has lost the case and the Wakf Board has won the case. Then, Mr. Shujauddin Khan's son proceeded with this case in the High Court. He filed against the decision. The Ex-Secretary of Wakf Board - dubiously conspired with them in Memo No. 96, which was issued on 24-2-1994 and the case was taken back.

Sir, I have got four points which I want the Hon'ble Minister to answer in a very can did way.

What was the reason for taking the case back when the Wakf Board won the case with the First Additional Judge?

This claearly shows that the ex-Wakf Board and the then Special Secretary were corrupt.

Another point is - why did the Wakf Board issue the proceedings on 8-6-94, and according to it the property worth Rs. 1 crore was given to Mr. Shujauddin Khan and moreover was there any documentary evidence that Mr. Shujauddin Khan on what basis was he made Mutavalli.

Another point is - Sir, before a person is made Mutavalli. that thing has to be printed in various news-papers. The name has to be given and the In-Charge Inspector's Report was taken into consideration or not - because before a person is appointed as Mutavalli. it has to

be printed in the Newspapers. And in the answer of the Hon'ble Minister, he himself agreed that there has been some mischief going on. He says that it was true that the then Special Officer did not follows the prescribed procedures. The Answer to 'D' is also not given. I request the Hon'ble Minister to answer these points which have been raised.

He has appointed a Special Officer to enquire about all these dealings which are going on because this is Wakf Board property and how long will it be continued to go on?

Sri Basheeruddin Babukhan:- Mr. Speaker Sir, I have already stated that the case, i.e., the land was taken over by the Board, while the suit for the claim of title to this property was pending. The title to the property while it was being disputed, the Board took possession by filing an E.P. and took possession in 1980. While the suit was still going on, Sri Shujaudin Khan's father died and he reigned to become the Mutavalli in hereditory manner. Usually, the father's son would become Mutavalli, as in the earlier case, when Mr. Shujauddin Khan's father who created the Wakf Board, i.e. Md. Imam Khan, in 1980 appointed Sri Sharfuddin Khan being his son and Sri Sharfuddin Khan is the son, who filed the original suits to claim the title over the property. It was a Wakf Property. Other things, I am answering Sir.

The reason for giving back the property is that it was in 1984 that the Mutavalli who was recognised by the L.R.O., and recognised by the High Court as the son of Sharfuddin Khan, Sri Shujauddin Khan, asked the Board to give back the property to his possession. Thereafter he can develop it and thereby derive the income from that, and use it for the purpose of Wakf as stated in the Wakfnama.

For that reason, the Board thought, in the interest of the Wakf – that the possession of the property should be

given to him and it was compromised in the High Court by the Wakf Board, and Mr. Shujauddin Khan, because he is the son of Sharfuddin Khan and the hereditory title was passed on to him as Mutavalli only.

Sir, the fact that the Board did not publish or call for the objctions from the general public by publishing in newspapers, is true, and the Board has already admitted it and the Government also admit that, the procedure has not been followed. It is true. If there is anything that the Government has to do in this regard, we will make necessary enquiry to know as to why the procedure is not followed.

Sir, one reason as to why the procedure might not hav been followed is, because, he has assured that he would deelope the property. That is, if he is appointed Mutavalli it should be subject to the result of the C.M.A./85/83, which is again also the title suit filed by Fiazuddin Khan, without prejudice to any others' rights thereof and that he shall pay 10% of the net income of the Institution, if he undertake to do so. Further, the Mutavalli shall discharge his duties as laid down under the Wakf Act, 54 and Rules and regulations being thereunder. It is also a contition Sir, that the Wakf Board reserves the right to cancel, withdraw, alter or to amend the above said orders at any time without assigning any reason.

Mr. Speaker:- We have crossed already 9.30 A.M. He has taken lot of time to answer the question. Mr. Asaduddin Owaisi, you discuss further about this in the Demands, relating to the Wakf Board.

Sri Basheeruddin Babukhan:- Sir, I have already answered amicably.

Sri Asaduddin Owaisi:- Sir, I did not want any history but the Minister told about the previous histcry of Wakf

Board. The Minister has not answered my question specifically.

Mr. Speaker:- I have already told you. I am not allowing further.

Question No. 127 (7) is postponed at the request of the Members.

రేషన్ దుకాణాల డీలర్లు

128-

*335-శ్రీ డి.ఎస్. రెడ్యానాయిక్ (డోర్నకల్):-2 రూపాయల బియ్యం పథకం, పౌరసరఫరాల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో తాత్కాలికంగా రెండు దుకాణములను నడుపుకొనుటకు పెక్కుమంది రేషన్ దుకాణాల డీలర్లను అనుమతించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఒకే డీలరు రెండు దుకాణాలను నడుపుకొనటానికి అనుమతించే ఈ తాత్కాలిక ఏర్పాట్లకు, స్పష్టి చెప్పటానికి తీసుకొన్న చర్యఏమి?

పౌర సరఫరాల శాఖా మంత్రి (శ్రీ జి. బుచ్చయ్యచౌదరి):- (అ) 834 చౌక ధరల దుకాణాలకుగాను 15.3.95 తేదీ నాటికి 43 దుకాణాలను మాత్రమే అదనపు చార్జిపై తాత్కాలికంగా నిర్వహించడమయింది.

(ఆ) అధికారిక అనుమతులను అసలు డీలర్లకు పునరుద్ధరించినప్పుడే, ముందుగా ప్రకటన జారీచేసిన తరువాత కొత్త డీలర్లను నియమించినప్పుడు తాత్కాలిక ఏర్పాట్లను రద్దు చేయడమవుతున్నది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- స్పీకర్ సర్, హైదరాబాద్ సిటీలో 834 చౌకధరల దుకాణాలకుగాను, అదనంగా వున్న 43 దుకాణాలను వాళ్లకే కేటాయించడం జరిగిందని అన్నారు. ఇందులో అదనంగా, కొత్తగా వచ్చే చౌకధరల దుకాణాలను మహిళలలకే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోంది. మరి అదనంగా వున్న ఈ 43 దుకాణాలను మునుముందు స్త్రీలకే కేటాయిస్తారా? ఎంతకాలంలో కేటాయిస్తారు? ఎప్పుడు నోటిఫికేషన్ జారీచేస్తారు?

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:– అధ్యక్షా, రేషన్ షాపులను మహిళలకు కేటాయించాలనే దానిలో ఎటువంటి మార్పు లేదు. మహిళలకే కేటాయించడం జరుగుతుంది. ఈ 43 షాపులలో మూడు రకాలు వుంటాయి. అరోగ్య పరిస్థితి దృష్ట్యా తాత్కాలికంగా అదనపు ఏర్పాట్లు చేయమని కోరినప్పుడు, సీరియస్‌గా సిక్ అయి హాస్పిటల్ పాలయినప్పుడు మాత్రమే ఇతరులకు ఇవ్వడం జరుగుతుంది. ఇది కాక కొన్ని సస్పెన్షన్‌లో ఉంటే ఇతర ఏర్పాట్లు చేయడం. కొన్ని క్యాన్సిల్ అయిన తరువాత ఎజెన్సీ ఏర్పాటుచేసే వరకు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఇవన్నీ టెంపో టు టెంపో నోటిఫికేషన్ చేసి వెంటనే ఏర్పాటు చేస్తాము.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– ఎంతకాలం చేస్తారు?

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:– అధ్యక్షా, ఇదంతా పర్మినెంట్ ప్రాసెస్. షాప్ ఖాళీ ఏర్పడిన వెంటనే నోటిఫికేషన్ ఇవ్వడం, కొంత మందిని సస్పెండ్ చేసినప్పుడు నోటీసు ఇవ్వడం, కోర్టులో ప్రాసెస్ కొంత వుంటుంది. తరువాత వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయడం జరుగుతుంది. ఎప్పుడు ఎక్కడ క్లియర్ వేకెన్సీ వచ్చినా వాటిని, వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీచేస్తాము.

రాయలసీమ తాప విద్యుత్ ప్రాజెక్టులో సిమెంట్ కుంభకోణం

129–

*225– సర్వశ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపుర్), వంకా సత్యనారాయణ (పెనుగొండ), డి. చినమల్లయ్య (ఇందుర్తి) కె. సుబ్బరాజు (విజయవాడ (వెస్ట్)):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కడప జిల్లా, ఎర్రగుంట్ల మండలంలో నిర్మాణంలో ఉన్న రాయలసీమ తాప విద్యుత్ ప్రాజెక్టులో పెద్ద ఎత్తున సిమెంట్ కుంభకోణం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానితో ప్రమేయమున్న వ్యక్తులెవరు; వారిపై తీసుకున్న చర్యఏమి?

ఆర్థిక రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు):– (అ) నిర్మాణంలో ఉన్న రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో సిమెంటు కుంభకోణం ఏదీ జరుగలేదు.

(ఆ) శాఖీయ నియమావళిని, రెగ్యులేషన్లను ఉల్లంఘించినందుకుగాను, కాంట్రాక్టరు, శ్రీ బి.వి. సుబ్బారెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థకు చెందిన బెండర్ల వేటిలోను పాల్గొనడానికి షీలులేకుండా ఒక ఏడాది పాటు డిబారు చేయడమయింది.

9.40 శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ప్రహారీగోడలేనప్పుడు ఈ కుంభకోణం జరిగింది. స్టీల్, ఉ. సిమెంట్‌ను ఎత్తుకుపోవడం జరిగింది. అక్కడ మొదట ప్లేవేటు సిబ్బందిని పెట్టారు, తరువాత ప్లేవేటు సిబ్బందిని తొలగించి స్పెషల్ పోలీస్ బెటాలియన్‌ను ఎందుకు ఏర్పాటుచేయవలసి వచ్చిందో చెప్పాలి. రెండవది సుబ్బారెడ్డిగారు శాశ్వీయ నియమావళి రెగ్యులేషన్‌ను ఉల్లంఘించినందుకు ఆయనను తొలగించారు. వారు కట్టిన డిపాజిట్‌ను తీసుకొన్నారా? వారు చట్ట విరుద్ధంగా ఏమేమి ఇరెగ్యులాటీస్‌కు పాల్పడ్డారో ఆ వివరాలు చెపుతారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, సిమెంట్‌గాని, స్టీలుగాని, ఏడ్నెనాసరే లోపలికి పోవాలంటే చెక్ పోస్టులలో చెక్ చేసిన తరువాతే వెళ్లాలి. కాని అందుకు విరుద్ధంగా, అంటే చెక్ పోస్టులలో చెకింగ్ లేకుండానే 410 బ్యాగుల సిమెంట్ లోపలికి వెళ్లడం జరిగింది. ఇమీడియట్‌గా వాటిని సీజ్ చేయడం జరిగింది. ఇక ఆ బ్యాండ్స్‌ను కూడా వేరిఫై చేశారు. సెక్యూరిటీలో చెక్ చేయించకుండా అట్లాగే సిమెంట్ బ్యాగులను లోపలికి పంపించడం జరిగింది కాబట్టి అందుకు బాధ్యుడ్నైన కాంట్రాక్టరును ఒక సంవత్సరం పాటు డిబార్ చేయడం జరిగింది. లోపలికి పోయిని సరకు ఎక్కడ కొన్నారు ఏమిటి అనేది ప్రొక్యూర్‌మెంట్ బిల్స్ ఉన్నాయి, వాటిని చెక్ చేశారని తెలియజేస్తున్నాను. అయితే అతను ప్రొసీజరల్ ఇరెగ్యులారిటీస్‌కు పాల్పడినందుకు ఒక సంవత్సరంపాటు ఏ.పి.ఎస్.ఇ.బి. లో ఏ వర్క్స్ ఇవ్వకుండా బ్లేన్ చేయడం జరిగింది.

థియేటర్ నిర్మాణం

130-

*348- సర్వశ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు), కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం): పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్‌లోని "రవీంద్ర భారతి" తరహాలో కర్నూలు, గుంటూరు, వరంగల్ వంటి నగరాలలో థియేటర్లను నిర్మించాలనే ప్రతిపాదన ఏడ్నెనా కలదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ ఎం. నరసింహులు):- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

Sri Asaduddin Owaisi:- Sir, I want the Hon'ble Minister for Tourism to inform as to whether he has any proposal to

establish a hall like Ravindra Bharathi in the old city area because if it is established it will be a good area and useful to the people of that area.

శ్రీ ఎం. నరసింహులు:– అధ్యక్షా, ప్రస్తుతానికి అలాంటి ఆలోచన లేదు.

మిస్టర్ స్పీకర్:– తరువాత పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్ నెం. 259 తీసుకొంటున్నాను.

విజయనగరం జిల్లాలో ఎస్.హెచ్. నెం. 5 నుండి కంచేరువరకు రోడ్డు వేయుటకు సేకరించిన భూములకు నష్టపరిహారం

52–

*259 శ్రీ పి. నారాయణస్వామి నాయుడు (భోగాపురము):– ఆర్థిక, రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పదిహేను (15) సంవత్సరాల క్రితం, విజయనగరం జిల్లా, భోగాపురం నియోజకవర్గం, భోగాపురం మండలంలో జాతీయ రహదారి నెం. 5 నుండి కంచేరువరకు రోడ్డు వేయుటకు భూమిని సేకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) కొంతమంది రైతులకు యింతవరకు నష్టపరిహారం చెల్లించని విషయంకూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, జాప్యానికిగల కారణములేవి;

(ఈ) కంచేరు, అనుటంరాయవలస, బైరెడ్డిపాలెం గ్రామాల రైతులకు నష్టపరిహారం ఎప్పటిలోగా చెల్లిస్తారు?

రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు): (అ) అవునండీ. 1991లో ఈ భూములను సేకరించడం జరిగింది.

(ఆ) అవునండీ.

(ఇ) 1991, 1992 సంవత్సరాలలో రు. 9.15 లక్షల మొత్తాన్ని రెవిన్యూ శాఖలో డిపాజిటు చేయడం జరిగింది. సవరించిన పరిపాలక మంజూరు లేకపోవడంవల్ల విజయనగరం రెవిన్యూ డివిజనలు అధికారి కోరిన రూ. 6.65 లక్షల అదనపు మొత్తాన్ని డిపాజిటు చేయలేదు.

(ఈ) సవరించిన అంచనాను 31·3·1995 లోపీన ఇవ్వడం జరిగింది· రూ· 6·95 లక్షల మొత్తాన్ని రెవిన్యూ డివిజనలు అధికారి వద్ద వెంటనే డిపాజిటు చేయవలసిందిగా విజయనగరంలోని రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును కోరడం జరిగింది·

ఒక నెల రోజులలో పేమెంట్ చేయమని రెవెన్యూ వారిని ఆదేశించడం జరిగిందని తమ ద్వారా మనవిచేస్తున్నాను·

శ్రీ పి· నారాయణస్వామినాయుడు:– అధ్యక్షా, 1991లో ల్యాండ్ ఎక్విజిషన్ చేశారని చెపుతున్నారు· నేను మనవిచేసేది 12 సంవత్సరాల క్రితం ఎక్వయిరీ చేశారు· రోడ్డు వేసేందుకు ల్యాండ్‌ను ఎక్వయిర్ చేస్తే ల్యాండ్స్‌ను కోల్పోయిన వారిలో సన్నకారు, చిన్నకారు, చిన్నకారు రైతులు, మత్స్య కారులు ఉన్నారు· 5 సంవత్సరాల క్రిందటే ల్యాండ్ ఎక్విజిషన్ చేశామన్నారు, అది నిజం కాదు· రోడ్డు వేయడానికి సన్నకారు, చిన్నకారు రైతుల నుంచి 12 సంవత్సరాల క్రితం భూములిన్ తీసుకొని ఇప్పటికి నష్టపరిహారం చెల్లించకపోవడంవల్ల వారంతా ఇబ్బందులకు గురి అవుతున్నారు, వారు ఈ విషయం నాకు చెప్పిన మీదట నేను ఈ క్వశ్చన్ వేయడం జరిగింది· అందువల్ల వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలి, ఇప్పటికి 12 సంవత్సరాలు అయింది కాబట్టి వారికి వడ్డీ రూపేణా అదనంగా మరి కొంత మొత్తం చెల్లించడానికి అవకాశం ఉంటుందా?

శ్రీ సివెచ్· అయ్యన్నపాత్రుడు:– అధ్యక్షా, 12 సంవత్సరాలయింది అంటున్నారు· 1992లో డిపాటిట్ చేయమని విజయనగరం ఆర్·డి·ఓ·కు 18·12·92న లెటర్ నెం· 1105/91/ఎ ను పంపించడం జరిగింది· 1992 నుంచి 1995 వరకు గల ప్రభుత్వంలో జాప్యం జరిగిన మాట వాస్తవం· వారు ఈ ప్రశ్న వేశాక విషయం మా దృష్టికి వచ్చింది, వెంటనే 6 లక్షల 95 వేల రూపాయలు రిలీజ్ చేయడం జరిగిందని తమ ద్వారా మనవిచేస్తున్నాను·

శ్రీ పి· నారాయణస్వామి నాయుడు:– వారికి నష్ట పరిహారం ఇస్తామంటున్నారు· నేను సంబంధిత డిపార్ట్‌మెంట్‌లో ఎంక్వయిరీ చేసినప్పుడు ఇంకా జాప్యం అవుతుందని వారు చెప్పిన మాట వాస్తవం·

శ్రీ సివెచ్· అయ్యన్నపాత్రుడు:– గత ప్రభుత్వంలో జాప్యం జరిగిన మాట వాస్తవం· గౌరవ సభ్యులు మా దృష్టికి తెచ్చిన వెంటనే మేము చర్య తీసుకోవడం జరిగింది· ఈ విషయాన్ని వారు 15 రోజుల క్రితం మా దృష్టికి తేవడం, వెంటనే అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ తీసుకొని రూ· 6 లక్షల 95 వేలు రిలీజ్ చేయడం జరిగింద మనవిచేస్తున్నాను·

శ్రీ పి· నారాయణస్వామినాయుడు:– వడ్డీతోసహా చెల్లిస్తారా?

(సమాధానం లేదు)

స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు

541-J– Sarvasri B. Venkateswara Rao, N. Raghava Reddy, P. Ramaiah and D. Rajagopal:- Will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that Andhra Pradesh Agriculture University is contemplating to implement the Merit Promotion Scheme ignoring the recommendations of the House Committee on the subject and if so, the reasons therefor; and

(b) the action taken to ensure the implementation of the recommendations of the House Committee?

A.-

Minister for Agriculture (Sri K. Vidyadhara Rao):- (a) No Sir,

(b) The Government is examining the recommendations of the House Committee.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్ష, ఈ విశ్వవిద్యాలయంలో మెరిట్ ప్రమోషన్ స్కీము విషయంలో సభా సంఘం చేసిన సిఫారసులను అమలుపరుస్తారా లేదా అంటే ఒకే మాటలో "లేదు" అన్నారు· లేదండీ అంటే ఏది లేదో మాకు అర్థం కావడం లేదు· ఇదివరకే కొన్ని ఆరోపణలు రావడంవల్ల సభా సంఘాన్ని నియమించడం, సభా సంఘం కొన్ని సిఫారసులు చేయడం, ఇప్పటికే వారికి అన్యాయం జరిగింది కాబట్టి వెంటనే చేయమని చెప్పడం జరిగింది· దానిపై మీ సమాధానం ఏమిటి? సిఫారసులను అమలు చేయదలచుకొన్నారా లేదా?

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్ష, సభా సంఘం నివేదికను తిరస్కరించే ప్రసక్తే లేదు· సభా సంఘం నివేదికను తప్పకుండా గౌరవించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను· అందువల్లే "దానిని తిరస్కరిస్తారా" అని అడిగితే "నోసర్" అని సమాధానం కూడా చెప్పాను· కాని సభా సంఘం నివేదిక వచ్చాక ప్రభుత్వం మారడం, కొత్త ప్రభుత్వం వచ్చాక ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం మీకు తెలుసు· అందువల్ల కొంత జాప్యం జరిగింది· ప్రభుత్వం దానిని పరిశీలించి చర్య తీసుకొంటుందని సభా వారికి తమద్వారా హామీ ఇస్తున్నాను·

శ్రీ డి· రాజగోపాల్ (ఆవంట):– అధ్యక్షా, అసలు హౌస్ కమిటీకి రెకమండేషన్స్ ఏమిటో సభకు తెలియజేయాలి· ఇక ఎప్పటిలోగా ఈ రికమండేషన్స్‌ను అమలుచేసి వారికి న్యాయంచేస్తారనేది పిన్ పాయింటెడ్‌గా తెలియజేయాలి· మీరు అతి త్వరలో పరిశీలిస్తాము అంటే ఇప్పటికే చాలా కాలమైంది, వారంతా ఆందోళన చెందుతున్నారు·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, మెరిట్ ప్రమోషన్ స్కీమును కొన్ని గ్రేడ్‌లైన్స్ ప్రకారం అమలుచేయమని ఆనాడు యు·జి·సి· గాని, ఐ·సి·ఏ·ఆర్·గాని ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది· అయితే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయకుండానే ఐ·సి·ఏ·ఆర్·, యు·జి·సి· గ్రేడ్‌లైన్స్ ప్రకారం యూనివర్సిటీ అమలులోకి తేసుకువచ్చింది· తరువాత దానికి ప్రభుత్వం కూడా ఆమోదాన్ని తెలియజేసింది· అయితే స్కీము అమలులో అవకతవకలు జరిగాయని శాసన సభలో చర్చ జరిగితే హౌస్ కమిటీని వేయడం, ఆ కమిటీ కొన్ని సిఫారసులు చేయడం జరిగింది· అయితే ఇంతలో ఎన్నికలు రావడం, మా ప్రభుత్వం ఏర్పాటు కావడం జరిగింది· హౌస్ కమిటీ నివేదికను తెప్పించుకోవడం జరిగింది, ఆ నివేదికలోని సిఫారసులను పరిశీలించడం జరుగుతుందని నేను హామీ ఇస్తున్నాను, వాయిదా వేయడం జరగదు· గతంలో జాప్యం జరిగిన మాట వాస్తవం· ఈ అంశంపై అందోళన చెందిన వ్యక్తులలో నేనూ ఒకణ్ణి తప్పకుండా వెంటనే దాని ప్రాస్ అండ్ కాన్స్ ఆలోచించి చర్య తీసుకొంటాం· ఎప్పటిలోగా చర్య తీసుకొంటారో చెప్పమని మిత్రులు రాజగోపాల్‌గారు అడిగితే ఫలానా తేదీలోగా వాటిని అమలుచేస్తామని వెంటనే సమాధానం చెప్పడం ఎంతవరకు సాధ్యమవుతుందో పరిశీలన చేయవలసిందిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను·

9·50 శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఆనాడు హౌస్ కమిటీని వేయడానికి మా పార్టీ ఉ· తరపున నేను కూడా వత్తిడి తెచ్చాను· ఆనాడు వెంకటేశ్వరరావుగారు కూడా ఉన్నారు ఎగ్రికల్చరల్ యూనివర్సిటీలో యోగ్యులు కానటువంటి వారు ప్రొఫెసర్లు కావడం, వారు జీతాల క్రింత లక్షలాది రూపాయలు తీసుకోడం జరిగింది· దాదాపు 12 కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది· మెరిట్ ప్రామోషన్ పేరుతో ఈ విధంగా ప్రమోషన్‌ను పొందిన ప్రొఫెసర్లు ఈవిధంగానే జీతాలు తీసుకొంటూ పోతుంటే అది వంద కోట్లకుపోవచ్చు· కాబట్టి హౌస్ కమిటీని వేయమన్నాం· అధ్యక్షా, హౌస్ కమిటీ రిపోర్టును సమర్పించే విషయంలో ఒక విషయాన్ని మీకు చెప్పడానికి నేను ఎంతో బాధపడుతున్నాను· సభా గౌరవానికి, హౌస్ కమిటీ గౌరవానికి విరుద్ధంగా రిపోర్టు సబ్‌మిట్ చేయడం జరిగింది· ఇందులో కొంత పొరపాటు జరిగిన మాట వాస్తవమే· కాని శాసనసభ ముందు రిపోర్టును ఉంచడంలో, రిపోర్టుకు సంబంధించిన కొన్ని ఎనెగ్జర్స్‌ను పెట్టలేదు· దాని మీద ఒక పిటీషన్ ఇవ్వబోతున్నాను· ఇందులో మన శాసనసభకు చెందిన అధికారులు కూడ హౌస్ కమిటీ రిపోర్టును తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేసినట్లుగా కనిపిస్తున్నది· కాబట్టి వీటి అన్నింటిపై పునర్విచారణ జరిపించాలని కోరుతూ, ఈ విధంగా చేయకపోతే, హౌస్ కమిటీలను ఎవరూ నమ్మరు అని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను· అక్రమంగా డబ్బులు కాజేయాలన్న ఉద్దేశ్యంతో ప్రొఫెసర్లు ఇక్కడ కూడా ఇన్‌ఫ్లూయన్స్

చేసినట్లు స్పష్టంగా కనపడుతున్నది· ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను· డిటేల్డ్ నోట్‌ను నేను సమర్పించబోతున్నాను· ఈ విషయాలన్నింటిపై పునర్విచారణ జరిపించాలని కోరడం జరిగింది· బాధ్యతాయుతంగా నేను మొత్తం రిపోర్టును చదివాను·

మిస్టర్ స్పీకర్:– మీరు పిటిషన్ పంపించండి· ఐ విల్ గెట్ ఇంటు ఎంక్వయిర్డ్·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఈ హౌస్ కమిటీలో బాపుశా విద్యాసాగరరావుగారు కూడా మెంబర్ ఏమో నాకు తెలియదు····

శ్రీ సివిచ్· విద్యాసాగరరావు:– నేను మెంబర్ని కాదు· నేను ఉంటే ఇలా జరిగి ఉండేది కాదు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– వారు మెంబర్ కాకపోతే కాకపోవచ్చు· కాని హౌస్ కమిటీ రిపోర్టును కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించినది· విద్యాసాగరరావుగారు మెంబర్ అయి ఉంటే, రిపోర్టు, మీద ఆయన ప్రభావం పడితేపడవచ్చు· కాని అన్నిపార్టీల సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు· అధ్యాపకుల ప్రతిభ ఆధారంగా, వాళ్లను ప్రోత్సహించేందుకుగాను మెరిట్ ప్రమోషన్ స్కీమ్‌ను ప్రవేశపెట్టారు· అయితే ఈ స్కీమ్‌ను మిగతా యూనివర్సిటీలు ప్రారంభించిన రెండు సంవత్సరాల తరువాత అగ్రికల్చరల్ యూనివర్సిటీలో ప్రారంభించారు· అన్ని యూనివర్సిటీల్లో 8 సంవత్సరాల క్యాడర్ సర్వీస్ ఉన్న వారు ఈ మెరిట్ ప్రమోషన్ స్కీమ్‌కు అర్హులయితే, అగ్రికల్చరల్ యూనివర్సిటీలో 10 సంవత్సరాల క్యాడర్ సర్వీస్ ఉన్నవారు దీనికి అర్హులు· ఇది ఒక్కటి తప్ప, యు·జి·సి· మరియు ఐ·సి·ఏ·ఆర్· ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారమే మెరిట్ ప్రమోషన్ స్కీమ్ అమలు జరుగుతున్నది· అయితే ఈ ఒక్క వివక్షత ఎందుకు? ఇలాంటి వివక్షత సరైనదేనా? రెండవది ఏ·జి· బి·ఎస్·సి· కోర్సు 5 సంవత్సరాలు, బి·వి·ఎస్·సి· 5 సంవత్సరాలు కాగా, మామూలు డిగ్రీ కోర్సులు మూడు సంవత్సరాలు ఉండటం వల్ల ఈ రకమైన డిస్పారిటీ ఏర్పడే అవకాశం ఉంది· అందువల్ల కూడా ప్రమోషన్ విషయంలో అన్యాయం జరిగింది· భవిష్యత్‌లో ఇలాంటి అన్యాయం జరగకుండా దానిని సరిదిద్దుతారా? అది నా ప్రశ్న· దానికి సరైన సమాధానం మంత్రిగారు చెప్పాలి· అదే విధంగా హౌస్ కమిటీ రిపోర్టును ఎప్పటిలోగా అమలుజరుపుతారు?

శ్రీ సివిచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, వెంకటేశ్వరరావుగారు మనవి చేసినట్లుగా, దానిని సమర్పించడం కాని, వ్యతిరేకించడం కాని కాదు· నేను చెప్పింది శాసనసభలో ప్రవేశపెట్టిన హౌస్ కమిటీ రిపోర్టును గురించి· సభను తప్పదోవ పట్టించే విధంగా రిపోర్టు సబ్‌మిట్ చేయడం జరిగిందని చెప్పాను· మెరిట్ ప్రమోషన్ స్కీమ్ అమలులో 10 కోట్ల రూ·ల కుంభకోణం జరిగింది· దానీ మీద హౌస్ కమిటీ రిపోర్టు ఇవ్వడం జరిగింది· అయితే ప్రొఫెసర్స్ ఇక్కడ కూడా ఇన్‌ఫ్లుయన్స్ చేయడం వల్ల రిపోర్టును తారుమారు చేశారు· ఇట్ ఈజ్ ఏ సీరియస్ అఫెన్స్· దానిని మీ దృష్టికి

తీసుకొని వస్తున్నాను· I am filing my petition today itself.

Mr. Speaker:- You file your petition. We will thoroughly enquire into it.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- గౌరవ సభ్యులు వక్కీకరించి చెపితే, నేను చెప్పగల్గింది ఏమీ లేదు అధ్యక్షా·

Sri Gade Venkata Reddy:- So many irregularities and illegalities have been committed in the promotions and selections in the Agriculture University. తమరు కూడ అప్పుడు అపోజిషన్ పార్టీలో ఉండి హౌజ్ కమిటీ వేయాలని అడిగారు· దానికి ఛైర్మన్‌గా రఘువీరారెడ్డిని వేశారు· ఆయన థరోగా ఎగ్జామిన్ చేశారు· అయితే, హౌజ్ కమిటీ రికమెండేషన్స్‌ను యాక్సెప్ట్ చేయడంలో ప్రభుత్వం ఎందుకు వెనకాడుతున్నది? రికమెండేషన్స్‌ను అమలుపరచడానికి ఎన్ని నెలలు, ఎన్ని సంవత్సరాలు పడుతుంది? అదే విధంగా సభను తప్పదోవ పట్టించే విధంగా రిపోర్టు సబ్‌మిట్ చేసిన విషయంలో ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకొంటున్నదా?

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మెరిట్ ప్రమోషన్ స్కీమ్ విషయమై ఆనాడు అనేక ఆరోపణలు వచ్చాయి· 47 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా కులం పేరుతో ఆరోపణలు ఆనాడు వచ్చాయి· అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి· దీని మీద రఘువీరారెడ్డిగారు థరోగా ఎగ్జామిన్ చేశారు· ఆ తరువాత ఆయన మంత్రి అయిన తరువాత, రామనాథ్‌రెడ్డిగార్ని ఛైర్మన్‌గా వేశారు· వారు కూడా అనేక యూనివర్సిటీలు తిరిగి, మొత్తం పరిశీలన చేసిన తరువాత రిపోర్టు ఇవ్వడం జరిగింది· దానిని శాసనసభ ముందు పెట్టారో లేదో నాకు తెలియదు కాని, రిపోర్టు మొత్తాన్ని ఈ సభ ముందు పెట్టాలి· రిపోర్టును పెట్టినట్లయితే అందరూ కూడ అర్థం చేసుకొంటారు· మొత్తం రిపోర్టు పెట్టే విషయంలో నాకెలాంటి అభ్యంతరం లేదు· కమిటీలో అన్ని పార్టీల శాసనసభ్యులు మెంబర్స్‌గా ఉన్నారు· వారందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు· కూలాల పేరుతో ఆరోపణలు చేశారు· ఇది చాలా దురదృష్టకర పరిణామం· దయచేసి మంత్రిగారు సభా సంఘం మొత్తం రిపోర్టును సభ ముందు పెట్టాలని కోరుతున్నాను· వాళ్లకు అన్యాయం జరిగిందనే నా నమ్మకం· ఎన్‌క్లోజర్స్ ఏవో పెట్టలేదని అంటున్నారు· వాటిని కూడా పెట్టండి·

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లుగా, ఇతర యూనివర్సిటీల్లో 8 సంవత్సరాల క్యాడర్ సర్వీస్, అగ్రికల్చరల్ యూనివర్సిటీలో 10 సంవత్సరాల క్యాడర్ సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకొంటున్నాట్లుగానూ, అదే విధంగా

కోర్సుల వ్యవధి కూడా మిగతా యూనివర్సిటీల కోర్సుల కన్నా ఎక్కువ కాలమని చెప్పిన విషయాలు రెండూ కూడ వాస్తవమే అనుకొంటాను. కాని అధ్యక్షా, అగ్రికల్చరల్ యూనివర్సిటీ వాళ్ళ మెరిట్ ప్రమోషన్ స్కీమును యు.జి.సి. మరియు ఐ.సి.ఏ.ఆర్. వారు ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారమే అమలుజరుపుతున్నారు. కాబట్టి ఐ.సి.ఏ.ఆర్. సూచించిన 10 సంవత్సరాలను 8 సంవత్సరాలకు తగ్గించడం ఎంతవరకు సబబు అనేది మీరు కూడ తెలుసుకోవలసి ఉంది. రెండవది, మిత్రులు వెంకటరెడ్డిగారు "హౌజ్ కమిటీ రికమెండేషన్స్‌ను యాక్స్‌ెప్ట్ చేయడంలో ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతున్నది "అన్నారు. గత ప్రభుత్వంలో వారు కూడ రెండు సంవత్సరాలు మంత్రిగా పనిచేశారు. మరి వారి హాయంలో ఈ విధమైన అన్యాయం జరుగుతున్నప్పుడు హౌజ్ కమిటీని వేయకుండా, వెంటనే ఎందుకు యాక్షన్ తీసుకోలేదని అడుగుతున్నాను. వారు అయిదు సంవత్సరాలు పరిపాలన చేసిన తరువాత, ఇప్పుడు ఈ ప్రభుత్వం ఏమీ చేస్తున్నదంటే నేను ఏమీ సమాధానం చెప్పాలి అధ్యక్షా. నేను మనవి చేసేదేమిటంటే, హౌజ్ కమిటీ రిపోర్టును క్షుణ్ణంగా పరిశీలన చేసి, మిత్రులు వెంకటేశ్వరరావుగారు, విద్యాసాగరరావుగారు చెప్పినట్లుగా, మొత్తం ఎన్‌క్వైరీతో సహా రిపోర్టును సమగ్రంగా పరిశీలన చేసి, తప్పకుండా వెంటనే చర్య తీసుకోవడం జరగుతుందని ఈ సభకు హామీ ఇస్తున్నాను.

ప్రకటనలు

1. re: Nomination of Sri P. Janardhan Reddy on B.A.C.

Mr. Speaker:- I am to announce to the House that I have nominated Sri P. Janardhan Reddy, Leader, Congress Legislature party as Member of the Business Advisory Committee in place of Sri K. Vijaya Bhaskara Reddy.

2. re: Elections to the Financial Committees.

Mr. Speaker:- I am to announce to the House that the time and date for withdrawal of candidatures for the Financial Committees is extended upto 3.00 P.M. on 19.4.1995 (Wednesday) and election, if necessary, will be held from 9.00 A.M. to 2.00 P.M. on 25.4.1995 (Tuesday).

3. Seminar for Members of A.P. Legislative Assembly.

Mr. Speaker:- I am to announce to the House that Rajaji International Institute of Public Affairs and Administration

will conduct the Seminar on 'Assembly Practices and Procedures' for Members of Andhra Pradesh Legislative Assembly from 17th to 19th April, 1995. The inaugural session of the Seminar will be held at 4.00 P.M. today at Old Assembly Hall (Central Hall). Sri N.T. Rama Rao, Chief Minister will inaugurate the Seminar and Sri D.B. Kalmankar, Chairman, Karnataka Legislative Council will give keynote address. I will preside over the Seminar. All the Members are requested to attend the Seminar.

సంపూర్ణ మద్యనిషేధ శాఖ మంత్రి వివరణ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల వద్ద మద్యమును తీసుకొనివెళుతున్న లారీని స్వాధీన పరచుకొనుటను గూర్చి.

Sri T. Devender Goud:- On 12-4-1995 basing on credible information furnished to the Adll. Director General of Police and Commissioner of Prohibition & Excise the officials of State Task Force and Intelligence Wing under the supervision of its Asst. Commissioner intercepted one vehicle bearing No. HR 10 4092 at Jadcherla at about 2 P.M. while it was carrying 24,864 nip bottles of 'Kings Whisky' of 180 ML kept in 518 cartons from Great Glen Distilleries to Allagadda town of Kurnool District with fake documents as if it is carrying apple fruits from New Delhi to Madras.

The following four persons were accompanying the consignment and found in the Lorry.

1. Bahadur Singh S/o Inder Singh, Driver, aged 28 years.

2. Bahadur Singh, S/o Darsha Chand, Cleaner, Aged 25 years.

3. Balveender Singh, S/o Dharam Singh, Helper, Aged 25 years.

4. A. Ramakrishna Reddy, representataive of consignee, aged 25 years.

Further, the following six persons who are also a part of this crime (abettors) were shown as accused in the F.I.R.

5. Sudhakar Naidu, R/o Anantapur.
6. Krishna Reddy, R/o Allagadda.
7. Gopinatham, R/o Chittoor.
8. Lakshmaiah, R/o Parnapalli, Cuddapah District.
9. Gyani Gurmail Singh, R/o Delhi.
10. Gurcharan Singh, Owner of the Lorry bearing No. HR 10 4092.

A case was registered in P.R. No. 47/94-95, U/s 34 (a) of A.P. Excise Act and section 8 (b) of A.P. Prohibition Act, in Jadcherla Prohibition & Excise Station of Mahabubnagar District.

During the course of interrogation of the Driver and A. Ramakrishna Reddy it has come to light that the said accused was deputed by one Sudhakar Naidu of Anantapur and Gopinath of Chittoor who are the main organisers of the crime and the said consignment was meant for Krishna Reddy of Allagadda town. The said accused has also stated that previously one consignemnt of liquor was arranged by Gopinath of Chittoor and Sudhakar Naidu of Anantapur for one Laxminarayana of Parnapalli of Cuddapah District. The Driver has stated that the transporter of the consignment is Gurmail Singh of Delhi-Hyderabad Transport Company, Delhi and the truck was loaded with the said liquor at M/s Great Glen Distilleries, Madhya Pradesh.

Investigation in this case is in progress.

సంపూర్ణ మద్యనిషేధ శాఖ మంత్రి వివరణ: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల వద్ద మద్యమును తీసుకొని వెళుతున్న లారీని స్వాధీనపరచుకొనుటను గూర్చి.

10.00 (Sri P. Janardhan Reddy and Sri Ch. Vidyasagar Rao on their legs)

Mr. Speaker:- No clarifications after the statement.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను మీతో మనవి చేస్తున్నాను. దీనికి సంబంధించిన అంశం మీదనే అర్ధగంట వరకు సభ స్తాల్ అయింది. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు, కొన్ని పేర్లు చెప్పారు. వారి గురించి వివరంగా చెప్పండి. ప్రొహిబిషన్ మనం సమర్ధవంతంగా అమలు చేయవలసిన అవసరం ఉంది. ఏదో గోపినాథ్ అనీ, నాయుడు అని అన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారో కూడా చెప్పండి, సభ సమయం వృధా కాదు. ఇది స్మగ్లర్స్ కాని, ప్రజలు కాని అక్రమంగా రవాణా చేయడం లేదు. రాజకీయ నాయకులే చేస్తున్నారు కాబట్టి వారి పేర్లు చెప్పండి. రాజకీయ పార్టీల నాయకులమైన మనం జాగ్రత్త పడడానికి అవకాశం ఉంటుంది. ఇది సామాన్య ప్రజలు చేయడం లేదు, రాజకీయ పార్టీలే చేస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు టీరో అవర్.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నాకు క్వశ్చన్ అవర్ తరువాత అవకాశం ఇస్తానన్నారు.

Mr. Speaker:- After the statement, there won't be any clarifications.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు....

మిస్టర్ స్పీకర్:- ఒకసారి స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దాని మీద క్లారిఫికేషన్లు ఉండవు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మాట్లాడడానికి నాకు అవకాశం ఇస్తానని అన్నారు కదా?

Mr. Speaker:- Not on the subject. just brief me. You cannot discuss it. మీరు ఏమైనా మాట్లాడవలసి ఉంది అనుకుంటే నోటీసు ఇవ్వండి. Now, I am taking up Zero Hour.

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల వద్ద
మద్యమును తీసుకొని వెళుతున్న లారీని
స్వాధీన పరచుకొనుటను గూర్చి·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఈ నెల 12 వ తేదీన ఢిల్లీ నుండి మద్యానికు పోయే లారీ నెం· పాండ్· ఆర్· 10–4092····

మిస్పర్ స్పీకర్:– ఒకసారి స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీరు దానిమీన ఏదైనా చెప్పడానికి నేను ఎలా వీలయను·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– మీరు నాకు అవకాశం ఇస్తానని హామీ ఇచ్చారు·

మిస్పర్ స్పీకర్:– అప్పటికి మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇస్తారని నాకు ఇన్‌ఫర్మేషను రాలేదు· తరువాత ఇన్‌ఫర్మేషను వచ్చింది· When once the statement has been given, there is no question of giving permission. How can you raise and discuss the issue on which statement has been made?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– నాకు అవకాశం ఇవ్వండి·

శ్రీ నిమ్మల్· విఠల్‌రెడ్డి:– 304 క్రింద ఇస్తామని అన్నారు·

మిస్పర్ స్పీకర్:– 304కు వేరే నోటీసు ఇవ్వండి, నేను ఇస్తాను·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– మీరే చెప్పారు కదా నాకు అవకాశం ఇస్తానని·

మిస్పర్ స్పీకర్:– మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు కదా How can I allow

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– తమరే చెప్పారు కదా, నన్ను ఎలా వీలయండి·

Mr. Speaker:– Had the statement not been given, I would have permitted you. When once the statement has been made, no question of giving permission. మీరు వేరే నోటీసు ఇవ్వండి, పరిశీలిస్తాను·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– ఒక లారీ నెం· పాండ్· ఆర్· 10–4092·····

సంపూర్ణ మద్యనిషేధ శాఖ మంత్రి వివరణ: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల వద్ద మద్యమును తీసుకొని వెళుతున్న లారీని స్వాధీనపరుచుకొనుటను గూర్చి.

Mr. Speaker:- First tell me the rule position. ఒక సారి మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాతమీరు ఎట్లామాట్లాడగలరు?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నన్ను చెప్పనీయండి. అడ్జర్నమెంట్ మోషను ఇచ్చాము. అది మీరు రిజక్టు చేస్తామని చెప్పారు. దాని మీద మళ్లీ మిమ్మల్ని అడగడం జరిగింది అలా చేయమని. క్వశ్చన్ అవర్ తరువాత అలా చేస్తానని అన్నారు. ఇంకా ఏమి రూల్ చెప్పాలి?

Mr. Speaker:- I have already expressed my opinion. Under what rule, you can raise the issue? సబ్జక్టు మీద మినిష్టరు గారు స్టేట్‌మెంటు ఇచ్చారు. తరువాత ఆ ఇస్యూ మీద మీరు ఎట్లా రెయిజ్ చేస్తారు? మీకు అవకాశం ఇస్తానని నేను చెప్పేటప్పటికి మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తానని చెప్పలేదు. ఆ తరువాత ఇచ్చారు. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత కొంత ఇన్‌ఫర్మేషన్ హౌక్కు వచ్చింది. దాని మీద మీరు చెప్పదలచుకుంటే, 304కు నోటీసు ఇవ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము 304కు నోటీసు ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్:- అయితే పరిశీలిస్తాను.

Sri P. Ashok Gajapathi Raju:- You can admit under Rule 304. Notice under Rule 63 has already been rejected by you. The Minister has also made a statement. They can come under Rule 304. There is no problem. Government will not hide anything.

మిస్టర్ స్పీకర్:- 304 నేను అడ్మిట్ చేసి పోస్ట్ చేస్తాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- 304 క్రింద ఎలా చేయండి.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పేటప్పటికి మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇస్తారని నాకు తెలియదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మినిస్టరుగారు చెప్పింది వేరే ఉంది, నేను చెప్పేది వేరే ఉంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- అందుకనే 304 అడ్మిట్ చేసి పోస్ట్ పోన్ చేస్తాను, అప్పుడు మీరు డిస్కస్ చేద్దురుగాని.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే,....

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు మీరు రెండు నిమిషాలు మట్లాడినా, ఎంతసేపు మాట్లాడినా, ఏమి మాట్లాడినా, 304లో మాట్లాడే అవకాశం మీకు ఉండదు, ఇప్పుడెందుకు టైమ్ వేస్ట్ చేయడం?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మీరు 304 ఎలౌ చేస్తున్నానని అన్నారు, బాగుంది. అంతకు ముందు మీరే చెప్పారు కదా?

మిస్టర్ స్పీకర్:- నేను క్లారిఫై చేశాను కదా? మినిస్టరుగారు స్టేట్‌మెంట్స్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ కాని, క్వశ్చన్స్ కాని లేవు. 304 వెంటనే పోస్ట్ చేస్తాను, అప్పుడు డిస్కస్ చేయండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇదంతా ఎం.ఎల్.ఎ. గారిని రక్షించాలన్న ఉద్దేశ్యంతోనే చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా సంపూర్ణ మద్య నిషేధం వేరు చెప్పి....

మిస్టర్ స్పీకర్:- ఇది మంచిది కాదు, అప్పుడు డిస్కస్ చేయండి. ఇప్పుడు జీరో అవర్: శ్రీమతి వై. సీతాదేవి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సర్, ఒక సజెషన్.

Mr. Speaker:- What is your suggestion ?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సర్, మేము పొద్దుట నుంచి కూడా మీకు సహకరించడానికి తయారుగా ఉన్నాము. మేము వాయిదా తీర్మానం ఇస్తే మీరు దానిని రిజెక్టు చేశారు. వేస్ట్ మీరేమన్నారంటే, క్వశ్చన్ అవర్ తరువాత దానిని అలౌ చేస్తాను,

కొంత సమయం ఇస్తాను, మాట్లాడండి, అన్నారు. తమ అనుమతి లేకుండా మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:- నేను అనుమతించాను. నా అనుమతితోనే మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు.

10.10 శ్రీ ఎం. కోదండరెడ్డి:- సరే సరే. మీ అనుమతి తీసుకుని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఉ. మనం ఈ శాసనసభలోనే ఈ ప్రొహిబిషన్ గురించి ఒక బిల్లు తెస్తున్నాము. ఈ ప్రొహిబిషన్ గురించి ఈ బిల్లును మనం పలా చర్చించుకొన్నాము. మద్యనిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మనం అనుకొన్నాము. ఇక్కడ మా గొంతు నొక్కినా, మనం చర్చించకపోయినా బయట మాత్రం పేపర్లు చాలా రాస్తున్నాయి. ముఖ్యమంత్రిగారు, స్వయంగా అన్నారు. ఎంత పెద్దవారైనా వాళ్లను శిక్షిస్తామని చెప్పినారు. అందువల్ల తమరు ఈ ఇస్యూను ఆపితే ప్రజలకు అనుమానాలు వస్తాయి. పెద్ద వాల్ల గురించి సభ చర్చించలేదనే అనుమానం వస్తుంది. కాబట్టి దయచేసి దీనిని 304 నిబంధన క్రింద కాకుండా ఇది చాలా ఇంపార్టెంటు ఇస్యూ కాబట్టి, దీంట్లో కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం జరుగుతావుంది, కాబట్టి దీని మీద సభలో చర్చించవలసిన అవసరం ఉంది. తమతో మనవిచేసేది ఏమిటంటే అర్ధగంట చర్చకు అవకాశం ఇస్తే సభా గౌరవ పెరుగుతుంది. దీని వల్ల ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. అన్నీ రాజకీయ పార్టీ వాళ్ల సహకారం అడుగుతున్నారు. మేము సహకారం ఇవ్వడానికి తయారుగా ఉన్నాము.

Mr. Speaker:- Kodanda Reddy garu, I am telling you that I cannot take up any other business except the listed business on the agenda. I am going as per the agenda. I am not going to take up any other thing. రేపు పోస్టు చేస్తున్నాము. అప్పుడు మీరు డిస్కస్ చేయండి. Let us not waste the time.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టుగా ఇప్పటి వరకు వచ్చినటువంటి సమాచారం మొత్తం మీ ముందు ఉంచాము. ఇన్వెస్టిగేషన్ ఇంకా జరుగుతా ఉంది. దీని వెనుక పెద్ద మనుష్యులు ఎవరైనాఉంటే తప్పనిసరిగా బయటకు లాగుతాము. ఏ రాజకీయపార్టీ వారైనా సరే ఖచ్చితంగా వారి మీద చర్య తీసుకొంటాము దీని పైన ఫర్థర్ ఇన్‌ఫర్మేషన్ ఇంకా చాలా రావలసిఉంది. వాటిని తప్పనిసరిగా తెప్పిస్తాము.

(అంతరాయం)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, కోదండరెడ్డిగారు చెప్పినట్లు మాకు ఏమీ అబ్జక్షన్ లేదు· మీరు కావాలంటే రేపు పోస్టు చేయండి· ప్రభుత్వం జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉంది· మా నాయకుడు ఇంతకుమునుపే ఎవరిని విడవిపెట్టే క్వొశ్చన్ లేదు, అట్లాగే తప్పు చేసిన వాళ్లను కాపాడే క్వొశ్చన్ లేదు అని చెప్పిన విషయాన్ని మీకు తెలియచేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– జనార్ధనరెడ్డిగారు సజెషన్ చెప్పండి· 304 రేపు తీసుకొంటాము· రేపు డిస్‌కస్ చేయండి·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఇది జడ్చర్లలో జరిగిన ఇన్‌సిడెంటు· లారీని పట్టు కొన్న విషయం 13వ తారీఖున పేపర్లో వచ్చింది· తెలుగుదేశం పార్టీకి సంబంధించినది· అధికారులను ట్రాన్స్‌ఫర్ చేశారు·

మిస్టర్ స్పీకర్:– రేపు వస్తుంది· మీరు రేపు డిస్‌కస్ చేయండి· రుపు 304 తీసుకొంటాము· ఇంటెర్రస్టు ఉంటే రేపు డిస్‌కస్ చేయండి· What is there? Do not interrupt the House. What more can I do? Tell me. I cannot permit you on this subject now. Under 304 I am taking it up tomorrow. Tomorrow you can discuss.

శ్రీమతి వై· సీతాదేవి (మదినేపల్లి):– అధ్యక్షా, గుడివాడ రెవిన్యూ డివిజన్‌లో ఎఫ్·సి·ఐ· వారు లారెజస్టు బఫర్ స్టాకు గోడౌను నిర్మించడం జరిగింది· గత 1 1/2 సంవత్సరం నుంచి గోడౌన్సులో లేబర్ కాంట్రాక్టు సోసైటీ అనేది ఒకటి ఉన్నది· వాళ్లను చేసుకోనివ్వకుండా వేరే ఒక వ్యక్తి హమాలీ కాంట్రాక్టర్ అని చెప్పి కోర్టు డైరక్షన్ తీసుకొచ్చి అతను లేబర్ కాంట్రాక్టర్ సోసైటీని క్వెవసం చేసుకోవడం జరిగింది·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– రేపు 304 తీసుకొంటాము·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా మీరు క్వొశ్చన్ అవర్ తరువాత ఇస్తామన్నారు·

మిస్టర్ స్పీకర్:– రేపు 304 వస్తుంది, డిస్‌కస్ చేయండి·

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, సంపూర్ణ మద్యపాన నిషేధం ప్రభుత్వం తేసుకురావడం జరిగింది. 1200 కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి పోయింది.

మిస్టర్ స్పీకర్:- రేపు డిస్కస్ చేయండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- * * *.

Mr. Speaker:- I am not allowing.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- * * *.

Mr. Speaker:- No. I am not allowing it. It will not go on record. The name will not go on record. No name raised by the Member will go on record. I am not allowing it. You discuss it under 304 tomorrow.

(Interruptions)

I am not allowing on the subject. Please co-operative with the Chair. Tomorrow I will take it up. Now I cannot give time.

(At this juncture, almost all the Congress-I Hon'ble Members were on their feet.)

Mr. Speaker:- Tomorrow I will take it up under 304. Please take your seats. Tomorrow 304 is there under which you can discuss in detail. I cannot give time now. I request you to please take your seats.

(అంతరాయం)

---

* * * Expunged as ordered by the Chair.

శ్రీమతి వై. సీతాదేవి:- అధ్యక్షా, గుడివాడలో లార్జెస్టు బఫర్ స్టాక్ గోడౌన్సు ఉన్నాయి. గత 1 1/2 సంవత్సరాలుగా నడుస్తున్న లేబర్ కాంట్రాక్టు సోసైటీని ఒక వ్యక్తి పని చేస్తున్నాడు. కోర్టు డైరెక్షన్ తీసుకొనివచ్చి దాన్ని స్వాధీనం చేసుకొని కంటిన్యూ అవుతున్నారు. అక్కడ ఉన్న మెంబర్సును తీసివేసి అతని లేబరును పెట్టి పని చేస్తున్నాడు. అలాంటిది 31-3-1995 నాటికి కోర్టు డైరక్షన్ కంప్లీట్ అయినాక కలెక్టరుగారు పర్సన్ ఇన్‌ఛార్జిని అపాయింటు చేశాక ఈ రోజు అతను అక్కడ సక్రమంగా పనిజరగడానికి ఎలా చేయనీయడంలేదు.

(అంతరాయం)

Mr. Speaker:- This type of co-operation is not necessary for me. Please take your seats. I cannot allow you. Once I have told you that I allow you under 304 and it is being taken up tomorrow you should not raise like that.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా డి.ఎస్.సి.ల ద్వారా సెలక్టు అయినవారితో 22 వేల టీచరు పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు కూడా ఇచ్చిందండీ.

(అంతరాయం)

Mr. Speaker:- Janardhana Reddy garu, I do not give time on the subject. I have clarified my position. Please do not interrupt the House.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి, కె. బాపిరాజు, శ్రీ గాదె వెంకటరెడ్డి, శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, జి.సి. దివాకరరెడ్డి, శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి, శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి, శ్రీ ఇ. పృథ్వీపరెడ్డి, శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి, శ్రీ ఎం. కోదండరెడ్డి, శ్రీ ఎం. శిఖామణి, శ్రీ జి. వెంకటరెడ్డి, శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి, శ్రీ డి. నాగేందర్, వీరందరూ స్పీకర్ పోడియం వద్దకు చేరారు.)

Mr. Speaker:- Please go back to your seats. No. I am not allowing. Please hear me. I am appealing to you all to go back to your seats. I have taken decision to take it up under 304 tomorrow but not today. Please take your seats.

10·20 Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, through ఉ· you, I appeal to the Congress-I Group Leader, Mr. P. Janardhana Reddy to kindly resume his seat and let the House run. Sir, they gave notice under adjournment motion and you have disallowed it. After that, you are pleased to take it up under 304. The Minister has made the statement. Therefore, it is unnecessary to waste the time of the House. I appeal to them to kindly co-operate with you to run the House.

(Interruptions)

Mr. Speaker:- I have said already that I am taking it up under 304 tomorrow. What more you want me to tell? Do not argue with me. Please take your seats. If you want to discuss it thoroughly you can discuss it under 304. I am requesting and appealing to you. On this subject I do not allow.

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:- మీకు చిత్తశుద్ధి వుంటే ఈ రోజే ఎలా చేయండి· డిస్కస్ చేద్దాం···

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- What more you want from me? On this subject I do not allow. Bapi Raju garu, you tell me. Please go to your seats.

(ఇంటరప్షన్స్)

(ఈ సందర్భంలో కాంగ్రెసు సభ్యులందరూ స్పీకరు గారి వెల్‌కు ఎదురుగా నిలుచొని 304 క్రింద ఈ రోజే డిస్కస్ చేయడానికి ఎలా చేయవలెనని పదే పదే అడగడం మొదలు పెట్టారు)

శ్రీ వి· నాగేశ్వరరావు:- మీద్వారా నేను కూడా జనార్ధనరెడ్డిగారికి ఎపీల్ చేస్తున్నాను· దయచేసి వారి వారి సీట్లకు వెళ్ళి కూర్చోవలసిందిగా కోరుతున్నాను·

(ఇంటరప్షన్స్)

మహబూబ్‌నగర్ జిల్లా జడ్జిల వద్ద
మద్యమును తీసుకొని వెళుతున్న లారీని
స్వాధీన పరచుకొనుటను గూర్చి·

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారూ మీరు కూడా కూర్చోండి· జనార్ధనరెడ్డి గారూ, మీరందరూ దయచేసి మీ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండని మరి మరి కోరుతున్నాను·

(స్పీకరుగారి విజ్ఞప్తి మేరకు కాంగ్రెసు సభ్యులందరూ వారి వారి సీట్లకు వెళ్లి కూర్చున్నారు)

బాపిరాజుగారూ 'జనార్ధనరెడ్డిగారూ', ఇక్కడవున్న వాళ్లందరు కూడా సీనియర్ మెంబర్సే. నేను 304 అడ్మిట్ చేసి, రేపు పోస్ట్ చేస్తున్నానని చెప్పాను· అందుకు ప్రభుత్వం కూడా ముందుకు వస్తే, ఈరోజే డిస్కస్ చేద్దామంటే ఎట్లా? మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత డిస్కస్ చేయడం వీలుపడదు· You quote me rule or precedent. When I allow you. This is not good. బాపిరాజుగారు, మీరు 10 సంవత్సరాలు నాకన్నా సీనియర్ మెంబరు· నాకన్నా ముందు నుండి వుంటున్నారు We have already wasted one hour. There is a lot of business to be transacted today.

శ్రీ కె· బాపిరాజు (అత్తిలి):– దయవుంచి మీరిచ్చిన రూలింగ్ ప్రకారం అప్పర్ స్టేట్‌మెంట్····

Mr. Speaker:- If you cannot co-operate with me I cannot co-operate with you.

శ్రీ కె· బాపిరాజు:– దయచేసి వినండి· దయచేసి ఒకసారి వినండి· వన్ మినిట్ సార్· రేపటికి రేపే పోస్ట్ చేస్తున్నానని అన్నారు· We are really grateful to you. దయచేసి ఒక నిముషము మా లీడర్‌ని మాట్లాడనిస్తే· It depends upon his integrity. Let him speak. అది రికార్డులోకి పోతుంది సార్· మంచి గాని చెడుగాని ఆయనకే వదలి పెట్టండి· ఒక నిముషము మాట్లాడనీయండి·

Mr. Speaker:- I cannot deviate from the rule. Whatever Party it is I cannot deviate from the rule or procedure. అందువల్లనే నేను ముందుగానే క్లారిఫయి చేశాను· మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇవ్వకపోతే I would have asked. Again, after statement.

సంపూర్ణ మద్యనిషేధ శాఖ మంత్రి వివరణ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల వద్ద మధ్యమును తీసుకొని వెళుతున్న లారీని స్వాధీనపరచుకొనుటను గూర్చి·

శ్రీ కె· బాపిరాజు:– అది మంచినో చెడునో ప్రజలకు వదలిపెడతాము· శాసన సభకు వదలి పెడదాం· ఒక మినిట్ టైం ఇవ్వండి· మంచి మాట్లాడితే అదృష్టము· చెడ్డ మాట్లాడితే భరిస్తాడు· ప్లీజ్ బేర్ విత్ మి·

Mr. Speaker:- Bapi Raju garu, you are a senior member. I am requesting you also. On this subject I cannot allow anyone even for one minute or one second. Please co-operate with me. This is Zero Hour. The Minister for Finance is on his legs. Please take your seats.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– బాపిరాజుగారూ మేము క్లియర్‌గా ఒప్పుకున్నాము· ప్రభుత్వము ఏ డిస్కషన్ కయినా సిద్ధంగా వుంది· దయచేసి మీరు కూడా, ఏదో అసెంబ్లీని జరగనీయకుండా చేస్తే, పబ్లిసిటీ వస్తుందని అంటే– అవిధంగా కాకుండా, దయచేసి అర్థం చేసుకోండి·

(ఇంటరప్షన్స్)

దయచేసి వినండి· విద్యాసాగరరావుగారు, పదే పదే·····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– దయచేసి కూర్చోండి· మినిస్టర్ ఈజ్ ఆన్ హీజ్ లెగ్స్·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– విద్యాసాగరరావుగారు పదే పదే పేర్లను గురించి అడిగారు, పేర్లన్నాయి, ఏ పొలిటికల్ పార్టీస్‌కు చెందిన వారో చెప్పమని కోరితే ఈ ప్రభుత్వము చెప్పడం లేదు సార్ అని అంటున్నారు· దీన్ని బట్టి మీరు అర్థం చేసుకోవచ్చు· ఎవరెవరు వున్నారో అందరి పేర్లు డిస్కస్ చేసుకొవచ్చు· ఇప్పుడు ఏదయితే 1260 కోట్ల నష్టము వస్తున్నదో దాని విషయంలో ఈ హౌస్‌లో వున్న వారందరమూ, ప్రజలందరి సహకారముతో ఆ నష్టాన్ని కంట్రోల్ చేద్దాం· దయచేసి దీన్ని రాజకీయం చేయకుండా, రాజకీయాలకు అతీతంగా మొత్తం పొహిబిషన్ ఇంప్లిమెంట్ చేయటానికి మీరందరూ సలహాలివ్వండి· రేపు 304 క్రింద ఎన్ని గంటలు అయినా సరే చర్చించి, ఆ సందర్భంగా మీ అమూల్యమైన సలహాలివ్వండి· పొగ్రాము ప్రకారం ప్రభుత్వము చిత్తశుద్ధితో సంపూర్ణ మద్యనిషేదాన్ని అమలు చేస్తుందని మనవి చేస్తున్నాను·····

(రూలింగ్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్, నాగేశ్వరరావుగారు మాట్లాడండి·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– వన్ మినిట్ ఎలౌ చేయండి·

మిస్టర్ స్పీకర్:– నాట్ అన్ దిస్ సబ్జెక్ట్·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– మేమిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ చాలా ప్రాముఖ్యముగల సబ్జెక్టు· ఎవరయితే ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మహబూబ్‌నగర్‌లో పట్టుకొన్నారో వాళ్ళందరిని బదలీ చేశారు· ఒక్కొక్క రోజుకూ అలస్యమయ్యే కొద్దీ, ఒక్కొక్క ఆఫీసరు మీద ప్రెజర్ తెచ్చి, పేర్లు రాకుండా, వాళ్లను బదిలీ చేయడం జరుగుచున్నది· అందువల్లనే ఈ రోజే డిస్కస్ చేస్తే బాగుంటుందని మేము తలంచాము· ఎందుకంటే అనవసరంగా అధికారులను బదిలీ చేస్తున్నారు· అటువంటప్పుడు ఎక్కడికెళ్లి సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు అవుతుంది సార్? స్ట్రిక్ట్‌గా అమలుచేసే అధికారులను బదిలీ చేస్తున్నారు·

Mr. Speaker:- Today I cannot take it up. Tomorrow you can discuss it under 304.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker, Sir, to put the records straight I would like to state that no Officer has been transferred. Purposefully, he is misleading the House.

Mr. Speaker:- Tomorrow you can dicsuss. Now, Zero Hour.

Sri P. Nageswara Rao:- I am appealing through you to the Opposition. All of us are jointly responsible. అధ్యక్షా, ఆ విషయాన్ని రేపు చర్చిద్దాం· మాకు అభ్యంతరం లేదు· నేను క్వాలిఫయిడ్ టీచర్స్‌కు సంబంధించి జీరో అవర్‌లో ఈ ఇస్యూని తెస్తున్నాను· సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి, డి·ఎస్·సి·ల ద్వారా సెలెక్ట్ అయిన 22 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని బయట సి·ఎం·గారు చెప్పారు· ఎక్కడ చెప్పినా నాకు అభ్యంతరం లేదు· ఆ 22 వేల పోస్టులతో

పాటుగా అంతకు ముందున్న క్వాలిఫైడ్ టీచర్స్‌కు సంబంధించి ఐదు సార్లు హైకోర్టు తీర్పు ఇచ్చింది. ట్రిబ్యునల్ కూడా తీర్పు ఇచ్చింది. ముఖ్యమంత్రిగారు ఇక్కడ ప్రతిపక్షములో వున్నప్పుడు - ఎన్నికల సందర్భములో 'నేను అధికారంలోకి వస్తే, వెంటనే క్వాలిఫయిడ్ టీచర్ల సమస్యను పరిష్కారము చేస్తానని, అన్నారు. ఇప్పుడు ఎట్లాగూ మీరు 22 వేల మంది టీచర్లను తీసుకొంటున్నారు. వారితోపాటు క్వాలిఫయిడ్ టీచర్లను కూడా, ఖాకీలు ఎక్కువగానే వున్నాయి కాబట్టి, భర్తీ చేస్తే బాగుంటుంది. చంద్రబాబునాయుడుగారు, నేను, అశోక్‌గజపతిరాజుగారు అందరం వెళ్ళాము ఎన్నికల సందర్భంలో కనుక దీనికి మనందరం జాయింట్‌లీ రెస్పాన్సిబుల్ అవుతాము. మొత్తం 39 వేల పోస్టులు ఖాళీలున్నాయి. ఈ క్వాలిఫయిడ్ టీచర్లు 2800 మంది వున్నారు. వీళ్ళను వాళ్ళతోపాటుగా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తమరు కూడా గతములో ఇక్కడ హౌస్‌లో వున్నారు. మీకు పంపిస్తున్నాను. క్వాలిఫయిడ్ టీచర్లకు కోర్టు తీర్పు ప్రకారం ఆటోమాటిక్‌గా ఉద్యోగాలు ఇమ్మని అడుగుతున్నాను. వాళ్లు 560 రోజుల నుండి సమ్మె చేస్తున్నారు. గిన్నీస్ బుక్‌లోకి వెళ్లే పరిస్థితి వుంది. ఇద్దరు ఇప్పటికే చనిపోయారు. చంద్రబాబునాయుడుగారు దీనిపై కూడా రియాక్ట్ అయితే మంచిగా వుంటుంది. How can we leave it at this juncture? Let them go on record.

మిస్టర్ స్పీకర్:- గాదె వెంకటరెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- చంద్రబాబునాయుడుగారు ఏమి చెబుతారో చెప్పనీయండి సార్. రికార్డులోకి వెళ్తుంది.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- గౌరవ సభ్యులు నాగేశ్వరరావుగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. తప్పకుండా పరిశీలన చేస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని అన్నారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తామని రామారావుగారు అన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి అమలు చేయండి. అంతేగాని, హైకోర్టు తీర్పును పరిశీలన చేస్తానని అనకూడదు.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- సుప్రీం కోర్టు 22 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయటానికి ఇంటరిమ్ ఆర్డరు ఇచ్చింది. క్వాలిఫయిడ్ టీచర్లను భర్తీ చేసే విషయం హైకోర్టులో పెండింగులో వుంది. కోర్టు తీర్పు వచ్చిన తరువాత, తప్పకుండా ప్రభుత్వము ఆలోచన చేస్తుంది.

శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:– 22 వేల మంది అధ్యాపకులకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన ఇంటిరిమ్ ఆర్డర్ ప్రకారంగా అప్పాయింట్ చేస్తామని ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్ చేశారు అంటున్నారు· ఈ క్వాలిఫైడ్ టీచర్స్ గురించి కూడా అడ్వకేట్ జనరల్‌గారు చాలా స్పష్టముగా చెప్పారు· రెండూ కూడా ఇంటర్‌లింక్ అయి ఉన్నాయి· ఈ రెండూ ఒకేసారి జరిగిపోతాయని ఇప్పుడు ఉన్న మీ అడ్వకేట్ జనరల్‌గారు చెప్పడం జరిగింది· మంత్రిగారి ఇబ్బంది నాకు తెలుసు·· ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్ చేస్తారు· మాకు తెలుసు· ఏదయినా మంత్రిగారూ, చంద్రబాబునాయుడుగారు కలిసి అస్యూరెన్స్ ఇస్తామని అనండి· లేకపోతే రేపు ఒక మీటింగు ఏర్పాటు చేయండి· మొత్తం రాష్ట్రి వ్యాప్తంగా ఎన్నో ఖాళీలు ఉన్నాయి· 10·30 ఉ·

శ్రీ చిక్కాల రామచంద్రారావు:– క్వాలిఫైడ్ టీచర్స్, సెలక్టెడ్ టీచర్స్‌కు ఇంటర్‌లింక్ లేదు· మేము అడిగింది సుప్రీం కోర్టులో ఇంటిరిమ్ ఆర్డర్ ఏమీ అడిగాము అంటే సబ్జెక్టు టు కండిషన్ ఫైనల్‌కి అని చెప్పేసి తాత్కాలికంగా 21 పోస్టులు సియమించుకోవడం కోసం రాష్ట్రి వ్యాప్తంగా డి·ఎస్·సి·ల ద్వారా ఇంటర్వ్యూలు పూర్తి అయినటువంటివి రాష్ట్రిములో విద్యా ప్రమాణాలను పెంచడానికి ఇబ్బందులు పడుతున్నాము కాబట్టి తాత్కాలిక ఉత్తరువుల కోసం ఎస్·ఎల్·పి· వేశాము· దాని మీద సుప్రీం కోర్టు వారు ఇంటిరిమ్ ఆర్డర్ ఇచ్చారు· అది 21 వేల పోస్టుల కోసం మాత్రమే సుప్రీం కోర్టు మాకు పర్మిషన్ ఇచ్చింది· క్వాలిఫైడ్ టీచర్స్ విషయం అది హైకోర్టులో ఇంకా పెండింగులో ఉంది·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పారు· ఆర్థిక శాఖామాత్యులు మాట్లాడడం లేదు· వారు ఇక్కడ ఉన్నప్పుడు మేము సమిష్టిగా సంబాషణల కోసం రంగారావుగారి దగ్గరకు అనాడు వెళ్లాము· దయచేసి ఆలోచించండి· చాలా రోజుల నుంచి పోస్టులు ఖాళీగా ఉన్నాయి· వీరు క్వాలిఫైడ్ టీచర్స్ అని అంగీకరించి నెగోషియేషన్స్ నడిపాము· దయచేసి ఆర్థిక శాఖామాత్యులు ఒక మాట చెప్పాలి· ఆర్థిక శాఖామాత్యులు బిగపడితే చెప్పలేని పరిస్థితిలో విద్యాశాఖ మంత్రిగారు ఉన్నారు· అనాడు అందరం కలిసి ఆందోళన చేశాము· దీనిని మానవతా దృష్టితో పరిశీలించండి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– కలక్టివ్ రెస్పాన్సిబిలిటీ –మా మంత్రిగారు చెప్పారు· ఏది ఏమైనప్పటికి ఇది మేజర్ ఇస్యూ· ఇక్కడికిక్కడే డెసిషన్ తీసుకొనే ఇష్యూ కాదు, ఆలోచిస్తాము·

శ్రీ కె· బాపిరాజు:– నాది జీరో అవర్‌ది – టీచర్స్‌ది ఈయన మాట్లాడతారు·

Mr. Speaker:– How can both get chance in Zero Hour?

శ్రీ కె. బాపిరాజు:- అంటే ఏపిల్ కాయలు బదులు బ్యాండీ కాయలు వచ్చాయి కాబట్టి దాని విషయములో మాట్లాడడం కోసం ఇప్పుడు 38 మంది ఎక్సయిజ్ సూపరింటెండెంట్స్ ట్రాన్సఫర్ చేశారని న్యూస్ ఉంది. ఎందుకంటే 38 మందిని అడ్మినిస్ట్రేటివ్ రీజన్స్ వల్ల ట్రాన్సఫర్ చేసుకోవచ్చు. కాని 38 మందిలో మహబూబ్‌నగర్ ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఎవర్నైతే ఎఫెక్టివ్‌గా పట్టుకున్నారో ఆయనను కూడా ట్రాన్స్‌ఫర్ చేశారని పిన్నాము...

మిస్టర్ స్పీకర్:- లేదని చెప్పారు కదా మంత్రిగారు.

శ్రీ కె. బాపిరాజు:- నేను అడిగింది పాత ఎక్సయిజ్ మినిస్టర్‌గారిని కాదు, ప్రెజెంట్ ఎక్సయిజ్ మినిస్టర్‌గారిని...

Sri P. Ashok Gajapathi Raju:— Speaker Sir, on hebalf of the Minister for Total Prohibition....

శ్రీ కె. బాపిరాజు:- నాయొక్క ఒపీనియన్ చెప్పడం తప్ప ఆన్సర్‌కి కాదు. 38 మందిలో ఈయనను కూడా ట్రాన్స్‌ఫర్ చేసింది ఎఫెక్టివ్‌గా పట్టుకున్నందుకు బహుమతా ఇది.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, what the Hon'ble Member said is taken note of. To set the record straight, in Mhaboobnagar nobody was transferred according to the information that we have. This is mischievous. We have noted and we will take action against whoever abuses the process of law. Sir, we are very clear that total prohibition has to be implemented at any cost in the State of Andhra Pradesh.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- సెలక్టెడ్ టీచర్స్ విషయములో 22 వేల మంది గురించి ముఖ్యమంత్రిగారి దగ్గర మీటింగ్ పెట్టడం....

Sri P. Ashok Gajapathi Raju:- Sir, is this Zero Hour? If so, what was the other issue?

Mr. Speaker:- This is with regard to the recruitment of qualified teachers, which has been asked by several Members.

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– సెలెక్టెడ్ టీచర్స్ విషయములో ముఖ్యమంత్రిగారి దగ్గర మీటింగ్ పెట్టి సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఇచ్చాక తీసుకుంటామని చెప్పారు· సుప్రీం కోర్టు జడ్జిమెంట్ వచ్చింది· 22 వేల మంది టీచర్స్‌ని రిక్రూట్ చేస్తామని చెప్పారు· ఎప్పటి నుంచి మొదలు పెడతారు· 4 వేల మంది క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారు· అదే విధంగా వారిని కూడా రిక్రూట్ చేస్తే బాగుంటుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను·

శ్రీ డి· రాజగోపాల్:– నేను ప్రస్తావించబోయే విషయం రెవెన్యూ శాఖ మంత్రి చంద్రబాబునాయుడుగారికి సంబంధించినది· వారు కాస్త ఇటు అటెన్షన్‌లో ఉంటే మాకు మంచిది·

Mr. Speaker:- He is in attention.

శ్రీ డి· రాజగోపాల్:– ఈనాడు రాష్ట్రములో వేలాది మంది రెవెన్యూ ఉద్యోగుల ఎమ్·ఆర్· వోలు, క్లర్క్స్, నెట్ వాచర్స్, హెడ్ గుమాస్తాలు, గుమాస్తాలు అదివారాలు, పండుగలు లేకుండా పని చేస్తున్నారు· తుఫానులు వచ్చినా, వరదలు వచ్చినా, అతివృష్టి, అనావృష్టి వచ్చినా రాష్ట్రం మొత్తం మీద పని చేస్తున్నారు· అలాగే ఎలక్షన్ వచ్చినా రెవెన్యూ వారి మీదే ఎక్కువ భారం పడుతోంది· శెలవు రోజులలో పనిచేస్తున్నా వీరికి ఎటువంటి పరిహారం ఇవ్వడం లేదు· వీరికి జి·ఎ·డి· స్కేల్స్ ఇవ్వాలని మొత్తం మీద డిమాండ్ ఉంది· రెవెన్యూ ఉద్యోగులు చాలా ఆందోళన చెందుతూ ఉన్నారు· వారికి కూడా రిప్రజెంట్ చేశాము· ఈ రెవెన్యూ ఉద్యోగులు శెలవులలో పని చేస్తున్నా దానికి అదనముగా

శాలరీ ఇవ్వాలి, అదే విధంగా రెవెన్యూ ఉద్యోగులకు జి·ఎ·డి· స్కేల్స్ ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఏదయితే రాజగోపాల్‌గారు చెప్పారో అది నోట్ చేసుకున్నాను, తప్పకుండా ఎగ్జామిన్ చేయిస్తాను·

శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:– వైస్సెన్‌సాగర్‌లో బుద్ధవిగ్రహ ప్రతిష్ఠాపన ఎంతో కష్టముతో, ఒకసారి మునిగిపోయిన తరువాత, జరిగిన సంగతి మీకు తెలుసు· దానితో చాలా మంది విదేశీయులు చాలా ఎట్రాక్ట్ అయినారు· కాని వీదేశీయుల్నెనటువంటి బౌద్ధ మతస్థులలో చాలా మందికి విగ్రహం యొక్క శిల్ప సౌందర్యం ఇంకా తృప్తి కలగడం లేదు· అది బహిర్గతం చేయడం జరిగింది· మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను· దానిని ప్రజలకు ఓపెన్‌గా ఉంచారు· దానికి ఇంకా ఏమ్నెనా మెరుగులు దిద్ది, లేక వెండి తొడుగు లాంటిది ఇంకా ఎక్కువ ఆనందం వచ్చే విధముగా విదేశాలలో ఉన్న బౌద్ధులకు, భారతదేశములో ఉన్న బౌద్ధులకు ఆనందం కలిగించే విధముగా ప్రయత్నం చేయండి· ఏజ్ ఇటీజ్ బుద్ధ విగ్రహం అంత కలర్‌తో ఉట్టిపడడం లేదు· ఇంత చేసినా ఇది పొరపాటని ఎవరికీ ఆపాదించడం లేదు· ఇంకా సౌందర్యంగా ఉండడానికి మరొక ప్రయత్నం

చేయకతప్పదు· చాలా మంది బాధతో ఉన్నారు· దానికి వెండి తొడుగు పెట్టి, కవర్ ,పెట్టి అవకాశం లేకున్నా, అవకాశం కల్పించుకొనే దానికి ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, we have noted. We will apply our mind to this suggestion.

10·40 శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చంద్రాయణగుట్ట):- తమరి ద్వారా ఫైనాన్స్ ఉ· మినిస్టర్‌గారికి మనవి చేస్తున్నాను· కులీ కుతుబ్‌షా అథారిటీ లాస్ట్ వనియర్ నుంచి సింకింగ్ పొజిషన్‌లో ఉంది· ఈ రొటిన్/ ఫోర్త్ క్వార్టర్‌కి రు· 112·50 లక్షలు రిలీజ్ చేశారు 28-12-1994· అది ఫోర్త్ క్వార్టర్‌కి రిలీజ్ చేసినా తరువాత టెలిఫోన్ మెసేజ్ వచ్చింది· దానిని కేన్సిల్ చేశారు· ఫైనాన్సియల్ ఇయర్‌తో ఎమౌంట్ లాప్స్ అయిపోతుంది· అది, ఈ ఫైనాన్సియల్ ఇయర్‌ది కలిపి ఇస్తే ఓల్డ్ సిటీలో కులీ కుతుబ్ షా అథారిటీ పనులు చేయవచ్చు· ఇప్పుడు పనులు అగిపోయాయి· కంట్రాక్టర్స్‌కి రు· 2·50 కోట్లు డ్యూ ఉన్నారు· కులీ కుతుబ్ షా అథారిటీ లాస్ట్ వనియర్ నుంచి పనీ చేయడం లేదు· 204 మంది ఎన్·ఎమ్·ఆర్స్ ఉన్నారు, 34 మంది ఆఫీసర్స్ ఉన్నారు· సంవత్సరానికి 80 లక్షల రూపాయలు వృధా అవుతోంది· ఇది వారికి జీతాల క్రింద ఇస్తున్నారు· దీనికిగాను ఒక అడ్మినిస్ట్రేటర్ లేరు· ఉన్న అతను రిటైర్ అయి 6 నెలలయ్యింది· అడిషనల్ కమీషనర్‌ని ఇన్‌ఛార్జి అడ్మినిస్ట్రేటర్‌గా పెట్టారు· కాబట్టి ఈ లాప్స్ అయన రు· 112·50 లక్షలను సెకెండ్ ఇష్యూలో ఇంక్లూడ్ చేసి ఇస్తారా అని ఆర్థిక శాఖా మాత్యులను కోరుతున్నాను· దాని గురించి వారిని చెప్పమనండి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను· మేము దానిని పరిశీలిస్తాము·

Sri Asaduddin Owaisi:- Speaker Sir, recently the City had heavy rain. In my Constitutency there is an open drain near Jahanuma which is about 4 feet depth. As a result of the negligence of M.C.H. it was not cleared. Whenever we have rainfall it is overflowing. As a result of its overflowing a small kid of about 8 years was yesterday stuck in that drain. Despite so many representations made to the Municipal Corporation of Hyderabad authorities no action has been taken. I personally told the authorities, but no action was taken. Sir, in Indiranagar water has entered into the houses. Yesterday a person died in Jahanuma, due to electrocution I have been contacting the authorities to go and retrieve that

body, but no action has been taken, If the Old City is neglected like this, we will be forced to launch a movement, because it has been crininally neglected. Sir, I request the Minister for Municipal Administration to make sure that this open drain is cleaned. Sir, another thing is electricity problem. It was stated that three hours power cut was there, but in fact it is for about 6 to 7 hours. In Banjara Hills and Jubilee Hills area there is no power shortage. I request the Minister for Power to ensure that there is no power cut beyond three hours, since there is no liasion between the Charminar Sub-station Officials and Sivarampalli Sub-Station officials.

శ్రీ జి. రామమోహన్ (గన్నవరం):- అధ్యక్షా, కృష్ణా జిల్లా, నూజీవీడు మండలం, వెంపాడు అగ్రహారం పరిధిలో వొలంలో ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు 4కి సంవత్సరాల పచ్చల సామ్రాజ్యంఅనే స్త్రీపై 25 మంది దాడి చేసి ఆమెను అనేక రకాలుగా హింసించి ఆమె బట్టలన్నీ ఊడదీసి, నోట్లో, చెవుల్లో, ముక్కులో కారంకొట్టి అంతటితో ఆగకుండా ఆమె మానంలో కూడా కారం వేసి తీవ్రంగా హింసించారు. ఆవిడ స్పృహ తప్పి కాలువగట్టున పడిఉంటే ప్రక్కవోలం రైతులు తీసుకువెళ్లి ఆవిడకు స్పృహను తెప్పించారు. ఆవిడను వారి బంధువులతోసహా పోలీసు స్టేషన్‌కి తీసుకువెళితే అక్కడ వారికి న్యాయం దొరకలేదు. అక్కడివారు నీకు తగిన శిక్ష పడిందని వ్యగ్యంగా ఆవిడను హేళన చేయడం జరిగింది. అసలు ఇది చిన్న తగాదా మూలంగా జరిగింది. ప్రక్కనున్న వోలంవారితో జరిగిన తగాదాను ఆస్కారం చేసుకొని ఇలా చేయడం జరిగింది. ఇది చాలా దారుణం. ముఖ్యమంత్రిగారికి తెలిసినప్పుడు పోలీసులు కేసును నమోదు చేయడం జరిగింది. రెండు ఎకరాల పోలమే ఆమెకు సంవత్సరం అంతా జీవనోపాధి. ఆ వోలంలో ఉన్న పుచ్చకాయ పంట అంతా ధ్వంసం చేయడం జరిగింది. ఆవిడ జీవనానికిగాను నష్టపరిహారం చెల్లించాలి. ఆమెను బాధ పెడుతుఉంటే అది చూడలేక ఆమె కొడుకు భయపడి పారిపోవడం జరిగింది. 12 రోజులయినా అతని ఆచూకి లేదు. ఆమె కొడుకు ఆచూకి కనుగొని, ఆమెకు నష్టపరిహారం ఇప్పించాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అర్జీల సమర్పణ

శ్రీ కె. బొజ్జి (భద్రాచలం):- అధ్యక్షా, ఖమ్మం జిల్లా భద్రాచలం మండలం, చెర్ల మండలంలో జి.సి.సి. సేల్స్ డివోలలో పనిచేసే హమాలీలకు ఇదివరకు మూడున్నర రూపాయలు ఇచ్చేవారు. వారు లోడింగ్, అన్‌లోడింగ్, చేసేవారు, తూకం వేసేవారు, ఏప్రిల్ 1వ తేదీ

నుండి వారికి రెండున్నర రూపాయలు ఇవ్వడం జరుగుతోంది· ప్రభుత్వ ఆర్డర్ వచ్చినందువల్ల ఒక రూపాయి తగ్గించడం జరిగిందని వారు చెబుతున్నారు· కాని ఏప్రిల్ 1వ తేదీ నుండి వారు రెండున్నర రూపాయలు కూడా తీసుకోవడం లేదు· వారంతా స్ట్రయిక్ చేస్తున్నారు· కావున దీనిని పరిశీలించి ఇంతకుముందు మాదిరిగా వారికి మూడున్నర రూపాయలు ఇవ్వాలని తమకు పిటిషన్‌ను పంపుతున్నాను· సివిల్ సప్లయి మినిస్టర్‌గారికి, ముఖ్యమంత్రిగారికి రెండు పిటీషన్స్ పంపుతున్నాను·

(పిటిషనును సభాపతికి అందజేసిరి)

మిస్టర్ స్పీకర్:– ఇవి పిటిషన్స్ కావు, రిప్రజెంటేషన్స్ మాత్రమే·

శ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, ఈ విషయాన్ని జీరో అవర్‌లో ప్రస్తావించాలని అనుకున్నాను· కానీ ఇది పిటిషన్ రూపంలో తమకు పంపుతున్నాను· ఆంధ్రప్రదేశ్‌లోని రైతాంగం ఈనాడు వడగండ్లవానవల్ల కరెంట్‌పోల్స్ విరిగినందువల్ల పంటలన్నీ కోల్పోయి తీవ్ర నష్టాన్ని ఏదుర్కోవలసి వచ్చింది· అందులో కరీంగనర్ జిల్లాలో నానియోజకవర్గంలో ములకనూరు, రామంచ, ముదిమాణిక్యం, పిగురుమామిడి, సీతారాంపురం, బొమ్మనపల్లి మొదలయిన గ్రామాలతోబాటు మెదక్ జిల్లాలో కూడా జరిగింది· దాదాపు 250 గ్రామాలలో రెండున్నర కోట్ల రూపాయలవరకు నష్టం జరిగింది· నల్గొండ జిల్లాలో 4 మండలాలలో విపరీతమయిన నష్టం జరిగింది· వెంటనే విచారణ జరిపి రైతులకు తగిన నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నాను·

(పిటిషనును సభాపతిగారికి అందజేసిరి)

శ్రీ కె· సుబ్బరాజు (విజయవాడ పశ్చిమం):– ఇది ఒక ప్రధానమయిన పిటీషన్· విజయవాడ నగరంలో 13వ తేదీన ముఖ్యమయిన సెంటర్‌లో మొనికా లాడ్జ్ ఓనర్ లాకా వెంగళరావును మధ్యాహ్నం 12 గంటలకు పోలీసువారు వచ్చి తమ జీపులో తీసుకువెళ్లడం జరిగింది· అప్పటి నుండి ఈనాటి వరకూ ఆయన ఎక్కడ ఉన్నారనేది తెలియని పరిస్థితి ఏర్పడినది· మొత్తం విజయవాడ నగరంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ పెద్ద ఎత్తున ఆయన కోసం ఆందోలన చెందుతున్న పరిస్థితి ఏర్పడింది· ఆయన భార్య ఒకనెల బాలింతరాలుగా ఉంది· ఆయన ఉన్నారా లేరా అనే ఆందోళన పరిస్థితి నెలకొని ఉంది· కావున లాకా వెంగళరావు జాడను సత్వరమే తెలిపి ఆయనను అప్పజెప్పవలసిందిగా అక్కడున్న వారంతా పిటిషన్స్ ఇవ్వడం జరిగింది· తమకు పంపుతున్నాను· వెంటనే దీని మీద చర్య తీసుకొని న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను·

(పిటిషనును సభాపతిగారికి అందజేసిరి)

శ్రీ వి· నారాయణరావు (మునుగోడు):– రు· 1200 కోట్ల జపాన్ సహాయంతో శ్రీశైలం ఎడమ గట్టు వద్ద నిర్మాణం అవుతున్న రెండవ పవర్ హౌజ్‌లో పని చేస్తున్న

750 మంది కార్మికులు, తమకు కనీస చట్టాన్ని అమలు పరచమని వారి వేతనాల గురించి సమ్మె చేస్తున్నారు· రోజుకు 13 లక్షల రూపాయల వడ్డీ మన ప్రభుత్వం చెల్లించవలసి వస్తోంది· 400 కోట్ల రూపాయల విలువైన యంత్రాలు ఆ ప్రాజెక్ట్‌కు వచ్చాయి· పని ఆగిపోయింది· మేమంతా ముఖ్యమంత్రిగారికి మెమోరాండం సమర్పించాము· ఇంతవరకూ ఏమీ అమలుజరగలేదు· కావున వెంటనే ఈ సమస్య పరిష్కారానికిగాను ఈ సమ్మెను విరమింపచేసి వారిని పనిలోకి పంపించవలసిందిగా కోరుతున్నాను· దానిని జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించి సత్వర చర్యలు తీసుకోవాలని పిటిషన్‌ను పంపుతున్నాను·

(పిటిషనును సభాపతిగారికి అందజేసిరి)

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: కె·సి· కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

డా॥ డి·ఎల్· రవీంద్రారెడ్డి (మైదుకూరు):– అధ్యక్షా, మొట్టమొదటిగా చాలా 10·50 కాలం నుండి కె·సి· కెనాల్ రైతులేకాకుండా హైచ్·ఎల్·సి ఎల్·ఎల్·సి రైతులు ఎంతో ఉ· ఆత్రంగా అసెంబ్లీలో తమ విషయాలను గురించి చర్చిస్తారని ఆత్రపడిన రైతులకు నా ద్వారా అవకాశం ఇచ్చారు· అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను· ఎప్పుడూ లేనంతగా హైచ్·ఎల్·సి·, ఎల్·ఎల్·సి·, కె·సి· కెనాల్ ఈ 3 కాలువల ద్వారా ఈ సంవత్సరం నీరు వదలకపోవడంతో రైతులు దాదాపు ఒక లక్ష ఎకరాల పంట పోగొట్టుకున్నారు· దీనికి కారణం వర్షాభావ పరిస్థితులు కానివ్వండి· ఏది ఏమయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం ఇందుకు కారణం· హైచ్· యల్·సి· కి తుగ్గభద్ర నుండి 32·5 టి·యం·సి· జలాలు రావలసి వుండగా, ఎప్పుడు చూసినా 26 లేక 27 టి·యం·సి· కంటే ఎక్కువ నీటిని వదలడం లేదు· అదే విధంగా యల్·సి·కి ·24 టి·యం·సి· నీరు రావలసి వుండగా 16 టి·యం·సి· నీటికంటే ఎక్కువ ఎప్పుడూ వదలలేదు· కె·సి· కెనాల్‌కు తుంగభద్ర నీరు వస్తుందా, రాదా అనే అందోళన ప్రజల్లో వుంది· ఈ సందర్భంగా కె·సి· కెనాల్ చరిత్రను ఒకసారి ప్రస్తావిస్తాను· 1863లో డచ్ కంపెనీ వారు ఈ కెనాల్ కట్టగా, 1882లో బ్రిటిష్ కంపెనీ వారు రు· 3 కోట్లకు దీన్ని కొనుగోలు చేశారు· ఆ తరువాత ఏ ప్రభుత్వాలు వచ్చినా ఆ కెనాల్‌ను పెద్దగా పట్టించుకోలేదు· ఆ కెనాల్‌కు రిపెయిర్స్ చేయించాలనీ కాని, మారిన పరిస్థితులకు, మారిన పంటలకు అనుగుణంగా మార్చాలనిగాని ఏ ప్రభుత్వం ప్రయత్నం చేయలేదు· అందువల్ల ఈనాడు టెయిల్ ఎండ్ ఆయకట్టుదారుల్లు సఫర్ కావలసిన పరిస్థితి ఏర్పడింది· కె·సి· కెనాల్ క్రింద రైతులు మొట్టమొదట· అంటే బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్ రాకముందు దాదాపు 69·9 టి·యం·సి· నీరు వాడుకునేవారు· కె·సి· కెనాల్‌కు నుంకేశుల వద్ద ఆనకట్ట కట్టినప్పటికి తుంగభద్ర డ్యాం లేదు అధ్యక్షా, రివర్ ఫ్లాస్ వస్తే ఆ నీటిని కడప, కర్నూల్ జిల్లాల రైతులు వాడుకుని పంటలు పండించుకునేవారు· 1956లో తుంగభద్ర డ్యాం వచ్చింది· అంతర్

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టిం తీసుకువచ్చిన విషయము: కె.సి. కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి.

రాష్ట్ర నదీ జలాల వివాదాలు రావడం ఫరిగింది. దానికొరకు కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ – బచావత్ ట్రిబ్యునల్‌గా యిది పాపులర్ అయ్యింది – ఏర్పాటు చేయబడింది. అంతకుపూర్వం 69.9 టి.యం.సి. నీరు వాడుకునే రైతులకు, ఆ ట్రిబ్యునల్ ద్వారా 39.9 టి.యం.సి. నీరు కేటాయించబడింది. అందులోను 29.9 టి.యం.సి. నీరు రివర్ ఫ్లాస్ ద్వారా వచ్చేది, 10 టి.యం.సి. నీరు టి.బి.డ్యాం నుండి రెగ్యులర్ ఫ్లో ద్వారా వచ్చేది. అంటే 69.9 టి.యం.సి. నుండి 39.9 టి.యం.సి. కి కుదించడం జరిగింది. అందులోని 29.9 టి.యం.సి. రివర్ ఫ్లో నుండి, 10 టి.యం.సి. నీరు టి.బి. డ్యాం ద్వారా రెగ్యులేటెడ్ ఫ్లో నుండి యివ్వబడుతుంది. ఈయొక్క 10 టి.యం.సి. నీటికి కూడా ఈ ప్రభుత్వం గండి కొట్టి వేరే విధంగా ఎలకేట్ చేసే పరిస్థితి వచ్చింది. అంటే 69.9 టి.యం.సి. వున్నదాన్ని 1995 – 96 యిరిగేషన్ యియర్‌లో జీరో టి.యం.సి.కి కుదించే ప్రయత్నం చేయడం – కె.సి. కెనాల్‌కు – చాలా అందోళనకరమని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ ఎలకేషన్ ప్రకారం 29.9 టి.యం.సి. రివర్ ఫ్లో కాకుండా, 10 టి.యం.సి. రెగ్యులర్ ఫ్లో ద్వారా నవంబర్ నుండి మే నెలవరకు ఉపయోగించుకోవమ్మను అని ఖచ్చితంగా బచావత్ ట్రిబ్యునల్ జడ్జిమెంట్‌లో వ్రాయడం జరిగింది. కానీ మన ప్రభుత్వం ఆ విషయంలో ఎందుకు చర్య తీసుకోలేదో నాకు అర్థం కావడం లేదు. నవంబర్ నుండి మే వరకు మనం ఉపయోగించుకోవలసిన నీటిలో యిప్పటికి 3 టి.యం.సి. నీరు కూడా మనం ఉపయోగించుకోలేదు. దయచేసి బెల్ కొట్టకుండా కొంత సమయం యివ్వండి. మా బాధను అర్థం చేసుకోండి. గత 25 రోజులుగా మా బాధను చెప్పుకోవాలని అనుకోవడం జరిగింది. కె.సి. కెనాల్ ద్వారా కడప, కర్నూలు జిల్లాలకు – ప్రత్యేకించి కడప జిల్లాకు – తుంగభద్ర నీరు సరిగా రావడం లేదని కృష్ణానది నుండి, అంటే శ్రీశైలం రిజర్వాయర్లో 885 ఫీట్ లెవల్ వాటర్‌వుంటే, ఒక ఫ్లడ్ ఫ్లో కెనాల్ తీసి ఈ నీటిని సిప్పుల వాగులో కలిపి అక్కడి నుండి రాజోలు ఆనకట్టుకు తెచ్చి, అక్కడ నుండి కడప జిల్లాకు సాగునీరు యిస్తున్నారు. 1988లో ఈ విధంగా నీటిని వదిలారు. అప్పటి నుండి కడప జిల్లా రైతులు అతికష్టం మీద ఒక పంట పండించుకునే అవకాశం వచ్చింది. గత సంవత్సరం, నేను ముందుగా మనవి చేసినట్లుగా వర్షాభావ పరిస్థితుల వల్ల, శ్రీశైలం రిజర్వాయర్ నిండకపోవడం వల్ల నీరు అలశ్యంగా రావడం జరిగింది. దాదాపు ఆగస్టు 15, 16 తేదీల్లో కృష్ణ నీటిని కె.సి. కెనాల్‌కు, ముఖ్యంగా కడప జిల్లాకు వదిలారు. ఆగస్టు 15 నుండి నవంబర్ 15 వరకు వదిలారు. ఆ తరువాత శ్రీశైలం రిజర్వాయరులో నీరు లేనందున, పవర్ జనరేషన్‌కు నీటి కొరత ఏర్పడుతుందనే కారణంగా నీటిని వదలలేదు. అప్పటి నుండి రైతులు ఎంత అందోళనపడ్డారన్నది ఊహకందని విషయం అధ్యక్షా, ఆ తరువాత రైతులు తుంగభద్ర నీటికోసం ఎంతో ఆవేదనతో ఎదురు చూశారు. ప్రభుత్వం ఈ విషయంలో జిల్లా కలెక్టరు ద్వారా ఒక ప్రకటన కూడా చేసింది. ఏప్రిల్ 15 వరకు

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: కె.సి. కాలువకు తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి.

17 ఏప్రిల్, 1995. 355

తుంగభద్ర నీరు యిస్తాము. ఖరీఫ్ పంటను ఎవరయితే వేసుకోలేదో వారు రబీ పంటను వేసుకోండి. అని ఆ ప్రకటన ద్వారా తెలిపారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మార్చి 31 వరకు నీరు వస్తుందని పాంఫ్లెట్స్ కూడా వేశారు. కృష్ణ నీరు రాక రైతులు ఆ విధంగా ఇబ్బంది పడ్డారు మంత్రిగారు యిచ్చిన రిప్లయ్ స్టేట్‌మెంట్‌లో యిన్ని క్యూసెక్కులు, అన్ని క్యూసెక్కులు అని అంటున్నారు. పేరుకుమాత్రమే వదిలారు. కానీ ఆర్.డి.యస్.కి ఎంత, యితర రిజర్వాయర్లకు ఎంత వదిలారనేది వివరణాత్మకమైన స్టేట్‌మెంట్ మంత్రిగారు యివ్వలేదు. సుంకేశుల ఆనకట్టకు 1000 క్యూసెక్కులు అని చెప్పారే తప్ప, ఎంతవరకు రియల్‌ైజ్ అయింది అనేది చెప్పలేదు. ప్రభుత్వం, యిరిగేషన్ శాఖ అధికారులు చెప్పిన మేరకు రైతులు పంటలు వేసుకున్నారు. తుంగభద్ర నీరు పూర్తిగా రాకపోవడం వల్ల, కృష్ణ నీరు కొంతవరకు రాకపోవడం వల్ల ఖరీఫ్ సీజన్‌లో కానివ్వండి, రబీ సీజన్‌లో కానివ్వండి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం యిచ్చిన లెక్కలతో పొంతన లేని విధంగా రికార్డులు వున్నాయి. కె.సి. కెనాల్ రికార్డ్స్‌ను, నంద్యాలలో కానివ్వండి, మైదుకూరులో కానివ్వండి పరిశీలించినట్లయితే 2.2.1995 నుండి 26.2.1995 వరకు ఒక్క చుక్క నీరు కూడా రానట్లుగా తెలుస్తుంది. తమ ద్వారా మనవి చేసేది ఏమంటే తుంగభద్ర నీరు కడప జిల్లాకు రాదు, రానివ్వరు, కొద్దో గొప్పో వచ్చినా పైప్రాంతం రైతులు లోతట్టు ప్రాంతాలకు రానివ్వరు. కర్నూలు జిల్లా విషయం మూసినట్లయితే పైప్రాంతంవారు, పాచ్.యల్.సి. వారు రానివ్వరు. అందువల్ల ప్రభుత్వం ఆషామాషిగా కాకుండా, సీరియస్‌గా ఆలోచించి ఒక కాంప్రెహెన్సివ్ స్కీమ్ పెట్టాలి. సీరియస్‌గా ఆలోచించాలని ఎందుకు చెబుతున్నానంటే, ఈమధ్య, రెండు, మూడు రోజుల క్రిందట ఒక జీ.వో.ను ప్రభుత్వం యిస్యూ చేసినట్లుగా తెలిసింది. కె.సి. కెనాల్‌కు రెగ్యులేటెడ్ వాల్ల 10 టి.యం.సి. వున్నదాన్ని పాచ్.యల్.సి.కి డైవర్ట్ చేస్తూ ఒక ఆర్డర్ యిచ్చినట్లు నాకు తెలిసింది. ఇది చాలా ఘోరమైన విషయం. 69.9 టి.యం.సి. నీటిని ఉపయోగించుకొని కడప, కర్నూలు జిల్లాలు –కె.సి. కెనాల్ ద్వారా – ఈనాడు జీరో నీటిని ఉపయోగించుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంలో బాగా ఆలోచించండి. 2 వేల సంవత్సరం తరువాత, బచావత్ ట్రిబ్యునల్ పరిమితి దాటిన తరువాత ప్రభుత్వానికి వాదించే అస్కారం వుండదు. ఈ పది టి.యం.సి. కాకుండా, మరో 12, 13 టి.యం.సి. వాటర్ కృష్ణ నుండి తెచ్చి కడప జిల్లాలో కొంత భాగం, మరియు కర్నూలు జిల్లాకు యిస్తారు.

కాని ఇప్పుడు మీరు 10 టి.యం.సి. డైవర్ట్ చేయవలసిన అవసరం ఎందుకు 11.00 వచ్చిందో ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఉ. సమాధానంలో నంద్యాల టౌనుకు నీళ్లు ఇస్తామని అన్నారు. నంద్యాల కాదు తుంగభద్ర నీళ్లు పేరుతో ఆ కెనాల్ వెంట సప్లీసాయిల్ వాటర్ పారుతోంది. డ్రింకింగ్ వాటర్ సర్టైన్ టౌన్స్ విల్ బి మెట్. నంద్యాల టౌన్‌కు కాదు కడప జిల్లాకు కూడా అవసరం ఉంది. సంకేశుల 1200 క్యూసెక్స్ అని ఇచ్చారు. రియల్‌ైజేషన్ ఎట్ సుంకేశుల కరక్టుగా

వస్తుందని అధికారులు చెప్పిన మాటలు నమ్మకండి. ప్రత్యేకంగా ఎవరినయినా పంపించి అసర్టయిన్ చేసుకోండి. నాకు తెలిసిన సమాచారం ప్రకారం ప్రస్తుతానికి 500, 600 కన్నా ఎక్కువ లేదు. 1200 క్యూసెక్స్ నుంచి 2000 లకు పెంచి కడపకు పంపించండి. ఇంజనీర్ ఇన్ ఛీఫ్‌ను, ప్రిన్సిపల్ సెక్రటరీగారిని ఢిల్లీకి పంపించాము వాటర్ రిసోర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మంత్రిగారితో మాట్లాడారని చెబుతున్నారు. దయచేసి ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమయిన శ్రద్ధ వొరవ తీసుకుని కర్నాటక ముఖ్యమంత్రి దేవగౌడగారితో మాట్లాడితే తప్ప కాదు. వారు క్యాటగారికల్ పెస్ సేట్‌మెంట్స్ ఇస్తున్నారు. తుంగభద్ర నీరు ఒక చుక్క ఇవ్వమని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం రైతులను తుంగభద్రా పరీవాహక ప్రాంతంలోని రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి పరిస్థితి ఉంది. ఈ మధ్య తెలుగు పేపర్లో చూశాము. కర్నాటక ముఖ్యమంత్రిగారు, ఆంధ్ర ముఖ్యమంత్రిగారు విమానంలో పోతూ మన ముఖ్యమత్రిగారు ఈ జలాల వివాదాల గురించి మాట్లాడితే మాట్లాడలేదని వచ్చింది. ఖచ్చితంగా ఈ ఇస్యూ కర్నాటక ముఖ్యమంత్రిగారితో చర్చలు జరిపి ఆంధ్ర రాష్ట్ర రైతుల ప్రయోజనాలను కాపాడాలని కోరుకుంటున్నాను.

Mr. Speaker:- Now, Tea-Break for 15 minutes.

(The House then Adjourned at 11.03 for Tea Break for 15 Minutes)

(The House reassembled at 11.16 A.M. after Tea Break for 15 minutes)

(Hon'ble Deputy Speaker in the Chair)

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:

కె.సి. కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి. (కొనసాగుతున్నది)

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, ముఖ్యంగా ఈనాడు రాయలసీమలో ప్రవహించే హెచ్. ఎల్.సి., ఎల్.ఎల్.సి. కె.సి. కెనాల్ పైన చర్చకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో హెచ్.ఎల్.సి.కి సంబంధించిన క్యాప్స్ కాపాడామని అన్నారు. మంచినీటి

సమస్యను పరిష్కారం చేశామన్నారు· ఇవన్నీ అధికారులు చెప్పిన మాటలు· ఇవన్నీ సత్యదూరం· ఎందుకంటే హెచ్·ఎల్·సి·కి సంబంధించి ఈ సంవత్సరం 14 సార్లు గండ్లు పడ్డాయి· ప్రతి సంవత్సరం షట్టర్స్ తీసి నీళ్లు రాకుండా చెరువులకు పంటలకు పెట్టుకుంటున్నారు· ప్రతి సంవత్సరం గండ్లు కొట్టి చేస్తున్నారు· ఈ విషయం అధికారులకు తెలుసు· కాని పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ చేసే ధైర్యం అధికారులకు, లస్కర్స్‌కు లేదు· కర్నాటక పోలీసు స్టేషన్‌కు ఇంజనీర్లు వెళితే మీరు ఇక్కడ కంప్లయింట్ పెడితే తరువాత రైతులు వచ్చి దాడి చేస్తారని, మేము కాపాడలేమని కాబట్టి ఇక్కడ ఏ మాత్రం కంప్లయింట్ చేయవద్దని అంటున్నారు· 14 సార్లు గండ్లు పడి ఖరీఫ్ పంట రాకపోతే ఐ·డి·బి· మీటింగు ఏర్పాటు చేసి అందులో జిల్లా అధికారులు, మంత్రులు ఎం·ఎల్·ఏలు పాల్గొన్నారు రెండవ పంటకు ఇస్తామని అంటే రైతులు నమ్మి నీళ్లు వస్తాయని రెండవ పంట వేసుకోవడం జరిగింది· మార్చి ఆఖరి వరకు నీళ్లు ఇస్తామన్నారు·· కాని ఫిబ్రవరి రెండవ తేదీకే నీళ్లు బందు చేయడం వల్ల ఎన్నో ఎకరాలలో పంట దెబ్బ తిని 10 శాతం పంట కూడా రాలేదు· పంట పొట్ట పోసుకునే సమయంలో నీళ్లు రాకుండా పోయాయి· రబీ పంట, ఖరీఫ్ పంట లేకుండా రైతులు నష్టపోతు ఇక్కడ ఇచ్చిన సెట్‌మెంట్‌లో పంటని కాపాడామని చెప్పడం సత్య దూరం· కర్నాటక ప్రాంతంలో హెచ్·ఎల్·సి· అక్కడ ప్రవహిస్తున్న దానిలో గతంలో కంటే 4 టి·ఎం·సి· లు వాటరు అదనంగా డ్రా చేశారు· నేను చెప్పడం కాదు· ఆ జిల్లాకు చెందిన తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు కూడా ఇక్కడ ఉన్నారు·. వారందరికి తెలుసు· అధికారులకు తెలుసు· అందరికీ తెలిసిన విషయాలను ఇక్కడ అవాస్తవాలుగా చెబుతుంటే అక్కడున్న రైతులను ఏ మాత్రం సంతృప్తి పరచలేమని మనవి చేస్తున్నాను·

ఏజెన్సికి సంబంధించికూడా కరువు పంట సందర్భంలో మోడరనయిజ్ చేస్తామని 11·20 చెప్పారు· రైతులు పంట పెట్టుకున్న తరువాత ఈ సారి నీరు సక్రమంగా యివ్వలేదు· ఉ· అక్కడ సరిహద్దు ప్రాంతంలో 725 క్యూసెక్కులు మాత్రమే డ్రా చేయడం జరిగింది· అక్కడ సక్రమంగా నీరు లేనందువల్ల దాదాపు 65 వేల ఎకరాల్లో పంటలు పెట్టుకున్న రైతాంగం నష్టపోయింది· ఎల్·ఎస్·సి·, హెచ్·ఎల్·సి·, ప్రాంత రైతులు నష్టపోయారనే విషయం తెలిసి వుండి కూడా ప్రభుత్వ ప్రకటన వాస్తవ విరుద్ధంగా యివ్వడం జరిగింది· మోడరన్నైజేషన్ చేసే విషయంలో కూడా కాలువ వెడల్పును తగ్గించారని చెప్పారు· ఎక్కడైనా కాలువ వెడల్పు చేయడం జరుగుతుంది· కాని తగ్గించడం జరగదు· యిది చాలా ప్రమాదకరమైన విషయము· కె·సి· కెనాల్ విషయంలో టెయిల్ ఎండ్ లాండ్సుకు నీరు అందడం లేదు· ముఖ్యంగా కడప, కర్నూలు ప్రాంత రైతులు ముందు నుంచీ చెప్పుతున్నారు గేజెస్ మోసం యివన్నీ చెపుతున్నారు· గవర్నమెంటు వారు సక్రమముగా విచారించి సరైన చర్యలు చేపట్టడానికి అవకాశాలు ఉన్నాయి· ఆ అవకాశాలను జారవిడిస్తే మాత్రము ఆ ప్రాంత రైతులకు తీవ్ర ద్రోహం చేసినట్లు

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:. కె·సి· కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

అవుతుంది· గేజింగ్స్‌లో సక్రమంగా నీరు రావు· నీరు వదలినప్పుడు ప్రతిసారి కర్నాటక రైతులు గండ్లు కొడుతున్నారు· ఇంత జరుగుతున్నాసరె దానిపై కంప్లయింటు ఇవ్వే పరిస్థితి లేదు· యిలాంటి దుర్భర పరిస్థితుల్లో కర్నాటక ముఖ్యమంత్రిగారు అంధ్ర ప్రాంతానికి ఒక చుక్క కూడా నీరు యివ్వమని ప్రకటించారు· ఎవరు అయితే విచ్ఛిన్నకర ప్రయత్నాలు చేస్తున్నారో పరోక్షంగా మద్దుతు యిస్తున్నారో వారిపై చర్యలు తీసుకోవాలి· కంబోళ్లు చేయడానికి క్రింది అధికారులుగాని, పోలీసులుగాని దానికి మూత్యం కొడ్డడరని మనవి చేస్తున్నాను· రాబోయే కాలంలో అయినాసరె సక్రమంగా టి·బి· డామ్ నుంచి రావలసిన వాటర్ వస్తుందాయని తెలుసుకోవడానికి శాసనసభ్యులతో ఒక కమిటి వేయవలసిందిగా మనవి చేస్తున్నాను· కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా ఒక కమిటీ వేశారు· ఆ కమిటీ ఒకసారి మూత్రము సమావేశమ్మైంది· మళ్లీ సమావేశము జరగలేదు· ఇలా కాకుండా, ఇయిదు మంది సభ్యులతో అధికార పక్షం, ప్రతిపక్ష సభ్యులతో ఒక కమిటీని వేసి, అందులో ఇద్దరు ఇంజనీర్లను చేర్చి తద్వారా కె·సి· కెనాల్, ఎల్·ఎల్·సి·, రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ ద్వారా రావలసిన వాటా నీటిని సక్రమంగా వచ్చేటట్లు చూడడానికి ప్రయత్నాలు చేయల్సిందిగా మవని చేస్తున్నాను· ప్రతి సంవత్సరము కూడా జూలై 15వ నీరు రావాలి· కాని ఆగస్టు వరకు కాని యివ్వరు· ఈ సంవత్సరం సెప్టెంబరు 15 తేదీ వరకు హెచ్·ఎల్·సి·లో నీరు రాలేదు· ముందుగానే కాలువ సరిగ్గా వుండదు· గండ్లు పడుతున్నాయి· సెప్టెంబరు 15న యివ్వడం వల్ల ఎంత డ్రా చేయాలో అంత డ్రా చేయడంలేదు· ఎలాంటి పరిస్థితుల్లోన్నైనాసరె, జూలై 15 తేదీ వరకు నీరు కాలువల్లో వచ్చేటట్లు చేయాలి· ఎందుకంటే, రిజర్వాయరు కర్నాటకలో ఉన్నది· మనవాటా సక్రమంగా రావాలంటే జూలై 15 నుండి వదిలేటట్లుగా చేయాలి· దీనితో హెచ్·ఎల్·సి· ఎల్·ఎల్·సి· కె·సి· కాలువ మోడరన్నైజేషన్ ప్రారంభించాలి· ఎల్·ఎల్·సి·, కె·సి· కెనాల్‌కు బడ్జెట్‌లో 40 కోట్ల రూ·లు కేటాయించారు· హెచ్·ఎల్·సి·కి సంబంధించి అంధ్ర రాష్ట్రంలో అత్యంత కరువు ప్రాంతంగా, భారతదేశంలో రెండవ వెనుబడిన ప్రాంతంగా అనంతపూర్ జిల్లా వుంది· హెచ్·ఎల్·సి· నది జలాలు ప్రవహించే కాలువ· దానికి మోడర్నైజేషన్ విషయంలో ఈసారి బడ్జెట్‌లో కేటాయించలేదు· ప్రపంచ బ్యాంకు రుణం కోరతా అంటున్నారు· దానికి సత్వర చర్యలు తీసుకోవాలి· రు· 70–80 కోట్ల ఖర్చు చేసి హెచ్·ఎల్·సి·ని మోడర్నైజ్ చేయండి· ధర్మవరం కాలువ, ద్వారా 10 టి·ఎం·సి·ల నీరు రావాలి· చివరగా ప్రభుత్వానికి మనవి చేసేది ఏమిటంటె, నీరు యిస్తున్నాము· పంటలు కాపాడాము, మంచి నీరు యిచ్చామని చెప్పారు· యిది వాస్తవము కాదు· గుంతకల్ లాంటి ప్రాంతంలో హెచ్·ఎల్·సి· ద్వారా 8 రోజులకు ఒకసారి త్రాగడానికి ఈనీరు యిస్తున్నారు· ఇలాంటి దుర్భర పరిస్థితిని కప్పిపుచ్చడానికి నీరు యిచ్చామని చెపుతున్నారు· ప్రజలను మభ్యపెట్టరాదు, ప్రజలు అన్ని గమనిస్తున్నారు· పూర్తిగా అవాస్తవాలతో కూడిన ప్రకటన చేశారు· వీరు – ప్రజలు,

హెచ్.ఎల్.సి. ప్రాంత రైతులు సమావేశమవుతున్నారు. గవర్నమెంటు న్యాయం చేయడం లేదు కాబట్టి, పంట నష్ట పరిహారం చెల్లించాలని కోర్టుకు పోతున్నారు. మార్చి 31 వరకు నీరు యివ్వవలసి వుండగా, ఫిబ్రవరి 2 కే ఆపారు. లక్షాలాది రైతులకు నష్టం జరిగింది. పంటలు కాపాడాము, నీరు యిస్తున్నామని అవాస్తవాలతో కూడిన ప్రకటన చేశారు అధికారులు యి విషయంలో తప్పుదారి పట్టిస్తున్నారని నేను మనవి చేస్తున్నాను. వారికి పంట నష్టపరిహారం చెల్లించడానికి వరద్యలు చేపట్టవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా నాకు అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ బి. రాజశేఖరరెడ్డి (నందికొట్కూరు):- అధ్యక్షా, తరతరాలుగా కరువు కాటకాలకు గురి అవుతున్న రాయలసీమ రైతాంగానికి ప్రజానీకానికి ఈ హెచ్.ఎల్.సి., ఎల్.ఎల్.సి., కె.సి. కెనాల్ తుంగభద్ర డామ్ నుంచి నీటిని సరఫరా చేసి అనేక కుటుంబాలను, అనేక గ్రామాలను బ్రతికిస్తున్నాము. వాస్తవంలో హెచ్.ఎల్.సి., ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కర్నూలు, అనంతపూర్ జిల్లాలో నీటిపారుదల సౌకర్యాలను కల్పిస్తూ, కర్నాటక రాష్ట్రంలో కూడా లక్షలాది ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాలను కల్పిస్తున్నది. అట్లాగే, ఎల్.ఎల్.సి కూడా కర్నాటక రాష్ట్రంలో పారి, కర్నూలు జిల్లాలో కూడా వేలాది ఎకరాలకు నీరు సరఫరా చేస్తున్నది. అదేరకంగా, తుంగభద్ర డామ్ నుంచి నీరు రిలీజ్ చేసినట్లయితే తుంగభద్ర నదిలోకి పోతుంది, అక్కడి నుంచి సుంకేశుల అనకట్ట నుంచి కె.సి. కెనాల్ ద్వారా నీటిసరఫరా జరుగుతుంది. దీనికి తోడు, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలోని వేలాది ఎకరాలకు నీటిసరఫరా జరుగుతుంది. మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపూర్, కడప జిల్లాలలో రైతుల యొక్క భవిష్యత్తు యినాడు యి తుంగభద్ర డామ్ మీద అధారపడి వుంది. యిది గమనించవలసిన విషయం. ఈనాడు హెచ్.ఎల్.సి. క్రింద కర్నూలు జిల్లాలో 12 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నది, తరువాత అనంతపూర్ జిల్లాలో ఒక లక్ష 68 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించడం జరిగింది. అదేరకంగా కర్నాటక రాష్ట్రంలో 2 లక్షల 80 వేల ఎకరాలకు ఆయకట్టును నిర్ణయించడం జరిగింది. అదేరకంగా, ఎల్.ఎల్.సి. క్రింద 62 వేల ఎకరాలకు కర్నూలు జిల్లాలో నీటిపారుదల సౌకర్యాలు కల్పిస్తూ, కర్నాటకలో 57 వేల ఎకరాలకు నీటిసరఫరా యినాడు అందిస్తున్నది. హెచ్.ఎల్.సి. క్రింద 2.80 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యము కల్పిస్తూ, కర్నూలు, కడప జిల్లాలకు నీరు యిచ్చి ఆదుకొంటున్నది కె.సి. కెనాల్. అదేరకంగా, ఆర్.డి.ఎస్. ద్వారా కర్నాటకలో 5 వేల ఎకరాలకు ఐ.డి. క్యాప్స్ తీసుకోవడానికి అవకాశం వున్నది. అదేరకంగా మహబూబ్‌నగర్ జిల్లాలో అలంపూర్, గద్వాల్ యి రెండు నియోజకవర్గంలో దాదాపు 17వేల ఎకరాలకు నీటి సరఫరా చేసే పరిస్థితులున్నాయి. టోటల్‌గా 12 లక్షల 31 వేల ఎకరాలు తుంగభద్ర డామ్ కెనాల్ సిస్టమ్ ద్వారా సాగు అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో 5 లక్షల 39 వేల

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: కె.సి. కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి.

11.30 ఎకరాలకు, కర్నాటకలో 7 లక్షల ఎకరాలకు యినాడు నీటిసరఫరా చేస్తున్నది. ఉ. తుంగభద్రాడామ్‌కు సంబంధించి ఒక తుంగభద్ర బోర్డు అని ఏర్పాటు చేయడంవల్ల యీ ఆంధ్రప్రదేశ్, కర్నాటకకు చెందిన రెండు రాష్ట్రాల మధ్య వున్న తుంగభద్ర బోర్డు అజమాయిషిలో నీటిసరఫరా జరుగుతూ వుంది. ఎవరికి ఎంత నీరు చెందాలనేది ఏనాడో నిర్ణయించడం జరిగింది. ఈనీరు తుంగభద్ర బోర్డ్ అజమాయిషీ క్రింద వదలబడుతుంది. సెంట్రల్ వాటర్ కమిషన్ ఛీఫ్ ఇంజనీర్ ఛెర్మన్‌గా వున్నారు. సి.డబ్ల్యు.సి. కేంద్ర ప్రభుత్వ అధీనంలో వుంది. వారి పేరు అగర్వాల్. వారే కన్వీనర్‌గా కూడా వున్నారు. సి.డబ్ల్యు.సి. యస్.ఇ. గారు సెక్రటరీగా వున్నారు. ఆంధ్రప్రదేశ్ తరఫున ఇ.యన్.సి (ఇంజనీర్ ఇన్ ఛీఫ్) మెంబర్‌గాను, కర్నాటక తరఫున సెక్రటరీ, ఇరిగేషన్ మెంబర్‌గాను వున్నారు. వీరి అజమాయిషిలో తుంగభద్ర డ్యాం నుండి ఏ కెనాల్‌కు ఎంత నీరు సరఫరా చేయాలనేది నిర్ణయించడం జరుగుతుంది. ఈనాడు తుంగభద్ర రిజర్వాయర్ పరిధిలో హెచ్.యల్.సి. లెఫ్ట్ బ్యాంక్ మెయిన్ కెనాల్ వున్నాయి. కర్నాటక రాష్ట్రంలో లక్షలాది ఎకరాల భూమికి నీటి సరఫరా చేసే కెనాల్ సిస్టంయిది. ఈనాడు హెచ్.యల్.సి.కి నీటి సరఫరా కావాలంటే రిజర్వాయర్ లెవెల్ 166 అడుగులు వుండాలి 16 వందల అడుగుల లెవెల్ వుంటే తప్ప నీరు పోయే పరిస్థితి లేదు. అదే విధంగా లెఫ్ట్ బ్యాంక్ మెయిన్ కెనాల్‌కు 1580 అడుగుల నీరు వుంటే తప్ప కెనాల్‌కు నీరు పారే పరిస్థితి లేదు. తుంగభద్ర కేవలం హెచ్.యల్.సి., లెఫ్ట్ బ్యాంకు మెయిన్ కెనాల్ లెవెల్స్ మెయిన్‌టెయిన్ చేసి అయొక్క రెండు కెనాల్స్ సిస్టమ్స్‌కు నీటి సరఫరా చేయడానికి పనిచేస్తున్నాదే తప్ప, కె.సి. కెనాల్ గురించి పట్టించుకోవడం లేదు. కె.సి. కెనాల్‌కు తుంగభద్ర నీటిని వదలితే హెచ్.యల్.సి. లెఫ్ట్ బ్యాంక్ మెయిన్ కెనాల్స్‌కు నీటిమట్టం తగ్గుతుంది. కాబట్టి, కెసి. కెనాల్‌కు నీటిని వదలకుండా ర్నెతాంగం పొట్ట కొట్టడం జరుగుతోంది. జనవరి 21 తేదీ నాడు ఐ.డి.బి. మీటింగ్ పెట్టారు. జిల్లా కలెక్టర్‌గారు శాసనసభ్యులు, అధికారులు, అనధికారులతో జరిపిన సమావేశంలో మాకు మాట యిచ్చారు ఏప్రిల్ 15 వరకు నీరు యిస్తాము అని. కానీ జరిగింది ఏమిటి? ఏప్రిల్ 15 వరకు కాదు కదా అసలు కె.సి. కెనాల్‌కే నీరు వదలని పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఇ.యన్.సి. గారు మెంబర్‌గా వుండి కూడా ప్రొటెస్టు చేయకుండా, లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కొరకు 1580 అడుగులు లెవెల్ మెయిన్‌టెయిన్ చేయాలని కర్నాటక వారు కోరినప్పుడు, అక్కడకు పోయి కన్‌సెంట్ యివ్వడం జరిగింది. కె.సి. కెనాల్‌కు నీరు రాకుండా చేయడం జరిగింది. ఈనాడు సుంకేశుల నుండి కడప వరకు ఒక్క మక్క కూడా నీరు లేకుండా అన్యాయం చేయడం జరిగింది. వేలాది మంది ర్నెతులు నష్టానికి గురి అయినారు. అదే రకంగా యల్.యల్.సి. పరిస్థితి కూడా అధ్వాన్నంగా తయారయింది. మనకు హక్కుగా రావలసిన నీరు రావడం లేదు. హక్కుగా 750 క్యూసెక్స్ నీరు రావలసివుండగా, 200, 300 క్యూసెక్కులకు మించి నీరు రావడంలేదు. పరిస్థితి పూర్తిగా విషమించింది. ముఖ్యంగా రెండు కారణాల వల్ల రాయలసీమ ర్నెతాంగం దెబ్బతింటోంది. మొదటి కారణం తుంగభద్ర బోర్డ్ పక్షపాత వైఖరి. మేము నీరు రానప్పుడు తుంగభద్ర బోర్డు ఛెర్మన్‌తో టెలిఫోనులో

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: కె·సి· కాలువకు తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

మాట్లాడినప్పుడు ఆయన నుండి వచ్చిన సమాధానం ఏమంటే మేము "కర్నాటక ఛీఫ్ మినిస్టర్ గారితో మాట్లాడి నిర్ణయం చేస్తాము" అని ఆనాడు మేము వ్రాతపూర్వకంగా చేయడం జరిగింది· తుంగభద్ర బోర్డు ఛెర్మన్ కర్నాటక ఛీఫ్ మినిస్టర్ చేతిలోనే, ఆంధ్రప్రదేశ్ ఛీఫ్ మినిస్టర్ చేతిలోనో, మరొక ఛీఫ్ మినిస్టర్ చేతిలోనో లేరనేది గుర్తు పెట్టుకోవాలి· ఆయన అటానమస్ నాలుగు కెనాల్ సిస్టమ్స్‌కు రెతులు దెబ్బతినకుండా నీరు సరఫరా అయ్యేవిధంగా చూడాలి· ఆయన ఆ రకంగా ప్లాన్ చేసి, అది నెరవేరేలా చేయాలే తప్ప ఛీఫ్ మినిస్టర్‌తో మాట్లాడి చెబుతామని చెప్పడం, అన్యాయం, అందుకని మేము నిరసన తెలపడం జరిగింది· తుంగభద్ర బోర్డులో మన తరఫున సరియగు అజమాయిషిలేదు· కె·సి· కెనాల్‌కు నీరు రాకపోయినా వీరు ప్రభుత్వానికి, ప్రజలకు తెలపడం లేదు· నీరు వచ్చేందుకు ప్రయత్నాలు చేయడం లేదు· ముఖ్యంగా తుంగభద్ర బోర్డులో తగుమార్పులు తీసుకురావడం అవసరం· తుంగభద్ర బోర్డులో సి·డబ్ల్యు·సి వారు యిద్దరు వున్నారు· స్వయంగా ప్రధానమంత్రి గారు రాయలసీమలోని నంద్యాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు· నంద్యాల నియోజకవర్గం మొత్తం నీటి పారుదల క్రిందకు వస్తుంది· మేము ఫ్యాక్స్ ద్వారా ప్రధానమంత్రిగారి అసిస్టెంటుతో ఈ విషయం మాట్లాడాము· ఒ·యస్·డి· గారికి మా నిరసన తెలపడం కూడా జరిగింది· అయన ప్రాతినిధ్యం వహిస్తున్న నంద్యాల నియోజకవర్గ రైతాంగం సమస్యలను దృష్టిలో వుంచుకొని, సి·డబ్ల్యు·సి· సభ్యులకు కానివ్వండి· చెర్మన్‌కు కానివ్వండి ఎప్పుడూ గ్రేడ్‌లెన్స్‌గాని, యిన్‌స్ట్రక్షన్స్ కాని యివ్వడం జరగలేదు· ప్రధానమంత్రిగారికి చీమ.కుట్టినట్లు కూడాలేదు·

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కె· రాంభూపాల్‌రెడ్డి(పాణ్యం):– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్, అధ్యక్షా, అక్కడ ఏమి జరిగిందో తమకు కూడా తెలుసు· ప్రధానమంత్రి మీద అభాండాలు వేయడం ఏమిటి?

శ్రీ బి· రాజశేఖరరెడ్డి:– అధ్యక్షా, తుంగభద్ర బోర్డు వారి అజమాయిషిలో వుంది· సి·బ్ల్యు·సి· వారి చేతిలో వుంది· అంతే తప్ప రాష్ట్ర ముఖ్యమంత్రి చేతిలో మెంబర్స్ లేరు· ఇది కేంద్ర ప్రభుత్వ అజమాయిషిలో జరగవలసిందే· మన ప్రధానమంత్రిగారు నంద్యాల లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు· వారికి చీమ కుట్టినట్టుగా కూడా లేదు· సర్వనాశనం అయినాము·

(ఇంటరప్షన్స్)

తుంగభద్ర బోర్డ చెర్మన్, సెక్రటరీ, వీరియొక్క పరాధీనం వల్ల, వారు తీసుకున్నటువంటి లోపభూయిష్టమైన నిర్ణయాల వల్ల ఈ రకంగా మనం అన్యాయానికి గురి అవుతున్నాం·

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: కె.సి. కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి.

ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వల్ల తుంగభద్ర బోర్డ్ ఏర్పడింది. మనం ప్రధానమంత్రిగారికి, రాష్ట్రపతికి విన్నపాలు చేద్దాం. ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకువెడదాము. వారిద్దరు నిర్ణయాలు తీసుకుంటే మన జీవితాలు బాగుపడతాయని, ఈ విషయం గమనించవలసిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా నేను చెప్పేది ఏమంటే ఒక వైపు కర్నాటక రైతులు దౌర్జన్యం చేస్తున్నారు. మరొకవైపు తుంగభద్ర బోర్డు సరిగా పని చేయడం లేదు. తప్పు మనదే. ఇ.యస్.సి.గారు హెచ్.ల్.సి. లెఫ్ట్ బ్యాంక్ మెయిన్ కెనాల్స్‌కు లెవెల్ మెయిన్‌టెయిన్ చేయడం కోసం మనలను బలి పశువులను చేసి అక్కడ సంతకం చేయడం జరిగింది. దీన్ని సవరించనట్లయితే వచ్చే సంవత్సరం మరీ దారుణ పరిస్థితులకు గురి అవుతాము. సాగునీరు కాదు కదా గుక్కెడు త్రాగునీరు కూడా లభించని పరిస్థితి ఏర్పడుతుంది కర్నూలు, నంద్యాల,. కడప టౌన్స్‌లో గుక్కెడు త్రాగునీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. అందరం కలిసి ఈ పరిస్థితిని చక్కదిద్దకపోతే ఖచ్చితంగా రాయలసీమ వాసులందరూ సర్వనాశం అయ్యే పరిస్థితి వుంది. అందరం కలిసి చేసుకోవాలి. అన్ని పార్టీల వారితో అఖిల పక్ష కమిటీని వేసి, ప్రధానమంత్రికి రాష్ట్రపతికి తెలియజేయవలసిన అవసరం వుంది. అందువల్ల అఖిల పక్ష కమిటీనే వేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికైనా ప్రధానమంత్రిగారిని కళ్ళు తెరవవలసిందిగా అన్యాయాన్ని అరికట్టవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

11.40 శ్రీ ఎం. శిఖామణి (కోడుమూరు):– అధ్యక్షా, తుంగభద్ర బోర్డులో జరుగుతున్న ఉ. అచకతవకలు రాయలసీమ వాసులూన మీకు తెలుసు. ఆ విషయంలో ప్రధానమంత్రిగారి మీద అభాండాలు వేయడం సమంజసం కాదు. కర్నాటకలో ఉన్న అధికారులు, తుంగభద్ర బోర్డులోని అధికారులు కుమ్మక్కైనీళ్ళు అమ్ముకొంటున్నారు. ఇటీవల జరిగిన ఐ.డి.బి. మీటింగులో కె.సి. కెనాల్ ద్వారా ఏప్రిల్ 15వ తేదీ వరకు నీరు ఇస్తామని చెప్పారు కాని జనవరి నెల తరువాత నుండి ఒక మక్క నీరు కూడా ఇవ్వలేదు. కోడుమూరు దగ్గర ఉన్న కెనాల్‌లో 350 క్యూసెక్కుల నీరు పారవలసి ఉండగా, 30, 50 క్యూసెక్కుల నీరు కూడ పారడం లేదు. కారణం ఏమిటయ్యా అంటే లీకేజ్ అని అధికారులు సమాధానం చెపుతున్నారు. ఎందుకు లీకేజ్ అంటే, కర్నాటకలో ఉన్న నీటిపారుదల శాఖాధికారులు, రైతులు కమ్మక్కై నీటిని అక్రమంగా వాడుకొంటున్నారని చెపుతున్నారు. ఈ విధంగా చేయడం వల్ల కర్నూలు జిల్లాకు చాలా అన్యాయం జరుగుతున్నది. నా నియోజకవర్గంలోని కోడుమూరు, బలగాం మండలాల్లో ఒక్క మక్క నీరు కూడ లేదు. పాపం జిల్లా కలెక్టరు కూడ శతవిధాల ప్రయత్నం చేసిన నీళ్ళు రావడం లేదు. దీనికి కారణం కర్నాటకలోని ఇంజనీర్లు నీటిని అమ్ముకొంటూ, కర్నూలు, కడప, అనంతపూర్ జిల్లాలకు అన్యాయం చేస్తున్నారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు నీళ్ళు ఇస్తామంటే పంటలు వేసుకొన్నారు. కాని నీరు ఇవ్వకపోవడం వల్ల పంటలు దెబ్బతిన్నాయి. రాయలసీమ

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: కె·సి· కాలువకు తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

పరిస్థితి మీకు తెలుసు· ముందే అక్కడి రైతులు పంటలు పండక బాధలుపడుతున్నారు· రైతులను కపాడేందుకు వారికి నష్టపరిహారం ఇవ్వాలని నేను జిల్లా పరిషత్ మీటింగ్‌లో డిమాండ్ చేసినప్పుడు తప్పకుండా ప్రయత్నం చేస్తామని మంత్రిగారు చెప్పారు, ఎక్కడో అన్యాయం జరగడం లేదు· మన దగ్గర అన్యాయం జరుగుతున్నది· మా ఎస్·ఐ·కి ఎన్నోసార్లు చెప్పాం– కోడుమూరు, ఎమ్మిగనూరు ప్రాంతాల్లో పంటలు పాడైపోతున్నాయని· మీకు ఒక ఎగ్జాంపుల్ చెపుతాను – ఒక డిస్ట్రిబ్యూటర్ క్రింద 240 ఎకరాల ఆయకట్టు ఉంటే, 600 ఎకరాల వరకు పండించుకోవడం వల్ల నాన్ – ఆయకట్టు విస్తీర్ణం పెరిగిపోతున్నది· నిన్ననే పేపర్లో కూడా మాశాం, కర్ణాటక రాష్ట్రంలో తుంగభద్ర నది క్రింద నాన్ –ఆయకట్టు 40 వేల ఎకరాల వరకు ఉందని పేపర్లో రావడం జరిగింది· దీనికి కారణం మన వాళ్ల అసమర్థత·

అట్లాగే కె·సి· కెనాల్ తీసుకొంటే, ఏప్రిల్ 15వ తేదీ వరకు నీళ్లు ఇస్తామని మీటింగ్‌లో చెప్పారు· సుంకేశుల వద్ద 1000 క్యూసెక్కుల నీరు ఉందన్నారు· నేను ఈ సుంకేశుల దగ్గరే ఉంటాను కాబట్టి నాకు తెలుసు· అక్కడ అంత నీరు లేదు· డ్యామ్‌కు 20 కి·మీ· దూరంలో స్లూయిస్‌లు ఉన్నాయి· ఏ స్లూయిస్ నుండి కూడ నీరు పారడం లేదు· కాని ఐ·డి·బి· మీటింగ్‌లో కలెక్టరుగారు చెప్పారు నీళ్లు ఇస్తామని· పామ్‌ప్లేట్ కూడా వేశారు· ప్రస్తుతం కె·సి· కెనాల్‌లో 5 టి·ఎం·సి·ల నీరు ఉంది· కనీసం ఆ నీటిని అయినా వదిలితే, నంద్యాల ఆళ్లగడ్డ, కోయిలకుంట్ల పట్టణాలకు మంచినీటి సమస్య తీరుతుంది· "అయ్యా మేము అన్ని చేస్తున్నాం· రాయలసీమ శాసనసభ్యులంతా కలిసికట్టుగా ఉందాం, ఇంతవరకు జరిగిందేదో జరిగిపోయింది, ఇప్పుడు అందరం కలిసికట్టుగా ఉంది పంటలను రక్షించుకోందామని" మంత్రిగారు చెప్పడం జరిగింది·రాయల సీమలో ఇప్పటికే రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు· కాబట్టి కర్ణాటక రాష్ట్రం నుండి తుంగభద్ర ద్వారా రావలసిన నీటిని తేచ్చే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మనవి చేసుకొంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను·

శ్రీ ఎన్· వరదరాజులరెడ్డి (పొద్దుటూరు):– అధ్యక్షా, బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో 130 సంవత్సరాల క్రితం కె·సి· కెనాల్‌ను నిర్మించడం జరిగింది· మొదట్లో ఈ కెనాల్ ముఖ్యోద్దేశం బోటుల ద్వారా వస్తువుల రవాణా మరియు ప్రయాణ సౌకర్యాల కోసం· కాలక్రమేణా, కె·సి· కెనాల్ ద్వారా ప్రవహించే నీటిని ఉపయోగించుకొని, కర్నూలు, కడప జిల్లాల్లో వ్యవసాయం చేసుకొనే విధంగా మార్చడం జరిగింది· 1962, 63, 64 సంవత్సరాల్లో కె·సి· కెనాల్ క్రింద ఉన్న టేయిల్– ఎండ్ ప్రాంతాలన్నింటికి నీరు

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: కె·సి· కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

ప్రవహించేది· ఇప్పుడు ఆ పరిస్థితి లేదు· గత నాలుగైదు సంవత్సరాలుగా కడప జిల్లాలో గతంలో ఉన్నంత ఆయకట్టు ఇప్పుడు లేదు· అంతకుముందు, రెండవ పంటకు కూడ నీరు లభించేది· ఇప్పుడు మొదటి పంటకు కూడ నీరు ప్రవహించడం లేదు· కె·సి· కెనాల్‌లో పారే నీటిని ఆధారంగా చేసుకొని ఘగర్ ఫ్యాక్టరీని కూడ నిర్మించుకోవడం జరిగింది· అయితే ప్రభుత్వం సరైన పంథాలో లేని కారణంగా, గత ఏడు, ఎనిమిది సంవత్సరాలుగా చెరుకు పంటలకు నీరు సరిగా అందకపోవడం వలన రైతులు చెరుకును పండించుకోలేకపోవడం వల్ల, వారు ఘగర్ ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేయలేకపోవడం వల్ల ఫ్యాక్టరీ ఆడని పరిస్థితి ఉంది· ఈ ఘగర్ ఫ్యాక్టరీని నీలుపుకోవాలంటే, రెండవ పంటకు కూడ కె·సి· కెనాల్ ద్వారా నీరు ఇవ్వవలసి ఉంటుంది·

130 సంవత్సరాల చరిత్ర కల్గిన కె·సి· కెనాల్‌ను, దాని క్రింద ఉన్న కాలువను ఆధునీకరించేందుకుగాను గత ప్రభుత్వం సుమారు 60 కోట్ల రూ·లతో పనులు చేపట్టడం జరిగింది· 1993–94వ సంవత్సరంలో జనవరి నెలాఖరు వరకు నీటిని ఆపుచేసి, కె·సి· కెనాల్ కాలువల పనులను చేపట్టడం జరిగింది· కడప జిల్లాలో 10 కి·మీ· కర్నూలు జిల్లాలో సుమారు 15 కి·మీ· దూరం వరకు ఆధునీకరణ పనులు చేపట్టారు· అయితే ఏప్రిల్ మాసం వరకు నీటిని విడుదల చేయడం వల్ల పనులు జరిగే దానికి అవకాశం లేకుండా పోయింది· గత సంవత్సరంలో నిర్మాణం చేయతలపెట్టిన పనులు పూర్తికాకుండా పోయినసంగతి మీకు తెలుసు· మిగిలిపోయిన పనులను ఈ సంత్సరం చేపట్టాలనే ఉద్దేశ్యంతో కంట్రాక్టరులున్నారు· ఈ పనుల కోసం ఈప్రభుత్వం జనవరి నెలలో కర్నూలు, కడప జిల్లాల శాసన సభ్యులతో ఐ·డి·బి· సమావేశాన్ని ఏర్పాటు చేసింది· అయితే కర్నూలు జిల్లా శాసనసభ్యులను మాత్రమే పిలిచి, ఏప్రిల్ 15వ తేదీ వరకు నీళ్లు ఇస్తామని తప్పుడు ప్రకటన చేసింది ఈ ప్రభుత్వం· అయితే తుంగభద్ర నదిలో ఏ మాత్రం నీళ్లు లేకపోయినప్పటికీ, కడప జిల్లాలో రెండవ పంటకు, సుమారు 17, 18 వేల ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పడంలో కడప శాసనసభ్యులకుకాని, ప్రజలకు కాని అర్థం కావడం లేదు· తుంగభద్ర, కృష్ణా నదులలో నీరు లేకపోయినా, ఏప్రిల్ 15వ తేదీ వరకు నీళ్లు ఇస్తామని చెప్పడం కేవలం ఆధునీకరణ పనులను వాయిదా వేయడం కోసమే తప్ప, ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని ఏ విధంగా నిలబెట్టుకొంటుందో నాకు అర్థం కావడం లేదు· నిజంగా ఏప్రిల్ 15 వరకు నీళ్లు ఇస్తామని చెప్పిన ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను· ఏప్రిల్ 15వ తేదీ వరకు నీరు ఇస్తామన్నారు కాని మా ప్రాంతంలో ఫిబ్రవరి మొదటి వారం వరకు మాత్రమే కె·సి· కెనాల్‌లో నీరు ప్రవహించింది, తప్ప ఇప్పటివరకు ఒక చుక్క నీరు లేదు· గత ప్రభుత్వం కె·సి· కెనాల్ ఆధునీకరణ పనులను చేపట్టే సమయంలో, కె·సి· కెనాల్ క్రింద ఉన్న గ్రామాలలో మంచి నీటి ఎద్దడి వస్తుందనే ఉద్దేశ్యంతో ముందుగానే ఆ ప్రాంతంలో బోర్లను వేసి, నీటి

సదుపాయాలను కలుగచేయడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వం డబ్బులు ఖర్చు 11.50 పెట్టకూడదనే ఉద్దేశ్యంతో, ఏప్రిల్ 15వ తేదీ వరకు నీళ్ళు ఇస్తామని చెప్పింది. కాని ఉ. ఫిబ్రవరి మొదటి వారం తరువాత ఒక్క గ్రామానికి నీరు రాలేదు. ఒక పంట కూడా పండలేదు. పొద్దుతిరుగుడు, వేరుసనగ, దోస పంటలు సర్వనాసనమైపోయాయి. అని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తేసుకొనివస్తున్నాను. కడప జిల్లాలో మైలవరం రిజర్వాయర్ ఉంది. పెన్నా నదీ నుండి వచ్చే నాలుగు టి.ఎం.సి.ల నీటిని, తుంగభద్ర నుండి వచ్చే మూడు టి.ఎం.సి.ల నీటిని మొత్తం ఏడు టి.ఎం.సి.ల నీటిని రిజర్వు చేసుకొనే విధంగా ఈ మైలవరం రిజర్వాయర్‌ను ఆధునీకరించడం జరిగింది. గత 3–4 సంవత్సరాలుగా మేము విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ మైలవరానికి రావలసిన ఈనీరు 4 టి.ఎం.సి.లలో సగం కాదు ముక్కాలి టి.ఎం.సి. లు మాత్రమే మైలవరానికి చేరుకుని నిలిచిపోతోంది తప్ప, ప్రభుత్వం ఏ ఉద్దేశంతో రిజర్వాయరు నిర్మించిందో ఆ లక్ష్యం మాత్రం నెరవేరడం లేదు. ఏదీ ఏమయినప్పటికి గాలేరు – నగరి ప్రాజెక్టుకు ఫండ్సు విడుదల చేయడం జరిగింది. గండికోట ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే గాలేరు కట్టినందుకు ఫలితం వుంటుంది. గండికోట లేకపోతే గాలేరు ఉపయోగం లేదు. గత ప్రభుత్వం జపాను ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపింది. ఆధునికీకరణకు వారు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం కూడా వారితో సంప్రదింపులు జరపాలి. వారిచ్చేందుకు సిద్ధంగా వున్నారు. ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వెంటనే చర్యలు చేపట్టాలి. గతంలో మీటింగు పెట్టినప్పుడు ఈ ఆధునీకీకరణ పనులు కర్నూలు జిల్లాలో రాజకీయనాయకులకు అందించే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు నట్లు చెప్పుకుంటే వినడం జరిగింది. ఏదిఏమయినప్పటికీ జపాను వారిచ్చే ఆర్థిక సహాయంతో ఈ ఆధునికీకరణ పనుల చేపట్టాలని, గతంలో పిలిచిన టెండర్లతో పనులు జరగడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):– అధ్యక్షా, పరిస్థితి చాలా దారుణంగా వుంది. గౌరవసభ్యులు చెల్లడించినట్లు చాలా తీవ్రమైన విషయం యిది. కారణం ఏమిటంటే నోటిదగ్గరకు వచ్చిన పంట పాడై పోయి రైతులకు కడుపు తరుక్కుపోయే పరిస్థితి వచ్చింది. ఎప్పుడో సమస్య వచ్చినప్పుడు తగులుకోవడం కాదు. ఇంతకు ముందు ఎన్నో సార్లు చర్చకు వచ్చింది. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుంది. ఇంగుకు నష్టపోయేది, బాధపడేది రైతులు. వారి పరిస్థితి దారుణంగా వుంది. ప్రభుత్వం ఏప్రిల్ 15 నాటికి నీరు యిస్తానంది కాని, ఫిబ్రవరి తరువాత కూడా అందకుండా పోయే పరిస్థితి వుంది. ఇప్పుడు మంత్రిగారు చెప్పబోయే స్టేట్‌మెంట్‌లో నీరు అందించలేకపోయినందువల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడం గురించి లేదు. రైతాంగాన్ని ఎవరు ఆదుకుంటారు? వారికి నష్ట పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వుంది. ఎల్.ఎఫ్.సి. ని మోడర్నయిజు అత్యవసరంగా చేయాల్సిన పరిస్థితి

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: కె·సి· కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

వుంది· లేకేజీలు, కాలువలకు గండ్లు పడటం – ఈ పరిస్థితులను దీర్ఘకాలికంగా ఆలోచించాల్సిన పరిస్థితి వుంది· మోడర్నయిజు చేయకుండా పోతే ఉత్తరోత్రా చాలా యిబ్బందులు కలుగుతాయి· తరువాత, సి·డబ్ల్యు·సి· తుంగభద్ర బోర్డును యక్టివేటు చేయాల్సిన అవసరంవుంది· అక్కడ లోకల్‌గా వున్న రైతాంగ ప్రయోజనం పట్ల ఆసక్తి లేని వాళ్లను అక్కడ కూర్చొబెడితే న్యాయం ఎట్లా జరుగుతుంది? ఇవి దృష్టిలో పెట్టుకుని రైతాంగానికి నష్టపరిహారం యివ్వవలసిన అవసరాన్ని సానుభూతితో ఆలోచించాలని మనవి చేస్తున్నాను·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి (అత్మకూరు):– అధ్యక్షా, మా రాయలసీమ పరిస్థితి ఎట్లా వుందంటే అటునీరు రాక పంటలు పండక, యిటు యింతకు ముందే చిక్కి, చితికిపోయినా రైతులుగా వున్నది· అంతో యింతో యింకా ఈ విధంగా స్నేనా వున్నామంటే అది కె·సి· కెనాల్ వల్లనే· కాని ఆ కె·సి· కెనాల్‌ను కూడా నేడు నిర్లక్ష్యం చేయడం జరుగుతోంది· రవీంద్రారెడ్డిగారు, రాజశేఖరరెడ్డిగారు కుండబ్రద్దలు కొట్టినట్లుగా చెప్పారు· మనకు న్యాయపరంగా రావలసిన ఈనీరు తీసుకోలేకపోవడం వలన యిటువంటి దుర్భర పరిస్థితి వచ్చింది· దీనికి కారణం అధికారుల అసమర్థత· నష్టపోతున్నది మాత్రం రైతాంగం· మా తుడిచెర్ల కెనాల్‌కి టెయిల్ ఎండ్ విలేజెస్‌కి రెండు వేల క్యూసెక్కుల నీరువస్తే తప్ప అందవు· మేము ఘగర్ కేన్, కాటన్, గ్రౌండ్‌నట్ పంటలు వేసుకున్నాం· మే నెలకు కూడా నీళ్లు రావడం లేదు· అధికారులు చెప్పిన దానిని నమ్మి పంటలు వేసుకున్నాం· రెండురకాలుగా నష్టపోయాము· ఇదేరకంగా వుందంటే ఒక కథ గుర్తుకు వస్తోంది·

ఒక రాజ్యంలో సమర్థుడైన వాడిని కాకుండా అసమర్థుడైన రాజును ఎన్నుకున్నందుకు కోపగించి దేవేంద్రుడు వేఘాలను పిలిచి వర్షాలు కురవకుండా ఆజ్ఞాపించాడట· కాని ఒక చెవిటి మేఘం మాత్రం వెళ్లి సకాలంలో కురిసిందట· తరువాత మిగతా మేఘాలన్నీ ఫిర్యాదు చేస్తే దేవేంద్రుడు దానిని ప్రశ్నించగా, ఆ చెవిటి మేఘం యిలా అందట· వర్షాలు పడకపోతేవారికి నష్టం ఏమీ వుండదు· వారు పొలాలు దున్నుకోరు, విత్తనాలు, ఎరువులు జల్లుకోరు· కాని ఒక వర్షం పడితే వాళ్లు పొలాలు దున్ని, విత్తనాలు, ఎరువులూ వేసుకుంటారు· ఆ తర్వాత వర్షాలు పడకపోతే వారికి రెండు రకాల నష్టం అందట· దేవేంద్రుడు సంతోషించాడట· ఆ రకంగా రెండు విధాల నష్టపోయాం· నీళ్లు వదలకపోతే మాకు బాధ వుండదు· కానీ చెప్పి, హామీల ప్రకారం చేయకుంటే నష్టపోతున్నాం· 12 సంవత్సరాల చరిత్రలో తెలుగుదేశం కంటే కాంగ్రెసులోనే రెండవ పంటకు నీళ్లివ్వడం జరిగింది· అధికారుల అసమర్థత వల్ల యిది జరుగుతోందని విన్నవిస్తున్నాము· కె·సి· కెనాల్‌ను ఆదునీకీకరించి, పిల్లకాలువలను సరైన విధంగా మళ్లిస్తే తప్ప ప్రజలను ఆదుకునే పరిస్థితి లేదు· దిగజారిపోయిన రైతుల పరిస్థితిని

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:– కె·సి· కాలువకు తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

17 ఏప్రిల్, 1995· 367

దృష్టిలో వుంచుకుని యిక ముందైనా యిట్టువంటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలనీ మనవి చేస్తున్నాను·

శ్రీ మసాల ఈరన్న (ఆలూరు):– గౌరవ సభ్యులు చెప్పినట్లు యిది కాంగ్రెసు, తెలుగుదేశం పార్టీలకు చెందిన సమస్య కాదు· మంచినీటికి చెందిన విషయం· మొట్టమొదట దత్తమండలాలుగా బళ్ళారి, అనంతపురం, కడప, కర్నూలు అని 4 జిల్లాలుండేవి· వీటికే తుంగభద్ర నీళ్ళు కేటాయించినట్లు నాకు తెలుసు· ఇంకా పెద్దలకు బాగా తెలుసు· దీనిలో బళ్ళారి జిల్లా కూడా మనదే· బళ్ళారిలో వుండే హోస్పేట మనది· డ్యాం మనది· సభ్యులందరికీ ఈ విషయం తెలియబరిచేకనే మనవి చేస్తున్నాను· ముఖ్యంగా బళ్ళారి, హర్పనలి, హడగలి, హోస్పేట, సండూరు, సిరిగుప్ప, హొరుగోడు, హూళ్ళగి, ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, రాయదుర్గం తాలుకాలు బళ్ళారి జిల్లాకు సంబంధించినవి· హోస్పేట కూడా అందులో వుంది· శాసనసభలో మనం ఎన్ని తీర్మానాలుచేసినా, మన ముఖ్యమంత్రిగారు వారికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా రాయలసీమకు నీళ్ళు యివ్వకుండా అడ్డుకుంటున్నారు· 1956లో రీఆర్గనైజేషనులో వాళ్ళు వాటిని తీసుకున్నారు· ప్రధానమంత్రిగారి నియోజకవర్గం నంద్యాలలో నీళ్ళు లేవు· త్రాగడానికి లేవు· పంటలు ఎండిపోతున్నాయి· ఆ విషయం ప్రధానమంత్రిగారికి తెలియదా?

(కాంగ్రెసు పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ అభ్యంతరం తెలియజేశారు·)

అసలా జిల్లాను వోగొట్టిందే కాంగ్రెసు పెద్దలు· వాస్తవం మీరిప్పుడు పట్టించుకోవడం లేదు అది పద్ధతికాదు అధ్యక్షా, నేను మనవిచేసేది, ఆ జిల్లా మనది· ఆ జిల్లాను 12·00 మ· వేర్చుకోడానికి ప్రధానమంత్రి వద్దకు వోవడానికి నిన్న టపాల్ కూడా రాశాను· ఆ జిల్లా మనకు వస్తేనే తుంగభద్ర నుండి నీళ్ళు వస్తాయి· లేకపోతే రావు· నీళ్ళ కోసం వీళ్ళు (కాంగ్రెసు శాసనసభ్యుల నుద్దేశించి) సత్యాగ్రహాలు చేశారా? ఒక్క చుక్క నీళ్ళు తెచ్చారా? వాళ్ళు సత్యాగ్రహాలు చేసినప్పుడు మీకు తెలియదా? ఇది కాదు పద్ధతి· వాస్తవంగా బళ్ళారి జిల్లా మనది· అదే గట్టి పాయింటు· పత్రికలు సర్వే చేశాయి· మేము సర్వే చేశాం· బచావత్ అవార్డు ప్రకారం నీళ్ళు రానే రావు· త్రాగడానికి కూడా నీళ్ళు లేక చాలా యిబ్బంది కలుగుతోంది· గ్రామాలు వలసపోయే పరిస్థితి వచ్చింది· అక్కడి రైతులు నష్టపోయారు అన్నది వాస్తవం అయినప్పటికి అది ప్రభుత్వం తప్పు కాదు·, నీళ్ళు కర్ణాటక వారు డైవర్ట్ చేసుకోవడం జరిగింది· త్రాగడానికి నీరు లేదు· కాబట్టి ప్రధానమంత్రిగారి నియోజకవర్గం కూడా అందులో వుంది కాబట్టి వారికి విజ్ఞప్తిచేసి, నీరు తెప్పించడానికి ప్రయత్నం చేస్తే తుంగభద్ర డ్యాం నీరు మనకు వస్తుంది తప్ప, లేకపోతే రాదు, మనకు న్యాయం జరగదు అని స్పష్టంగా ఈ సభాముఖంగా తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను·

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము:– కె·సి· కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

శ్రీ కె· రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం):– అధ్యక్షా, ఈ కె·సి· కెనాల్ రాయలసీమలోని కడప,. కర్నూలు, జిల్లాలకు జీవనాధారమయింది· అటువంటి కె·సి· కెనాల్ ఈరోజు నీళ్లు లేక ఎండిపోయింది· ఇది బాధాకరమయిన విషయమేగాని, ప్రభుత్వం·అక్కడి రైతులను పంటలు వేసుకొమని చెప్పడం వలన వారు వెడిపోవడం జరిగింది· డ్యాంలో నీరు ఉండేది లేనిది చూడకుండా రైతులకు ఏప్రిల్ 15 వరకూ నీళ్లు ఇస్తామని న్నారు· చెప్పి కూడా రైతులకు నీళ్లు ఇవ్వలేకపోవడం ప్రభుత్వ అసమర్థత, అధికారుల అసమర్థతా అని తెలియజేస్తున్నాను· కేవలం కాంగ్రెసు పార్టీ మీద, ప్రధానమంత్రి మీద మాట్లాడకుండా, కర్నాటక ద్వారా మనకు అన్యాయం జరుగుతోందనే విషయం···

శ్రీ మసాలా ఈరన్న:– ప్రధానమంత్రిగారికి కూడా తెలుసు· మీరు అట్లా మాట్లాడవద్దు· ఈరోజు ప్రెస్సిం మినిస్టరుగారి జిల్లాలో త్రాగడగానికి కూడా నీళ్లు లేవు· నోస్‌పేటకు డ్యామ్ ఎందుకు వెళ్లిందో నాకు తెలుసు···

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:– అధ్యక్షా, ఈరన్నగారు గుమ్మడికాయల దొంగ అంటే భుజాలుపట్టి చూసుకుంటున్నారు·

(శ్రీ ఈరన్నగారు మాట్లాడడానికి ప్రయత్నించసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈరన్నగారూ, దయచేసి కూర్చోండి·

డా· డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, రాయలసీమ ఎం·ఎల్·ఏలు నిరాహార దీక్ష చేశారు అన్నారు· చేశారా అన్నారు· ఈనాడు కేంద్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం· అక్కడ ప్రధానమంత్రిగారి నియోజకవర్గం కూడా ఉంది· అయితే వ్యవసాయానికి గాని, త్రాగడానికి గాని నీరులేక ఇబ్బంది పడుతున్నారు· తుంగభద్ర జాయింట్ బోర్డు నుండి నీరు రాకుండా చేస్తున్నారు· మీరు ఏమి చేస్తున్నారు అని వాల్లు అడుగుతున్నారు·

శ్రీ మసాలా ఈరన్న:– మీచేతగాని తనాన్ని మీరు ఎందుకు ఒప్పుకోరు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈరన్నగారూ, దయచేసి కూర్చోండి·

డా· డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, సమస్య తీవ్రతను అర్థం చేసుకోకుండా, ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకోవడంలో అర్థం లేదు· బళ్లారి

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:– కె·సి· కాలువకు తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

జీల్లాకు పంపడం తప్పు అని అంటున్నారు· Let this Assembly pass a resolution requesting the Central Government to reorganise the State so as to attach Bellary to Andhra Pradesh. We don't have any objection. మీరు అందరూ ఒప్పుకుంటే యూనానిమస్‌గా ఒక రిజల్యూషన్ పాస్ చేద్దాము· I am not casting aspersions either on Mr. Rama Rao or Mr. Deva Gowda or anybody. I am submitting to the House through you not to make this issue a political issue. This cannot be solved either by confrontation or by levelling charges in the Assembly. We know what happened in Karnataka and Tamil Nadu. There was law and order problem in both the States when the Tribunal gave its award about the utilisation of water. My request through you is to solve this issue through amicable solution with Karnataka. Let the chief Minister of Andhra Pradesh request the Chief Minister of Karnataka to allot the due share of water as determined byu the Tribunal. Let us not make this a political issue and suffer like Tamil Nadu and Karnataka permanently.

శ్రీ కె· రాంభూపాల్‌రెడ్డి:– ఇప్పుడు అక్కడ మన రైతులు పంటలు వెసుకొని నష్టపోయారు· ఇది పార్టీల సమిత్యం కాకుండా రైతుల గురించి ఆలోచిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను·

అది మన ప్రధాన మంత్రిగారు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం కాబటి అయన కూడా మన రెస్క్యూకు వచ్చి ప్రజల సమస్య తీర్చవలసిన అవసరం ఉంది కాబట్టి మనం అందరం ప్రధానమంత్రిగారికి విజ్ఞప్తి చేద్దాము· కేవలం కేంద్రం మీద ఆపాదించడం వలన లాభం ఉండదు· ఇక్కడ తెలుగుదేశం ప్రభుత్వం ఉంది· మీరు బాధ్యత తీసుకోవాలి· అంతేగాని కేంద్రాన్ని విమర్శిస్తూ, మీ చేతగాని తనాన్ని ఇంకొకరి మీద రుద్దడం సమంజసం కాదు·

(అంతరాయం)

తెలుగుదేశం ప్రభుత్వం కె·సి· కెనాల్‌కు నీరు ఇచ్చే ప్రసక్తి లేదని ప్రజలలో ఉంది· ఇదే పద్ధతి కొనసాగితే రాయలసీమలో మీరు తీవ్రమయిన పరిస్థితిని ఎదుర్కొంటారు·

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:– కె.సి. కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి.

12.10మ. శ్రీ ఎం. పెదరత్తయ్య:– అధ్యక్షా, ఈసమస్య తీవ్రమయినదే దానిని గుర్తించి దీనిని రాజకీయం చేయుండా, రాయలసీమ ప్రాంత రైతాంగానికి ఏవిధంగా మేలు చేయాలనేది అందరం కలసికట్టుగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నీటిని సప్లయి చేయడానికి ఏవిధంగా ప్రయత్నం చేసిందో నేను క్లుప్తంగా వివరిస్తాను. ముఖ్యంగా ఈ సంవత్సరం డ్యాంలో ఫుల్ కెపాసిటీలో నీరు లేకపోవడం, కార్నాటక ప్రాంతంలో అనాధరైజ్డ్ ఆయకట్టు డెవలప్ చేయడం, క్రాప్ ప్యాట్రిన్‌ను వయొలేట్ చేసి రెండవ పంటగా వెట్‌క్రాప్‌ను (మాగాణిపంట) వేయడం వలన మనకు రావలసిన నీళ్లు, రూల్స్‌కు విరుద్ధంగా రానివ్వకపోవడం వలన ఇటువంటి సమస్యను మనం ఎదుర్కోవడం జరుగుతోంది. ఈ కాలువకు బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం 35.5 టి.ఎం.సి.ల నీరు కేటాయించడం జరిగింది. 94–95లో 25.5 టి.ఎం.సి.ల నీరు మాత్రమే అందింది. తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ స్కీమ్ కాలువ – కృష్ణా జలాల వివాద ట్రిబ్యునలు అవార్డు ప్రకారం ఈ వ్యవస్థకు 32.50 టి.ఎం.సి.ల నీటిని కేటాయించడమయింది. 1994–95 సంవత్సరంలో దామాషా కేటాయింపు కేవలం 25.50 టి.ఎం.సి.లుగానే వుంది. ఆంధ్ర ప్రాంతంలో గండ్లు పడడంవల్లనూ, కర్నాటక ప్రాంతంలో కూడా కాలువకు గండ్లు, పెన్‌పింగులు మున్నగు వాటి మూలంగానూ, 1994 జూలై లగాయతు ఉద్దేశించినట్లుగా నీటిని సరఫరా చేయడనాకి వీలు పడలేదు. కేవలం 1994 నవంబరులో మాత్రము నీటిని సరఫరా చేయడానికి వీలు పడింది. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో 2100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని నిర్ణయించగా, సుమారు 1930 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేయడమయింది. నీటి విడుదలలో జాప్యం కారణంగా 1 లక్ష, 70 వేల ఎకరాల విస్తీర్ణంలో ప్రస్తుతమున్న పంటను కాపాడటానికై 31–3–95 వరకూ నీటిని సరఫరా చేయాలని ప్రతిపాదించడమయింది.

మంచినీటికోసమో అవసరమయ్యే మొత్తం నీటి పరిమాణాన్ని 31.50 టి.ఎం.సి. లుగా నిర్ధారించగా కేటాయించిన నీరు 25.50 టి.ఎం.సి.లుగా వుంది. ఫలితంగా 6.00 టి.ఎం.సి.ల నీటి కొరత ఏర్పడింది. ప్రభుత్వం పరిస్థితిని సమీక్షించి, 1994 ఖరీఫ్ కాలంలో తుంగభద్ర ప్రాజెక్టు దిగువ స్కీమ్ కాలువ వ్యవస్థకు ఆధునికీకరణ పనులను చేపట్టిన దృష్ట్యా ఖరీఫ్ కాలంలో నీటిని వినియోగించని కారణంగా దిగువస్కీమ్ కాలువ వ్యవస్థలో పోదుపుచేసిన నీటి నుండి 5.90 టి.ఎం.సి.లను విడుదల చేయడానికి ఉత్తరువు చేసింది.

ఈ విషయాన్ని తుంగభద్ర బోర్డుతో నిరంతరం సంప్రదించడం ద్వారాను కేంద్ర జలవనరుల శాఖ మంత్రి జోక్యం చేసుకోవడం ద్వారాను తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ స్కీమ్ కాలువ వ్యవస్థకు 5.63 టి.ఎం.సి.ల నీటిని విజయవంతంగా విడుదల చేయడానికి వీలుపడింది. ఎగువస్కీమ్ కాలువ వ్యవస్థ వెంబడి వున్న గ్రామాలలో మంచినీటి అవసరాలను తీర్చడంతోపాటు నీలువ పెర్లను కాపాడడానికి వీలు పడింది.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము:– కె·సి· కాలువకు తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

2· **తుంగభద్ర ప్రాజక్టు దిగువ స్థాయి కాలువ:**

కృష్ణా జలాల వివాద ట్రిబ్యునలు అవార్డు ప్రకారం, నీటి అవిరి నష్టాలుపోను, దిగువస్థాయి కాలువ వ్యవస్థకు 24·00 టి·ఎం·సి·లను కేటాయించడమయింది· 1994–95 జల సంవత్సరంలో దామాషా కేటాయింపు 18·906 టి·ఎం·సి·లుగా వుంది· ఇందులోంచి బోర్డు పరిమితికి మెబడి 20,000 ఎకరాల విస్తీర్ణానికి సాగునీటిని అందించడానికై 1·6·94 నుండి 30·11·94 వరకు ఖరీఫ్ పంటలకు 1·92 టి·ఎం·సి·లను తీసుకోవడం జరిగింది·

తుంగభద్ర ఆనకట్టలో, దిగువ స్థాయి కాలువ క్రింది పంటలకు చదలి పెట్టబడి, రబీ కాలానికి వినియోగించవలసినట్టి నిల్వ నీరు 16·977 టి·ఎం·సి·లుగా ఉంది·· ఈ నీటి పరిమాణం నుండి, తుంగభద్ర ప్రాజక్టు ఎగువ స్థాయి కాలువ, వ్యవస్థకు 5·90 టి·ఎం·సి·ల నీటిని మళ్ళించాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది· ఆ విధంగా వినియోగానికి ఉద్దేశించినట్టి నీటి నికర నిలువ 11·377 టి·ఎం·సి·లుగా ఉంది· 15–4–1995 వరకు 65·000 ఎకరాల విస్తీర్ణంలోని నిలువ మెరుల కోసం ఈ నీటిని విడుదల చేయవలసి ఉంది· 31–3–95 నాటికి 1·50 టి·ఎం·సి·ల నీటి అవసరానాకిగాను తుంగభద్ర ఆనకట్టలో 1·597 టి·ఎం·సి·ల నీరు ఇంకా లభ్యంగా ఉంది·

ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో విడుదల చేయడానికిగాను రూపొందించినట్టి నీటి పరిమాణం 725 క్యూసెక్కులుగా ఉంది· కాగా, జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలలో సగటున ప్రతిరోజు తీసుకోవలసిన నీరు వరుసగా 581 క్యూసెక్కులు, 536 క్యూసెక్కులు, 436 క్యూసెక్కులుగా ఉంది· 1995 ఏప్రిల్‌లో నీటి సరఫరా సుమారు 350 క్యూసెక్కులకు మరింత క్షీణించింది· ఈ కారణంగా ఆయకట్టు చివరి ప్రాంతాలకు నీటిని సరఫరా చేయడం చాలా కష్టం అయిపోయింది·

ముఖ్యంగా కర్నాటక ప్రాంతంలో మార్గమధ్యంలో నీటిని అక్రమంగా వినియోగించడంవల్లనూ, ఆంధ్ర ప్రాంతంలో కూడా అనధికారికంగా సాగునీటిని వినియోగించడంవల్లనూ ఈనీటి సరఫరాలో ఈ కొరత ఏర్పడింది·

వాక్కు కలిగి వున్న నీటి పరిమాణాన్ని ఆంధ్రప్రదేశ్ పొందేటట్టు చూడడానికై తుంగభద్ర బోర్డు ఛెర్మన్‌తోనూ, కేంద్ర జల వనరుల శాఖ మంత్రితోనూ కూడా చర్చించేందుకు సీనియర్ అధికారులను పంపడానికై ప్రభుత్వం చర్యలు తీసుకుంది· ఆంధ్రప్రదేశ్ డిల్లా పాలన అధికారులు కాలువ వెంబడి ముమ్మరమైన గస్తీని ఏర్పాటు చేశారు· కర్నాటక ప్రాంతంలో జలాలను అక్రమంగా తీసుకోవడాన్ని అరికట్టడానికై అదనపు

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:– కె·సి· కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

పోలీసు బలగాన్ని పంపించేందుకు సహకారం అందించే సిమిత్తం గౌరవనీయుల్నెన కర్నాటక ముఖ్యమంత్రిని నిరంతరం సంప్రదించడం జరిగింది·

తుంగభద్ర ప్రాజెక్టు దిగువ స్థాయి కాలువ వ్యవస్థకు నీటి సరఫరా కొరతను సంబంధించిన అన్ని విషయాల గురించి చర్చించడానికి, ఆయకట్టుకు అవసరమ్నెన నీరు సరఫరా అయ్యేటట్లు చూడడానికై హైదరాబాదులో 7·4·95న తుంగభద్ర బోర్డు ప్రత్యే పమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది·

3· <u>కర్నూలు కడప కాలువ:</u>

ఆర్·డి·ఎస్·తో సహా కె·సి· కాలువకు విడుదల అయ్యే నది జలాలుగా, కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునలు అవార్డు ప్రాతిపాదికన కేటాయించిన మొత్తం నీటి పరిమాణం 16·510 టి·ఎం·సి·లుగా ఉంది· 1994–95 జల సంవత్సరంలో, కె·సి· కాలువ మరియు ఆర్·డి·ఎస్·కు నదీ జలాల విడుదలల క్రింద చేసిన దామాషా కేటాయింపు 13·317 టి·ఎం·సి·లుగా వుంది· ఇందులో నుంచి 7·4·1995 నాటికి 9·416 టి·ఎం·సి·ల నీటిని వినియోగించుకోవడం జరిగింది·· 3·901 టి·ఎం·సి·ల నీటిని ఇంకా వినియోగించుకోవలసి ఉంది·

కె·సి· కాలువ క్రింత 82,243 ఎకరాల ఆయకట్టును, రబీ పంటల కోసం ఉద్దేశించడమయింది· ఈ విస్తీర్ణానికి 15–4–95 వరకు నీటి సరఫరా అవసరం అవుతుంది·

రోజు ఒక్కింటికి, 2 వేల క్యూసెక్కుల నీటి విడుదల కోసం సాగు నీటి శాఖ ఇంజనీర్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ సుంకేసుల ఆనకట్ట వద్ద 16–3–95 నాటికి నీటి సరఫరా 876 క్యూసెక్కులుగా మాత్రమే ఉన్నట్లు కనుగొనడం అయింది· దరిమిలా 21–3–95 నాటికి ఈ నీటి సరఫరాను 1000 క్యూసెక్కులకు పెంచడం జరిగింది· ఇది కూడా ఈవ్యవస్థ క్రింద నిలువ పెర్లను కాపాడడానికి సరిపడినంతగా లేదు·

పంటల అస్థిపరమ్నెన పరిస్థితి దృష్ట్యాను, నంద్యాల ప్రాంతంలో మంచినీటి కొరత దృష్ట్యానుకూడా 1995 మార్చి చివరి వరకు నదీ జలాల విడుదలను కనీసం 1.500 క్యూసెక్కుల మేరకు పెంచడానికై సాగు నీరు, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఇంజనీర్– ఇన్–చీఫ్ ఈ విషయం గురించి తుంగభద్ర బోర్డుతో సంప్రదింపులు జరిపారు, ఈ శాఖ నిరంతరం కృషి జరిపినందున, సుంకేసుల వద్ద నీటి సరఫరాను 1–4–95 నాటికి 1200 క్యూసెక్కులకు పెంచడం జరిగింది· అంతేకాకుండా, నీటి సరఫరా కొరత గురించి అట్టి

విడుదలలు సక్రమంగా జరిగేటట్లు చూచేందుకు తుంగభద్ర బోర్డు చర్యలు తీసుకోకపోవడం గురించి తుంగభద్ర బోర్డు ఛెర్మన్‌తోనూ, కేంద్ర జనవరుల శాఖ మంత్రితోనూ చర్చించడానికై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని, ఇరిజనేర్–ఇన్–చీఫ్‌ను న్యూ ఢిల్లీకి పంపించడం జరిగింది. ఫలితంగా ఈ సమస్యల గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఆంధ్రప్రదేశ్ రైతుల హక్కులను పరిరక్షించడానికై సుస్థిరమైన చర్యలు తీసుకోవడానికి గాను హైదరాబాదులో 7–4–95 మరియు 8–4–95న బోర్డు ప్రత్యేక సమావేశం జరిగినది.

వచ్చే సంవత్సరానికి కూడా కొన్ని శాశ్వతమైన పరిష్కారాలు అన్వేషించాలనే దృక్పథంలో మన మెంబరుగారుకొన్ని సూచనలు అక్కడ బోర్డులో పెట్టడం, వాటిలో కొన్నిటిని ఛెర్మన్‌గారు ఒప్పుకోవడం కూడా జరిగింది. అవి (1) డామ్ స్ట్రక్చర్స్‌కు 50 మీటర్ల దూరాన్ని ప్రొహిబిటెడ్ ఏరియాగా డిక్లేర్‌చేయమనిబోర్డు ఛెర్మన్‌గారు రికమండ్ చేయడం జరిగింది. (2) మన రాష్ట్రానికి వచ్చే నీటిని కర్నాటక రైతులు అక్రమంగా తీసుకోకుండా చూడడానికి సి.ఆర్.పి.ఎఫ్.ను పెట్టవలసిందిగా కూడా కోరండం జరిగింది. (3) కె.సి. కెనాల్ 2,000 క్యూసెక్కులు నీటిని ఇచ్చే విషయంలో, ఎల్.ఎల్.సి.కు 850 క్యూసెక్కుల నీరు విడుదల చేయమని ఇక్కడ జరిగిన బోర్డు మీటింగులో తీర్మానం చేయడం జరిగింది. ఇదే కాకుండా ఇంకా అనేకమైన ముఖ్య విషయాలను కూడా బోర్డు తీర్మానంలో పెట్టాలని ఆలోచనలో ఉంది.

ఇప్పటివరకూ 'లెఫ్ట్ బ్యాంక్ కెనాల్' కర్నాటక అధీనంలోనే ఉంది. తరువాత ఈ అనాధరైజ్డ్ ఆయకట్టు వయొలేషన్ ఆఫ్ క్రాప్ ప్యాటర్న్ వీటి అన్నిటిని కూడా కట్టుదిట్టంగా కంట్రోలు చేయవలసిన బాధ్యత బోర్డు మీదే ఉందని బోర్డు దృష్టికి తీసుకురావాలని ఒక ఆలోచన ఉంది. ఐ.డి.బి. మీటింగులో జిల్లాలలో రిలీజ్ చేయబోయే వాటర్ గురించి డిక్లేర్ చేసేముందు బోర్డు ఛెర్మన్‌తో కన్‌సల్ట్ చేసి, అక్కడ వాటర్ ఎవైలబిలిటీని బట్టి, పొజిషన్‌ను బట్టి ఐ.డి.బి. మీటింగులో నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది అనే ఆలోచనలోకూడా లోచనలో ఉంది. ఈ విధంగా వచ్చే సంవత్సరానికి కట్టుదిట్టంగా నీరు రాయలసీమ రైతాంగానికి సరఫరా చేయడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని నేను సభా పూర్వకంగా చెబుతున్నాను.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి (పత్తికొండ):– అధ్యక్షా, కె.సి. కెనాల్ క్రింద, ఎల్.ఎల్.సి. క్రింద, హెచ్.ఎల్.సి. క్రింద రైతులు ఇప్పటికే చాలా నష్టపోయారు. ఆ నష్టం ఎవరూ పూడ్చలేని నష్టం. రాబోయే కాలంలో ఇటువంటి నష్టాలు జరుగకుండా మనం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అందుకని మంత్రిగారు ఇది మళ్ళీ చర్చిత చరణం కాకుండా చూడాలి. అందుకుగాను రాబోయే కాలంలో ఇప్పటి నుంచి మనం కర్నాటక

12·20 మ· శాసన సభ్యులతోనూ, ఆంధ్ర రాష్ట్ర శాసన సభ్యులతోనూ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈబోర్డు, ఏరియాను వొల్నెరబిలిటెడ్ ఏరియాగా డిక్లేర్ చేసి, అక్కడ సి·ఆర్·పి·ఎఫ్· ను పెట్టడానికి ఇప్పటి నుంచి చర్యలు తీసుకోవాలి· గౌరవ మంత్రిగారు సంసిద్ధులుగా ఉండాలని మనవి చేస్తున్నాను· (2) లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కర్నాటక ఏరియాలో ఉంది· దానిని కర్నాటక నుండి కాకుండా బోర్డ్ పరిధిలోకి తీసుకురావాలి· (3) ఐ·డి·బి· మీటింగ్స్‌లో శాసనసభ్యులను కూడా ఆహ్వానించాలి· అలా అయితే ఎప్పటికప్పుడు నీటి పొజిషన్ గురించి తెలుస్తుంది· రాబోయే కాలంలో డ్యామ్‌లోని నీటి పొజిషన్‌ని బట్టి రైతులు ఏ పంటను పండించుకోవాలనేది చూసుకుంటారు· కాబట్టి ఈ ఐ·డి· బోర్డ్ మీటింగ్స్‌లో శాసన సభ్యుల ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంటేనేతప్ప న్యాయం జరగదు· కేవలం ఆఫీసర్స్ మీదనే ఆధారపడకుండా వారిని బ్లేమ్ చేయకుండా శాసనసభ్యులను అందులో ఇన్‌వాల్వ్ చేసే నీటి పొజిషన్ గురించి ఎప్పటికప్పుడు రైతులకు తెలియచెప్పే అవకాశం ఉంటుంది· కావున మంత్రిగారు దీనిని పరిశీలించవలసిందిగా తమద్వారా కోరుతున్నాను·

డా· డి·ఎన్· రవీంద్రారెడ్డి:– ఏప్రిల్ 15వ తేది అనే ప్రకటన ప్రభుత్వం ఇచ్చిందా లేదా? ప్రభుత్వం ఏప్రిల్ 15 తేదీవరకు కె·సి· కెనాల్‌కి, హెచ్·ఎల్·సి·కి, ఎల్·ఎల్·సి·కి నీరు ఇస్తామానిచెప్పి ఇవ్వకుండా పోయినప్పుడు వారంతా పంట నష్టపోయినప్పుడు నష్టపరిహారం ఇవ్వవలసిన అవసరం ఉందా లేదా? దయచేసి నష్టపరిహారం అనౌన్స్ చేయమని కోరుతున్నాను· రెండవది నేను చెప్పిన విషయం మంత్రిగారు వేరే విధంగా అర్థం చేసుకున్నారు· ఎల్·ఎల్·సి· నీరు డైవర్ట్ చేయడం కాదు, కె·సి· కెనాల్‌కి తుంగభద్ర డ్యామ్ నుండి 10 టి·ఎం·సి·ల నీరు రెగ్యులేటర్ సప్లయి అంటే Whenever there is shortae of water for the K.C. Canal ayacut areas. 29·9 టి·ఎం·సి· నీరు బచావత్ ట్రిబ్యునల్ అలాట్ చేసిందో అది రివర్‌లో వచ్చేనీరు· ఎవరి దయాదాక్షిణ్యాలమీద రాలేదు· దేవుడి దయాదాక్షిణ్యం మీద వచ్చేది రెగ్యులేటర్ సప్లయి 10 టి·ఎం·సి· నీటిని నవంబర్ నుండి మే వరకు ఉపయోగించుకోవాలని ఉంది· ఆ 10 టి·ఎం·సి· నీరు హెచ్·ఎల్·సికి డైవర్ట్ చేసిన మాట వాస్తవమా· ఇంకా మంత్రిగారికి అర్థం కావాలంటే నేను చెబుతాను· పి·ఏ·బి·ఆర్· అని అనంతపూర్‌లో డ్యామ్‌నే కట్టారు· ఈ రిజర్వాయరు కొరకు నీటిని ఎక్కడ చూపిస్తారని సెంట్రల్ వాటర్ కమీషన్ అడిగితే కె·సి· కెనాల్ నుండి ఈ 10 టి·ఎం·సి· నీరు తెని ప·ఇఏ·బి· ఆర్‌కి ఇవ్వడం జరుగుతుంది అని ఆనాడు పేపర్లలో వ్రాయడం జరిగింది· అప్పటి ఇంజనీర్స్· అప్పటి ప్రభుత్వం యొక్క ప్రాపకాన్ని సంపాదించుకునేందుకు ఆనాడు 10 పి·ఏ·బి· నీరు చూపించారు· ఈనాడు ముఖ్యంగా రాయలసీమకు సంబంధించి కర్నూలు, కడప ప్రాంతాల రైతుల పొట్టగొట్టే విధంగా ఈ 10 టి·ఎం·సి·ల నీరు కూడా హెచ్· ఎల్·సి·కి ఇస్తూ ఆర్డర్ రెండు మూడు రోజుల క్రితం ఇచ్చారని తెలిసినది· ఈ విషయాన్ని క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను·

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:– కె·సి· కాలువకు తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి· - 17 ఏప్రిల్, 1995· 375

మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం మ్మెరులను కాపాడతామంటున్నారు, ఎక్కడో మూపించమనండి, హెచ్·ఎల్·సి· క్రింద 60,000 ఎకరాలు, ఎల్·ఎల్·సి క్రింద 20,000 ఎకరాలు, కె·సి· కెనాల్ క్రింద 60,000 ఎకరాలు దాదాపు మొత్తం 1,40,000 ఎకరాలు ఎండిపోయింది· దీనికిగాను వారికి నష్టపరిహారం చెల్లిస్తారా?

శ్రీ కె· రామకృష్ణ:– మంత్రిగారు స్టేట్‌మెంట్ తెలుగులో ఇవ్వడం జరిగింది· సక్రమంగా నీరు రావడం లేదు· గండ్లు కొడుతున్నారని చెప్పారు· తమద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఒక అఖిల పక్ష కమిటిని 5 గురు ఎమ్·ఎల్·ఎ·లతో అయినా లేదా తక్కువ మందితో అయినా ఏర్పాటుచేసి దీనిని అంతా స్టడీ చేయడానికి అవకాశం కల్పించమనండి· ఇంతకుముందు కూడా ఇరిగేషన్ పద్ధుల మీద చర్చ జరిగినప్పుడు మేము అడిగాము, ఇప్పుడుకూడా అడుగుతున్నాము· ఇది అంత పెద్ద ఖర్చుతో కూడిన పని కాదు· ఈపని చేయడానికి ఎందుకు ఒప్పుకోవడం లేదో మాకు అర్థం కావడం లేదు· కనీసం ఇప్పుడయినా అంగీకరించాలని మనవిచేస్తున్నాను· (2) ఈ గండ్లు కొట్టడం వలన రావలసిన నీరు రావడం లేదు· హెడ్ స్లూయిస్ రిజర్వాయరు అక్కడే ఉంది· ఈసారయినా జూలై 15 తేదీ కల్లా నీరు లభించే ఏర్పాటు చేస్తారా? (3) ఇంజనీర్లు, లస్కర్లు మంత్రుల దగ్గర, మా దగ్గర వారి బాధలన్నీ చెబుతున్నారు· గండ్లు కొట్టినప్పుడు, షెట్టర్స్ పీకేసినప్పుడు కంప్లయింట్స్ చేయలేము· ఒక్క రైతునుకూడా ఆపలేము, పోలీస్ స్టేషన్‌కి వెళ్లి చెబితే ఆ కర్ణాటక పోలీసులు పోలీస్ స్టేషన్‌కి రావద్దని అంటూ తమను కొడుతున్నారని వారంతా చెబుతున్నారు· మన ఇంజనీర్లు, లస్కర్లు అక్కడ ఉన్నారు, మనకు నీరు అభిస్తుందనే గ్యారంటీ ఎవరయినా ఇస్తారా?; వారిని కాపాడడానికి ఈ ప్రభుత్వం చర్యలు చేపడుతుందా? (4) హెచ్·ఎల్·సి· సి మోడర్నైజ్ చేయకపోతే అనంతపురం జిల్లాలో ఒక్క ఎకరా కూడా పంట పండదు, హెచ్·ఎల్·సి· మోడర్నైజ్ గురించి బడ్జెట్‌లో చెప్పలేదు· కనీసం ఇప్పుడయినా ఏమీయిన్నా చెబుతారా? ఈ నాలుగు ప్రశ్నలకి సమాధానం చెప్పాలి· ఏదో 304 క్రింద చర్చ జరిగింది, మేము విన్నాము, పత్రికలలో పేర్లు వచ్చాయి అంటే మనందరం రైతులకు ద్రోహం చేసినవారమవుతాము, ఇక్కడ ఏదో మాట్లాడినవారమవుతాము తప్ప మారొకటి కాదు· గౌరవ సభ్యులు రవీంద్రారెడ్డిగారు చెప్పారు· తెలుగుదేశం పార్టీ అప్పుడు పుట్టలేదు· అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు· పి·ఏ·బి·ఆర్· డ్యామ్‌కి 10 టి·ఎం·సి·ల నీరు అలోకేట్ చేయాలని, అఖిలపక్ష కమిటీలో ఒప్పందం కుదిరింది· కె·సి· కెనాల్‌కి 10 టి·ఎం·సి· నీరు శ్రీశైలం రిజర్వాయరు నుండి ఇవ్వాలని ఒప్పందం కుదిరింది· శ్రీశైలం డ్యాం నుండి అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు ద్వారా 10 టి·ఎం·సి·ల వరకూ ఇవ్వాలిని అన్నారు· పి·ఏ·బి·ఆర్· డ్యాంకి వెంటనే నీరు ఇవ్వాలి ఇవ్వకపోతే రు· 100 కోట్ల

డబ్బు వృధా అవుతుంది, ఆ ప్రాంత ప్రజలు కష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది ముఖ్యంగా త్రాగడానికి నీరు ఉండదని, కునుక వెంటనే చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నాను·

శ్రీ మసాల ఈరన్న:– హైచ్·ఎల్·సి·, ఎల్·ఎల్·సి· కె·సి కెనాల్‌కి 60 శాతం మన వాటా ఉందనేది అందరికి తెలిసినదే· అయితే కమిటీ సభ్యుల్లో ఒక్క చీఫ్ ఇంజనీర్ మాత్రమే ఉన్నరు· కర్నాటక నుండి మాత్రం నాన్ ఆఫీషియల్ బాడీ, మంత్రిగారు ఇందులో ఉన్నారు: మనకు 60 శాతం ఉన్నా మన హక్కు ఏమీ లేదు· వారు ఎల్·ఎల్·సి· నీటిని రాయచూర్ కెనాల్ ద్వారా అంతా తీసుకొని పోతారు· డ్యాంలో నీరు లేదని అంటారు· రాయచూర్ అంతా సమృద్ధిగా సస్యశ్యామలంగా ఉంది· అక్కడ ఫ్యాక్టరీలు కోకొల్లలుగా ఉన్నాయి· వారికి చక్కటి లిఫ్ట్ ఇరిగేషన్ ఉంది· రైతులంతా బాగా ఉన్నరు· మొత్తం అంతా మన నీరే· రవీంద్రారెడ్డిగారు ప్రపోజ్ చేసినట్లు నేను సభాముఖంగా తమద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే తుంగభద్ర ప్రాజెక్టు ఉన్న బళ్ళారి జిల్లా హోస్పేట్ గతంలో మన ఆంధ్ర రాష్ట్రంలోనే ఉండేది, కావాలంటే ఒక రిజల్యూషన్ పాస్ చేసి ఆ జిల్లాను మనం తీసుకుంటేనే తప్ప న్యాయం జరగదు· కావాలంటే ప్రధానమంత్రిగారివద్దకు నేను వెళతాను· నాకు ఈ విషయంలో అనుభవం ఉంది· రాయలసీమకి త్రాగడానికి నీరులేదు· దయచేసి ఈ విషయాన్ని పరిశీలించమని కోరుతున్నాను·

12·30 మ· శ్రీ ఎం· పెదరత్తయ్య:– గౌరవసభ్యులు సబ్బారెడ్డిగారు 3 సలహాలు ఇచ్చారు· అవి ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయి· ఇంతకుముందు మాట్లాడినప్పుడు చెప్పడం జరిగింది· రవీంద్రారెడ్డిగారు 10 టి·ఎం·సి· నీరు గురించి అడిగారు· అలాంటి జి·వో ఇంతవరకూ ఇవ్వలేదు· రామకృష్ణగారు ఒక కమిటీ గురించి అడిగారు· కానీ ఇందులో కష్టాలు ఏమిటో ప్రతి ఒక్కరికి తెలియనిది కాదు· వాటిని ఏవిధంగా అధిగమించాలన్న సమస్య మన చేద్ద వుంది· దీనిని శాసన సభలో కమిటీలు వేయడం ద్వారా అయ్యేదికాదేమోనని నా అభిప్రాయం·

(అంతరాయం)

నన్ను చెప్పనివ్వండి తరువాత మీరు అడగండి· బోర్డు ఇంప్లిమెంటు చేస్తే, ఈ సిస్టం విజయవంతం అవుతాయి· అలా జరిగితే·

(అంతరాయం)

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:– కె·సి· కాలువకు తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి·

అది చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, కె·సి· కెనాల్ గురించి మీరు 304 ఎలష్ చేశారు· అయితే మంత్రిగారి నుండి దానికి సరైన సమాధానం రాలేదు· ఈ ప్రభుత్వం ఏప్రిల్ 15 కళ్లా నీరు యిస్తామని ఒక నోటిఫికేషనును జారీ చేసింది· అందువల్ల రైతులు పంటలను పండించుకోవాలన్న ఉద్దేశ్యంతో అన్ని ఏర్పాట్లను చేసుకున్నారు· పిత్తనాలను కూడా చల్లుకున్నారు· ఇప్పుడు నీళ్లు యివ్వక పోయినట్లయితే పంటలకు నష్టం వస్తుంది· రైతులు నష్ట పడతారు· మరి రైతులకు నష్టం ఏర్పడినప్పుడు ఈ ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లించాలని మేము కోరుతున్నాము· అయితే ఆ విషయం గూర్చి ప్రభుత్వం వారు సమాధానం యివ్వడం లేదు· ప్రభుత్వం తాము చేసిన వాగ్దానం నిలబెట్టుకోవడం లేదు· మంత్రిగారిని ఈ విషయమ్మె చెప్పమనండి·

శ్రీ ఎం· పెదరత్తయ్య:– అధ్యక్షా, పరిశీలిస్తాము·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రవీంద్రారెడ్డిగారూ యిప్పుడు ఏమీ చేయలేము· జనార్ధనరెడ్డిగారూ అగ్రికల్చరల్ డిమాండ్స్ వున్నాయి·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఈ టి·డి·పి· ప్రభుత్వం ఏప్రిల్ 15వ తేదీన నీళ్లు యిస్తామని వాగ్దానం చేసింది· ఇప్పుడు కాదు అంటున్నారు· అంటే ఈ ప్రభుత్వం విధానం రెండునాల్కల పాములాంటిది· రెండు మాటల విధానం మంచి పద్ధతి కాదు· మీకు నేను ఈ విషయం ఎన్నో సార్లు చెప్పాను· ఈ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి· అని రాయలసీమలో పంటభూములకు అంటే దాదాపు లక్షా 40 వేల ఎకరాల భూములకు పంటలకు నీరు లేక రైతులు నష్టపడుతున్నారు· మరి వారికి నష్ట పరిహారం చెల్లించాలి· దాని గూర్చి మేమడిగితే పరిశీలిస్తాం అంటున్నారు· ఈ విధంగా మీరు ఒట్టి మాటలతో కడుపు నింపలేరు· ప్రస్తుతం మీరదే చేస్తున్నారు· తుంగభద్రనుంచి ఒక మక్కనీరు కూడా యివ్వమని కర్ణాటక ముఖ్యమంత్రి దేవగౌడ్ చెపుతున్నారు· మరి ఆ విషయమ్మె ముఖ్యమంత్రిగారు అధికారులను అక్కడికి పంపి మాట్లాడిస్తాము అన్నారు· కాని అయన నేషనల్ ఫ్రంట్ ఛెర్మన్ కదా, వారు స్వయంగా వెళ్లి మట్లాడితే రాయల సీమ ప్రజలకు మంచినీటిని అందించిన వారౌతారు· కానీ ముఖ్యమంత్రిగారు ఈ సమస్య పరిష్కారానికి

వెనుకాడుతున్నారు. ఈ ప్రభుత్వానికి పట్టింపులేదు. వారు ఒట్టి మాటలను మాత్రమే చెపుతున్నారు. దానికి నిరసనగా మా పార్టీ వారంతా వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెసు పార్టీ సభ్యులందరూ సభనుండి వాకౌట్ చేశారు.)

Dy. Speaker:- Paper to be laid is deemed to have been laid.

సభాసమక్షములో ఉంచిన పత్రము

re: Notification pertaining to mines and minerals (regulation & development) Amendemnt Act, 1994.

Copy of the notification issued in G.O.Ms.No. 315 Ind. and Com. Department dated. 2-8-1994, in compliance with section 28 of Mines and Minerals (regulation and development) Amendment Act, 1994.

ప్రభుత్వ బిల్లు

1995 ఆంధ్రప్రదేశ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్లు (సవరణ) బిల్లు.

Sri K. Srihari (Minister for Marketing & Warehousing):- Sir, I beg to move:

"That Leave be granted to introduce the Andhra Pradesh (Agriculture Produce and Livestock) Markets (Amendment) Bill, 1995."

Deputy Speaker:- Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Agriculture Produce and Livestock) Markets (Amendment) Bill, 1995."

(Pause)

Motion was carried and the Bill was introduced.

1. అభ్యర్థన నెం. XLVIII - పౌర సరఫరాల పరిపాలన
2. అభ్యర్థన నెం. XXXV - సహకారం
3. అభ్యర్థన నెం. XXXI - వ్యవసాయం
4. అభ్యర్థన నెం. XXXII - పశు సంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి.
5. అభ్యర్థన నెం. XXXIII - మత్స్యగారములు.
6. అభ్యర్థన నెం. XXXIV - అడవులు.

Mr. Deputy Speaker:- Now discussion please.

శ్రీ చవ్వాడి వెంగయ్య (కంభం):- అధ్యక్షా, ప్రభుత్వము ప్రవేశ పెట్టిన ఈ పద్దులన్నిటి పైనా నాఅభిప్రాయాన్ని తెలుపుతూ, నేను కొన్ని సూచనలను చేయదలచుకున్నాను. ఇవి చాలా ముఖ్యమైన పద్దులు ప్రత్యేకంగా ఈ సివిల్ సప్లయిస్‌లో వ్యవసాయం, కోఆపరేటివ్, యానిమల్ హజ్బండరీ, ఫారెస్ట్ అన్నీ కూడా ఒకేసారి చర్చకు రావడం వల్ల వాటన్నిటికి మనం న్యాయం చేసిన వాళ్ళం కామేమోనని నా అభిప్రాయం. ముందుగా మనం సివిల్ సప్లయిస్‌ను తీసుకున్నట్లయితే మనందరికీ కూడా కిలో రెండు రూపాయల బియ్యం గుర్తుకు వస్తుంది. అయితే అందరూ కూడా అది మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పథకం సక్రమంగా, జయప్రదంగా అమలు కావడానికి అనువైన సూచనలను ఎవరూ చేయలేదనే నా అభిప్రాయం. దీనివల్ల ప్రభుత్వానికి 1200 కోట్ల రూపాయలు నష్టం వస్తుంది. అయినా ఇది సక్రమంగా అమలు కావడం లేదు. అందుకు కారణం దీని అమలులో కఠిన చర్యలు తీసుకోకపోవడం ఇది కొన్ని లక్షల కుటుంబాలకు సంబంధించిన విషయం. కనుక సివిల్ సప్లయిస్ మంత్రిగారు ప్రస్తుతం వున్న కార్డులన్ని వాపసు తీసుకుని, ఒక నెలలోపు అర్హులైన వారి లెక్క తేల్చి, వారికి కార్డులను ఇష్యూ చేయండి. ఇంతకన్నా వేరే మార్గం లేదు. ఊరికే డీలర్స్ దగ్గర బోగసు కార్డులున్నాయనీ, అదనీ, ఇదనీ కాదు. ఈ పథకము ప్రభుత్వానికి ఎంతో ప్రతిష్ఠాకరమైనది. ఈ సమస్యను వెంటనే, ఈ బడ్జెటు సమావేశాలలోనే పరిష్కరించండి. కార్డులలో అనర్హులు, అర్హులన్నది నిర్ణయించడం అధికారుల మీద వదలకండి. ఇదివరలో ఈ విషయమై దెబ్బతిన్నారు. గ్రామ స్థాయిలోనూ, మండల స్థాయిలోనూ రాజకీయ పార్టీలను ఇన్వాల్వ్ చేసి ఈ కార్డుల నిమిత్తం అర్హులను, అనర్హులను ప్రత్యేకంగా నిర్ణయించండి, ఈ విషయంలో నా అభిప్రాయమిది. 12.40 మ.

ఇకపోతే వ్యవసాయ రైతుల గూర్చి. అందరూ కూడా రైతులకు ప్రాముఖ్యత యివ్వాలని చెపుతున్నారు. నేను రైతుల పరిస్థితులేమిటి? వారు నేడు 3 శాఖలపై ఆధారపడి వున్నారు. 1, వ్యవసాయ శాఖ, 2. నీటి పారుదల శాఖ, 3. విద్యుచ్ఛక్తి శాఖ. ఈ మూడు శాఖల వారికి రైతులంటే గౌరవం లేదు. రైతులు ఆయా శాఖలకు వెళ్ళినప్పుడు

అక్కడ వారిని ఆదరించి, ఆదుకుని, సలహాలు యిచ్చే నాథుడు లేడు. సహాయపడేవారు ఎవరూ లేరు. మరి ఈలాంటి పరిస్థితుల్లో రైతులెలా బాగుపడతారు చెప్పండి. నిజంగా వ్యవసాయం చేసుకుని తనకు పొలంపై వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ చేసే పరిస్థితి నేడు రైతుకు లేదు. 20, 25 సంవత్సరాల క్రితం రైతులు అలాంటి పరిస్థితి కలిగి ఉండే వారు. మీకు తెలియని విషయం ఏమీ కాదు. ఒకప్పుడు పెళ్లి సంబంధముల విషయంలో మాట్లాడడానికి వెళ్లినట్లయితే ఆస్థిపాస్తులను చూసి, ఒక 10 ఎకరాల పొలం స్వంత భూమి వుందంటే పిల్లనిచ్చేవారు. ఈనాడు రాయలసీమలో 200, 500 ఎకరాల భూమి వుందన్నా, మెట్ట ప్రాంతాలలో 100 ఎకరాలు వుందన్నా కూడా పిల్లనివ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. కానీస్థులుగాగాని, టీచరుగాగానే ఉద్యోగంవున్న వారికి పిల్ల నివ్వడానకి వెనుకాడడం లేదు. మరి నేటి పరిస్థితి ఎందుకు వచ్చిందని మనం ఆలోచించాలి. కమ్యూనిస్టు సోదరులు భూములను పంచాలంటున్నారు. కానీ పంచితే తీసుకునేవారెవరు? తీసుకుని దానిలో పంటలు వేయడం ద్వారా కుటుంబ పోషణ చేసే స్థోమతెవరికుంది? మనకు తెలిసినంత వరకూ వ్యవసాయమే కాకుండా, యితర వ్యాపారమేదో లేని రైతు లేని లేదు. అలా వేరే వ్యాపారం వున్నప్పుడు మాత్రమే అతను తన కుటుంబాన్ని సాకగలుగుతాడు.

వ్యవసాయ శాఖ వారు రైతులకు యిచ్చే సలహాలకంటే, రైతులకే విధానాలు బాగా తెలుసు. వారికి ఏ విత్తనాలను అదను చూసి వేయడం, ఎరువులు, మందుల వాడకము ఎప్పుడు ఎలా చేయాలన్నది బాగాతెలుసు. అయితే యిన్ని విధాలా తెలిసీ కూడా అతను సంవత్సరం పూర్తి అయ్యేసరికి అప్పుల పాలౌతున్నాడు. అసలు సిసలు వ్యవసాయదారుడు అప్పులు లేకుండా వున్నవాడున్నాడంటే నూటికి 5 మంది వుండవచ్చు. ఈనాడు వ్యవసాయ దారుడు వేపల చెరువులను పెండంలోనూ, పూలచెట్లను పెంచడం ద్వారాను తన కుటుంబాన్ని పోషించుకోవలసి వస్తోంది. కేవలం నేరుకు మన ఆంధ్ర రాష్ట్రం ధాన్యాగారం. అది పూర్వపు పరిస్థితి ఈనాడు పరిస్థితి లేదు. నేనడిగేదేమంటే వ్యవసాయదారులకు, వ్యవసాయ శాఖ వారిద్వారా ప్రియారిటీ బేసిస్‌పై వారు మోటారు కొనుక్కునేందుకు ఏమైనా ఆదేశాలు యివ్వడం జరిగిందా? ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం అనికాదు మొదటి నుంచీ కూడా నాకు తెలిసినంతవరకూ, ఎం.ఎల్.ఏ.ల ద్వారా నో, మరొలానో వచ్చిన వారికి మాత్రమే కనెక్షన్లు యిస్తున్నారు. మరి ఈ విషయాన్ని వ్యవసాయ శాఖా మంత్రిగారు గమనించవలసిందిగా కోరుతున్నాను.

ఇక విద్యుచ్ఛక్తి శాఖ వలన వ్యసాయదారులు ఎన్నోరకాలుగా బాధలు పడుతున్నారు. రైతులు భరించలేని పరిస్థితులు వచ్చాయి. 50, 60 వేల రూపాయలు ఖర్చు పెట్టి బోర్ వేస్తే సొంతంగాగానీ, ఐ.డి.సి. ద్వారాగానే బోర్లు వేసుకున్నా, కరెంటు కనెక్షను దొరకాలంటే వారికి ఏడాది, ఆపైనా సమయం పడుతున్నది. లేకపోతే వేరే పద్ధతులలో పోవాల్సివస్తోంది. అంతేగాకుండా ఎం.ఎల్.ఏ., తదితరుల సిఫారసు కావలసి

వస్తోంది. నిజంగా రైతులపట్ల నీటిపారుదల శాఖ వారికి సానుభూతి వుందని ఎవర్నైనా చెపితే నేను నమ్మను. ఎందుకంటే నేను మొదట్నుంచీ న్యాయవాదవృత్తిని చేసినా, ఈ రాజకీయాల్లోకి వచ్చిన తరువాత వ్యవసాయ వృత్తిపైన ఆధారపడి వున్నవాడిని గనుకనాకు ఆ విషయాలలో మంచి అనుభవం వుంది. అందుకని ఖచ్చితంగా చెప్పగలుగుతున్నాను. ఇకపోతే నా నియోజకవర్గంలో కంభం చెరువు వుంది. ఆ చెరువు మన రాష్ట్రంలోని అతి పెద్ద చెరువు. దానిని చూడాలని మీరు కూడా వెళ్ళారు. దానిని చూసేందుకు ఎందరో వెళ్ళారు. బంగుటూరి ప్రకాశం పంతులుగారు ఆ కట్ట చూశారు. అయితే దానిని పట్టించుకున్న వారెవరూ లేరు. చెరువు నిండా నీళ్ళువుంటే, ఒకప్పుడు 3 కారులు పంటలు పండించేవారు. ఈనాడు ఒక కారుకూడా పండడంలేదు. అందుకు కారణం సిల్ట్. తరువాత తూముల దగ్గర షట్టర్స్ లేక నీటిని యిష్టారాజ్యంగా జనాలు వాడుకుంటున్నారు. దానిని కంట్రోలు చేసే నాధుడు లేడు. ఒకప్పుడు ఈ చెరువుక్రింద 12 వేల ఎకరాలు సాగయ్యేది. నేడది రెండువేల ఎకరాలు కూడా కావడం లేదు. నేను విషయం గూర్చి ప్రారంభస్థానం నేను రాజకీయాలలోకి వచ్చిన నాటినుండి పోరాడుతూనే వున్నాను. నీటి పారుదల శాఖ వారు ఈ చెరువునుండి నీరు యివ్వడానికి ముందే రైతులు పిత్తనాలూ అవీ తీసుకుని సిద్ధం చేసుకుని కూర్చోవడమూ, వారన్నీ సిద్ధం చేసుకుని కూర్చున్నంతలోనే, అంటే కళ్ళు మూసి తెరిచేలోపే నీరు అయిపోవడం జరుగుతోంది. కనుక ఈ విషయం ఆ శాఖవారు గమనించి తగు శ్రద్ధ తీసుకుని రైతుల యిబ్బందులను దూరం చేయాలి. ఈ విషయంగూర్చి ఒక సందర్భంలో నేను తమకు చెప్పడం జరిగింది. ఇప్పుడు వ్యవసాయ శాఖకు చాలా మంది ఆఫీసర్లు వున్నారు. రైతు ఆ ఆఫీసుకు రైతు వేషంతో వెళితే ఎవరూ పట్టించుకోరు, అసలతనికి ఆఫీసులోకి ప్రవేశం కూడా దొరకదు. ఏదో మాబోటి వారు, ప్యాంటూ, షర్టూ వేసుకుని, కళ్ళజోడు పెట్టుకున్న వారైతే లోనికి రానిచ్చి గౌరవిస్తారు, పేరుకు మాత్రం రైతు రైతు అంటారు తప్ప వారికి సరైన సలహాలూ, సహాయమూ అందడం లేదు. ఈ మూడు శాఖల వారూ ఈ విషయాలను గమనించి రైతులకు తగు సదుపాయాలు అందేట్లు చూడవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. ఇకమీదట అయినా వ్యవసాయ శాఖకు సంబంధించిన చర్చలు వచ్చినప్పుడు ఈ మూడు శాఖలనూ కలిపి పెట్టకండి. ఇలా కలగూరగంపలా చర్చించి లాభంలేదు. పద్దులకు ఆమోదం అంటే ఆమోదం జరుగుతుందిగానీ చర్చలు పరిపూర్ణంగా జరిపినట్లూ న్యాయం చేసినట్లూ మాత్రం కాదు.

ఇకపోతే ఫారెస్టు శాఖగూర్చి చెప్పాలంటే మా ప్రాంతంలో ఎక్కువగా రిజర్వు ఫారెస్టు వుంది. మీకు కూడా నంద్యాల ప్రాంతంలో ఫారెస్టు ప్రాంతం ఎక్కువ. ఆలోచించి చూస్తే ఫారెస్టు తరుగుతున్నది తప్ప పెరగడంలేదు. దీనికి కారణాలు అక్రమంగా చెట్లను నరకడం, దొంగ రవాణా చేయడంలోనూ సిద్ధహస్తులు వుండడమూను. రిజర్వు ఫారెస్టుల చుట్టూ ప్రక్కలగల గ్రామాల వారు దానికి మద్దతును యివ్వడం జరుగుతోంది. అది ఒక్క పార్టీ, ప్రభుత్వాలకు సంబంధించి కాదు. అక్కడున్న చెట్లన్నీ 100 ఏళ్ళ క్రితం పెంచబడినవి. వీటి ద్వారా ప్రభుత్వం ఆదాయం సంపాదించుకోవడానికి అవకాశం వుంది.

అయితే ఫారెస్టు అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వం అక్రమంగా చెట్లను నరికి, రవాణాలు చేసే వారిపట్ల కఠిన చర్యలు తీసుకోకపోవడం అన్నది ఆదాయం రాకుండా పోవడానికి కారణం అవుతోంది· దీనివల్ల అసలు సిసలు రైతు నాగలి, ముల్లుగర్ర తెచ్చుకునేందుకు అవకాశం దొరకడం లేదు· ఒకప్పుడు ఆచార్య రంగా గారు రైతు పార్టీ అని పెట్టి "నాగోలు, ముల్లుగర్ర, వగ్గెరాలు తెచ్చుకోనివ్వరు ఫారెస్టువారు" అని పాడేవారు· ప్రస్తుతం పరిస్థితి కూడా అలాగే వుంది·రైతులు అవి తెచ్చుకునేందుకు వీలు లేదు గాని, ఫారెస్టును ఇతరులు దోచుకోవడమూ, బోకు అక్రమ రావాణాలు లారీలలో జరగడం మాత్రం ఆగడం లేదు·, కనుక మీరు ఈవిషయాలను గమనించవలసిందిగా కోరుతున్నాను· ఈ అక్రమాలను అరికట్టి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేందుకు కృషి చేయండి· మీకు సిబ్బంది వున్నారు· అయితే వారి యిబ్బందులు వారివి· వాళ్లను అగిగితే మాకు జీపులు లేవు, తుపాకులులేవు, ఖాక్షీ బట్టలు మాత్రమే యిస్తున్నారంటున్నారు· మరి ఈ విషయాలను గమనించి ఫారెస్టు డిపార్టుమెంటు వారు అడవులను రక్షించాలి·

ఇకపోతే యానిమల్ హజ్బెండరీ విభాగం చూసినట్లయితే, అందులోని విధానాలను ప్రస్తుతం మన యువ మంత్రిగారు బాగా అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది· ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే తప్ప రైతులను ఆదుకోవడం సాధ్యం కాదు· పశువులకు వైద్యం చేయడానికి హాస్పిటల్స్ వున్నాయి· అధికారులున్నారు· అయితే నా స్వానుభవం చూసినట్లయితే ఏ గేదెకో, ఎద్దుకో ఏదైనా రోగం వచ్చినట్లయితే నేడు రైతులు తమకు తెలిసిన నాటు వైద్యం చేసుకుంటున్నారు తప్ప ఈ ఆసుపత్రులకు వెళ్లడం లేదు· కారణం వీరు ఎంతో కష్టపడి పశువును అక్కడికి తరలించినా వైద్యుడా సమయంలో అక్కడ వుండడు· లెక్కలలో మాత్రం కొన్ని వేల మంది కాంపౌండర్లు వున్నారు· పశువైద్యం చేయాలని డిగ్రీ తీసుకొని ఉద్యోగాలు తీసుకొంటారు· రైతు కాడి ఎద్దు కుంటుపడితే అధికారులకు ఏమాత్రం పశ్చాతాపం వుండదని నా అభిప్రాయం చెబుతున్నాను· ప్రత్యేకంగా నేను చెబుతున్నాను· రిజర్వు ఫారెస్టు ఏరియాలో పశుపోషణ చాలా ఉంది· పశు సంపద చాలా ఉంది· జబ్బువస్తే ఆదరించేదానికి సరైనా సిబ్బంది లేరనరిచెప్పి మనవిచేస్తున్నాను· నా నియోజకవర్గంలో కొన్ని చోట్ల ఇప్పుడు గమనిస్తున్నాను· 1967 నుంచి 1972 వరకు శాసన సభ్యుడిగా వున్నాను·అయితే ఈనాడు వీచారిస్తున్నాను· 20 సంవత్సరాల నుంచి వెటర్నరీ కాంపౌండర్లు లేకుండా పోయారు· ఆసుపత్రి ఉండవలసిన చోట ఉండడంలేదు· వాళ్లు సుఖంగా ఉన్నచోట డిస్పెన్సరీ రావడం, అందుకు పై అధికారులు, జీల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడం జరిగింది· రిజర్వు ఫారెస్టు దగ్గర పశువుల డాక్టర్లు ఉండాలంటే అననుకూలం· అందువలన ఈ విధంగా కొన్ని పశువుల ఆసుపత్రులు రద్దు అయిపోయినాయని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను· అసలు డిస్పెన్సరీలో ఒక కాంపౌండరు ఒక డాక్టరు ఉండే విధంగా చూడాలని ప్రత్యేకంగా చెబుతూ ఒక చిన్న విషయం చెబుతున్నాను· నా నియోజకవర్గంలోని బేస్తవారిపేటలో ఒక లక్షా 50 వేల రూపాయల బిల్డింగును పశువుల ఆసుపత్రికిగాను

కట్టించారు, 15 సంవత్సరాలు అయినది. మొన్న అసెంబ్లీ ఎన్నికలు ముందు ఎట్లా జరిగిందో, విచిత్రంగావుంది అనుపత్రిని ఒక ప్రైవేటు కాలేజీని స్వాధీనం చేసినట్లు జి.ఓ. వచ్చింది. అది ఎవరూ కాదనలేరు. నాటోటి వాళ్లకిది ఆశ్చర్యం అయిపోయింది. నేను శాసన సభ్యునిగా ఎన్నిక్కైన తరువాత ఆ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లాను. ఇప్పటికి నాలుగు నెలలు అయినది. అది అన్యాయంగా అక్రమంగా రాజకీయ కారణాలచేత ప్రభుత్వ భవనాన్ని విచారణ లేకుండా ఒక పార్టీకి చెందిన వారికి కాలేజీక్కై స్వాధీనం చేశారు అంటే ఏమి చెప్పుకోవాలి మేము. ఇవాళ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి కొన్ని ప్రభుత్వ భవనాలను మా పార్టీ వాళ్లకి కాలేజీలకు ఇప్పుకోమంటారా? ఇప్పుకోవడం ధర్మమా? అసలు ఎందుకు జరిగింది. నేను మంత్రిగారికి అప్పుడప్పుడు చెబుతున్నాను. ఇప్పుడు మీ ద్వారా సీరియస్‌గా చెబుతున్నాను. సభ్యులు అర్థం చేసుకోవాలి. ఎన్నికలకు 20 రోజుల ముందు ఇది జరిగింది. మార్చి చేశారు. జి.ఓ. వచ్చింది. పశువులు ఉండాల్సిన చోట కాలేజీలో పిల్లలను చేర్పించారు. దానికి ఒక పెద్ద నాయకుడి పేరు పెట్టారు. ఆయన పేరు నేను చెప్పదల్చుకోలేదు. ఆ గౌరవనీయ రాజకీయ నాయకుడు గతించినాడు. ఇటువంటిది చాలా బాధకరమైన విషయం. అందువల్ల మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక మాటలో చెప్పాలంటే తెలుగుదేశం ప్రభుత్వం లేకాని ప్రభుత్వం అని ఈ సమస్య మీద ప్రజలు అంటున్నారు. అక్రమంగా ఒక జి.ఓ. సృష్టించి ప్రభుత్వ భవనాన్ని ఒక ప్రైవేటు పార్టీకి చెందిన వాళ్లకి అప్పచెబితే మేము శాసన సభ్యులుగా ఎన్నిక్కై మా ప్రభుత్వం అధికారంలోకివచ్చి 4 నెలలు అయినా మేము ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాము. భవనాన్ని అక్కడ నుంచి తిరిగి తీసుకొని ప్రభుత్వ భవనంగా ఉపయోగపడే విధంగా చూడమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి):- అధ్యక్షా పౌరసరఫరాలకు సంబంధించి సంవత్సరానికి 1266 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కిలో రెండు రూపాయలు బియ్యం పథకం ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఆకలి కడుపుకు పట్టెడు అన్నంపెట్టే పథకం ఇది. ఈపథకంలో కిలో ఒక్కింటికి 4 రూపాయల 60 పైసలు సబ్సిడీ ఇచ్చి రెండు రూపాయల వంతున పేద ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నది. ఈ రాష్ట్రంలో తెల్ల కార్డులు 99 లక్షల 25 వేలు ఉన్నట్లు తెలుస్తున్నది. పింకు కార్డులు 42 లక్షల 25 వేలు ఉన్నట్లు తెలుస్తున్నది మొత్తం ఒక కోటి 41 లక్షల 50 వేలు కార్డులు ఉన్నాయి. 1991 జనాభా లెక్కల ప్రకారం ఒక కోటి 37 వేల, 455 ఇళ్లు ఉన్నట్లు లెక్కకు వచ్చింది. అంటే ఈరాష్ట్రంలో ఉండే ఇళ్ల సంఖ్య కంటే కార్డుల సంఖ్య ఎక్కువ ఉన్నట్లు అర్థం అవుతున్నది. ఈ రాష్ట్రంలో బిలో పావర్టీ లైను 38 శాతంవుంది. ఇప్పుడు తెల్లకార్డులు మొత్తం జనాభాలో 72 శాతానికి అందిస్తున్నారు. ఈరోజు 6 కోట్ల 60 లక్షల జనాభా ఉంటే 4కోట్ల 60 లక్షల పేద ప్రజానీకాన్ని కవరు చేసినట్లు అయినది. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్నిపార్టీల వాళ్లను సమావేశపర్చి చర్చించాలని కోరుతున్నాను. ఈ నాటికి కూడా ఉన్న ఇళ్లకంటే ఎక్కువ కార్డులు ఉన్నాయి పేద ప్రజానీకం పేదరికంలో మగ్గుతూ ఉంటే తెల్ల కార్డులు లేకుండా పోవడం

దురదృష్టకరం అని తెలియచేస్తున్నాను· ఈ పరిస్థితులలో నిష్పక్షపాతంగా సర్వే జరిపించి ఎవరికైతే కార్డులు లేవో వాళ్లకి కార్డులు ఇప్పించే దానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను· ధీంటో ఎవరైతే అర్హత లేని వారికి తెల్ల కార్డులు ఉన్నాయో అవి అన్నీ కూడా నిష్పక్షపాతంగా తీసివేయాల్సిన అవసరం ఉందని మీ ద్వారా మనవిచేస్తున్నాను· ఈ విషయంలో ప్రతిపక్షాల వారి సహకారం కూడా ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉంది· రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం జరగాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను· 1266 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఈ రాష్ట్రంలో పేదల కోసం ఈ పథకం అమలు చేస్తుంది· ఈ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, హరిజన, గిరిజన కులాల గురించి ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన పెద్ద పథకం ఇది వన్నీ వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన సంఘటన ఎక్కడా లేదని మీ ద్వారా మనవి చేస్తున్నాను· వ్యవసాయానికి వచ్చేటప్పటికి, ఇప్పటి వరకు సేద్యపు నీటి వనరుల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకొనే వాటి మీద పరిశోధనలు జరపడం వాటి మీదనే ప్రభుత్వాలు శ్రద్ధ తీసుకోవడం జరుగుతూ ఉంది· అట్లాకాకుండా రెయిన్‌ఫెడ్ కార్యక్రమం మీద పరిశోధనలు జరిపి వర్షపాతం తక్కువ అయినా తట్టుకొనే విత్తనాలను కనిపెట్టి వాటి మీద పరిశోధనలు జరిపించి ఉత్పత్తి, పెంచే దానికి ప్రభుత్వం శ్రద్ధ, తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను· కేంద్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా కాంపెక్కు ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వలన రైతులు చౌకబారు ఎరువులను వాడడం కారణంగా భూసారం తగ్గిపోతున్నది· దాని మీద సాయిల్ టెస్టింగుకు వర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది· ఈ రోజు వర్షపాతం తక్కువ కావడం కరెంటు కోత కారణం వలన పండ్ల తోటలు మెట్టపైరులు చేతికి రాకుండా పోతున్నాయి దానికి డ్రిప్ ఇరిగేషన్ పద్ధతి అనుసరించవలసిన అవసరం ఉంది· డ్రిప్ ఇరిగేషన్ మీద ప్రభుత్వం ఎక్కువ నిధులు ఎలోకేట్ చేసి ఇప్పుడు చేసిన దాని కంటే కూడా ఎక్కువ శాతం పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను· డ్రిప్ ఇరిగేషన్ నిష్పం మీద ఒక పైకార్డు అని లిమిట్ ఉంది, సబ్సిడీ గురించి దీనిని రెండు పైకార్డ్లకు పెంచాలని కోరుతున్నాను· కల్తీ ఎరువులు అరికట్టే దానికి శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను· ఈ రాష్ట్రంలో పోస్టు హార్వెస్టు ల్యాండు ఎక్కువ ఉన్నట్లు తెలుస్తున్నది· దేశంలో 6 వేల కోట్ల రూపాయల వరకు పంటలపై లాసెస్ జరుగుతున్నాయి· అదే విధంగా చేతికి వచ్చిన పంటలపై ఈ రాష్ట్రంలో 500 కోట్ల రూపాయల వరకు నష్టం జరుగుతూ ఉంది·వ్యవసాయోత్పత్తి చేతికి అందినది నాశనం కాకుండా చూసే దానికి మెడరన్ స్టోరేజి కోసం ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను· కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్ ఎక్కువ లేవు దానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను· అదేవిధంగా ఎక్స్‌పోర్ట్ మార్కెటింగు ఫెసిలిటీ పెంచే దానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని, హైదరాబాదు విమానాశ్రయాన్ని ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టుగా మార్చే దానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను· కెంటెయినర్స్ తీసుకొని వెళ్లే బోయింగ్ 300 విమాన వసతి కల్పించినప్పుడే ఎక్స్‌పోర్ట్ మార్కెటింగ్ ఫెసిలిటీ పెరగడానికి అవకాశముంటుందని మనవి చేస్తున్నాను·

కో ఆపరేటివ్ సహకార వ్యవస్థ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే – 1987వ సంవత్సరంలో సింగిల్ విండో సిస్టం రాష్ట్రములో వచ్చిన నాటి నుండి రైతాంగము మొత్తం, వారికిలోను రూపంలో వచ్చిన ఎమౌంటును నేరుగా బ్యాంకుకు వచ్చి, చెక్ తీసుకొని, డబ్బును మార్చుకొనే అలవాటు పడ్డారు· గతములో ఒకరిద్దరు సొసైటీ ప్రెసిడెంట్లు, పెయిడ్ సెక్రెటరీలు లక్షల రూపాయలు డ్రాచేసి, ఇంట్లో పెట్టుకొని వారికి కావలసిన పది మందికి ఇచ్చేవారు· మిగతా డబ్బును వాళ్లు తీసుకొనే పద్ధతి వుండేది· సింగిల్ విండో సిష్టంద్వారా జరిగే కార్యక్రమాల గురించి కొందరు గౌరవ సబ్యులు మాట్లాడుతూ, దీనిని గురించి ప్రచారము చేశారుగాని, ఫలితాలు రాలేదని అన్నారు· అది వాస్తము కాదు· సహకార వ్యవస్థ గురించి, 1987లో అన్నగారి పరిపాలనలో దీనికి ప్రచారము జరిగింది· ఆ నాటి ప్రతి రైతు, ప్రతి సభ్యుడు నేరుగా బ్యాంకుకు వెళ్ళి, చెక్కు తీసుకొని, డబ్బుగా మార్చుకొనే పద్ధతి తెలుసుకున్నాడు· ఆనాటి నుండి; దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు పెరిగాయి· అంతేకాకుండా, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వములో 10 వేల రు· ల వరకు డెట్ రిలీఫ్ స్కీము క్రింద రైతుల రుణాలు మాఫీ చేయబడి, గతములో కొంత మంది, రైతులకళ్లు కప్పి కోట్లాది రూపాయలను సహకార వ్యవస్థలో దుర్వినియోగము చేసి వుండగా, అవీ అంతా రుణ మాఫీలో కొట్టుకొనివోయాయి· 14 వేల కోట్ల రూపాయలు ఈ దేశములో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వములో రుణ మాఫీ క్రింద కొట్టుకొని పోయాయి· కాబట్టి ఈ రాష్ట్రములో సహకార వ్యవస్థకు పునర్జీవనం జరిగింది· మరల బ్యాంకులు పెట్టుకొని వ్యాపారాలు చేసుకొనే పరిస్థితి రావడానికి కారణం, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వములో జరిగిన రుణ మాఫీవల్లనేనని అంటున్నాను·

ఈనాడు సొసైటీల పరిస్థితి ఎట్లా వుందంటే, మరి గోరంగా వుంది· సొసైటీలకు వచ్చే ఆదాయం కంటే, పెయిడ్ సెక్రటరీలకు ఇచ్చే జీతాలే ఎక్కువగా వున్నాయి· ఈ పరిస్థితి 60 శాతం సొసైటీలలో కలిగింది· కారణం, ఏమంటే, 1991-92 సంవత్సరంలో ఒక ఐ·ఎ·ఎస్· ఆఫీసరు చేతిలోకి 16 శాఖలు వచ్చాయి· అయన ఇస్టానుసారము రాజ్యము ఏలినప్పుడు, పెయిడ్ సెక్రటరీలు పిటిషన్ పెట్టుకుంటే, న్యాయాన్యాయాలు విచారణ చేయకుండా, నెలకు మూడు వేల రూ·ల జీతం క్రింద తీసుకునేటట్లు ఆ సెక్రటరీగారు ఉత్తరువులు పాస్ చేశారు· ఒక్కొక్క పెయిడ్ సెక్రటరీ నెలకు 3 వేలు జీతం క్రింద తీసుకుంటే, సంవత్సరానికి 36 వేల రూపాయలు అవుతుంది· ఇలాగే నెల్లూరు జిల్లాలో కొన్ని జరిగినాయి· ఉదాహరణకు:– ఒక సొసైటీలో అడిషనల్ సెక్రటరీకి రు· 3 వేలు, అసిస్టెంట్ సెక్రటరీకి రు· 3 వేలు రూపాయలు నెలకు జీతము ఇచ్చేటట్లు ఆనాడు జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసరుగారు, ఒక్కొక్కరి దగ్గర 5-10 వేలు వసూలు చేసి, ఉత్తరువులు ఇవ్వడం జరిగింది· ఈ విధంగా నెలకు 3 వేల రూపాయల చొప్పున ముగ్గురికి 9 వేల రూపాయలు నెలలో డ్రా చేసే సొసైటీలు నెల్లూరు జిల్లాలో వున్నాయని మా దృష్టికి తెస్తున్నాను· ఈ పరిస్థితి అదుపుచేయకపోతే 50 శాతం సొసైటీలు దెబ్బతినే పరిస్థితి వుంది· సింగిల్ విండో అధ్యక్షులు, పెయిడ్ సెక్రటరీలు ఇద్దరు కలిసి అవినీతి కార్యక్రమం చేస్తున్నారంటే వాళ్లను అదుపు చేయటానికి అవకాశము లేకుండా పోయింది·

ఎక్కడయినా, సరే సొసైటీలలో మిస్‌యూజ్ జరుగుతున్నదని తెలిస్తే, తప్పనిసరిగా పెయిడ్ సెక్రటరీని బదిలీ చేసే అవకాశాన్ని కల్పించాలి. ఈ రోజు వాళ్లకు రు. 500– 600 లు జీతము ఇవ్వడం లేదు. రు. 3 వేలు ఇస్తున్నప్పుడు జీల్లాలో బదలీ చేసేటట్లు ఉత్తరువులు పాస్ చేయాలని మనవి చేస్తున్నాను. గత సంవత్సరములో 4–5 నెలల్లో వాళ్ల పదవీ కాలము ముగుస్తుందనగా, కేవలం విదేశాలకు సహకార వ్యవస్థ మీద రిసెర్చ్, పరిశోధన అని చెప్పి, సొసైటీ అభ్యర్థులు కొందరు కోట్లాది రూపాయలు దుర్వినియోగముచేసి, సహకార వ్యవస్థకు గండి కొట్టారు. మూడు నెలల్లో వాళ్లు ఏమీ పరిజ్ఞానము సంపాదించుకొని, సింగిల్ విండో సహకార వ్యవస్థకు అది ఏవిధంగా ఉపయోగపడిందో వాళ్లే ఆలోచించుకోవలెనని తెలియజేస్తున్నాను. వారి పదవీ కాలాన్ని 3 నుండి 5 సంవత్సరాలకు పెంచినట్లయితే, సహకార వ్యవస్థకు పట్టిష్టత ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను.

మత్స్యకారులకు మార్కెటింగ్ ఫెసిలిటీస్ పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కారణం ఏమంటే, నిత్యము చేపలు పట్టుకొనే వృత్తిపై జీవిస్తున్న వారికి సోదరీజి అవకాశాలు లేవు. ప్లాన్ కల్పర్ చేసే పెద్ద పెద్ద కంపెనీల వారికిక సోదరేజి ఫెసిటిటీస్ వున్నాయితప్ప, మత్స్య కార్మికులకు లేవు. చేపలు ఎక్కువగా పట్టినప్పుడు వాటికి సోదరీజి ఫెసిలిటీ లేనందువల్ల, వాటని ఇవెంటనే ఏదో ఒక ధరకు అమ్మవలసి వస్తున్నది. ధరవచ్చే వరకు వుంచుకొన్నట్లయితే కుళ్లిపోయే ప్రమాదముంది. దీనివల్ల మత్స్య కార్మికుల కష్టానికి తగ్గటుగా ఆదాయము లేకుండా పోయింది.

సముద్రతీరములో వున్న డీప్ కెనాల్స్ మీద వాద్దూ పద్దూ లేకుండా వంతెనలు కట్టడం, చివరకు అక్కడ పొల్యూషన్ ఏర్పడడం జరుగుచున్నది. దీనిపై ప్రభుత్వము శ్రద్ధ తీసుకోవలెనని కోరుతున్నాను. సబ్సిడీ ఇస్తూ, దానితోపాటు మత్స్యకార్మికులకు మోటారు ఇచ్చేదానిలో ప్రభుత్వము శ్రద్ధ తీసుకోవలెనని కోరుతున్నాను.

రాష్ట్రములో ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలో రొయ్యల పెంపకము బాగా పెరిగిపోయింది. రెండు సంవత్సరములలో మంచి ప్రొడక్షన్ రావడం, ఒక్కొక్క హెక్టారుకు 4–5 టన్నుల రొయ్యల ఉత్పత్తి పెరిగి, వేలం వెర్రిగా సముద్రతీర ప్రాంతం అంతా రొయ్యల పెంపకం అయిపోయింది. అయితే ఈలోగా రోయ్యలకు డిసిజ్ రావడంతో మొత్తం పరిశ్రమలు మూతపడ్డాయి. నెల్లూరు జీల్లాలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, ఈ రోజు కంపెనీలుగాని, రైతులుగాని నష్టపోతున్నారు. దీనికి సాంకేతికపరమైన సలహాలిచ్చేవారు లేకపోయారు. తగినంత సిబ్బంది అక్కడ లేకుండా పోయింది. దానిమీద పరిశోధనలు జరగడం లేదని మనవి చేస్తున్నాను. విదేశీ కరెన్సీ వచ్చే అవకాశముంది. అందువల్ల ఈ రొయ్యల పెంపకముపై శ్రద్ధ తీసుకోవలెనని కోరుతున్నాను. నెల్లూరు జీల్లాలో చెప్పనలవికాని ప్రాసెసింగ్ యూనిట్‌లో హాచరీస్ కన్‌స్ట్రక్షన్ జరిగిపోయింది. రొయ్యలకు తెగులు వ్యాపి చెందింది. పరిస్థితి ఎట్లా వుందటే ఫ్యాక్టరీలు మూతపడే ప్రమాదమేర్పడింది. దీనిమీద శ్రద్ధ తీసుకొని, ఎందుకు ఈ

డిసీజ్ వస్తున్నదో ఏ ఏ రక్షణ చర్యలు గైకొనవలెనో ప్రతి రైతుకు బోధించేదానికి సిబ్బంది కావలెనని కోరుతున్నాను.

నాన్ అగ్రికల్చర్ ట్యాక్స్ క్రింద ఎకరానికి 2 వేల రూ.లు వసూలు చేస్తున్నారు. అది ఈ ప్రభుత్వము చేసింది కాదు. గత ప్రభుత్వ హయాంలో జరిగింది. కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన పెద్ద పెద్ద కంపెనీల వారికి ట్యాక్స్ రు. 2,700 లు వేసినా అభ్యంతరం లేదు. కానీ 1-2 ఎకరాలలో చేపలు పెంచుకొని దానిలో పాలే కల్చర్ చేసేవారి దగ్గర నుండి రు. 2,700 వసూలుచేయడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. కనీసం 5 ఎకరాలకు లోబడి రొయ్యలు పెంచుకొనే వారిని లేదా రొయ్యలు, చేపలు కలిపి పెంచుకొనే వారిని అగ్రికల్చర్ క్రింద ట్రీట్ చేసి మామూలు శిస్తు వసూలు చేయాలి. అంతెగాని, రు. 2,700 వసూలు చేస్తే, ఇప్పటికే నష్టాలో మునిగి వున్న ఈ రొయ్యల పెంపకం మరింత ఘోరమైన పరిస్థితికి చేరుకొనే అవకాశముంది. ఇప్పటికే లక్షలు ఖర్చు చేసి, పెట్టుబడిని తీసుకొలేని పరిస్థితిలో రైతాంగముందని మనవి చేస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈ డిమాండ్స్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు రైతుల సమస్యలు, రైతులు వ్యవసాయం చేసుకొనేటటువంటి భూకమతాలు, రైతులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి సదుపాయాలు, దానితోపాటు ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఏవిధంగా నష్టపోతున్నారు – ఈ అంశాలు అన్నీ వ్యవసాయ రంగములోకి వస్తాయి. రాష్ట్రములో ఈనాడు కరంట్ కోత ఉంది. పంట పోలాలకు నీరు ఇచ్చేటటువంటి వసతి లేదు, కల్మీ విత్తనాలు ఉన్నాయి, ఎరువుల కొరత ఉంది, గిట్టుబాటు ధర లేదు. ఈనాడు గిట్టుబాటు ధర ఇప్పించే పరిస్థితిలో లేము. పంటలు పండించే భూమి, పేదరికం, పెట్టుబడుల కొరత వుంది. అదే విధంగా ప్రభుత్వ అధికారులు కానివ్వండి. అనధికారులు కానివ్వండి రైతుల గురించిపట్టించుకోనటువంటి పరిస్థితి ఉంది. షేటన్నిటికి ముఖ్యంగా రైతులు ఈనాడు సంఘటితంగా ఉండి తమ హక్కుల పరిష్కారంకోసం, తమకు ఉన్నటువంటి ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం పోరాడే పరిస్థితిలో లేరు. కాబట్టి అందరూ ఈనాడు రైతన్నను ఎక్స్‌ప్లాయిట్ చేసే పరిస్థితి కనపిస్తోంది. ప్రభుత్వ సహకారం కాని, ఎవరి సహకారం కాని లేకున్నా కనీసం ప్రకృతి సహకారం లేకపోయినా రైతు తన భార్యాబిడ్డలను, వారి యొక్క శ్రమను పెట్టుబడిగా పెట్టి మట్టిలోకలిసిపోతూ ఈనాడు ధాన్యాన్ని పండిస్తున్నాడు. నూనెగింజలు ఉత్పత్తి చేస్తున్నాడు, ఎవరి సహకారం లేకపోయినా తనవంతు సహకారాన్ని ఈనాడు అందిస్తున్నాడు, ముఖ్యంగా 70 శాతం ఉన్నటువంటి రైతాంగము సక్రమంగా వ్యవసాయం చేసుకోవాలి అన్నప్పుడు భూసంస్కరణలు, భూసంస్కరణలతోపాటు హరిజన సేవా సంస్థలు, దాని పరంగా ప్రభుత్వం చిన్న చిన్న వ్యవసాయదారులకు భూమి కొనిచ్చే పద్ధతులు అవలంబించవలసిన అవసరం ఉంది. దీని వల్ల అత్యధికంగా పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది. కాని ఒకటి

1.10 మ.

మీ దృష్టికి తీసుకువస్తున్నాను. రైతులకు ఇచ్చిన బాకీలు ఏవిధంగా మీరు వసూలు చేస్తున్నారు? రైతు, ప్రభుత్వపరంగా కానివ్వండి లేక కమర్షియల్ బ్యాంక్స్ ద్వారా కానివ్వండి అప్పులు తీసుకొని వాటిని వినియోగించుకుంటూ ఫలితాన్ని అనుభవించే పరిస్థితిలో ఉన్నాడా, ఉంటే దానికి ప్రభుత్వం ఏవిధంగా సహకరిస్తోంది అనేటటువంటి విషయాన్ని ఈనాడు మనము ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈనాడు కో ఆపరేటివ్ బ్యాంకుల తరపున రు. 6000 కోట్ల అప్పులు ఉన్నారు. సింగిల్ విండో సిస్టమ్ ఉంది. దీనిని వసూలు చేయడం కోసం దాదాపు రు. 1200 కోట్లు ఖర్చు పెడుతున్నాము. రైతు ప్రకృతి వైపరీత్యాల వల్ల తీసుకొన్న అప్పును చెల్లించలేని పరిస్థితి ఉంటే ఈనాడు రాష్ట్రి వ్యాప్తంగా ఏ విధంగా బలవంతముగా ఈ అప్పులను వసూలు చేస్తున్నాము అనే అంశం ఈనాడు పండించే వంటతో, అభివృద్ధితో ముడిపడి ఉందని మీకు మనవి చేస్తున్నాను. రైతు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట పడించలేకపోవడం వల్ల పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల అప్పులు తీర్చే పరిస్థితిలో లేదు. రైతు అప్పులు తీర్చకపోతే ఒక సంవత్సరం కాని, ఆరు మాసాలు కాని సమయం ఇవ్వడం లేదు. అది చిన్నచిన్న కమతాలు ఉన్నటువంటి రైతులు లోన్స్ రూపములో ఎవరయితే బాకీ ఉన్నారో వారికి అండ లేకుండా క్రానిక్ డిఫాల్టర్స్‌కి ప్రభుత్వం అండగా నిలుస్తున్నది. దీని వల్ల రైతులకు ఒక నమ్మకం లేని పరిస్థితి ఉండడం, వ్యవసాయాన్ని పటిష్టముగా చేయలేనటువంటి దుస్థితి ఈనాడు రాష్ట్రములో ఉంది. రైత్నెకు అసలు కంటే వడ్డీ ఎక్కువ అవుతోంది. ఎన్నో చట్టాలు ఉన్నాయి. అయినప్పటికి మనము కంట్రోలు చేసుకొనే పరిస్థితిలో లేము. కేవలం 15 రోజులు, నెల రోజులు అలస్యం చేస్తే ఈనాడు గ్రామాల మీద పోలీసు వారితో కో ఆపరేటివ్ డిపార్ట్‌మెంటు వారు పడుతున్నారు. రైతుల దగ్గర ధాన్యం లేకపోతే పశువులను జప్తు చేస్తున్నారు. పశువులు లేకపోతే ఉడేన్ ఫ్రేంక్స్, దర్వాజాలు, కిటికీలు జప్తు చేస్తున్నారు. అవీ లేకపోతే కరంట్ మోటారులు జప్తు చేస్తున్నారు. ఇవేవీ లేకపోతే రైతన్న భార్య మంగళ సూత్రాలు జప్తు చేసేటటువంటి పరిస్థితి ఈనాడు రాష్ట్రములో ఉంది. చిత్తూరు, కొన్ని జిల్లాల్లో రైతులు అప్పులు తీర్చలేకపోతే వారిని కోర్టుకి పిలిపించి జైలుకి పంపించిన సంఘటనలు మన ఆంధ్ర రాష్ట్రములో ఉన్నాయి. ఈనాడు రైతులు తీసుకున్న అప్పులు అసలు ఎందుకు చెల్లించాలి? రైతుకు మీరు కావలసినటువంటి నీటివసతి సదుపాయం ఇవ్వడం లేదు, కరంట్ ఇవ్వడం లేదు, ఎరువులు ఇవ్వడం లేదు. ఈ మధ్య మీరు చూస్తున్నారు. డై అమోనియం ఫాస్ఫేట్ కావాలని రైతు అంటే దానితోపాటు యూరియా కూడా కానుక్కోమన్నారు. నాకు ఇప్పుడు యూరియా అవసరం లేదు, అవసరం వచ్చినప్పుడు కొనుక్కుంటాను అంటే కాదు కాదు రెండూ ఒకసారే కొనాలి, డైఅమోనియం ఫాస్ఫేట్, యూరియా రెండూ కొంటేనే గిట్టుబాటు ధర అవుతుంది కాబట్టి తప్పనిసరిగా రెండూ కొనాలనేటటువంటి పరిస్థితి ప్రభుత్వం కల్పించింది. ఏదో టైఫాయిడ్ జ్వరం వస్తే టైఫాయిడ్ మందుతోపాటు కలరా మందు కూడా తీసుకోమనేట్లుగా ఈనాడు రైతుల మీద పడి ఈ విధంగా చేస్తున్నారు. రైతులకు సరయిన విత్తనాలు ఇవ్వడం లేదు, ఎరువులు ఇవ్వడం లేదు, విద్యుచ్ఛక్తి

సరఫరా లేదు· కాని అతనికి ఇచ్చినటువంటి చిన్న చిన్న అప్పులు వసూలు చేస్తున్నారు· ఈనాడు రాష్ట్రములో హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉంది, సుప్రీం కోర్టు వరకు పోవడం జరిగింది· తమిళనాడులో యూజూరియస్‌లోస్ ఆక్టు ఉంది· దానిని రాజాజీ ఆక్టు అంటారు· ఒకవేళ రైతు తీసుకున్న అప్పు మీద వడ్డీ, అసలుకు మించిపోయి రైతు కట్టలేని పరిస్థితిలో ఉంటే దానిని పోస్ట్‌పోన్ చేయాలని చాలా స్పష్టముగా ఉంది· అయినప్పటికి ఆ చట్టాలను మనము పాటించడం లేదు· రాజాజీ ఆక్టులో చాలా స్పష్టముగా ఉంది· సెక్షన్ 4 ప్రకారంగా మీరు ఇన్‌స్టాల్‌మెంట్స్ ఫిక్స్ చేసి 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు ఇన్‌స్టాల్‌మెంట్స్ ద్వారా రైతు దగ్గర అతని పంట రాబడిని బట్టి అప్పు తిరిగి వసూలు చేసే అవకాశం చట్టములో ఉంది· ఆ చాట్టాన్ని లెక్కపెట్టడం లేదు· హైకోర్టులో జస్టిస్ చౌదరిగారు ఒక సుదీర్ఘమైన జడ్జిమెంట్ ఇస్తే దానిని చెత్తబుట్టలో వేశారు· దానికి మీ ఆలోచనేలేదు· సుప్రీంకోర్టులో అది రావడం, పార్లమెంటులో చర్చకు రావడం, బ్యాంకింగ్ రెగ్యులేషన్ ఆక్టుకు సవరణ తీసుకువస్తే కాని రైతన్నలకు సహాయం చేయలేము కాబట్టి దానిని ప్రక్కకు పెట్టారు· రైతుల దగ్గర మీరు డబ్బులు వసూలు చేస్తున్నారు· శ్రీమతి ఇందిరాగాంధీగారు ఉన్నప్పుడు రూరల్ ఇండెబెడ్‌నెస్ రిలీఫ్ ఆక్టు అని ఒకటి తీసుకువచ్చిన మాట తెలుసు· అందులో ఎవరైనా ప్రొఫెషనల్ మనీ లెండర్స్ నుంచి లోన్స్ తీసుకున్నట్లయితే ఆ రైతుకు 5 ఎకరాలలోపు ఉంటే అతని అప్పు··· Deemed to have been paid. Like that... ఒక పద్ధతిలో ఎగవేసే అవకాశాన్ని కల్పించారు· అది ప్రొఫెషనల్ వ్యక్తులకు· అదే బ్యాంకుల నుంచి తీసుకున్న లోనయితే ఖచ్చితముగా వచ్చుకుంటూ తీర్చాలనే పద్ధతి పెట్టారు· రైతుల సమస్య వచ్చినప్పుడు రైతుకు సహకారికంగా లేదు· అందుకని ఇవన్నీ మీరు ఆలోచించి ఉన్నటువంటి లోన్స్ అన్నీ ఒకసారి రెట్రాస్ చేయండి· రు· 600 కోట్లకి రు· 1200 కోట్లు ఎందుకు ఖర్చు పెడుతున్నారు· నేను మంత్రివర్యులు దేవేందర్‌గౌడ్‌గారికి చెపుతున్నాను· మీరు అన్నీ రెట్రాస్ చేయండి· అసలు లోన్స్ లేవు· ఒక పునరారంభ వ్యవసాయ విధానాన్ని ప్రారంభం చేయండి కొత్తగా· జీరో బేస్డ్ వ్యవసాయ విధానాన్ని ఆంధ్ర రాష్ట్రములో మొదలు పెట్టినట్లయితే ఖచ్చితముగా రైతులు శ్రమించి పనిచేసి అత్యధిక దిగుబడులు తేగలుగుతారు· ఆ అవకాశం ఉందని మనవి చేస్తున్నాను· ఈనాడు ఒక డిఫాల్టర్ ఎవరైనా ఒక రు· 10 లక్షలు అప్పు తీసుకొని బొంబాయి, మరి ఇతర ప్రాంతాలు తిరిగి వచ్చేసి ఆ అప్పు తీర్చలేని పరిస్థితి వస్తే కోర్టు డిఫాల్టర్‌కు రక్షణ ఇస్తుంది· అఫీటర్‌కు కోర్టు రక్షణ ఇస్తుంది· రు· 10 లక్షలు తీసుకొని జల్సాగా తిరిగివస్తే రు· 10 లక్షలు తీసుకున్నమాట వాస్తవమే కాని కట్టలేని పరిస్థితి ఉంది అని అందుకోసం ఇన్‌సాల్వెంట్ పిటిషన్ పెడితే అప్పు ఇచ్చిన వారికి నోటీసు పోతుంది· అయ్యా, నీవు రు· 10 లక్షలు ఇచ్చావు· వాస్తవమే కాని కట్టలేని పరిస్థితిలో ఉన్నాడు కాబట్టి నీవు అతని దగ్గర నుంచి వసూలు చేసుకోడానికి వీలులేదని కోర్టు నుంచి ఆర్డర్ పోతుంది· కోర్టులో ఇది రైతన్నకు సహాయకంగా ఉండే పరిస్థితులు లేవు· దీనికి కారణం ఏమిటంటే ప్రభుత్వం, మరి రాజకీయ పార్టీలు అన్నీ కూడా ఆలోచించి ఈనాడు రైతాంగానికి పటిష్టంగా నిలిచే ఒక చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఉంది· ఆ చట్టాన్ని తీసుకువచ్చే ముందు ఎవరైతే క్రానిక్ డిఫాల్టర్స్ ఉన్నారో, లక్షల అప్పులు ఉన్నాయో వారి దగ్గర వసూలు [redacted]ండి

కాని వేల రూపాయలు ఉంటే మొత్తం రెటాఫ్ చేయండి· రెటాఫ్ చేసి పునరారంభ వ్యవసాయ విధానాన్ని ప్రారంభం చేసినట్లయితే ఆంధ్ర రాష్ట్రములో బ్రహ్మాండముగా ఉంటుంది·

(మిస్టర్ స్పీకర్ అధ్యక్షా స్థానములో ఉన్నారు)

1·20 మ· ఈ రాష్ట్రములో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో పండ్ల తోటలు, అలాగే కూరగాయలు పండించే అవకాశం ఉంది· ఆ మూడు జిల్లాలకు సంబంధించి ఒక చక్కటి రిపోర్టు ఇచ్చినట్లయితే వరల్డ్ బ్యాంకు సహాయం తీసుకొనే అవకాశం ఉంది· ఎన్నో సందర్భాలలో పి·ఏ·సి· మీటింగ్స్‌లో కానివ్వండి, ఇతర సందర్భాలలో కానివ్వండి అక్కడ ఉన్నటువంటి రైతులు చాలా సార్లు రిప్రజెంటేషన్స్ ఇచ్చారు· ఆ మూడు జిల్లాల గురించి ఈ విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది· మరి కేంద్ర ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ ఉత్పత్తి పథకం అనేది ప్రారంభించారు· మరి దానిని అమలుచేస్తున్నారా లేదా అనేది మంత్రిగారు చెప్పాలి· దానికి 12 శాతం వడ్డీతో సంవత్సరానికి రైతులకు రు· 25 వేలు ఇస్తారు· అంతేకాకుండా డ్రిప్ స్ప్రింక్లర్స్‌కి 50 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు· మిగతా ఎన్నో రాయితీలు ఇస్తామని చెప్పడం జరిగింది· అవన్నీ ఏ మేరకు చేస్తున్నారో మంత్రిగారు చెప్పాలి· ఇది 7 సంవత్సరాలు అమలుచేస్తాము అన్నారు· ఏ ఏ గ్రామాలలో, ఏ ఏ జిల్లాలలోమేరు చేపట్టి రైతాంగానికి సహాయపడ్డారో అనే విషయాన్ని మీరు చెప్పవలసిన అవసరం ఉంది· దానితోపాటుగా ఈనాడు గిట్టుబాటు ధర విషయం కేంద్ర ప్రభుత్వంతో ముడిపడి వున్నప్పటికీ నా మనవి ఏమిటంటే రాష్ట్రంలో ముఖ్యంగా అయిల్ పామ్ క్రాప్‌గాని, సోయాబీన్‌గాని ఎక్కువగా పండించే అవకాశం ఉంది· మంత్రి చౌదరిగారు ఒకసారి స్టేట్‌మెంట్ ఇచ్చారు, జాతీయ అయిల్ పామ్ పరిశోధనా కేంద్రం గోదావరి జిల్లాలో లేదు, అక్కడి నుండి తరలిపోయిందని స్టేట్‌మెంట్ ఇచ్చారు· కాని అలా జరగలేదని మేము రేడియోలో వార్తలద్వారా విన్నాం· పరిశోధనా కేంద్రం అక్కడే వున్నట్లు తెలుస్తోంది· పరిశోధనా కేంద్రానికి ఎయిర్ డ్రోమ్ బాపతు స్థలాన్ని ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ వారు అధికారంలో ఉన్నప్పుడు· కాని కేంద్ర ప్రభుత్వం తీసుకోలేకపోయింది· ఇప్పుడు ఆ కేంద్రాన్ని వెంటనే పనిచేసేట్లు చేసినట్లయితే మన రాష్ట్రంలో లక్షల సంఖ్యలో అయిల్ పామ్ మొక్కల్ని పండించే అవకాశం ఉంటుంది· దానివల్ల మన ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను· అదేవిధంగా····

మిస్టర్ స్పీకర్:– కంక్లూడ్ చేయండి···

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, అయిల్ పామ్, సోయాబీన్ – ఈ రెండింటికే కన్‌ఫ్యూజన్ అవుతాను· దేశవ్యాప్తంగా చక్కటి ఆయిల్ పామ్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంది· ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో – ఏలూరులోగాని, తాడేపల్లిగూడెంలోగాని, నల్లజర్ల, భీమడోలు, పోలవరం, బుట్టాయిగూడెం, తూర్పు గోదావరి జిల్లాలోని

పెద్దాపురం, ప్రత్తిపాడు, కృష్ణ జిల్లాలోని విజయవాడ, నూజివీడు, గన్నవరం, కృష్ణా నేది పరీవాహక ప్రాంతంలో వీటిని ఉత్పత్తిచేసే అవకాశం ఉంది. విద్యాధర్‌రావుగారు ఎగ్రికల్చర్ మీనస్టర్‌గా ఉన్నారు కాబట్టి "ఎగ్రికల్చర్ ఈజ్ మై కల్చర్" అనే పద్ధతిలో ఉంటే తప్ప ఇది సాధ్యం కాదు. దాని గురించి మీరు ఏం చేస్తున్నారు. ఎన్ని సమావేశాలు పెట్టారు? ఎన్ని లక్షల ఎకరాలలో సాగు చేస్తున్నారు? ఈ విషయంలో మన ఆంధ్రప్రదేశ్ వేదికగా తీసుకొని మొత్తం భారతదేశంలోనే అభివృద్ధి చేయాలనే ఆలోచన వారికి ఉంది కాబట్టి మనం దిగుమతి చేసుకోవలసిన అవసరం లేదు. ఇప్పుడు దాదాపు వెయ్యి కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చుపెట్టి ఈ సీడ్స్‌ను దిగుమతి చేసుకొంటున్నాం. అలా ఎంతో కాలం చేసుకోవలసిన అవసరం లేదు. మన రాష్ట్రంలో స్వావలంబనను సాధించే అవకాశం ఉంది కాబట్టి దాని గురించి మంత్రిగారు ఏమి చర్యలు తీసుకొంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను. పొషీ అయిల్‌నుగాని, సోయాబీన్‌నుగాని మంత్రిగారు వాడినట్లయితే వారికి కొంత బలం వస్తుందని మనవిచేస్తున్నాను. మధ్యప్రదేశ్‌లోగాని, ఉత్తర ప్రదేశ్‌లోగానీ సోయాబీన్‌ను గణనీయంగా ఉత్పత్తి చేయడం ప్రారంభించారు. సోయాబీన్స్‌లో దాదాపు 43 శాతం మాంసకృత్తులు, 20 శాతం నూనే ఉంది. సోయబీన్ ఉత్పత్తిని మనం 1960 లోనే ప్రారంభించాలనుకొన్నాం, కాని మన పరిశోధనలు సక్రమంగా లేకపోవడంవల్ల ఇంతవరకే అలస్యం అయింది. ముఖ్యంగా గుంటూరులో, ప్రకాశం జిల్లాలో – అంటే ఎక్కడెక్కడైతే నల్లరేగడి భూములు ఉన్నాయో అక్కడ సోయాబీన్‌ను పండించే అవకాశం ఉంటుంది. తెలంగాణాలో కూడా దొన్నకు ప్రత్యామ్నాయంగా ఈపంటను పండించవచ్చు. కొబ్బరి పండ్ల తోటలలో దీనిని అంతర్గత పంటగా పండించే అవకాశం ఉంది. అలాగే కంది పంటతో పాటు దీనిని కూడా వేసే అవకాశం ఉంది. అందువల్ల సోయాబీన్‌ను పండించే విషయంలో రైతులను ఎడ్యుకేట్ చేసి, రాష్ట్ర వ్యాపితంగా ఏ ఏ ప్రాంతాలలోని భూములు ఈ పంటకు అనుకూలంగా ఉన్నాయి పరిశీలించవలసిన అవసరం ఉంది. అలాగే ఆయా జిల్లాల కలక్టర్లు సంబంధిత అధికారులను సమావేశపరచి, అలాగే రాజకీయ నాయకులను ఆ సమావేశాలకు పిలిచి ఏ ప్రాంతంలో ఏ పంటలు వేస్తే బాగుంటుందో చర్చిస్తే బాగుంటుంది. ముఖ్యంగా ఈ రెండు పంటల గురించి ఎన్నడూ సమావేశాలు ఏర్పాటుచేసిన సందర్భాలు లేవు. కాబట్టి దీని గురించి ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను...

మిస్టర్ స్పీకర్:– దయచేసి కంక్లూడ్ చేయండి...

శ్రీ సివాజీ. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, ఎనిమల్ హజ్‌బెండ్రీ గురించి ఒకే మాట చెపుతాను. ఈనాడు మన రాష్ట్రంలో హాస్పిటల్స్ కొరత మున్నప్పటికీ స్టార్ హోటల్స్ లాంటి హాస్పిటల్స్ వచ్చాయి. పట్టణ ప్రాంతాలలోని ప్రజలు తమ ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యత హాస్పిటల్స్ వచ్చాయి. అపోలో, సి.డి.ఆర్. వంటి ఎన్నో హాస్పిటల్స్ వచ్చాయి. పట్టణ ప్రాంతాలలోని ప్రజలు తమ ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో మారుమూల ప్రాంతాలలోని రైతులు తమ పశువుల ఆరోగ్యం గురించి అంత ప్రాధాన్యత ఇస్తున్నారు. రైతులు పశువుల మీద అధారపడతారు కాబట్టి వాటి ఆరోగ్యానికి అంతగా ప్రాధాన్యత ఇస్తున్నారు. అందువల్ల ఈనాడు ఎన్నో గ్రామాలలో వెటర్నరీ

హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేస్తామంటే వారు స్వంతంగా భవనాలు నిర్మించడమేకాక వెటర్నరీ హాస్పిటల్స్ ఏర్పాటుకు కొంత డబ్బును కూడా డిపాజిట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు· కాబట్టి ఎన్నో గ్రామాలలో ఈనాడు వెటర్నరీ హాస్పిటల్స్‌ను ఏర్పాటుచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది· ఎంతో ప్రాధాన్యత వున్నటువుంటి మన ఒంగోలు పశు సంతతి నశించిపోతున్నది· ప్రపంచ ప్రఖ్యాతి చెందిన సంతతి నశించిపోతుంటే దానిగురించి ఆలోచించడం లేదు· అన్నింటికంటే ముఖ్యంగా "అల్ కటేర్" లాంటి పశువధశాలలు ఎన్నింటినో మీరు తీసుకువస్తున్నారు· ఫలితంగా పశు సంతతి నశించిపోతున్నది· "అల్ కటేర్"ను మూసివేయమంటే అదేదో మతానికో లేక బి·జె·పి· కి సంబంధం వున్నట్లో మీరు మాట్లాడుతున్నారు· కాని శాస్త్రీయ దృక్పథంతో మీరు ఆలోచిస్తే పశు సంతతి హరించిపోవడం వల్ల మనకు ఎరువు అనేది లేకుండా పోతున్నది· పశు సంతతి హరించిపోతున్నది కాబట్టి ఖచ్చితంగా దీనిగురించి మీరు ఆలోచించాలని మనవిచేస్తున్నాను· ఇక మరో ముఖ్యమైన విషయం కేటిల్ ఇన్స్యూరెన్స్· గ్రామాలలో పశువులుగాని, గొర్రెలు గాని చనిపోతే పశువుల కాపర్లుగాని, గొర్రె కాపర్లుగాని ఇబ్బందిపడుతున్నారు· గొర్రెలు చనిపోయాయని ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ చేయడానికి పోతే డాక్టరుచే పోస్ట్‌మార్టం చేయించాలంటారు, వాటిని ఇన్స్యూర్ చేసినట్లుగా చెవికో, ముక్కుకో బిళ్ల వుండాలని ఇన్సిస్ట్ చేస్తున్నారు· ఇది సాధ్యం కావడంలేదు· అందువల్ల దానికి ఒక సులభతరమైన మార్గాన్ని అన్వేషించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· ఈమధ్యన వడగండ్లవాన పడడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు కొన్ని కోట్ల రూపయాలు నష్టపోవడం జరిగింది· అయినా రైతాంగాన్ని ఏవిధంగా ఆదుకోవాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదు· కోడ్‌లో వున్న ప్రకారంగా ఎకరానికి 250 రూపాయలు ఇస్తామంటారు· అది కూడా నగదు రూపేణా ఇవ్వడం లేదు· 250 రూపాయల వీలువగల ఎరువును ఇస్తామంటారు· పంటంతా నష్టపోయి రాబోయే వర్షాకాలంలో ఏమీ నాట్లు వేసుకోలేని పరిస్థితిలో రైతులు ఉంటే 250 రూపాయల వీలువగల ఎరువులు ఇస్తామంటే ఎట్లా? అమలు క్రాప్ ఇన్స్యూరెన్స్ లేదు· క్రాప్ ఇన్స్యూరెన్స్ అనేది కేంద్ర ప్రభుత్వం విధానంతో ముడిపడి ఉంది· రైతాంగానికి నమ్మకం కలిగించే విధంగా క్రాప్ ఇన్స్యూరెన్స్ గురించి ప్రభుత్వం ఆలోచించడం లేదు· 10, 20 గ్రామాలలో పంట నష్టమైనా, వందల గ్రామాలలో పంట నష్టమైనా అధికారుల దగ్గరకు పోతే మీ ఒక్క గ్రామంలోనే పంట నష్టమెందా మొత్తం మండలంలో నష్టమెందా అని అడుగుతున్నారు· మొత్తం మండలంలో పంట నష్టం జరిగితేనే ఇన్స్యూరెన్స్ డబ్బు ఇస్తామంటున్నారు· ఒక గ్రామాన్ని లేదా ఒక మండలాన్ని యూనిట్ చేయడం కాదు, అసలు మొత్తం జిల్లానే ఒక యూనిట్‌గా చేస్తున్నారు· దీనివల్ల రైతులు డబ్బు క్లెయిమ్ చేయలేని పరిస్థితి ఉంది· అందువల్ల నేను మనవిచేసేది సర్వే నెంబరువారీగా ఇన్స్యూరెన్స్ చేయవలసిన అవసరం ఉంది· ఇలాంటి విషయాలను గురించి కేవలం డిమాండ్స్‌పై చర్చ జరిగినప్పుడే మాట్లాడుతున్నాం తప్ప ఈ విషయాలు డిమాండ్స్ లేనప్పుడు కూడా చర్చించదగ్గ విషయాలు· అయినా ప్రభుత్వం స్పందించి ఎప్పుడూ మాట్లాడడం లేదు· క్రాప్ ఇన్స్యూరెన్స్ విషయం విచిత్రంగా ఉంది·

ఇన్సూరెన్స్ చేసిన ఒక వ్యక్తి చనిపోతే అతని భార్య ఇన్స్యూరెన్స్ డబ్బును క్లెయిమ్ చేసుకోవచ్చు ఆమె ఇన్స్యూరెన్స్ ఆఫీసర్ దగ్గరకు వెళ్ళి నాభర్త చనిపోయాడు, ఇన్స్యూరెన్స్ డబ్బు ఇప్పించండి అని అడిగితే "అమ్మా, వీ భర్త ఒక్కడే చనిపోయాడా, లేక మీ గ్రామంలోని మొత్తం మంది భర్తలు చనిపోయారా అని అడగరు· ఆమె భర్త చనిపోయాడు కాబట్టి అమెకు ఇన్స్యూరెన్స్ డబ్బు ఇస్తారు· కానీ క్రాప్ ఇన్స్యూరెన్స్‌కు సంబంధించి ఆ విధంగా కాకుండా ఒక సర్వే నెంబరులో పంట నష్టమైతే డబ్బు చెల్లించకుండా ఒక గ్రామాన్నో లేక మండలాన్నో, జిల్లాలో యూనిట్‌గా తీసుకోవడమనేది సర్వాన పద్ధతి కాదు· కాబట్టి దీనిగురించి ఆలోచించవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను·

ఒక పోతే సివిల్ సప్లయిస్ గురించి చాలా సందర్భాలలో మాట్లాడడం జరిగింది· దీనిగురించి ఇంతకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులుచాలా విషయాలు చెప్పారు· ఇప్పుడు దేని గురించి మాట్లాడవలసివచ్చినా రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నాం, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నాం అని చెపుతున్నారు· ప్రభుత్వం నిర్వహించదగ్గర కార్యక్రమం అది ఒక్కటే అన్నట్టు మాట్లాడుతున్నారు· మంత్రిగారైన బుచ్చయ్య చౌదరిగారు అదే మాట్లాడతారు, ముఖ్యమంత్రిగారు అదే మాట్లాడతారు· ఏ మంత్రి అయినా, ఎం·ఆర్·ఓ· అయినా, కలక్టరు, అయినా, ప్రభుత్వ పరిపాలన నిర్వహణకు సంబంధించిన ఏ ఒక్కరిని ఏ విషయం గురించి అడిగిన మేం రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నాం, మీరు అంటున్నారు· మేం రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నాం, మీరు తింటున్నారు అని అంటుంటే అసలు రెండు రూపాయలకు కిలో బియ్యం తినేవాడికి ఆరుగుతుందా అని నాకు అనుమానం వస్తోంది· రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం కోసం మీరు 1200 కోట్లు ఖర్చుపెడుతున్నారు· అయితే మీరు ఈ 1200 కోట్లు ఖర్చుపెట్టడం కేవలం 40 వేల మంది పెన్షిదారు వర్తకులు డబ్బు సంపాదించుకోనేందుకు అవకాశం కల్పించడమే తప్ప ప్రయోజనం లేకుండా పోతోంది· దానిలో ట్రాన్స్ పోర్టేషన్ కొరకుగాని, డామేజెస్ క్రింద గాని 30 పర్సెంట్ పోతున్నది· అదేవిధంగా అవినీతికి అలవాటు పడ్డ అధికారులు అవినీతికి పాల్పడడానికి ఇది ఉపయోగపడుతోంది· మొత్తానికి 1200 కోట్లలో 600 కోట్ల రూపాయలు వృధాపోతే 600 రూపాయలు ఖర్చు అవుతుండవచ్చు· ఈవిధంగా వృధాగా పోయే 600 కోట్ల రూపయాలతో 600 చిన్న ప్యాకెట్లు కట్టవచ్చు, ఒక్కొక్క ప్యాకెట్లు క్రింద దాదాపు పెయ్యి ఎకరాలు సాగు చేయవచ్చు· ప్రతి సంవత్సరము ఇన్ని కోట్ల రూపాయలు, ఎన్ని ప్యాకెట్లకు సంబంధించి వృధా అవుతోందో మనకు తెలుసు· బీలో పావర్టీలోగల జనాభాని 38 శాతం··· [1·30 మ·

మిస్టర్ స్పీకర్:– కంక్లూడ్ చేయ్యండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– కార్డ్స్ గురించి లెక్క చెప్పారు· దాని గురించి ఫిక్స్ అప్ చేయ్యండి· ఎన్ని సంవత్సరాలు ఈ బియ్యం ఇవ్వబోతున్నారో చెప్పలేము· ఇది శాశ్వతంగా ఉండే పథకం· భారతదేశమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఈ పథకానికి ఆదరణ

ఉందనే అభిప్రాయం ప్రభుత్వానికి ఉంది కనుక రు· 500 కోట్లా రు· 600 కోట్లా అనేది ఫిక్స్ చేయ్యండి· హారెస్ట్‌ని ఐడింటిఫై చేసి ఇవ్వాలి కానీ ఈ విధంగా డబ్బులు ఇస్తూ పోతుంటే ఎట్లా? ఫిక్స్‌ప్ చెయ్యకపోతే ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మాణం చేసుకునే అవకాశం ఉండదు·

వెటర్నరీ హాస్పటల్స్ ఎక్కువగా కావాలి· మందుల విషయంలో లెక్క లేదు· డిబార్డ్ మెడిసిన్స్ ఇస్తున్నారు· మెడిసిన్స్‌కు ఖర్చు చెయ్యడానికి రు· 4 కోట్లు ఇస్తే, అందులో ఒకటిన్నర కోట్ల రూపాయలు కాజేస్తున్నారు· సి·బి·ఐ· రిపోర్టులో చాలా స్పష్టంగా ఉంది· వారికి నోటీసులిచ్చారు· కాని ప్రభుత్వం చర్య తీసుకోలేదు· గ్రాఫిక్ కెమికల్స్ లిమిటెడ్, హైదరాబాదు, వెట్ ఇండియా, వి·ఎ·పి· హైదరాబాదులో ఉంది, డామెస్టిక్ కంపెనీ, విజయవాడలో ఉంది – వీటికి ఎ·సి·బి· నోటిసులిచ్చినా కూడా మళ్లీ టెండర్లు ఇచ్చారు· మళ్లీ డిబార్డ్ మెడిసిన్స్ ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నారు· శాసనసభలో గంటల తరబడి చర్చించాము· ఎన్నో కుంభకోణాలు జరిగాయి· దీని గురించి శ్రద్ధ తీసుకోవాలి· ఎ·సి·బి· వారు ప్రాసిక్యూషన్ కేసుందని నోటీసు ఇచ్చినా మళ్లీ వారికే ఇస్తున్నారంటే ఏమనాలి? 25 శాతం, 35 శాతం బాహాటంగా నగ్నంగా అవినీతి ఉంది· అగ్రికల్చర్ యూనివర్సిటీ విషయంలో హౌస్ కమిటీ వేసినట్లు ఉదయం మంత్రిగారు చెప్పారు· రు· 100 కోట్ల కుంభకోణం కొనసాగిస్తూనే ఉన్నారు హౌస్ కమిటీ గతంలో మొత్తం భారతదేశాన్ని తిరిగి పరిశీలించి, రిపోర్టు ఇచ్చింది, ఆ రిపోర్టు శాసనసభకు రాకుండా, శాసనసభ సెక్రెటేరియెట్‌లో తప్పు చేయించి, రిపోర్టు ఇచ్చారు· అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్స్ లక్షలాది రూపాయలు అడ్వాన్స్‌గా తీసుకున్నారు· హౌస్ కమిటీ రిపోర్టు ఇస్తుండగానే ప్రమోషన్స్ తీసుకున్నారు· అడ్వాన్స్‌లు తీసుకుఅన్నారు· ఇన్ని కోట్ల స్కాండల్స్‌ను మంత్రిగారు పరిశీలన చెయ్యాలి· అగ్రికల్చర్ యూనివర్సిటీలో మహిళలు గ్రాడ్యుయేట్స్ అయి ఉన్నారు· పాసయిన విద్యార్థులు గత నాలుగయిదు సంవత్సరాలు నుంచి రిక్వెస్ట్ చేస్తున్నారు· 30 శాతం రిజర్వేషన్ ఉంది· ఉద్యోగాలు ఆ ప్రకారం ఇవ్వమని అడుగుతున్నారు· ప్రతి యూనివర్సిటీలోను మహిళలు ఎక్కువగా చదువుతున్నారు· ఉద్యోగాలలో మాత్రం రిజర్వేషన్లు లేవు·, కండిషన్స్ కొన్ని పెడుతున్నారు· ప్రభుత్వ రంగంలో పనిచేస్తు 5 శాతమనీ,, ఎం·ఎస్·సి· (అగ్రికల్చర్) ఉంటే 5 శాతమనీ, ఎంప్లాయిమెంటులో సీనియారిటీ ఉంటే 10 శాతమని, జనరల్ గ్రాడ్యుయేట్స్‌కు కొంత అని ఈవిధంగా పెట్టారు· అట్లా కాకుండా సీనియారిటీ ప్రకారంగా 30 శాతం రిజర్వేషన్ విధానాన్ని అమలు చేస్తే అగ్రికల్చర్ ఆఫీసర్స్‌గా వాళ్లు వచ్చే అవకాశం ఉంటుంది· దానిని పరిశీలించాలి· రైతులకు సహాయం చెయ్యడానికి పునరారంభ వ్యవసాయ విధానాన్ని ప్రారంభించడానికి, మొత్తం లోన్స్ సేవ్ చేసి, క్రాప్ ఇన్స్యూరెన్స్‌కు క్రొత్త విధానాన్ని ప్రారంభించాలి· జిల్లాల వారీగా సమావేశాలు పెట్టి ఒక క్రొత్త విధానాన్ని ప్రారంభించాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్. వెంకటరామరాజు (క్రొకూరు):- అధ్యక్షా, రేషన్ కార్డుల విషయంలో రాష్ట్రం వ్యాపితంగా సమస్యగా ఉంది. ఏ గ్రామానికి వెళ్లినా అర్హత గలవారికి కార్డులు లేవు అంటున్నారు. ప్రతి ఎం.ఎల్.ఎ.కూ వాళ్ల గ్రామాలకు వెళ్లినప్పుడు ఈ సమస్య ఎదురువుతోంది. ఈ అసెంబ్లీ అయ్యేలాగా కార్డులు లేని వారికి ఎప్పుడు ఇస్తారో ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

అగ్రికల్చర్ విషయం మాస్తే కో ఆర్డినేషన్ లేదు. ట్రయినేజి, ఇరిగేషన్, అగ్రికల్చర్ డిపార్టుమెంట్ల మధ్య కో ఆర్డినేషన్ లేదు. దీని వల్ల ముఖ్యంగా పంటనీరు వస్తే మురుగు కాలువ ద్వారా నీరు వెళ్లక, మురుగు నీరు పెడుతుంటే, పంటనీరురాక, పంటలు దెబ్బతింటున్నాయి. ఈ శాఖల మధ్యన కో ఆర్డినేషన్ చాలా అవసరం. డెల్టా ఏరియాలలో క్రాప్ పేట్రన్ మార్చాలి. దాళ్వాలో జూన్ జూల్లైలో ఉడ్పులు ఊడిస్తే, అక్టోబరులో పంట రావడం, అక్టోబరు రెండో సీజన్ కావడం వల్ల, వర్షం వచ్చినా రావడంతో పంటలు నష్టపోతున్నాయి. వర్షం లేనప్పుడు పంటలు వచ్చేలాగా, పాత సిస్టమ్‌ను తీసుకువస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. దీని గురించి మంత్రిగారు ఆలోచించాలి. ఫిషరీస్ శాఖను బాగా వెనిక్క పెట్టారు. మన రాష్ట్రంలో 1 లక్షా, 20 వేల హెక్టార్లలో చేపలు, రొయ్యల చెరువులున్నాయి. వాటి ద్వారా ఇతర దేశాలకు ఇవి ఎగుమతి చేస్తే రు. 10 వేల కోట్ల మేరకు ఎగుమతి చేసే అవకాశం ఉంది. దీనికి రీ సెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, మార్కెటింగ్ పల్ల ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదు. కనీసం ఈ బడ్జెట్‌లో వందల కోట్ల అవసరం లేదు కానీ రు. 10 కోట్లో రు. 20 కోట్లో కేటాయించి, రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ అభివృద్ధి చేసి, డిసీజెస్‌ను కంట్రోల్ చేస్తే, అధికంగా ఎక్స్‌పోర్ట్ చేసే అవకాశం కలిగి, రాష్ట్రం ముందుకు వెళ్లడానికి వీలు ఉంటుంది అని మనవి చేస్తూ నాకే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, మన రాష్ట్రం వ్యసాయం మీద ఆధారపడింది. 90 శాతం గ్రామ ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారు. వాస్తవంగా చూస్తే వ్యవసాయ రంగాన్ని గత ప్రభుత్వం కానీ ఇప్పుడు కాని బడ్జెట్ ఎలోకేషన్‌లో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈనాడు ప్రయిమరీ రంగమయిన ఈ వ్యవసాయ రంగం నుంచి 53 శాతం ఆదాయం ఉంది. కాని 1992వ సంవత్సరంలో 40 శాతానికి తగ్గింది 1972-82 దశకంలో బియ్యం ఉత్పత్తి 3 శాతం వస్తే 1982-92 దశకంలో 1.3 శాతానికి పడిపోయింది. అట్లాగే వేరు శనగ 2.2 శాతం నుంచి 1.3 శాతానికి పడిపోయింది. చెరకు, పొగాకు ఉత్పత్తులు కూడా తగ్గాయి. దీనికి కారణం వ్యవసాయ డిపార్ట్‌మెంట్ సక్రమంగా పని చెయ్యకపోవడమే. రాష్ట్ర స్థూలాదాయంలో 40 శాతం ఇస్తున్న ఈ రంగానికి బడ్జెట్ ఎలోకేషన్ 2.5 శాతానికి పరిమితమయింది. ప్రభుత్వ లెక్కలను పరిశీలిస్తే వ్యవసాయం శాఖ అవగాహన ఎట్లా ఉందో తెలుస్తుంది. తెలంగాణాలో వర్షపాతం మన లెక్కల ప్రకారంగా 52 శాతం ఏమి లేదు. రాయలసీమలో మామూలుగా 43 శాతం లేదు.

తెలంగాణాలో వర్షం లేక కరువు ప్రాంతాలు ఏర్పడడం జరుగుతోంది. వాస్తవంగా చెప్పాలంటే వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి తగ్గింది. బడ్జెట్ ఎలాట్‌మెంట్ తగ్గింది. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయ్యాలంటే ఎక్స్‌పర్ట్ కమిటీనో హవుస్ కమిటీనో వెయ్యాలి. మీస్తే దానిలో లోపాలను సరిచెయ్య వచ్చును. హార్టీకల్చర్‌లో చూస్తే 1, 2, 3 టేబుల్స్‌లో సంవత్సరాలు తప్పుగా వచ్చాయి. మంత్రిగారు చూశారో లేదో? 2వ టేబుల్‌లో శాలరీస్‌కు కొన్ని లక్షలు తగ్గించారు. స్టాఫ్‌ని తగ్గించారా? హార్టికల్చర్ అభివృద్ధిని మానేసి, స్టాఫ్‌ని తగ్గిస్తే ఈ శాఖ ఎట్లా అభివృద్ధి చెందుతుంది? నర్సరీలకు సబ్సిడీల విషయంలో 1995-96లో ఇందులో మెన్షన్ చెయ్యలేదు. వాస్తవంగా రైతులకు మంచి మొక్కలు దొరికే పరిస్థితి లేదు. ప్రతి జిల్లాలో నర్సరీలకు సర్టిఫికేట్స్ ఇచ్చి, పాస్ చేయ్యకపోతే హార్టికల్చర్‌లో మంచి మొక్కలు రైతులకు వచ్చే అవకాశం లేదు. హార్టీకల్చర్‌లో ఫ్రూట్ ప్రొడక్షన్‌కు ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. బత్తాయి. మామిడి వంటివి పెంచుతున్నారు. దళారీలు రైతులను మోసం చేస్తున్నారు. రైతాంగానికి లాభాలు రావడం లేదు. ఫ్రూట్ ప్రొడక్షన్ సహకార సంఘాలకు ఇస్తే రైతులకు లాభం వచ్చే విధంగా ఉంటుంది. ఆ విధంగా మంత్రిగారు చూడాలి. వరి ఎక్కడ పండుతుందో, పుట్టగొడుగులు అక్కడ పండుతాయి. సహకార సంఘాల ద్వారా దీనిని కూడా నిర్వహించాలి, ఇందూ పికాస్, ఇందూ వసుధ, చైనా గ్యాస్, అనే వీత్తనాలు ప్రయివేటు వారికి ఇస్తే, వాళ్ళు రైతులను మోసం చేస్తున్నారు. దాన్ని కంట్రోలు చేసి ప్రభుత్వమే అమ్మాలి. ఆని మల్‌మాజ్పెంపి శాఖను చూసే 200 హాస్పిటల్స్ పెడుతున్నారు పశువుల హాస్పటల్స్‌లో డాక్టర్లు ఎక్స్‌పెర్ అయిన మెడిసిన్స్ ఎక్స్పెరీ చేస్తున్నారు. పర్సంటేజీలకు, కమిషన్స్‌కు మాస్తున్నారు తప్ప ఏ మెడిసిన్స్ పశువులకు అవసరమో అవి ఇవ్వడం లేదు. ఈ హాస్పటల్స్‌లో చాలా కుంభకోణాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టాలి. పశువుల హాస్పటల్స్‌లో డాక్టర్లు లేక చాలా ఇబ్బందిగా ఉంది. గ్రామాలలో చాలా సమస్యగా ఉంది. సుమారు 220 హాస్పిటల్స్‌లో ఖాళీలు ఉన్నాయి. ఆ పోస్టులను ఫిలప్ చెయ్యాలి.

సివిల్ సప్లయిస్ శాఖను చూస్తే, రేషన్ కార్డులు అందరికి ఇస్తామనే హామీ ప్రభుత్వం నుండి లేదు. ఆదాయం లిమిట్ పెట్టారు. రు. 6 వేలు అన్నారు. దీనిని పెంచాలి. రు. 12 వేలు చెయ్యకపోతే వాస్తవంగా కార్డులు వచ్చే అవకాశం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకోవాలి.

ఫారెస్ట్ ల్యాండ్స్ నుంచి చాలా స్మగ్లింగ్ జరుగుతోంది. టేకు, ఎర్ర చందనం, గులాబి చెక్క స్మగ్లింగ్ అవుతోంది. దీని వల్ల ప్రభుత్వానికి రావలసిన ఆదాయం సక్రమంగా రాకుండా, కుంభకోణం చేస్తున్నారు. ఫారెస్ట్ ల్యాండ్‌ను సక్రమంగా అభివృద్ధి చెయ్యకపోతే లక్షలాది రూపాయలు దళారులకి పోతుంది. ఫారెస్ట్ ల్యాండ్స్‌ను అభివృద్ధి చెయ్యడానికి ఇల్లెందులో ఫారెస్ట్ ట్రెయినింగ్ సెంటర్ ఉంది. ఇటువంటి సెంటర్స్‌ను పెంచాలి. స్మగ్లింగ్‌ను కంట్రోల్ చేసే పరిస్థితి లేదు. కంట్రోల్ చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచకపోతే నష్టం వస్తుంది.

కోఆపరేషన్: దీంట్లో అంతా కోఆపరేషనే, అంతా అవినీతిమయమే, పశ్చిమ గోదావరి జిల్లా నుంచి రాష్ట్రం మొత్తంలో సహకార సంఘాలలో అధికారులు, నామినేటెడ్ పర్సన్స్ కుమ్మక్కయి కుంభకోణాలు చేస్తున్నారు. వీటిని బయట పెట్టే ప్రయత్నం చెయ్యాలి. సహకార సంఘాలలో బుక్ అడ్జస్ట్‌మెంట్స్ తప్ప రైతులకు అప్పులు ఇవ్వడం లేదు. వీటిని సరిచెయ్యాలి. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే దీనికి ఎలాట్‌మెంట్స్ పెంచాలి. వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే డిపార్ట్‌మెంట్ సక్రమంగా పని చెయ్యాలి. ఆవిధంగా మంత్రిగారు చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను. [1.40 మ.

శ్రీ ఎన్. వరగరాజులరెడ్డి:- అధ్యక్షా, మన భారతదేశం వ్యవసాయం దేశం. భారదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కూడా రాష్ట్రంలోనూ, కేంద్రంలోను ఏ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికి 'జై జవాన్, జైకిసాన్' అంటూ వుంటారు. కానీ మరి ఈ దేశంలో జవాన్‌కు న్యాయం జరగడం లేదు, కిసాన్‌కు న్యాయం జరగడం లేదు. ఎందుకంటే ఇక్కడ వుండబడే 294 మంది శాసన సభ్యులదరికి కూడా తెలుసు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ కూడా గ్రామాలలో వుండబడే రైతుల నుంచి, వ్యవసాయ కూళీల నుంచి వచ్చిన వాళ్ళే ముఖ్యమంత్రులుగా, ఎం.ఎల్.ఎ.లేగా., ఎం.పి.లుగా భారత దేశానికే ఎన్నిక జరుగుతూ వుండబడిన విషయం అందరికి తెలుసు. వీరందరు కూడా ఎన్నిక అయినప్పటి నుంచి గత 45 సంవత్సరాలుగా రైతుల సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు అనేది నా అభిప్రాయం. ఇంత పెద్ద భారతదేశంలో వ్యవసాయక దేశం అయిన ఈ దేశంలో మరి వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, యానిమల్ హజ్‌బెండ్రీ, కో-ఆపరేషన్ ఇంకా రెండు, మూడు సంస్థలకు సంబంధించిన పరిస్థితులు అనుకూలంగా వుండబడినప్పుడు మాత్రమే ల వ్యవసాయం అభివృద్ధి చెందడానికి అవకాశం వున్నదని నా స్వంత అభిప్రాయంగా సభ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు ఈబడ్జెట్‌లో కేటాయించిన నిధులను చూస్తే కేవలం ప్రభుత్వోద్యోగుల జీత భత్యాలకే సరిపోతుంది. ఏ ఒక్క వి.ఎ.ఒ. కానీ, ఎ.డి. కానీ, అగ్రికల్చర్ ఆఫీసర్ కానీ ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలో అయినా కాపురం వుండి రైతుకు వ్యవసాయ సీజన్‌లో సలహాలు యివ్వడం కానీ, పురుగుల మందులు కొట్టడంలో కానీ, పంటలు వేసే దానిలో కానీ, పంటల మార్పిడిలో కానీ ఉపయోగపడని పరిస్థితులు వున్నాయి. అందుచేత ఈ అగ్రికల్చర్ శాఖను పూర్తిగా తీసి వేస్తే మంచిదని నేను మంత్రిగారికి సలహా ఇస్తున్నాను. ఈ అగ్రికల్చర్ శాఖ మీద ఖర్చు పెట్టే డబ్బును ఏదో ఒక విధంగా పురుగుల మందులు కొట్టడంలో కానీ, ఎరువుల ద్వారా కానీ రైతులకు ఉపయోగ పడే పరిస్థితులలో ఇస్తే బాగుంటుంది తప్ప రాజకీయ నాయకులలో కరప్షన్ వున్నంతవరకు 100 కి 90 మంది అధికారులు లంచగొండులుగా ఉంటారు. డబ్బులు తింటున్నారు. వ్యవసాయ శాఖకు కేటాయించిన ప్రతి ఒక్క రూపాయను కూడా వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా తింటున్నారు. ఇంత ఫ్రాడ్ జరిగే పరిస్థితులలో మనం ఇక్కడ శాసనసభలో ఊరికే కూర్చుని మాట్లాడుకుని ఏమి వేస్తున్నామనేది అందరం గుండెల మీద చెయ్యి వేసుకుని ఆలోచించవలసిన అవసరం వున్నది. నా సలహా ఏమిటంటే తప్పకుండా ఈ శాఖను ఎండర్

చేస్తే మంచిది· వ్యవసాయ శాఖ మంత్రిగారికి ఆయన ఫోర్టుఫోలియో పోతే పోతుంది, తరువాత ఇంకో శాఖ మంత్రిగా మేమందరం కలిసి ఇప్పిస్తాము· ఈ రు· 250 కోట్లు అంతో ఇంతో కేటాయించిన డబ్బును ఈ పురుగుల మందుల ద్వారానో, ఎరువుల ద్వారానో ఏదో ఒక రకంగా రైతులకు అందిస్తే వారికి ఉపయోగపడుతుంది· అలా అయితే వారికి ఏదన్నా మేలు చేయగలుగుతాము తప్ప ఏదో ఈ మార్పులు చేస్తాము·ఈ మార్పుల ద్వారా లక్షలాది, కోట్లాది రూపాయలు లాభం చేకూర్చగలుగుతాము అంటే లాభం లేదు, సాయిల్ కన్సర్వేషన్‌లో కానీ, పంపులు కొనడంలో కానీ, పురుగుల మందులు కొనడంలో కానీ కరప్షన్ ఛార్జెస్ చాలా వున్నాయి ఏ ఒక్క ఉద్యోగస్థుడిని కూడా సస్పెండ్ చేయడం కానీ, డిస్‌మిస్ చేయడం కాని జరగడం లేదు· నూటికి నూరు మంది అగ్రికల్చర్ అధికారులు డబ్బులు తింటూ వుంటే మనం ఏమి చేస్తున్నాము? ఎంత వరకు దీనిలో మార్పులు తెగలుగుతాము· ఈ విషయంలో అగ్రికల్చర్ శాఖ మంత్రిగారు కానీ, ముఖ్యమంత్రిగారు కానీ ఆలోచించి తప్పకుండా ఈ శాఖను వైండప్ చేస్తే బాగుంటుందని నేను మంత్రిగారికి తమ ద్వారా సలహా ఇస్తున్నాను·

శ్రీ పి· జనార్దనరెడ్డి:– అధ్యక్షా, అగ్రికల్చర్ డిమాండ్స్ పై, ఫారెస్ట్ డిమాండ్స్ పైన చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· ముఖ్యంగా ఈ రోజు అడవులు ఎంతో అవసరం వున్న విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదనుకుంటున్నాను· ప్రపంచ వ్యాప్తంగా కాలానుగుణ్యంగా వస్తున్న మార్పులు చూస్తే, రోజు, రోజుకు పెరుగుతున్న జనాభా, దానితో బాటు గృహ నిర్మాణానికి కానీ, కాగితపు పరిశ్రమలకు కానీ, ఇలా ఇంకా అనేక పరిశ్రమలకు కలప చాలా అవసరం వున్నది· కానీ అడువులు తగ్గిపోతున్నవి· వర్షాలు పడుటకు, కాలుష్య నివారణకు చేదిన్నటికి అడవులు పెంచుట ఎంతో అవసరం· అలాంటి ఈ అడువులకు ఎంత వరకు ప్రాధాన్యత ఇస్తున్నామో ఈ డిమాండ్స్‌లో అర్థం కాని పరిస్థితి వున్నది· మంత్రిగారితో మనవిచేసేది ఏమిటంటే గత ప్రభుత్వంలో అడువుల అభివృద్ధి గిరిజన సంక్షేమ కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది· అడువులు అభివృద్ధి అయి చెట్లు పెరగడంలో ఈ రోజు వర్షాలు పడడం కానీ, చేక కాలుష్య నివారణ కానీ, ఇలాంటి ఎన్నో సహాయలు మనకు లభిస్తాయి· ఈ బడ్జెట్‌లో, అడవులలో పని చేసే ఫీల్డ్ సిబ్బందికి టెలిఫోన్ సౌకర్యం కానీ, వాహనాలు కానీ, ఆయుధాలు కానీ ప్రొవైడ్ చేసినట్లయితే స్మగ్లింగ్‌ను అరికట్టగలుగుతారు· ఆ కమ్యూనికేషన్స్ లేనట్లయితే స్మగ్లింగ్‌ను ఆపడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి వుంటుంది· ముఖ్యంగా రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు అయింది· ఈ నాలుగు మాసాలకే మాకు నాలుగు సంవత్సరాలుగా కనిపిస్తున్నది· నాలుగు మాసాలలోనే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అంతా అవినీతితో నిండిపోయింది· నేను ఉదాహరణ చెబుతాను· దానిలో పొరపాటు వుందని మంత్రిగారు అంటే దేనికి అయినా నేను సిద్ధంగా వుంటాను· 12-12-1994న తెలుగుదేశం ప్రభుత్వం గెలిచి ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది·

1.50 మ.

మరి 13వ తారీఖునాడే ఫారెస్ట్ డెవలప్‌మెంట్ ఎం.డిగారు వారికి కావలసిన అధికారులకు ఒక లెటర్ వ్రాయడం జరిగింది. అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా, లేదా? అప్పుడువారు మంత్రి కాలేదు అనుకుంటాను. ఎవ్వరయినా అధికారులు అధికారుల మాదిరిగా వుండాలి కానీ ఒక పార్టీకే పూర్తిగా అంకితమ్మైనట్లు వుంటే అది ఎంత వరకు న్యాయమో ఇక్కడ కూర్చున్న సోదరులు ఆలోచించాలి. ఆ రోజులలో వైల్డ్ లైఫ్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సి.ఎస్. రావు ఒక లెటర్ వ్రాయడం జరిగింది. నేను ఇక్కడ చెప్పడం కాదు. ఈ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో అవినీతి, అవకతవకలు ఏ విధంగా జరగుతున్నాయనేది ప్రతి పేపర్లో రావడం జరుగుతున్నది. మరి ప్రభుత్వం ఆ అధికారులపైన ఎలాంటి చర్య తీసుకోవడం లేదంటే మరి దీనిలో మంత్రులకు, ముఖ్యమంత్రికి ఏమయినా సంబంధం వున్నదా? లేకపోతే ఇంక ఎవ్వరయినా వెనుక వున్నారా నాకు అర్థం కావడం లేదు. మరి ఎందుకు ఇలాంటి అధికారుల మీద చర్య తీసుకోవడం లేదు? 12వ తారీఖున ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. 13-12-94న వైల్డ్ లైఫ్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఒక లెటర్ వ్రాయడం జరిగింది. It reads as follows: " You are all aware of the formation of the new Government under the able leadership of Sri N. T. Rama Rao who has shorn in as the Chief Minister of Andhra Pradesh on 12-12-1994. You are aware of the tremoundous response he has received from the public and you are also aware of the various welfare measures that are being implemented by him for the betterment of the people and the State. ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసి రెండవ రోజే ముఖ్యమంత్రిగారి పాలసీ విషయంలో ఈయన ఏ విధంగా అధికారులకు ఉత్తరాలు వ్రాసారో నాకు అర్థం కావడం లేదు. అధికారులకు ఆయన ఏమీ వ్రాసారంటే. "Welfare measures are going to be implemented in the State. In this regard, we have unanimously decided to contribute 10% of our basic and D.A. for the month of December for the above purpose." ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు వారి డి.ఎ.లో 10 శాతం యివ్వాలని వారు లెటర్స్ వ్రాయడం జరిగింది. ఇది ప్రభుత్వోద్యోగులందరి దగ్గర నుంచీ తీసుకోవాలని ఏదన్నా ముఖ్యమంత్రిగారు ఆర్డరు ఇచ్చారా? లేకపోతే ఇలాంటి లెటర్ వ్రాయమని ఫారెస్ట్ మినిష్టర్‌గారు ఆర్డరు ఇచ్చారా; అతను ఎందుకు వ్రాయవలసి వచ్చిందనేది ఒకసారి ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారి దగ్గర చెంచా గిరి చేసి, ఫారెస్ట్ మినిష్టర్‌గారి దగ్గర చెంచా గిరి చేసి ఏదన్నా ప్రమోషన్ తీసుకునేందుకు ఆలోచన, నాకు అర్థం కావడం లేదు., వారు వ్రాయడం జరిగింది. "You are requested to please take urgent action for deducting 10% of their basic and D.A. for the month of December, 1994 payable on 31-12-1994." ఆ డిడక్షన్

చేయక ముందే, వాళ్లు ఒప్పుకోక ముందే రు· 2 లక్షల 50 వేల చెక్ పంపించిన 15 రోజులలోనే వారికి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్‌గా ప్రమోషన్ ఇవ్వడం జరిగింది· ఈ విధంగా అవినీతిపరులైన అధికారులను ప్రోత్సహిస్తూ వుంటే, అడవులను రక్షించే వ్యక్తే అడవులను నరకడం మొదలు పెడుతూ వుంటే ఏ విధంగా వుంటుందో ఒక్కసారి ఆలోచించాలి? ఇప్పుడు శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లా వరకు 7 జిల్లాలకు తుఫాను తాకిడికి తట్టుకోడానికి షెల్టర్ బెల్ట్ అని అడవులను పెంచడం జరిగింది· 1970వ సంవత్సరంలో నంద్యాలలోకానీ, కర్నూల్ డిస్ట్రిక్ట్‌లో కాని అడువులను డెరెక్ట్‌గా ఫారెస్ట్ కాంట్రాక్టరు నరకకూడదనే ఉద్దేశ్యంతో ఆ రోజులలో ఒక జీ·ఒ· తీయడం జరిగింది· ప్రభుత్వమే డివోలు ఏర్పాటు చేసి ఎవ్వరయినా కొనేటట్లు వుంటే ఆ డివో దగ్గరకు వెళ్లి, ఆక్షన్ పెడితే ఆ ఆక్షన్ ప్రకారం కొనాలని చెప్పడం జరిగింది· ఆ జీ·ఒ· వుండగా మరి ఈ అధికారి ఫిబ్రవరి 4వ తేదీన శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం ఏడు కోస్తా జిల్లాల కాంట్రాక్టర్ల నుంచి టెండర్స్ పిలవడం జరిగింది· పేపర్లలో వచ్చిన తరువాత ఏ విధంగా ఆపారో తెలియదు కాని టెండర్స్ పిలవకుండా అపడం జరిగింది· మరి ఆ టెండర్స్ పిలవడానికి మంత్రిగారి అప్రూవల్ కానీ, ముఖ్యమంత్రిగారి అప్రూవల్ కానీ చీఫ్ కన్జర్వేటర్ తీసుకున్నారా? కంట్రాక్టర్లతో లాలూచి పడి ఇలాంటి కుంభకోణాలను చేయడం జరుగుతున్నది· సుమారు 7 వేల సామిల్స్ వున్నాయి· ఈ 7వేల సామిల్స్‌కు చెందిన కట్టెకోత మిషన్ అడవి నుంచి 5 కిలో మీటర్ల దూరంలో వుండాలి· ఎందుకంటే అడవుల దగ్గరగా సామిల్స్ వున్నట్లయితే అడువులను నరకడం జరగుతుందనే ఉద్దేశ్యంతో 1989వ సంవత్సరంలో జీ·ఒ· తీయడం జరిగింది· 5 కిలో మీటర్ల దూరం వుండాలన్నప్పుడు ఈ సి·ఎన్· రావు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ గవర్నమెంట్ జీ·ఒ· వుండగా మరి ఒక మెమో తీసి ఆ జీ·ఒ·ను ఎలా బైపాస్ చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు· ఒక సామిల్ 5 కిలో మీటర్ల దూరం లోపల కూడా వుండవచ్చు, దానికి అభ్యంతరం లేదన్నదే దాని అర్థం మరి ఏదన్నా కట్టె తీసుకువెళ్లాలంటే లైసన్స్ ఉండాలి· పట్టణాలలో పర్మిట్ లేకుండా కలప పెట్టుకోవచ్చు అనే ఉద్దేశ్యంతో ఈ మెమోను చీఫ్ కన్జర్వేటర్ తీయడం ఎంత వరకు న్యాయం? ముఖ్యంగా చీఫ్ కన్జర్వేటర్ టెండర్స్‌ను 4-2-95న పిలవడం జరిగింది· శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, మరియు నెల్లూరు జిల్లాల్లో యూకలిప్టస్ ప్లాంటేషన్‌ను పడగొట్టుటకు మరియు వాటి ఉత్పత్తిని సేకరించే హక్కు కొరకు 24-2-95 నాడు రెండు గంటలకు సీల్డ్ టెండర్లు కోరబడినవి· సీల్డ్ టెండర్లు వాళ్ల టీమ్‌లోనే కోరడం జరిగింది· తరువాత ఈ మధ్యనే మూడు నెలల లోపలనే మెమో నెం· 84652/87/పీ-3, 25-3-1995, ఈ మెమోను డాక్టర్ సి·ఎస్· రావు, ఐ·ఎఫ్·ఎస్·, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ తీసారు· కాంగ్రెస్ టీమ్‌లో వారు ఎం·డి·గా వున్నారు· ఈ మెమో కాపీని తమరికి పంపిస్తాను, చూడండి·

(మెమో కాపీని స్పీకర్‌గారికి పంపడం జరిగింది)

అధ్యక్షా, యి విధంగా ఎవరు అయితే చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ వున్నారో వారు కాంట్రాక్టర్లతో లాలూచి పడి యీవిధంగా అడవులను అమ్మివేస్తూ వుంటే, ప్రభుత్వం ఏ విధంగా చూసుకుంటూ ఊరుకున్నదో నాకు అర్థం కావడం లేదు ఇటువంటి అధికారిని వెంటనే డిస్‌మిస్ చేయకుండా ఫారెస్టు డిపార్టుమెంటులో ఎందుకు ఉంచారు? వారికి ఏమి సంబంధం వున్నది? ముఖ్యమంత్రిగారికి ఏమైనా తెలిసి జరుగుతున్నదా? అయన చేసే పనులతో మీకు, మంత్రులకు, ముఖ్యమంత్రికి సంబంధం వున్నదా? అందుకే అయన ఊరుకుంటున్నారా? సి.ఎస్. రావు చేసిన కార్యక్రమాలపై ఒక హౌస్ కమిటీని వేయండి? ఇంకేదైనా ఎంక్వయిరీ చేయండి? మేము హ్యాప్ చేస్తాము. ఆయన ఏమేమి చేశారో హ్యాప్‌చేస్తాము. ఇది ఎట్లా వుందంటే, కంచే చేను మేసిన చందం' లాగా వుంది. కాబట్టి, ఎవరు అయితే రక్షించేవారు వున్నారో వారే భక్షకులుగా మారిపోతు వుంటే, ఎక్కడి నుంచి అడవులకు రక్షణ వుంటుంది? ఫారెస్ట్ డిపార్టుమెంటు పద్ధతి యి విధంగా వున్నది. అడవుల టెండర్లు డైరెక్టుగా పిలిచి కాంట్రాక్టర్లకు యిచ్చారు. కాంగ్రెసు పాలనలో 5 కి.లో. మీ.దూరంలో సామిల్లు పెట్టాలని ఒక జీ.ఒ. ఉన్నది. అదే విధంగా, డైరెక్టుగా కాంట్రాక్టర్లకు యివ్వకూడదని, టెండర్లు పిలువకూడదని కూడా జీ.ఒ. ఉన్నది. ఇప్పుడు యీ విధంగా కంటిన్యూ అయితే అడవులు వుండవు. అడవులు అన్ని మైదానాలుగా మారతాయి.

ఇక, సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు విషయం మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, తెలుగుదేశం ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం పేరు చెప్పుకుని అధికారంలోకి రావడం జరగింది. అదీ కాకుండా ఇంకా వేరే కారణాలు కూడా వున్నాయి. ఇది కూడా ఒక కారణమని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. గత కాంగ్రెసు ప్రభుత్వం రు. 3.50 పైసలకు కిలో బియ్యం ఇచ్చేటప్పుడు సుమారు రు. 750 కోట్లు వరకు ఖర్చు అయ్యేది. అయితే ప్రజలకు రు. 3.50 పైసలకు బియ్యం యిస్తుంటే, తెలుగుదేశం వచ్చిన తరువాత దాన్ని రెండు రూపాయలకు కిలో బియ్యం చేయడం వల్ల కేవలం రు. 1.50 పైసలు మాత్రమే ఎక్కువ అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధంగాని, రెండు రూపాయల కిలో బియ్యంగాని, వేరే కారణాలతో పాటు ఇతర వాగ్దానాలను చూసి తెలుగుదేశానికి ఓటు వేసి గెలిపించడం జరిగింది. సంతోషమైన విషయమే. 219 సీట్లు వారికి వచ్చాయి. ఎలక్షన్స్ ముందు ఏ వాగ్దానాలు అయితే చేశారో ఆ వాగ్దానాల మీద నిలబడడం లేదు. యి ప్రభుత్వం చేప్పేది ఒకటి చేసేది ఒకటి. ప్రజల ముందు చెప్పేది ఒకటి బయట వచ్చి చేసేది ఒకటి. 'రెండు తలల పాము' లాగా పని చేస్తున్నది. అధ్యక్షా, 3.50 నుంచి ఒక రూపాయి 50 పైసలు తగ్గించి యివ్వడం జరుగుతున్నది. అంతకు ముందు మేము టాక్సులు వెయ్యమని చెప్పారు. శ్రీ అశోకగజపతిగారు ఇక్కడ వున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని క్రిటిసైజ్ చేసేవారు. ధరలు, రేట్లు పెరుగుతున్నాయని అనేవారు. ఇప్పుడు ఏమో సెంట్రల్ గవర్నమెంటు చేతిలో వున్నది, మా చేతిలో ఏమి లేదంటున్నారు. అయితే నేను మనవి చేసేది ఏమిటంటే, ఒక రూపాయి 50 పైసలు తగ్గించి, ఒకచేతితో యిచ్చి రెండో చేతితో టాక్సుల రూపంలో ఐదు రూపాయలు వసూలు చేస్తున్నారు. దానిని

దానినీ ప్రజలు బాగా గమనిస్తున్నారని మనవిచేస్తున్నాను· గత ప్రభుత్వం రు· 3·50 పైసలకు బియ్యాన్ని ఇచ్చినప్పుడు రు· 750 కోట్లు భారం అయితే యి ప్రభుత్వానికి రు· 550 కోట్లు అదనంగా భారం పడుతున్నది· కాని 1250 కోట్లు రెండు రూపాయల కిలో బియ్యానికి అయితే అదనంగా రు· 500 కోట్లు ఎక్కువ అవుతోంది· పదవ పైనాన్స్ కమీషన్ ద్వారా సుమారు· రు· 900 కోట్లు యి సంవత్సరం ఎక్కువగా రావడం జరుగుతోంది· అయితే, మీకు ఎక్కడి నుంచి రెండు రూపాయల కిలో బియ్యం వల్ల భారం పడుతుంది? మాకు తెలియదు· కాని, ప్రతి మంత్రి, ఎం·ఎల్·ఏ· ముఖ్యమంత్రిగారు వారి * * * కూడా రెండు రూపాయల కిలో బియ్యం వల్ల భారం పడుతోంది కాబట్టి, ఒక రోజు క్షీతాలు యివ్వండి? డోనేషన్లు యివ్వండి అంటున్నారు· తులాభారాలు జరుగుతున్నాయి· తులాభారము మీకు తెలిసిన విషయమే· ఇక్కడి నుంచి వికారాబాదు ఏరియాకు వోయి అక్కడ తులాభారము వేయించుకుని 12500 రూపాయలు డబ్బులు ఇస్తే రెండు రూపాయలకు కిలో బియ్యానికి ఇచ్చారు· దీనికి డోనేషన్‌తో సంబంధం వున్నది·

(ఇంటరప్షన్స్)

రెండు రూపాయలకు కిలో బియ్యం, దానికి సంబంధం వున్నది, దాని గురించి మాట్లాడుతున్నాను····

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, he has talked derogatorily about our Member's family. That may kindly be expunged from the record of the House. Let him talk relevant to the subject.

శ్రీ పి జనార్థనరెడ్డి:- * * * మీరు చెప్పండి రెండు రూపాయల కిలో బియ్యానికి ఇచ్చారా లేదా? మంత్రిగారిని చెప్పమనండి? ఎవరెవరు డోనేషన్ ఇచ్చారో చెప్పమనండి?···

(ఇంటరప్షన్)

Mr. Speaker:- The portion of the speech about non-Member will not go on record.

* * * Expunged as ordered by the Chair.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- యి రూలింగు అందరికి పెట్టండి? * * * పేరు రాగానే డిలీట్ చేస్తున్నారు.

Mr. Speaker:- I will apply it to everybody. I have taken a decision. I have expunged those words.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రెండు రుపాయలకు కిలో బియ్యం గురించి చెపుతున్నాను. తప్పు చెప్పితే తప్పు అనండి? నేను ఏమైనా క్విబిస్మెడీ చేస్తున్నానా తులాభారము ద్వారా వర్చిన డబ్బు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికి ఇచ్చారు. మంత్రిగారిని చెప్పమనండి? మీరు ఎందుకు రికార్డుల నుండి తీసివేస్తారు?

సార్ ఎందుకు? డొనేషన్ యిచ్చిన వారిపేర్లు చెప్పడం కూడా తప్పా?

Mr. Speaker:- Please come to the subject. Already I have given thirty minutes time. Please conclude.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎందుకు రికార్డుల్లోకి పోదామాకు అర్థము కావడం లేదు జరిగిన సంగతి చెప్పడంలో తప్పు ఏమిటి ఈరెండు రూపాయల కిలో బియ్యం ఏమి యిస్తున్నారోగాని, మంత్రులుగాని, ముఖ్యమంత్రిగాని భిక్షం అడిగేటట్లు చేస్తున్నారు. భిక్షమడిగి పెడుతున్నట్లుగా కనిపిస్తున్నది. రెండు రూపాయలకు కిలో బియ్యం వారు యిచ్చిన వాగ్దానం ప్రకారం యిస్తున్నట్లుగా కనిపించడం లేదు. రెండు రూపాయల కిలో బియ్యం పథకం తేదీ 1-1-1995 నుంచి ఇంప్లిమెంట్ చేయడం జరుగుతున్నది. రెండవ రోజు నుంచే బోగస్ కార్డులను తీసివేయాలనేది డిస్కషన్ జరుగుతువున్నది. బోగస్ కార్డుల పేరుతో సుమారు 5 లక్షల కార్డులను తగ్గించాలని ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బోగస్ కార్డులను తీసివేస్తామని చెప్పడం జిరగింది. ఆ మేరకు ఒక జి.ఓ. కూడా తీసుకువచ్చారు. కలెక్టర్లకు మెమో సర్క్యులేట్ చేయడం కూడా జరిగింది. నేను మనవి చేసేది ఏమంటే కార్డులను తగ్గించే విషయంలో 'సన్ టి.వి.' జి.టి.వి.లకు యింటర్వ్యూలు యివ్వడం కూడా జరిగింది. బోగస్ కార్డులను ఎలా ఏరివేయాలనేది కలెక్టర్ల కాన్ఫరెన్సులో చెప్పడం కూడా జరిగింది. మంత్రిగారు విశాఖపట్టణం, వైదరాబాదు, కర్నూలు జిల్లాలలో రీజినల్ జాయింట్ కలెక్టర్ల కాన్ఫరెన్సులు పెట్టి, కార్డులను తగ్గించే విషయం గురించి ఆ సమావేశాల్లో చెప్పిన విషయం పత్రికల్లో కూడా మనం చూశాము. మెమో నం. 269 సి.యస్./ 4/ 95-1. డేటెడ్ 23-1-1995. Department of Civil Supplies - supply of rice at Rs. 2/- per K.G. to white card holders weed out the bogus cards - . అని వుంది. బోగస్ కార్డులను వీడౌట్ చేసే విషయంలో

2.10 మ.

* * * Expunged as ordered by the Chair.

గవర్నమెంట్ మెమో తీసింది వీడవుట్ చేసేది ఏవిధంగావుందనేది నేను కొన్ని పాయింట్స్ చెబుతాను. ఫ్యామిలీ యిన్‌కం సంవత్సరానికి రు. 6000 వరకే ఉండాలి. భార్యా బిడ్డలతో కలుపుకుని కుటుంబమంతటికి కలిపి సంవత్సర ఆదాయం రు. 6000 అని చెప్పడం జరిగింది. నీటి పారుదల వున్న మెట్ట భూమి 1.5 ఎకరాలు వున్న వారు ఈ యొక్క తెల్ల కార్డుకు అర్హులు అని తెలిపారు. బావులు, చెరువులు క్రింద బూమి 2.5 ఎకరాలు మించి వున్న వారికి తెల్ల కార్డులు తీసివేస్తాము అని చెప్పారు. 3 ఎకరాలకు మించి భూమిలో పోగాకు లేదా వ్యాపార పంట వున్నట్లయితే కార్డులను తీసివేస్తామని చెప్పారు. 5 ఎకరాలకు మించి మెట్ట భూమి వున్నట్లయితే తెల్ల కార్డులను తీసివేస్తామని చెప్పడం జరిగింది. ఆయొక్క మెమోను తీసింది వారు. ఆ తరువాత మూడు నెలల కాలంలో ప్రజలలో మార్పు వచ్చింది. ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరొకటి, రెండు తలలపాము, లేదా రెండు మూతుల పాము లాగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మాట మీద నిలబడడం లేదు. కార్డుల విషయంలో తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి యన్.టి. రామారావు మోసం చేసినట్లుగా ప్రజలు తెలుసుకున్నారు. మూడు నెలల కాలంలోనే వచ్చిన మార్పు విషయంలో ప్రజలు కళ్ళు తెరవడం జరిగింది. మూడు మాసాల్లోనే ప్రజలు సరియయిన బుద్ధి చెప్పారు. ప్రజలను మోసం చేసి ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చినందుకు ప్రజలు సరియయిన జవాబు చెప్పడం జరిగిందనే విషయం తమ ద్వారా తెలియజేస్తున్నాను. మూడు నెలల తరువాత మండలాలకు, జిల్లా పరిషత్తులకు, ప్రాదేశిక నియోజకవర్గాలకు, మునిసిపాలిటీలకు, కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించడం జరిగింది. వెంటనే ముఖ్యమంత్రిగారు 13-3-1995 తేదీనాడు యం.పి.లతో ఎం.ఎల్.ఏ.లతో మీటింగ్ పెట్టి ఆ మీటింగ్‌లో తెల్లకార్డుల ఏరివేతకై తీసిన మెమో తనకు తెలియకుండానే వచ్చినట్లుగా చెప్పారు. తనకు తెలియకుండా అధికారులు మెమో తీసినందున, తాము ఓడిపోవడానికి అధికారులదే బాధ్యత అని చెప్పారు. బాధ్యత గల ముఖ్యమంత్రిగారు యిటువంటి మాటలు మాట్లాడడంలో ఏమైనా అర్థం వుందా? ఎందుకు ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేస్తున్నారు.? ఎందుకు మెమో తీసినట్లుగా ధైర్యంగా చెప్పడం లేదు? ధైర్యం లేకపోతే పొరబాటు జరిగినట్లుగా చెప్పమనండి. ఎందుకు అధికారులను బలిపశువులను చేస్తున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ మేమోలో మంత్రిగారి సంతకం, ముఖ్యమంత్రిగారి సంతకం లేదా? ఆ విషయం చెప్పమనండి. నేను దేనికైనా సిద్ధంగా వున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నేను రిజైన్ చేస్తాను. ఇప్పుడే స్పీకర్ గారికి వ్రాసి యిస్తాను. ముఖ్యమంత్రిగారిని కూడా వ్రాసి యివ్వమనండి. ధైర్యం వుంటే ఫైల్ స్పీకర్‌గారి దగ్గర పెడితే ప్రూఫ్ చేస్తాను.

Mr. Speaker:- Please come to the point.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- అధ్యక్షా ఒక క్లారిఫికేషన్.

Mr. Speaker:- While replying you clarify please.

శ్రీ జి. బుచ్చయ చౌదరి:- రాంగ్ వెర్షన్ వస్తోంది కనుక క్లారిఫికేషన్ యిస్తాను.

Mr. Speaker:- In your reply you clarify.

శ్రీ పి. జనార్థనరెడ్డి:- అధ్యక్షా, గవర్నమెంట్ మెమో నం. 269/సి.యస్./4/95-1, తేదీ 23-1-1995 వుంది అధ్యక్షా, మంత్రిగారికి తెలియకుండా మెమో వస్తుందా? మేము కూడా మంత్రి పదవులు చేసినవారమే. మీరు కూడా చేశారు.

Mr. Speaker:- Memo can be issued by the Secretaries. It need not come to the Ministers. I am clarifying. Memos need not go to the Ministers _ I think.

శ్రీ పి. జనార్థనరెడ్డి:- అధ్యక్షా, ఇటువంటి ముఖ్యమైన మెమోల విషయంలో మేము మంత్రులుగా వుండగా సంతకాలు పెట్టడం జరిగింది. ఈ షీట్లు తమ ముందు పెట్టమనండి. నేను ప్రూవ్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ పి. జనార్థనరెడ్డి:- అధ్యక్షా, ఈ విధంగా ప్రజలను మోసం చేసి సుమారు 40 లక్షల తెల్లకార్డులను తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నారు. మొత్తం కోటీ దాకా తెల్లకార్డులు వున్నాయి. రెండు రూపాయలకు కిలో బియ్యం విషయంలో వారి ఉద్దేశం ఏమిటి? నిజంగా యింప్లిమెంట్ చేస్తున్నారా లేక ఎబెయెన్స్‌లో పెడుతున్నారా? రెండు రూపాయలకు కిలో బియ్యం విషయంలో డోనేషన్స్ వసూలు చేశారు. వారం, వారం వివరాలు ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు మొదలుపెట్టి ఎన్ని రోజులయింది? ఎన్ని సార్లు అడిగినా డోనేషన్స్ విషయంలో సమాచారం షీట్ మీద పెట్టడం లేదనే విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను.

రాజమండ్రిలో తోపుడు బండ్ల మీద అమ్ముకునే వాకర్స్ వుంటారు.

(అంతరాయం)

ఈ విషయంలో ఒక జీ·వో· తీయడం జరిగింది· బోగస్ జీ·వో· తీసి డి·యస్·వో·గారి దగ్గరకు తీసుకువెళ్ళి, ఆ జీ·వో ప్రకారం కొంతమంది వాకర్స్‌కు ఎక్సెస్సులు యివ్వవలసిందిగా కోరడం జరిగింది· ఆ అధికారికి ఆ జీ·వో· విషయంలో అనుమానం వచ్చి పెండింగ్‌లో పెట్టారు· తోపుడు బండ్ల వాకర్స్ అందరికీ జీ·వో తీసి ఎక్సెస్సులు యివ్వదలచుకుంటే యివ్వండి· వారంతా మంత్రిగారి దగ్గరకు వచ్చారు (వాకర్స్) మినిస్టర్‌గారికి తెలుసో, లేదో కాని ఆ జీ·వో·ను యింప్లిమెంట్ చేయవలసిందిగా తూర్పు గోదావరి కలెక్టరుకు వ్రాయడం జరిగింది· బోగస్ జీ·వో విషయంలో మినిస్టర్‌గారే రికమండ్ చేసి అమలు చేయాలంటే ఏ విధంగా ప్రభుత్వం నడుస్తూ వుందో ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను· ఈ యిస్యూలో యం·డి·గారి పి·ఎ·ను సస్పెండ్ చేశారు· మినిస్టర్‌గారే ఈ జీ·వో·ను యింప్లిమెంట్ చేయవలసిందిగా కలెక్టర్ గారికి వ్రాశారు· ఈ యిస్యూలో సి·బి·సి·ఐ·డి· ఎంక్వయిరీ పెట్టండి· ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారికి పట్టు లేనట్లుగా కనబడుతోంది· ఇష్టం వచ్చినట్లు జీ·వో·లు, అర్డర్లు వస్తున్నాయి· అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవడం మాత్రం జరగడం లేదని ప్రజలకు తెలిసినా, ముఖ్యమంత్రికి మాత్రం తెలియనట్లుగా కనబడుతోంది· ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌లోను, సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్‌లోను ఈ విధంగా జరుగుతోంది·

మిస్టర్ స్పీకర్:– త్వరగా ముగించండి·

2·20 శ్రీ పి· జనార్థనరెడ్డి:– అధ్యక్షా, ఇదివరకు డెవలప్‌మెంట్ గవర్నమెంట్ ద్వారా ము· నడిసేది· తరువాత కో ఆపరేటివ్ రంగంలో యిచ్చారు· ఆ సందర్భంగా ఉద్యోగులను తీసివేయడం జరగదు అని ప్రభుత్వం హామీ యిచ్చింది· మంత్రిగారు ప్రైవెటైజేషన్ చేయము అని చెబుతారు· ప్రైవేటైజేషన్ అనేది తెలుగుదేశం యొక్క సరళీకృత విధానం అని మనవి చేస్తున్నాను· కోఆపరేటివ్ డైరీలకు, ప్రైవేటు డైరీలకు పాల సరఫరా చేసే రైతులకు డబ్బు సరిగా చెల్లించడంలేదు· ఉదాహరణకు చిత్తూరు డైరీ విషయం చూద్దాం· చిత్తూరు డైరీలో పాల ఉత్పత్తి దారులకు డబ్బు చెల్లించడం లేదు· చిత్తూరు డెయిరీకి నష్టాలు వస్తున్నాయి·

శ్రీ కె· విద్యాధరరావు:– మీ హయాంలోనే నష్టాలు వచ్చాయి· అప్పుడు మీరేమీ చేశారు?

శ్రీ పి· జనార్థనరెడ్డి:– అయ్యా, ఇప్పుడు మీరు గవర్నమెంట్‌లో ఉన్నారు· మీరు చేయండి· మీరు తప్పులు చేస్తున్నారు· అందుకే నేను చెపుతున్నాను·

Mr. Speaker:- Please come to the subject. Please conclude.

శ్రీ పి. జనార్థనరెడ్డి:- చిత్తూరు డెయిరీ పోవడానికి కారణం, అక్కడ "హెరిటేజ్" అనే కంపెనీ రావడమే. పాల ఉత్పత్తిదారులు పాలను ఆ డెయిరీకే ఇవ్వడం జరుగుతున్నది. ఆ కంపెనీ సేల్స్ బాగా ఉన్నాయి. అయితే ఈ "హెరిటేజ్" కంపెనీ ఎవరికి సంబంధించినది? చంద్రబాబునాయుడు, బాలకృష్ణ మోహన్‌బాబుకు సంబంధించినది అని మనవి చేస్తున్నాను. ఈ విధంగా * * *.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, he has raised certain names in the House. Has he given notice under rule 281 to you? if not, they may kindly be expunged from the records of the House.

Mr. Speaker:- I will examine them.

శ్రీ పి. జనార్థనరెడ్డి:- సార్ ఆయన మంత్రిగారు....

Mr. Speaker:- Please come to the-debate. Please conclude. You have already taken 45 minutes. Five minutes more and you have to conclude the debate.

శ్రీ పి. జనార్థనరెడ్డి:- ఈ హెరిటేజ్ కంపెనీ వల్ల ఈరోజు చిత్తూరు డెయిరీ దివాళా తీసిపోయింది. ప్రభుత్వంలో ఉన్న వారే ప్రయివేటు డెయిరీలను నడిపించడం వల్ల, ఈ చిత్తూరు జిల్లా డెయిరీ కాకుండా అన్ని డెయిరీల పరిస్థితి అలాగే ఉంది....

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- అధ్యక్షా గౌరవ శాసనసభ్యులు కొంతమంది మేధ ఆరోపణలు చేశారు. ఇక్కడ రెండు విషయాలు వారు గమనించాలి. గత అయిదు సంవత్సరాల్లో వారి పార్టీ అధికారంలో ఉంది. అదే విధంగా కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. వారు ఉన్నప్పుడే ప్రయివేట్ డెయిరీలు పెట్టుకొవడానికి పర్మిషన్ ఇచ్చారు. వాళ్ళు ఉన్న టైమ్‌లోనే చిత్తూరు డెయిరీకి లక్షల రూపాయలు బాకీపడ్డారు. రెండవది, గోదావరి పాల ఉత్పత్తి దారుల సహకార సమాఖ్యను దాదాపు ఒక కోటి, ఇరవై, లక్షల రూ॥ల లప్పుల పాలు చేసిన ఘనత ఈ కాంగ్రెస్ నాయకులకు ఉన్నప్పుడు ఏ విధంగా చిత్తూరు జిల్లా డెయిరీ గురించి మాట్లాడుతారు?

శ్రీ పి. జనార్థనరెడ్డి:- మా గవర్నమెంట్‌లో ఇచ్చిందని చెపుతున్నారు. నేను మనవి చేసేదేమిటంటే..

Mr. Speaker:- You have already taken 45 minutes. Please conclude.

---

* * * Expunged as ordered by the Chair.

శ్రీ పి· జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, గత తెలుగుదేశం ప్రభుత్వం పాల ఉత్పత్తి దార్లకు కొన్ని కోట్ల రూపాయలు బకాయిలు పడితే, మేము అధికారంలోకి వచ్చిన తరువాత వాటన్నింటిని చెల్లించడం జరిగింది· 1989లో మేము అధికారంలోకి వచ్చినప్పుడు మీ అప్పులన్ని మేము చెల్లించాం· మీరు రికార్డును తీయండి చెపుతాను· అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, ఈ హారిటేజ్ కంపెనీని నడిపిస్తూ, ఆ ఒక్క చిత్తూరు డెయిరీనే కాకుండా మొత్తం 23 జిల్లాల్లో ఉన్న సహకార డెయిరీలన్నింటిని తమ బంధువులకు, దగ్గర వారికి ఒక్కొక్కరికి ఇచ్చుకొంటూ పోతున్నారు· కాబట్టి మీరు దయచేసి···

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కన్క్లూడ్·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:- అధ్యక్షా వ్యవసాయం గురించి రెండు మాటలు చెపుతాను· "తెలుగు బాంధవుడు" అని చెప్పుకొనే ముఖ్యమంత్రి రైతులకు నష్టం కల్గించే విధంగా భర్యలు తీసుకొంటున్నారు· ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్లు ఈ మధ్య ఒక అడ్వర్టైజ్మెంట్ ఇవ్వడం జరిగింది· ఏప్రిల్ నుండి జూన్ వరకు రైతులకు, వ్యవసాయ మోటార్లు చేసుకొనే వారికి పవర్ సప్లయ్ చేయమని అడ్వర్టైజ్మెంట్ ఇవ్వడం జరిగింది· అంతేకాకుండా, రెండవ పంట వేసుకొన్నట్లయితే, జరిగే నష్టానికి మేము బాధ్యులం కాదని కూడ ఎలక్ట్రిసిటీ బోర్డు చెప్పడం జరిగింది· నిజానికి ఇప్పటి వరకు ఇటువంటి అడ్వర్టైజ్మెంట్ గాని, నోటీసుగాని ఇచ్చిన దాఖలా రాష్ట్ర చరిత్రలోనే లేదు· ఈ రాష్ట్రానికి సుమారు 87 మిలియన్ యూనిట్ల కరెంట్ అవసరం ఉంది· అయితే 70 మిలియన్ యూనిట్ల పవర్ను మాత్రమే సప్లయ్ చేయడం జరుగుతున్నది· అందులో 40 శాతం పెద్ద పెద్ద ఇండస్ట్రీస్కు కోత పెట్టడం వల్ల, ఫ్యాక్టరీస్లో పనిచేసే కార్మికులను రిట్రెంచ్మెంట్ చేయడంగాని, లే-ఆఫ్ చేయడంగాని జరుగుతున్నదని మీ ద్వారా మనవి చేసుకొంటున్నాను· నేను అగ్రికల్చరల్ మినిస్టర్గారికి మనవి చేసేదేమిటంటే, వ్యవసాయ రంగంలోని అన్ని సరిశ్రమలకు, రైతులకు నిరాటంకంగా కరెంట్ ఇవ్వాలి· ఆ విధంగా చేయకపోతే పంటలు పోయి, ధరలు పెరిగిపోయే ప్రమాదం ఉంది· అదే విధంగా రైతులకు కావలసిన నీళ్లను సక్రమంగా అందించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా···· సుమారు···

Mr. Speaker:- Replies from the Ministers for Agriculture and Marketing will be taken up today and the remaining will be taken up tomorrow please.

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ కె· విద్యాధరరావు):- అధ్యక్షా, పది మంది మిత్రులు, పెద్దలు, శాసనసభ్యులు వ్యవసాయం, హార్టికల్చర్, కోఆపరేషన్ వగైరా

పద్దుల మీద చర్చలో పాల్గొనడం జరిగింది. అదే విధంగా వారు చర్చల సందర్భంగా చాల మంది నా చేతులు బలపరచాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ రంగానికి ఇంకా అదనంగా నిధులు కేటాయించాలని కూడ ప్రభుతానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. అదే విధంగా అనేక సూచనలు ఇచ్చారు. వారు చెప్పిన సూచనల గురించి తరువాత ప్రస్తావిస్తాను. కాని ముందు వ్యవసాయ శాఖలో రాగల 95-96 సంవత్సరానికి గాను ఈ ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి "వాళ్లకు" తెలియచేయాలని చెప్పి అనుకొంటున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- "వాళ్లకు" ఏమిటి? అందరికీ చెప్పాలి. ఎంట్మెర్ అంసెబ్లీకి చెప్పాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఐ స్టాండ్ కరెక్ట్... మా బాపిరాజుగారు ఇంగ్లీషులో తెలుగులో మాట్లాడుతారు. నేను ఇంగ్లీష్‌లో మాట్లాడితే తప్పులు పడతాడు. అధ్యక్షా, భాషలో ఏమైన తప్పులుంటే క్షమించమని ఈ సభ ద్వారా తెలియపరచుకొంటున్నాను.

మిత్రులు వరదరాజులరెడ్డిగారు మాట్లాడుతూ, వ్యవసాయ శాఖను వైండప్ చేయాలని, ఆ శాఖకు కేటాయించిన నిధులు కేవలం జీతభత్యాలకి మాత్రమే సరిపోతున్నాయని, అభివృద్ధికి ఆ నిధులు ఏ మాత్రం సరిపోవడం లేదని, రైతులకు మేలు జరగడం లేదని చెప్పారు. కనుక ఈ సభ ముఖంగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను - అది వాస్తవం కాదు. రైతు సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపట్టుతున్నదని మనవి చేసుకొంటున్నాను. అదే విధంగా అనేక మంది మిత్రులు రాష్ట్రంలో మూడవ వెటర్నరీ కాలేజీను కోస్తా ఆంధ్రలో స్థాపించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. వచ్చే అకాడమిక్ ఇయర్ నుండి కోస్తా ఆంధ్రలో మూడవ వెటర్నరీ కాలేజీను ప్రారంభించబోతున్నామని చెప్పి ఈ సభాముఖంగా తమరి ద్వారా తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా....

శ్రీ కె. బాపిరాజు:- ఎక్కడ?

శ్రీ కె. విద్యాధరరావు:- కోస్తా ఆంధ్రలో అని స్పష్టంగా చెప్పడం జరిగింది. అదే విధంగా నల్గొండ ప్రాంత ఆయకట్టు అభివృద్ధి కోసం వాటర్ మేనేజ్‌మెంట్ ట్రెయినింగ్ కింద ఒక రీసెర్చ్ స్టేషన్‌ను ప్రారంభించబోతున్నాం. అదే విధంగా శ్రీకాకుళం జిల్లా న్నేరా ప్రాంతంలో ఒక కోకోనట్ రీసెర్చ్ స్టేషన్‌ను ప్రారంభించబోతున్నామని కూడా మీకు మనవి చేసుకొంటున్నాను. అదే విధంగా హార్టికల్చర్‌కు సంబంధించి, నల్గొండ జిల్లాలో ఒక నర్సరీని ప్రారంభించబోతున్నాం.

డ్రిప్ ఇరిగేషన్ గురించి కొంత మంది మిత్రులు వంద్రమోహన్‌రెడ్డి వగ్గైరా అడిగారు. ఇంకా రిలాక్సేషన్ చేయాలని, సబ్సిడీని పెంచాలని చెప్పారు. ఈనాడు హైకోర్టుకు

15 వేల రూ.లు గాని 50 శాతం సబ్సిడీగాని ఏది తక్కువ ఉంటే అది ఇస్తున్నాం. రూల్స్‌ను రిలాక్స్ చేయాలని తెలుగుదేశం ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మీదట రిలాక్సేషన్ వచ్చిందని ఈ సభాముఖంగా తెలియచేయడానికి సంతోషిస్తున్నాను. రాష్ట్రంలోని ల్యాండ్ సీలింగ్ లిమిట్ మేరకు సబ్సిడీని రిలీజ్ చేయబోతున్నాం. ఆ రకంగా సంవత్సరంలో మన రాష్ట్రానికి రూ. 8 కోట్ల, 34 లక్షలు సబ్సిడీ ఇచ్చే అవకాశం ఉంది. కాబట్టి దయచేసి మీ మీ నియోజకవర్గాల్లో ఏ యే మెట్ట ప్రాంతాల్లో డ్రిప్ ఇరిగేషన్‌కు సిఫారసు చేయలనుకొంటున్నారో వివరాలతో సహా మా డిపార్టుమెంట్‌కు అందచేస్తే వెంటనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఈ సభముఖంగా మనవి చేస్తున్నాను.

2.30 ప.మ. ఇంకొకటి నేషనల్ అయిల్ ఫామ్ రీసెర్చ్ కేంద్రం గురించి అధ్యక్షా, మీకు కూడా గుర్తు ఉండే ఉంటుంది. నేను ప్రతిపక్ష ఉపనాయకుడుగా ఉన్నప్పుడు కూడా చెప్పాను రీసెర్చ్ సెంటర్ కొరకు ల్యాండ్ హ్యాండ్‌ఓవర్ చేయకపోవడం వల్ల, రీసెర్చ్ సెంటర్ ప్రారంభించకపోవడం వల్ల నష్టం జరుగుతుందని, వెంటనే ల్యాండ్‌ను హ్యాండోవర్ చేయమంటే" కూడా ఏ విధంగా కాలయాపన చేశారో మీకు తెలుసు. ఈ సంవత్సరంలో ఫిబ్రవరి 18వ తేదిన వారికి హాండోవర్ చేయడం జరిగింది. స్పెంటిస్థ బి.ఎన్.రెడ్డి గారితో పెదవేగి వద్ద ప్రారంభించడం జరిగింది. 75 ఎకరాలు కావాలని కోరితే కూడా ప్రభుత్వం హాండోవర్ చేయడం జరిగింది.

నాణ్యతగల విత్తనాలు రైతాంగానికి అందజేయడానికి మానిష్ సీడ్ ప్రొగ్రాం కింద భారీ ఎత్తున ఈనాడు మండలాలలో ఆ మండలానికి కావలసిన వరి వంగడాన్ని పంపకం చేయడానికి కొత్త పథకం ప్రారంభించడం జరిగింది. 10 శాతం వరకూ ఈనాడు సరఫరా చేస్తూవుంటే దానిని 30 శాతానికి పెంచడానికి కార్యక్రమాలు చేపట్టాము. అదే విధంగా వ్యవసాయాధికారులకు మండల కేంద్రాలలో ఎవరికీ ఆఫీసులు లేవు. అసలు అగ్రికల్చరల్ ఆఫీసర్ ఎక్కడ కూర్చుంటాడో కూడా తెలియదు. అందు చేత వ్యవసాయాధికారులకు ఆఫీసులు, అదే విధంగా అదనంగా ఉత్పత్తి చేసే విత్తనాలను స్టోరు చేయడానికి గోడౌన్లు ఈ సంవత్సరం 400 మండలాలలో నిర్మించాలని నిర్ణయించాం. అంచెలవారీగా వచ్చే సంవత్సరంలో అన్ని మండలాలలో ఈ గౌడవున్లు, వ్యవసాయాధికారులకు ఆఫీసులు నిర్మించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

అయిల సీడ్ను గురించి విద్యాసాగరరావుగారు చెప్పారు కొత్త పథకాలు ప్రారంభించాలని అన్నారు. విదేశీ ద్రవ్యం వెయ్యి కోట్ల దేశానికి నష్టం వస్తోందన్నారు. ఎ.పి.ఆయిల్ సీడ్ ఫెడరేషన్‌కు 10 మెట్రిక్ టన్నులు తయారుచేసే కర్మాగారాన్ని అశ్వారావుపేటలో ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి మంజూరు పొందాము. ఒక కోట్ 74 లక్షలు రూ.ల విడుదల కూడా చేయడం జరిగింది.

మిత్రులు డి. రాజగోపాల్‌గారు చెప్పారు, మొక్కల పెంపకం గురించి, నాణ్యత గల మొక్కల పంపిణీ జరగటం లేదని. అధ్యక్షా, గత సంవత్సరం 12 లక్షల 81 వేల మొక్కల పంచడం జరిగితే ఈ సంవత్సరం 34 లక్షల 17 వేల మొక్కలను వివిధ రకాల్వనవి ర్నెతాంగానికి రూ. 2 కోట్ల 21 లక్షల వ్యయంతో పంపే పథకం ప్రారంభించామని తెలియజేస్తున్నాను.

పెద్దలు చాలామంది అందోళన వ్యక్తం చేశారు వ్యవసాయ శాఖకు నిధులు కేటాయింపు క్రమేపీ తగ్గిపోతోందని, ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోతోందనేను అందులో కొంత వాస్తవం లేకపోలేదు. ఆహార ధాన్యాల ఉత్పత్తి కొంత పడిపోయింది. దానికి కారణం ఏమిటంటే గత సంవత్సరం వరదల వల్ల 2 లక్షల హెక్టార్లు దాదాపుగా ఖరీఫ్ సీజనులో పంట దెబ్బతింది. 9 జిల్లాలలో కరువు రావడం వల్ల ఆయకట్టు తగ్గిపోవడం వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోయింది. 1993-94లో 122 లక్షల 54 వేల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి వుంటే 1994-95లో అది 118.33 లక్షల టన్నులకు పడిపోయింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేక సకాలంలో ఎరువులు అందించడం వల్ల, నీటి వసతి పెయినంతవరకూ యివ్వడం వల్ల రబీ పంటకు ఆయకట్టు తగ్గిపోయినప్పటికీ ఆహారధాన్యాల ఉత్పత్తి, వరి పంట పెరిగిందని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఈ సంవత్సరం 35.25 లక్షల టన్నుల రబీ పంట పండిందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం కేవలం 32.16 లక్షల టన్నుల పంట పండిందని మనవి చేస్తున్నాను. ఆయకట్టు చూస్తే గత సంవత్సరం 10.72 లక్షల హెక్టార్లు వుంటే ఈ సంవత్సరం 10.25 లక్షల హెక్టార్లకు అది పడిపోయింది. ఆయకట్టు తగ్గిపోయినప్పటికీ 3 లక్షల టన్నుల పెంచిలుకు ఈనాడు ఆహారధాన్యాలు ముఖ్యంగా ప్యాడీ పెరిగింది. ఆయిల్ సీడ్సు చూస్తే ఈ రబీ పంట పెరిగింది కానీ, ఓవరాల్‌గా ఖరీఫ్, రబీల పంట దాదాపు 4 లక్షల హెక్టార్ల ఏరియాలకు తగ్గిపోవడం మూలంగా అయిల్ సీడ్సు తగ్గాయి. విద్యాసాగరరావుగారు చెపినట్లు నిజానికి కంగారూ పడాల్సిన పని లేదు. గత 5 సంవత్సరాలలో 45 శాతం ఆయిల్‌సీడ్ ప్రొడక్షను జరిగింది. ఈనాడు విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అవసరం లేదని మనవి చేసుకుంటున్నాను. విద్యాసాగరరావుగారు చెప్పినట్లు సోయాబీన్‌లో నాణ్యత గల విత్తనాలు యిచ్చే విషయంలో అదిలాబాదులో, గుంటూరు లాం ఫారంలో రీసెర్చ్ జరుగుతోంది. దీనిని ప్రోత్సహించడానికి చంద్రమోహన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా ప్రాసెసింగ్ యూనిట్‌ను ఒకదానిని అదిలాబాదు, నిజామాబాదు బోర్డరులో ఒక యూనిట్ పెట్టడానికి 125 కోట్ల రూపాయలతో ఎన్.డి.డి.బి.తో సిఫారసులు చేయించడం జరుగుతోంది. ఇటీవల జాయింట్ సెక్రటరీగారు కలిసినప్పుడు మంజూరు యివ్వడానికి హామీ యిచ్చారు. అది కూడా త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఏది ఏమయినప్పటికీ అదిలాబాదు, నిజామాబాదు, వరంగల్లు జిల్లాలో సోయా పంటను అదనంగా పెంచడానికి, నాణ్యత గల విత్తనాల సరఫరా చేస్తున్నాము. ఈనాడు 8 వేల హెక్టారుల వరకూ సోయా పంట మన రాష్ట్రంలో వుంది. దానిని పెంచాలనే ప్రయత్నం చేస్తున్నాం. బ్లాక్ కాటన్ టుబాకో గుంటూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, తూర్పు గోదావరి జిల్లాలో వుంది. ఈ టుబాకోకు మార్కెట్ లేదు.

దీనికి ప్రత్యామ్నాయ పంటగా సోయా, సన్‌ఫ్లవర్ ప్రోత్సహించడం జరుగుతుంది. రైతులను ప్రోత్సహించడానికి అల్టర్నేటివ్ క్రాప్‌గా వీటిని పెంచడానికి సహకరించడం జరుగుతుంది. అదే విధంగా సన్‌ఫ్లవర్ ప్రాసెసింగ్ మంత్రాలయం దగ్గర ఐ.టి.సి. వారు పెట్టినట్లు, కొందరు ప్రైవేటు కంపెనీల వారు ముందుకు వచ్చారు. నార్త్ కోస్టులో సన్‌ఫ్లవర్ పంట వేస్తున్నారు కాబట్టి రేట్ల విషయంలో చాలా వ్యత్యాసం వుంది. ఎందుకంటే అక్కడ ప్రాసెసింగ్ యూనిట్ లేదు. ఎ.పి. ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ ద్వారా కేంద్రాలు పెట్టి ఈ సంవత్సరం నుంచే మార్కెటింగ్ మొదలు పెట్టి, కొనుగోలు చేసి వేరుసెనగ, సన్‌ఫ్లవర్ రైతులకు ఎటువంటి నష్టమూ కలగకుండా సరైన ధర వారికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని వచ్చే సంవత్సరమే కర్నూలులో ఒక ప్రాసెసింగ్ యూనిట్ పెట్టబోతున్నామని మనవి చేస్తున్నాను. ఈ రకంగా ఆయిల్ సీడ్స్ విషయంలో అన్ని రకాలుగానూ శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది.

2.40 బడ్జెట్ ఎలోకేషను విషయానికొస్తే మిత్రులు రాజారెడ్డిగారు అది క్రిమేపీ తగ్గిమ. పోతోందన్నారు. పర్‌ఫార్మన్స్ బడ్జెటు చూసి చెప్పారాయన. మా వాళ్లు యిచ్చిన వివరాలలో కూడా వాస్తవాలు సక్రమంగా తెలియజేసే అవకాశం లేకపోయింది. ఎందుకంటే 1995 వరకూ కేంద్ర ప్రభుత్వం ఫర్టిలైజరు సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా విడుదల చేయడం జరిగింది. అదే పోందువరచడం జరిగింది. మీకు ఈనాడు 1995-96 బడ్జెటు గత సంవత్సరంలో కంటే తక్కువ కనబడుతోంది. 1993-94లో ఫెర్టిలైజరు సబ్సిడీ యిచ్చింది గానీ ఖర్చు కాలేదు కాబట్టి 1994-95కి క్యారీ పర్‌వార్డ్ అయింది. ఇంకా 6 కోట్ల 24 లక్షలు రూ.లు ఈ సంవత్సరం చూపించడం జరిగింది. ఫెర్టిలైజరు సబ్సిడీ ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో లేదు. రైతులు సబ్సిడీ యిచ్చిన ఎరువులను వాడుకున్నారో, అమ్ముకున్నారో, దానిని సిఫారసు చేస్తే ఈనాడు కేంద్ర ప్రభుత్వం డైరెక్టుగా ఆ యాజమన్యాలకు ఫెర్టిలైజరు సబ్సిడీలు విడుదల చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం ఫ్యాక్ట్‌స ఎరువుల మీద కోరమాండల్‌వారు సబ్సిడీ పొందారు. వారు ఇప్పుడు సబ్సిడీ లేకుండానే అమ్మగలుగుతాము అని అంటున్నారు. వీళ్ళిద్దరినీ సబ్సిడీ అన్‌బిట్‌లోకి తెచ్చుకొని రైతులకు గిట్టుబాటు ధరలకే ఎరువులు సప్లయి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. మీరు చూడవలసిన విషయం ఇక్కడ ఒకటి వుందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వ విడుదల చేసిన సబ్సిడీ స్కీమ్స్ 75 శాతం సబ్సిడిగాని, 50 శాతం సబ్సిడీగాని 7 కోట్ల 87 లక్షలు రూ.లు కేటాయిస్తే, ఈ సంవత్సరం 12 కోట్ల 73 లక్షలు పెంచామని మనవి చేస్తున్నాను. దీనివలన మొత్తం 4 రెట్లు డబ్బు విడుదల అయ్యే అవకాశం ఉంది. కాబట్టి రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులను అదుకోవడానికిగానీ, అదనంగా కొత్త పరికరాలు సప్లయి చేయడానికి గానీ కొత్త పథకాలు అమలుచేయడానికి గానీ అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. చాలా మంది చెప్పారు. రైతాంగానికి సరైన నాణ్యత గల పరికరాలు ఇవ్వడంలేదని. నేను దానితో ఏకీభవిస్తున్నాను. ఇప్పటివరకు సరైనవి

ఇవ్వనిమాట వాస్తవమే· దాదాపు 7 కోట్ల 52 లక్షల రూ·లు విలువగల పరికరాలు రైతాంగానికి సరఫరా చేయబోతున్నాము ఇంప్లిమెంట్స్‌ను సబ్సిడైజ్డ్‌గా మేము ఇవ్వబోతున్నాము· స్ప్రింక్లర్స్, క్రిషింగ్ యూనిట్స్, హార్వెస్టింగ్‌గాని, ఆటోమ్యాటిక్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌గాని, సీడ్ రోల్స్‌గాని ఇవ్వబోతున్నాము· మనం గుర్తించాల్సిన విషయం ఒకటుంది· మన రాష్ట్రంలో 53 శాతం మెట్ట, వర్షాధార ప్రాంతం దేశంలో వ్యవసాయం 65 శాతం వర్షాధారం మీదే ఆధారపడి వుంది: ఇంతవరకు రిసెర్చి వర్షాధార పంటల మీదే కేంద్రీకరించారు కాని డ్రాట్ టాలరేంట్ సీడ్స్ మీద గాని, రైయిన్‌ఫెడ్ క్రాప్స్ మీదగానీ ఈ రీసెర్చి కేంద్రీకరించబడలేదని మనవి చేస్తున్నాను· ఈ ప్రభుత్వం పూర్తిగా రైయిన్‌ఫెడ్ అగ్రికల్చర్ మీద తన దృష్టిని కేంద్రీకరిస్తుంది కాబట్టి అహారధాన్యాలు ఉత్పత్తి అదనంగా పెంచుకొనే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను· కొత్త విధానాలు, ఇంప్లిమెంట్స్ రివల్యూషన్ వస్తే తప్ప రైయిన్‌ఫెడ్ ఇరిగేషన్‌లో పంట పెరిగే అవకాశంలేదు· చేతులతో విత్తనాలు వేస్తే సక్రమంగా పడక, తక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంది· సీడ్‌రోల్స్ ఇంప్లాంట్ ద్వారా మోడరన్ పద్ధతుల ద్వారా వేస్తే అదనంగా పంట వచ్చే అవకాశం ఉంది· అందుకని రాగల సంవత్సరంలో దాదాపు 7 కోట్ల 52 లక్షలు సబ్సిడైజ్డ్ ఇంప్లిమెంట్స్ డిస్ట్రిబ్యూట్ చేయడానికి కేటాయించామని మనవిచేస్తున్నాను· అహారధాన్యాలు ఉత్పత్తి చేసుకోడానికి మీరు ఎంతో మంచి సూచనలు చేశారు· సంతోషం· ఏదయితే నా మనుసులో ఉందో, రాష్ట్ర ప్రభుత్వం ఏదయితే చర్యకు తీసుకొందో, ఆ సూచనలే మీరు చేసినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· నాణ్యత గల విత్తనాలు ఇవ్వాలని నా ఆలోచన· కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడం వలన రైతులు బాధ పడుతున్నారని మిత్రులు జనార్థనరెడ్డిగారు, అన్నారు దానికి వారే సమాధానం చెప్పాలి· అది వారకే వదిలివేస్తున్నాను· అది కేంద్రం యొక్క పాలసి అంటే నేను విమర్శించాను అంటారు· నేను విమర్శించదలచ లేదు· అది వారి విజ్ఞతకే వదలివేస్తున్నాను·

కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడం వలన చౌకగా వున్నవాటిని వాడాలనే ఆలోచనతో డైరెక్ట్‌గా నైట్రోజెన్ ఫర్టిలైజర్ యూరియా, అమ్మోనియా వాడడానికి ప్రయత్నం చేస్తున్నారు· దీనివలన సాయిల్ అక్షినార్మలిటీ దెబ్బతినే ప్రమాదం ఉంది· క్రాప్ కూడా దెబ్బతింటుంది· అది కాకుండా బ్యాలెన్స్ ఆఫ్ ఫెర్టిలైజర్ చేయడం కోసం సాయిల్ టెస్టింగ్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది· పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పారు· స్రతి మండల కేంద్రానికి సాయిల్ టెస్టింగ్ సెంటర్ పెట్టాలని అయ్యా, ఇంతవరకూ జీల్లాలకేలేదు· మండలానికి పెట్టాలంటే సాధ్యపడే పనికాదని తెలియజేస్తున్నాను· మొదటి ప్రారంభదశలో ప్రతిజీల్లాకు కూడా సాయిల్ టెస్టింగ్ మిషనరీ పెడతామని మనవి చేస్తున్నాను· ఇది కాక మ్రొకోం న్యూట్రియంట్ ఎనలైజింగ్ చేయడం కోసం ఒక్కొక్కటి 5 లక్షలు పెట్టి కొన్న 15 మిషన్లను గత ప్రభుత్వం మూల పడేసి ఉంచారని మీద్వారా మనవిచేస్తున్నాను· వాటిని ఇన్‌స్టాల్ చేయబోతున్నాము· మిగిలిన జీల్లాలలో కూడా ఈ మిషన్లు లేనిచోట క్రమక్రమంగా ఇన్‌స్టాల్ చేయడం జరుగుతుంది· ఇంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి 68 రిసెర్చి స్టేషన్లలోనూ సాయిల్ టెస్టింగ్ యూనిట్స్‌ను పెట్టడం జరుగుతుంది·

ఇక ఎరువుల సరఫరా గురించి మీకు తెలియంది కాదు· యూరియా తప్ప మిగిలిన ఎరువుల మీద రాష్ట్ర ప్రభుత్వానికిగాని, కేంద్ర ప్రభుత్వానికిగాని కంట్రోల్‌లేదు· ఆవిధంగా నిర్ణయాలు తీసుకోబడ్డాయి దాని గురించి నేను విమర్శలోకి పోదలచుకోలేదు· గత రబీసీజన్‌లో యూరియాలో జీరో షేర్ స్టాక్ కొరత ఉందని నా దృష్టికి వస్తే వెంటనే యూరియాను రష్ చేసి మేనేజ్ చేయడం జరిగింది· ఈ మధ్యకాలంలో ఐ·సి ఏ·ఆర్· మీటింగ్‌కు వెళ్లినప్పుడు ఉత్తరాది రాష్ట్రాలలోని ఎం·ఎల్ ఏ·లు· ఎం·పి లు ఈ విషయం గురించి ఎంతో గొడవ చేశారు· మన రాష్ట్రంలో అటువంటి ఇబ్బంది లేకుండా, కేవలం 4 జిల్లాలలో ఒక్కవారం రోజులపాటు ఇబ్బంది ఉంటే వెంటనే స్క్రామ్‌లెన్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను·

ఇక పురుగు మందుల గురించి శాంపుల్స్ తీశాము అన్నారు· కేసులు పెట్టాము అన్నారు చివరకు ఏమియందిï గత సంస్కృతిని గురించి విమర్శించదలచుకోలేదు ఆ వివరాలలోకి పోవడం లేదు· గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాలలో ఎంతో మందికి ఆ వివరాలలోకి పోవడం లేదు గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాలలో ఎంతో మందికి ప్రాణనష్టం జరిగిన విషయం నాకు తెలుసు· సరైన పురుగుమందులు లేని కారణంగా రైతులు ఎంత నష్టపోయారు అని నాకు తెలుసు· ఇకముందు అటువంటివి జరగకుండా ఎనలైజింగ్ ప్రాసెస్ పెట్ట కల్పించున్న వాటి విషయంలో తప్పకుండా కఠినమయిన చర్యలు తీసుకుంటాము· వీటన్నింటికీ ముఖ్యమయింది రీసెర్చ్ Research without extension is meaningless. చాలామంది చెప్పారు· జరుగుతున్న పరిశోధన ఫలితాలు రైతులకు అందుతున్నాయా అని ప్రశ్న వేశారు· సంతోషం· ఈనాటికయినా పరిశోధనా ఫలితాలు రైతులకు అందడంలేదని వాస్తవాన్ని గుర్తించారు· దీనిని రైతులకు అందించడం కోసం ఐ·సి·ఏ ఆర్· మీటింగుకు వెళ్లినప్పుడు ఈ విషయాన్ని అక్కడ ప్రస్తావించడం జరిగింది ఈనాడు ఐ·సి·ఏ·ఆర్· సహకారంతో ఏ పరిశోధన చేసినా అది రైతులకు అందించడంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుంది· అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఆఫీసులను పిన్ పాయింట్ చేయడం కోసం బిల్డింగ్స్ కట్టడం జరుగుతుంది·

ఈనాడు అన్నింటికన్నా ముఖ్యమయిన విషయం, దేశవ్యాప్తంగానే కాక, ప్రపంచ వ్యాప్తంగా కూడా ఒక మార్పు వచ్చింది· రసాయనిక ఎరువులు వద్దనే కొత్త విధానం వచ్చింది· కెమికల్ పెస్టిసైడ్స్ వాడవద్దని వచ్చింది· దానివలన ప్రాణహాని జరుగుతోందని అంటున్నారు· మన భారతదేశంలో వున్న అన్ని రాష్ట్రాలకంటే మన రాష్ట్రంలో ఎక్కువ పెస్టిసైడ్ ఫెర్టిలైజర్స్ వాడుతున్నాము· సంవత్సరానికి సుమారు 13 వేల మెట్రిక్ టన్నులు వాడడం జరుగుతోంది· శుభసూచకం ఏమిటంటే అది 11 వేల మెట్రిక్ టన్నులకు తగ్గింది· దీనిని మనం గుర్తించవలసిన అవసరం ఉంది· గుంటూరు ప్రకాశం జిల్లాలలోని సోదర కాసన సభ్యులు దీనిని గమనించాలి· ఈ పెస్టిసైడ్స్ ఎక్కువగా వాడడం వలన మహిళా వ్యవసాయ కూలీలు, అందులో పిల్లలకు పాలిచ్చే తల్లులకు ఎఫెక్ట్ అయి, పాలుత్రాగిన ఆ పసికందులకు ప్రాణహానిగా తయారయింది· దీనిని నివారించడానికి బయోకెమికల్ రీసెర్చ్ ద్వారా పెస్టిసైడ్స్‌ను తయారు చేయడానికి ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మనవి చేస్తున్నాను·

చాలా మంది సభ్యులు హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ గురించి ఆందోళన వ్యక్తం చేశారు. పథకాలు వున్నా సక్రమంగా అమలు జరగడంలేదని అంటున్నారు. ఈనాడు మన రైతులకు ఫీడిమామిడి తోటలు వేసుకొనేదానికి 5 సంవత్సరాలకు గాను 6,970 రు. యిచ్చే అవకాశం ఉంటే అది సక్రమంగా వినియోగించబడలేదు. మామిడితోటల పెంపకానికి రు. 7500 4 సంవత్సరాలకు గాను సబ్సిడీ ఇచ్చే అవకాశం ఉంది. కొబ్బరి పంటకు మూడు సంవత్సరాలకు 6000 రూపాయలు సబ్సిడీ ఇచ్చే అవకాశం ఉంది. అలాగే నిమ్మ, బత్తాయి తోటలకు నాలుగు సంవత్సరాలు సబ్సిడిగా రు. 8600, జామ తోటలు వేసుకొనే వారికి రు. 6850, 4 సంవత్సరాలకు గాను సబ్సిడి ఇచ్చే అవకాశం వుంది. సపోటా తోటలకు రు. 6250 4 సంవత్సరాలకు ఇచ్చే అవకాశం ఉండగా, దానిమ్మ వేసుకొనే వారికి 13, 600 రూ.లు సబ్సిడీ ఇచ్చే అవాకాశం ఉంది. ఇంతకాలం వాటిని వినియెగించుకోలేదు ఆ వివరాలలోకి నేను పోవడంలేదు. రాగల 5 సంవత్సరాలలో ఈ ప్రభుత్వం భారీఎత్తున ఈ సబ్సిడీ స్కీమ్స్‌ను ఇంప్లిమెంట్ చేయడానికి, సక్రమంగా అన్ని జిల్లాల్లో తోటల పెంపకానికి కావలసిన అన్ని కార్యక్రమాలు చేపడుతున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఇది కేంద్ర ప్రభుత్వ సబ్సిడీయా, రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీనా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇది రెండింటిది. నేను ఇందాకే చెప్పాను. దురదృష్టం ఏమిటంటే, నాకు తెలుసు. మా బాపిరాజు ఈ మాట అడుగుతారని. చాలా ఉత్సాహంగా వున్నాడు. మీరు ఇస్తున్నారా, కేంద్రం ఇస్తుందా అని అడిగారు కాని గత 5 సంవత్సరాల నుండి ఒక రూపాయి కూడా వినియోగించుకోకుండా మూలన పెట్టారు. ఇది మాచి, దీనిని బెటకు తీసి, రాష్ట్ర ప్రయోజనం కోసం, అదనంగా పండ్ల తోటల పెంపకం కోసం ఈ కార్యక్రమం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- ఈరోజు చాలా సంతోషకరమైన రోజు. మా విద్యాధరరావు చాలా రోజులకు నోరు విప్పాడని సంతోషపడుతుంటే అయన్ను మాసి నేను ఏడవడం ఏమిటి? [2.50 మ.

శ్రీ కె. విద్యాధరరావు:- అదే విధంగా విద్యాసాగరరావుగారు అయిల్ పామ్ గురించి చెప్పారు. అయిల్ పామ్ పథకం క్రింద మన రాష్ట్రంలో 50,000 హెక్టార్లకు రైతుకు దాదాపు రు. 16,250/-ల చొప్పున సబ్సిడి ఇవ్వవచ్చునని కేంద్ర ప్రభుత్వం గుర్తించి, ఇతర రాష్ట్రాల కంటె ఇక్కడ వాతావరణం అనుకూలంగా ఉందని కూడా గుర్తించి వారు డబ్బు కేటాయిస్తే, ఎక్కడ ఏ కంపెనీకి ఇవ్వాలి అనేది నిర్ణయించడానికి మూడు సంవత్సరాలు డిలే జరిగింది. అది ఎవరి లోపం వల్ల జరిగిందో నేను చెప్పదలచుకోలేదు. కాని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే కేవలం రెండు నెలలలోనే అర్హులైన కంపెనీలవారిని పిలిపించి వారిని కూర్చొబెట్టి ఎటువంటి కాన్‌ఫ్లిక్ట్ రాకుండా, ఎటువంటి ఇబ్బంది లేకుండా 10 జిల్లాలలో 9 జిల్లాలు ఎలాట్ చేయడం జరిగింది. కేవలం ఒక్క ప్రకాశం జిల్లాలో అప్లికెంట్స్ రాలేదు కాబట్టి అది పరిశీలనలో ఉందని మనవి చేస్తున్నాను.

రైతులకు అయిల్ పామ్ పెంపకానికి ప్రోత్సహించి, ఈ సబ్సిడి నిధులు విడుదల అయ్యేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది· అయిల్ పామ్ క్రష్ చేయడానికి, పెంచిన రైతులకు నష్టం జరుగకుండా ఉండడానికి, ఫ్యాక్టరీలు పెట్టడానికి కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది· కృష్ణా జిల్లాలో "మేక్" అనే కంపెనీ వారు అయిల్ ఫామ్ ప్రారంభించారు· పశ్చిమ గోదావరి జిల్లాలోని జంగారెడ్డి, గూడెంలో నవభారత్ అనే కంపెనీకి, సివాష్· పోతేపల్లిలో గోద్రెజ్ కంపెనీ వారికి, తాడేపల్లిగూడెంలో ఫుడ్ ఫ్యాక్ వారికి, విజయనగరంలో రాడిక మిల్స్ వారికి, శ్రీకాకుళంలో డంకన్ బయోటిక్ వారికి కేటాయించడం జరిగింది· "అయిల్ ఫెడ్" కు సంబంధించి 2 టన్నులు ఉన్నదానిని 4 టన్నులకు పెంచడం జరిగింది· వారందరూ 1996-97 సీజన్ కల్లా ఫ్యాక్టరీ కట్టబోతున్నారని మీకు మనవి చేస్తున్నాను·

ఇంక పరిశోధన విషయానికి వస్తే – అగ్రికల్చర్ యూనివర్సిటీ సాధించిన ప్రగతి గురించి కూడా తెలుసుకోవలసిన అవసరం ఉంది· మొత్తం ఈనాడు 208 వంగడాలను అగ్రికల్చర్ యూనివర్సిటీ విడుదల చేయడం జరిగింది· ఎక్కడ ఏమి అవసరమ్మనా, సరియైన పద్ధతులలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు టీసెర్చ్ చేసి రైతాంగాన్ని ఎంతో ఆదుకుంటున్నారని మనవి చేసుకుంటున్నాను·

కాలాతీతం అవుతోందని సభ్యులు చాలా అందోళన చెందుతున్నారు, కాబట్టి త్వరగా ముగిస్తాను· వ్యవసాయ రంగం అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలూ తీసుకుంటోంది· వచ్చే సంవత్సరానికి 140 లక్షల టన్నులకు ఆహార ధాన్యాలను పెంచడానికి ఒక పథకం పెట్టుకున్నాము కాబట్టి మా సహచర శాసనసభ్యులందరికి విజ్ఞప్తి చేసేదేమిటంటే మేరు ప్రవేశపెట్టిన కట్ మోషన్స్ అన్ని విత్డ్రా చేసుకుని, నా చేతులు బలపరచడం కోసం ఈ వ్యవసాయ రంగానికి కేటాయించిన పద్దును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను·

మార్కెటింగు మరియు గిడ్డంగుల శాఖ మంత్రి (శ్రీకె· శ్రీహరి):– మార్కెటింగుకు సంబంధించిన పద్దుల మీద చాలా మంది సభ్యులు ఏ విధమ్మైన చర్చ లేని, సూచనలు కాని చేయలేదు· అయితే బ్రీఫ్‌గా, మార్కెటింగ్ శాఖ ద్వారా చేసే కార్యక్రమాలను తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేయాలనుకుంటున్నాను·

మన రాష్ట్రంలో 272 వ్యవసాయ మార్కెట్ కమిటీలున్నాయి· దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 821 యార్డుల ద్వారా మార్కెటింగు బిజినెస్ చేయడం జరుగుతున్నది· ఈ మార్కెట్లలో జరిగే అమ్మకాలు మరియు కొనుగోళ్ల ద్వారా ఒక శాతం కమిషన్ కలెక్ట్ చేయడం జరుగుతున్నది· ఈ కమిషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని మార్కెట్ యార్డులలో రైతులకు మెరుగైన సేవలు అందించడానికి ఉపయోగించడం జరుగుతున్నది· ఈ

సంవత్సరం, అంటే 31-3-95 వరకు రూ. 100 కోట్లను మార్కెట్ ఫీజు రూపంలో వసూలు చేయడం జరిగింది. 1993-94, 1992-93 సం. లతో పోల్చి చూచినట్లయితే, ఆదాయం గణనీయంగా పెరిగింది. 31-12-94 వరకు మార్కెట్ల ఆదాయం రూ. 50 కోట్లు ఉంటే, ఫీజు కలెక్టు చేయడంలో ఉన్న లూప్‌హోల్స్ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో 4-1-1995న ఉన్నతాధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి మార్కెట్ ఫీజును గణనీయంగా పెంచడం జరిగింది. 31-3-1995 నాటికి రూ. 100 కోట్ల మార్కట్ ఫీజును కలెక్ట్ చేయడం జరిగింది. ఇది మార్కెటింగు శాఖలో సాధించిన మొట్టమొదటి గొప్ప విజయమని మదృష్టికి తీసుకువస్తున్నాను. ఈ వచ్చిన ఆదాయాన్ని మార్కెట్ యార్డులలో రైతులకు మెరుగైన సేవలు అందించడానికి వినియోగించడం జరుగుతున్నది.

ఇప్పుడు క్రొత్తగా "మార్క్‌నెట్" సిస్టమ్‌ను ఈమార్కెట్ యార్డులలో ఇంట్రడ్యూస్ చేయడం జరుగుతున్నది. మేజర్ మార్కెట్ యార్డులైన వరంగల్లు, గుంటూరు, హైదరాబాదు, ఆదోని, నిజామాబాదులలో "మార్క్‌నెట్" సిస్టమ్‌ను ప్రవేశపెట్టడం జరుగుతున్నది. ఈ "మార్క్‌నెట్" సిస్టమ్ ద్వారా రైతులందరికి దేశ వ్యాప్తంగా మార్కెట్లలో ఆరోజున ఉన్న ధరలు ఏ విధంగా ఉన్నాయో వాటిని "క్లోజ్డ్ సర్యూట్ టి.వి.ల ద్వారా, అటో అనౌన్సింగ్ సిస్టమ్ ద్వారా తెలియపరచడం జరుగుతున్నది. తద్వారా రైతులకువారి యొక్క ప్రాడ్యుస్ మీద బేరం చేసుకోనడానికి అవకాశం ఉంటుంది.

రైతులకు మార్కెట్ యార్డులలో తూకాలలో మోసం జరుగుతున్నది, తక్ పట్టీలు వ్రాయడంలో మోసం జరుగుతున్నది, అని రైతులద్వారా విజ్ఞప్తులు వస్తున్నాయి. అందుకని ఈసారి పాత తూకపు పద్ధతులను తీసివేసి ఎలక్ట్రానిక్ తూకం - వెయింగ్ సిస్టమ్‌లనూ, కంప్యూటరైజ్డ్ బిల్లింగ్ సిస్టమ్‌ను ఇంట్రడ్యూస్ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దానిని వరంగల్ మార్కెట్ యార్డులో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టడం జరుగుతున్నది. వరంగల్లు మార్కెట్ యార్డు దేశంలోనే అత్యంత పురాతనమైన మార్కెట్ యార్డ్. దేశంలో మొట్ట మొదటిసారిగా 1933లో స్థాపించడం జరిగింది. అందుకని అక్కడ ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలోనే ఎలక్ట్రానిక్ వెయింగ్ మిషన్‌ను, కంప్యూటరైజ్డ్ బిల్లింగ్ సిస్టమ్‌ను ఇంట్రడ్యూస్ చేయడం జరుగుతున్నది. ఈ సంవత్సరం మిగిలిన 4 పెద్ద మార్కెట్ యార్డులైన ఆదోని, గుంటూరు, హైదరాబాదు, నిజామాబాదులలో ఎలక్ట్రానిక్ వెయింగ్ మెషన్‌లు, కంప్యూటరైజ్డ్ బిల్లింగ్ సిస్టమ్‌లను ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. తరువాత సంవత్సరాలలో ఫేజ్డ్ మేనర్‌గా పాత తూకాలను తీసివేసి మేజర్ మార్కెట్ యార్డ్‌లలో ఎలక్ట్రానిక్ పద్ధతులను ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. తద్వారా రైతులను తూకాలలో జరిగే మోసాల నుంచి రక్షించడమే కాకుండా, మార్కెట్‌కు వచ్చిన అన్ని 'ఎర్నెవర్స్' మీద మార్కెట్ ఫీజును కలెక్టు చేసుకునే అవకాశం ఉంటుంది. తద్వారా 'జీరో' బిజినెస్‌ను తగ్గించుకోవచ్చు.

ప్రభుత్వం "అన్నదాత సుఖీభవ" అనే నినాదానికి కట్టుబడి రైతులయొక్క సంక్షేమానికి వచ్చిన ఈ ఆదాయాన్ని ఖర్చు చేయడం జరుగుతున్నది. మేజర్

మార్కెట్ యార్డులలో మెటర్నరీ డిస్పెన్సరీలను స్థాపించడం జరుగుతున్నది. లింకు రోడ్ల ఏర్పాటు, మార్కెట్ యార్డుల అభివృద్ధి, ప్లాట్‌ఫామ్‌లు, షెడ్ల నిర్మాణం, రైతులకు విశ్రాంతి గదుల నిర్మాణం గురించి అవసరమైన ఆదాయాన్ని ఉపయోగించడం జరుగుతున్నది.

మార్కెట్ కమిటీలకు వచ్చే ఆదాయంలో 20 శాతం ఆదాయాన్ని లింకు రోడ్ల నిర్మాణానికి 'యియర్ మార్కు' చేస్తున్నాము. ఈ సంవత్సరం రు. 40 కోట్ల లింకు రోడ్లు నిర్మించడానికి వెచ్చిస్తున్నాము. అలాగే, అగ్రికల్చర్ మార్కెట్ యార్డులలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ డవలప్ చేయడానికి రు. 52 కోట్ల ఈసంవత్సరం ఖర్చు చేయబోతున్నాము. వాటితో పాటుగా పండ్ల ఉత్పత్తిదారుల సంఘాలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో మన ఆంధ్రప్రదేశ్ నుంచి మామిడి, ద్రాక్ష వంటి పండ్లను, కూరగాయలను ఎగుమతి చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. విజయవాడ సెంటర్‌గా చేసుకుని హార్టికల్చర్ విభాగం యొక్క సహకారంతో ఈ సంవత్సరం ప్రత్యేకంగా యూరోపియన్ కంట్రీస్‌కు పండ్ల ఎగుమతి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. రైతులకు కావలసిన అన్ని సౌకర్యాలూ కలుగజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

3.00 మ. శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, అగ్రికల్చర్ మినిస్టర్‌గారూ, మార్కెటింగ్ మినిస్టర్ గారు రైతులకు కావలసిన ఎరువుల గురించి వారికి ఇస్తున్న సౌకర్యాల గురించి చెప్పారు. అగ్రికల్చర్ విషయంలో, స్టాటిస్టికల్ రిపోర్టులు తెప్పించుకుని, ఎంతవరకు మనం ట్యాక్స్‌ఫ్రాంట్ చేస్తున్నాము, దేనికి ఎంత ఎరువు అవసరం అనేది, ఇంకా రైతులకు ఇచ్చే ఎరువుల విషయంలో మనం ఎంత ఇన్‌వాల్వ్ అయ్యాము అనేది మంత్రిగారు చెప్పారు. ఇది తెలిసిన విషయమే, కో-ఆర్డినేట్ చేయవలసిన బాధ్యత గవర్నమెంట్ మీద ఉంది. కాబట్టి What steps he has taken and what steps he would like to take? ఎందుకంటే టైమ్‌కు ఎరువులు ఇవ్వడం అవసరం కాబట్టి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని ఆయనను కోరుతున్నాను. ఇంతకుముందు మార్కెటింగ్ శాఖా మాత్యులు 20 శాతం లింక్ రోడ్స్‌కి ఇస్తామని అన్నారు. గతంలో కొంత స్పాట్ చేశారని తెలిసినది. అది యుద్ధ ప్రాతిపదికన చేస్తే బాగుంటుంది. వేసవి కాలంలో ముఖ్యంగా కోస్తాంధ్ర ఏరియాలో దీనికిగాను డబ్బును వెంటనే రిలీజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే వర్షాకాలం వచ్చేలోపలే ఈ రోడ్లన్నీ బేకప్ చేయవచ్చు కావున దీనిని యుద్ధప్రాతిపదికన చేయడానికి వీలవుతుందా అనేది తమద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, శ్రీ రామారావుగారి ఆశీస్సులతో పదవీకాలం ప్రారంభంలోనే మార్కెటింగ్ విధానాలు స్టడీ చేయడానికిగాను విదేశాలకు వెళుతున్న మార్కెటింగ్ శాఖామాత్యులను అభినందిస్తున్నాను. వారు అక్కడ

గడించే అనుభవాలన్నీ ఇక్కడ బాగా ఉపయోగపడతాయని భావిస్తున్నాను·

(అంతరాయం)

మహబూబ్‌నగర్ జిల్లా పాలెంలో ఒక అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ఉంది· మొట్ట మొదటిసారి శ్రీ ఎన్· టి· రామారావు నాయకత్వంలో గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వచ్చిన ఇది సక్సెస్‌ఫుల్‌గా నడుస్తోంది· అగ్రికల్చరల్ రీసర్చ్ సెంటర్‌లోనే అగ్రికల్చర్ పాలిటెక్నిక్‌అని పెట్టడం జరిగింది· అక్కడ రీసర్చ్‌కి అనువయిన వాతావరణం ఉంది· విద్యార్థులకి బాగా ఉపయోగపడుతుంది· దీనిని అప్‌గ్రేడ్ చేసి అగ్రికల్చర్ కళాశాలగా మార్చడానికి ప్రభుత్వానికి అవకాశం ఉందాఅని అడుగుతున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మంత్రులు ఉపన్యాసాలు మాస్తే బ్రిహ్మాండంగా కనిపిస్తున్నాయి· కానీ రాష్ట్ర ఆహారోత్పత్తి సంవత్సరం సంవత్సరం తగ్గుతోంది· ఇది ఆశ్చర్యకరంగా ఉంది· ప్రతి ఎకరానికి ఉత్పత్తి పెరగడానికి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి? గత 3 సంవత్సరాలుగా ఉత్పత్తి తగ్గుతోంది· మనం ఏ స్థానం నుండి ఏ స్థానానికి వెనుకకు వెళ్ళాము· మా ప్రభుత్వం బ్రిహ్మాండంగా ఉందంటే మా ప్రభుత్వం బ్రిహ్మాండంగా ఉందనీ, మేము ఎరువులు పెంచాము, మేము మరిన్ని ఎరువులు పెంచామని అంటారు· అన్నీ బాగా ఉంటే మన స్థానం ఎందుకు వెనుకకు పోయింది· ఈ విషయాన్ని మనము ఆలోచించాలి· ఉత్పత్తిని పెంచడానికి ఆలోచించాలి· వ్యవసాయానికి ప్రధానంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఇవన్నీ సప్లయిచేస్తే ఉత్పత్తి పెరగడానికి అవకాశం ఉంది· దీనికి నిర్దిష్టమయిన చర్యలు తీసుకోవాలి· ఆ చర్యలను తీసుకుంటారా? రైతులకు సౌకర్యాలు ఎక్కువై వంగబడి మోయలేక వస్తున్నారా? లేకపోతే ఏమీలేదీ? వారిని పట్టపగలె దోచుకుంటున్నారని నేనంటాను· ఈ మధ్యనే మావద్ద జరిగింది నేను చెబుతాను· కందులు సూర్యాపేట మార్కెట్‌లో రు· 1,280/–కి అమ్ముతుంటే, నక్రిఖల్ మార్కెట్‌లో అందరూ అనుకొని రు· 1100/–కి ఇస్తే ఇవ్వండి, లేకపోతే లేదని అంటే షావుకార్లు వెళ్లిపోయారు· నేను ఆఫీసుకి వెళ్లి చూస్తే ఒక ఆఫీసర్‌కూడా లేడు· షావుకార్లే వేలం వేసుకుంటున్నారు· అటువంటి పరిస్థితి ఉన్నప్పుడు ఎలా? అక్కడున్న ఆఫీసర్లంతా రైతులను మోసం చేస్తున్నారు· తూకం దగ్గర నుండే వీరిని దగా చేస్తున్నారు· దీనిని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటారో మంత్రిగారిని చెప్పమనండి·

శ్రీ సిపెచ్· రాజిరెడ్డి (జనగామ):– నాలుగైదు ప్రశ్నలకు మంత్రిగారు జవాబు చెప్పడం మరచిపోయారు· పంటల భీమా పథకం వల్ల రైతుల కోట్లాది రూపాయలనుదగా చేస్తున్నారు· దీనికి సంబంధించి గ్రామ స్థాయిని యూనిట్‌గా తీసుకొని వసూలు చేసిన డబ్బు కలెక్ట్ ఎలాఅవుతుందో అలాగే నష్టపోతే కూడా ఇవ్వాలని కోరాము· దాని గురించి కామెంట్ చేయలేదు· గ్రామం యూనిట్‌గా తీసుకొంటారా? గతంలో ఇవ్వవలసిన డబ్బు తిరిగి ఇస్తారా? (2) అనావృష్టి ఏర్పడినప్పుడు పంచేడబ్బు వివక్షతతో కూడుకుంటున్నది· ఎక్కడయితే దెబ్బతిన్నారో అక్కడి రైతులకు డబ్బు ముట్టలేదు· దాని

గురించి చెప్పమని కోరడమయినది. (3) పండ్ల తోటలు బాగా డెవలప్ చేస్తున్నామని చెప్పారు. కాని చిన్న రైతులు వాటిని బాగా పండిస్తున్నారు, అందుకుగాను ఎక్కువ సంఖ్యలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని మేము కోరడం జరిగింది. దానికి సంబంధించిన విషయం మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. (4) విశ్వవిద్యాలయాలలో అధునాతన పద్ధతులవల్ల ఇదంతా బాగా అభివృద్ధి చెందుతున్నదని చెప్పడం జరిగింది. కొత్త విషయాలు కనుగొంటున్నారని చెప్పారు. నేను మనవిచేసేదేమంటే రాష్ట్రంలో ప్రధాన మత్స్య పరిశ్రమకు చెందిన రొయ్యల, చేపల పరిశోధనా కేంద్రాలను కూడా ఈవిశ్వవిద్యాలయాలలో ప్రవేశపెట్టడానికి ఏదయినా ప్లాన్ ఆలోచించారా అని అడగడం జరిగింది. (5) ఈనాడు మండల యూనిట్‌లో ఏ.ఏ.ఓ.లు ఆఫీస్‌లో కూర్చున్నా పని జరగడంలేదని విమర్శ చేశాను. అది వాస్తవమని నిరూపిస్తాను. స్టాక్స్‌ని పెంచుతున్నారనేది ఒకటి. ఎక్కడయినా దొంగ మందులు వచ్చినప్పుడు అందరూ అడిగితే మాకు అధికారాలు లేవు అనే మాట వారుచాలా స్పష్టంగా చెబుతున్నారు. వారికి ఉన్న అధికారం ఏమిటి? లక్షలాది రూపాయల కుంభకోణం జరిగినామాకే అధికారం లేదని వారు అంటున్నారు.

3.10 మ. శ్రీ జి. రామమోహన్:- మంత్రిగారు మాట్లాడుతూ వెటర్నరీ కాలేజీని కోస్తా ఆంధ్రలో కడుతామన్నారు. దానికి చాలా సంతోషం. మా గన్నవరంలో చక్కటి బిల్డింగ్ కోట్ల విలువ చేసేది ఉంది. అంతేకాదు 300 ఎకరాలు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ బిల్డింగ్ వృధాగా ఉంది. అదే విధంగా బేకన్ ఫ్యాక్టరీలో 24 గంటలూ విద్యార్థులకు క్లాసెస్ తీసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఏ మాత్రమయినా గన్నవరానికి అవకాశం కల్పిస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదేవిధంగా మామిడి తోటరైతులు ఈనాడు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్త రకాల వ్యాధులు వస్తున్నాయి. సంవత్సరం అంతా ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నా వారికి నిరాశ మిగుల్తోంది. కాబట్టి వ్యాధి నిరోధకానికి లేబోరేటరీస్ ఏర్పాటు చేస్తారా అని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతుఆన్నను.

శ్రీ ఎం. అంజనేయులు (పెందుర్తి):- 1981 నుండి 1991 వరకు ఈ 10 సంవత్సరాలలో వ్యవసాయదారుల సంఖ్య రాష్ట్రంలో 5 శాతం పడిపోయింది. ఈ డిక్లైన్ ట్రెండ్ చాలా ప్రమాదమని మంత్రిగారు గుర్తించారా అని అడుగుతున్నాను. అదే సమయంలో 4 శాతం వ్యవసాయ కూలీల సంఖ్య పెరిగింది. ఈవిధంగా ఎందుకు జరిగింది? రెమ్యునరేటివ్ ఫ్యాక్టర్ రాకనో లేదా వేరే కారణాలవల్ల లాభదాయకం లేకనో ఈ వ్యవసాయ రంగంవైపు ఆకర్షణ తగ్గిపోతోంది. ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగితే మన ఆంధ్ర దేశంలో చాలా ముఖ్యమయిన రంగం కుంచించుకుపోతుంది. ఈ డిక్లయినింగ్ ట్రెండ్‌ని ఆపడం కోసం మంత్రిగారు ఏమి ఆలోచిస్తున్నారని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- బాపిరాజుగారు ఫర్టిలైజర్స్ రిక్వెర్‌మెంట్ గురించి మాట్లాడారు. 1995-96కి కావలసిన ఫర్టిలైజర్స్ రిక్వయిర్‌మెంట్ ఏ జిల్లాలో ఏ పంటకు

ఏ ఎరువు కావాలనేది రూపొందించడం జరిగింది· మన రాష్ట్రంలో 34 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు కావలసివస్తే అందులో 18 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కావాలి· 8 లక్షల మెట్రిక్‌టన్నులు ఖరీఫ్‌కి, 10 లక్షల మెట్రిక్ టన్నులు దాళ్వాకి కావాలి· దాని నిమిత్తం ఈనాడు 1995-96 ఖరీఫ్ సీజన్ వివరాలు కావాలంటే నేను ఇవ్వగలను· నాదగ్గర డిటెయిల్స్ అన్ని ఉన్నాయి తొందర పడుతున్నారు కాబట్టి ఇవ్వలేకపోతున్నాను· ఏది ఏమయినప్పటికీ రెండు లక్షల మెట్రిక్ టన్నుల అన్ని రకాల ఎరువులు, ముఖ్యంగా లక్ష మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్స్ వ్యాపారస్థుల దగ్గర ఉందని మనవిచేస్తున్నాను· ఈనాడు ఏ పంటకు ఏ ఎరువు కావాలో అవి ఏ సంఖ్యలో కావాలో అవన్నీ సరఫరా చేయగలుగుతామనే ధైర్యంనాకు ఉంది· చేస్తామని తమ ద్వారా హామీ ఇస్తున్నాను· అదే విధంగా చంద్రశేఖర్‌రెడ్డిగారు పాలెంలో ఉన్న పాలిటెక్నిక్ కాలేజీని అప్‌గ్రేడ్ చేయాలని అడిగారు· ఈనాడు భారతదేశంలో మొట్టమొదటిగా పాలెంలో పాలిటెక్నిక్‌ని ఏర్పాటు చేయడం జరిగింది· దానికి మనందరం గర్వపడాల్సిన విషయం· అది గౌరవ ముఖ్యమంత్రి రామారావుగారు అనాడు తీసుకున్న నిర్ణయం· వారు ఆ పాలిటెక్నిక్‌ను ప్రారంభించడం జరిగింది· ఆ పాలిటెక్నిక్‌లో ఈనాడు ఎవరయితే పాస్ అయినారో వారందరికీ హాట్ కేక్స్‌లాగా ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు లభిస్తున్నాయి· ఐ·ఐ·టి·లలో ఇంజనీరింగ్ పాస్ అయితే ఉద్యోగాలు ఏ విధంగా ఇస్తున్నారో అదే విధంగా వీరిని కూడా ప్రైవేట్ కంపెనీ వారు తీసుకువెళ్లడం జరుగుతోంది· షీటీ గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తున్నారు· వారుఎంతో విశాల హృదయంతో ఈనాడు మూడవ వెటర్నీరీ కాలేజీని అనౌన్స్ చేయమని నాతో చెప్పారు· నేను ఈరోజు విదేశాలకు వెళుతున్నాను కాబట్టి ఈనాడే అనౌన్స్ చేయడం జరిగింది· అంతేకాకుండా మూడు పాలిటెక్నిక్స్‌ను మూడు రీజియన్స్ పెట్టి దీని మీద అవగాహనను పెంచి గ్రామ స్థాయిలో కూడా ఈ పాలిటెక్నిక్స్ పెట్టాలని ఆలోచిస్తున్నారు· మిత్రుడు చంద్రశేఖర్‌కి చెప్పకతప్పదు – పాలెం పాలిటెక్నిక్‌ని అగ్రికల్చరల్ కాలేజ్‌గా అప్‌గ్రేడ్ చేసే ఆలోచన ప్రస్తుతం ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను· ప్రాడక్టివిటీ పెంచడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందని రాఘవరెడ్డి అగిగారు· నేను ఇందాకే చెప్పాను· భూసారాన్నిబట్టి నాణ్యత గల విత్తనాలు, సకాలంలో ఎరువులు, కల్తీలేని పరుగుమందులు సరఫరా చేయడం ఈనాడు ఎంతయినా అవసరం· ప్రాడక్టివిటీ పెరగాలనేది వాస్తవం· ఈనాడు వరి ప్రొడక్టివిటీ స్టాగ్‌నేట్ అయ్యిందని పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పారు; దేశంలో రెండవ స్థాయిలో మనం ఉన్నాము, ప్రపంచంలో చాలా క్రింద స్థాయిలో ఉన్నామని అన్నారు· వారితో నేను ఏకీభవిస్తున్నాను· ఈనాడు ప్రొడక్టివిటీ పెంచడంకోసం 3 సంవత్సరాలకోసారి ఈ ప్రొటోకోల్ విత్తనాల మార్పువలసిన అవసరం ఉంది· ఫౌండేషన్ సీడ్ 3 సంవత్సరాల వరకూ వాడినట్లయితే ప్రొడక్షన్ పెరిగే అవకాశం ఉంది కాబట్టి అది సరఫరా చేయడానికి 30 శాతం ఈ ఫౌండేషన్ సీడ్ మల్టిప్లయి చేసి రైతులకు పంచిపెట్టాలని చూస్తున్నాము· 3 సంవత్సరాల సైకిల్ రొటేట్ అవ్వడానికి 33 శాతంకి ఇంక్రీజ్ చేస్తామని మనవిచేస్తున్నాను· సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్ కూడా పెట్టడం జరిగింది· అదే విధంగా ఫర్టిలైజర్స్ సకాలంలో ఇవ్వడానికి కృషి జరుగుతోంది· ఎరువులు కల్తీకాకుండా ఉండడానికి చర్యలు తీసుకోవడం

జరుగుతోంది, తద్వారా ఆహార ధాన్యాల దిగుబడి పెంచడానికి కృషి జరుగుతోందని పెద్దలు రాఘవరెడ్డిగారికి తెలియజేస్తున్నాను· కోల్డ్ స్టోరేజ్ పెంచడం గురించి చెప్పలేదని రాజిరెడ్డిగారు అన్నారు· మిత్రులు మార్కెటింగ్ శాఖ మాత్యులు శ్రీహరిగారు చెప్పారు· విజయవాడలో ప్రీకూలింగ్ సెంటర్ పెట్టడం జరిగింది· హైదరాబాద్ ఎయిర్‌పోర్టును ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్‌గా గుర్తించటానికి ఈనాడు నేషనల్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ వారు సెంట్రల్ వేర్ హౌజింగ్‌వారికి హామీ ఇచ్చి దానిని ఫర్‌స్యూ చేయడం జరుగుతోంది· అదేకాకుండా ఎన్·సి·డి·సి· సహాయంతో ఈనాడు 5 కేంద్రాలలో ఈ ప్రీ కూలింగ్ సెంటర్స్ పెట్టి దానిని 17 కేంద్రాలకు పెంచి దాని ద్వారా పండ్లు, కూరగాయల ఉత్పత్తిని వినియోగించుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తమద్వారా మనవి చేస్తున్నాను· క్రాప్ ఇన్సూరెన్స్ గురించి మాట్లాడుతూ రూ· 7 కోట్లు ప్రీమియంగా వసూలు చేశారు కానీ దీని గురించి ఏమి చెప్పలేదని అన్నారు· అది వాస్తవం కాదు· రూ· 7 కోట్ల ప్రీమియం వసూలు చేసిన మాట వాస్తవం కానీ 25·3·95న 1,81,000 మంది రైతాంగానికి రూ· 23·45 కోట్లు క్లెయిమ్స్‌తో కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది· అందులో 3వ వంతు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించవలసిన పరిస్థితి ఉందని తమకు మనవిచేస్తున్నాను· మండల స్థాయి కాదు, సర్వే నంబర్ స్థాయికి అని పెద్దలు విద్యాసాగరరావుగారు చెప్పారు· వాస్తవ పరిస్థితి ఏమిటంటే ఈనాడు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి· క్రాప్ ఇన్సూరెన్స్ చేయడం కోసం నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గళంవిప్పి ఈ పాయింట్ మీద విజ్ఞప్తి చేశాను· ఈ శాఖ బాధ్యత నిర్వర్తిస్తున్నవాడిని ఈ వివరాలు తెలుసుకున్నాను· ఈనాడు మన భారతదేశంలో లోయెస్ట్ యూనిట్ మన ఆంధ్ర రాష్ట్రమే· ప్రతి చోటా తాలూకా యూనిట్‌గా ఉంటే, మనకు మండల స్థాయిలో క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగుతుంది· ఇదికాకుండా గ్రామ స్థాయిలో సర్వే నంబర్‌గా చేయమంటే అవకాశం లేదని మనవిచేస్తున్నాను· ఈనాడు క్రాప్ ఇన్సూరెన్స్ డిక్లేర్ చేయాలంటే ఐదారు సంవత్సరాల పంట చరిత్ర కావాలి· మండల స్థాయిలో ఉందికాని సర్వే నంబర్ స్థాయిలో ప్రతి ఐదారు సంవత్సరాలకికాని, 12 సంవత్సరాలకుగాని క్రాపింగ్ కటింగ్ స్టాటిస్టిక్స్ కావాలి· అవి ఈనాడు లేవు· ఖర్చు ఎక్కువయినా రైతు ఎక్కువ ఇన్సూరెన్స్ కట్టవలసిన పరిస్థితి వస్తుంది· ఈనాడు రూ· 7 కోట్లు అంటే ఎక్కువ డబ్బును వసూలు చేశారని రాజిరెడ్డిగారు అంటున్నారు···· ఈనాడు సర్వే నంబర్ స్థాయిలో చెలామణి చేయాలనుకుంటే ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టేది వర్క్ అవుట్ అవ్వదు అని తమద్వారా వారికి తెలియజేస్తున్నాను· అదే విధంగా ఇది క్రాప్ లోన్ ఇన్సూరెన్స్ కాని క్రాప్ ఇన్సూరెన్స్‌గా లేదని కొంత మంది అంటున్నారు· దాని గురించి ఏమి చేయాలనేది పరిశీలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను· గడ్డె రాంమోహన్‌గారు గన్నవరంలో వెటర్నరీ కాలేజీ పెడితే బాగుంటుందని చెప్పారు· మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు ఏమయినా మూడవ వెటర్నరీ కాలేజీని స్థాపించాలని అన్నారు· 1986లో కమిటీ వేయడం జరిగింది· ఎక్కడ పెట్టాలో పరిశీలన చేయాలని వారు రిపోర్ట్ ఇచ్చారు· తరువాత ఏమి జరిగిందో చెప్పవలసిన అవసరం లేదు· అందరికీ తెలుసు· మారిన కొత్త పరిస్థితులవల్ల మరొక్కసారి పున: పరిశీలన చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది· దాని ప్రకారం స్థాపించడం

జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఎవరికి వారు నా సియోజకవర్గంలో ఉండాలని అనడం సరయిన పద్ధతి కాదు. ఎదుకంటే దానికి కొన్ని టెక్నికల్ కండీషన్స్ ఉన్నాయి. సదుపాయాలు కావాలి. ఎక్కడయితే వాతావరణం అన్ని కూడా అనుకూలంగా ఉంటుందో అక్కడ పెట్టడం జరుగుతుంది. మామిడితోటల పెంపకానికి ఈనాడు పరిశోధనలు జరుగుతున్నాయా, అని అడుగుతూ అనేక రకాల తెగుళ్లు వస్తున్నాయని అంటున్నారు. నేను మామిడి తోడలలో పుట్టి తెరిగినవాడిని. నాకు మామిడితోటలు ఉన్నాయి. నాకు చాలా అందోళన ఉంది. వీటికి కొత్త తెగుళ్లు వస్తున్నాయి. దాని గురించి పరిశోధనలు జరుగుతున్నాయి. ముడిపుచ్చ అనే వ్యాధి వల్ల కోట్లాది రూపాయల పంట నష్టం జరుగుతోంది. బహుశా వచ్చే సంవత్సరం దానికి విరుగుడు మన యూనివర్సిటీ రీసర్చ్ స్టేషన్‌వారు ప్రకటించడం జరుగుతుందని ఆశిస్తున్నాను. పెద్దలు అంజనేయులుగారు మన రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోతోంది. దానిని గమనించారా అని అన్నారు. ఇందాకే స్పష్టంగా చెప్పాను. కల్టివేటర్స్ సంఖ్య తగ్గుతోందని వారు అందోళన చెందుతున్నారు. నేను ఒక్కటే మనవిచేయదలచాను. ఏదీ లాభసాటిగా ఉందో దానినే చేయాలని ఎవరయినా అనుకున్నప్పుడు వారిని అపే శక్తి లేదు. వ్యవసాయ రంగంలో ఈనాడు పంటలు అనుకూలంగా లేదు. హార్టి కల్చర్ ఉంది, దాని వల్ల చాలా లాభదాయకంగా ఉంది. ఈ హార్టి కల్చర్ ఎక్స్‌పాన్షన్ కోసం ప్రభుత్వం అన్నికరాల శ్రద్ధ తీసుకుంటోంది. వీటికి గిట్టుబాటు ధరలు ఎక్స్‌పోర్ట్ మార్కెట్‌లో అన్వేషణ చేయడానికి ఈనాడు ముఖ్యమంత్రిగారి అనుమతితో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అపెడా వారు ఎక్స్‌పోర్ట్ ప్రమోషనల్ ఎగ్జిబిషన్ యూరప్ కంట్రీస్‌లో పెట్టడం జరిగింది. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రానికి చెందిన బంగినపల్లి మామిడిపండ్లు, వెన్నదరాబాదు ద్రాక్ష (థాన్సన్ సీడ్‌లెస్ వెరైటీ) ఎగుమతి కోసం ఎక్స్‌పోర్టు ఎగ్జిబిషన్ పెట్టడము, ఆంధ్ర రాష్ట్రం పాల్గొనాలని చెప్పడం, ముఖ్యమంత్రిగారు పరిశీలనచేసి దానికి అనుమతి ఇవ్వడం జరిగింది. మార్కెటింగ్ శాఖమంత్రి, నేను ప్రిన్సిపల్ సెక్రటరీ, అగ్రికల్చర్, బాగా ఎగుమతిలో అనుభవం ఉన్న ఇద్దరు ఎక్స్‌పోర్టర్స్‌ని (మామిడి పండ్లు కానీ ద్రాక్ష పండ్లుకాని) తీసుకువెళ్లడం జరుగుతోంది. ఈనాడు ఎక్స్‌పోర్ట్ భారీఎత్తున జరగడంకోసం ఎన్నో రకాల వర్యలు తీసుకోవడం జరుగుతోంది. తద్వారా రైతులు పండించిన పంటలకు మంచి ధర వచ్చే విధంగా కూడా ఉంటుంది.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ సమగ్ర వ్యవసాయ ఉత్పత్తి పథకం అన్నది 7సంవత్సరాలు కంటిన్యూ చేస్తామన్నారు. దానిలో 12 శాతం వడ్డీతో ప్రతి రైతుకూ 25 వేల రూపాయలు యిస్తాం అన్నారు. గిట్టుబాటు ధర యిస్తాం అన్నారు. తరువాత డ్రిప్ ఇరిగేషన్‌కు వారికి స్ప్రింక్లర్స్‌కు 50 శాతం సబ్సిడీ యిస్తాం అన్నారు. అసలు దీనిని 7 సంవత్సరాలు కొనసాగిస్తారా? లేదా? ఎంతోమంది మహిళలు ఈ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో కోర్సులు పూర్తి చేసుకుని వున్నారు. ఇతర ఇంజనీరింగు కోర్సులలో వలె మరి ఈ విశ్వవిద్యాలయంనుంచి గ్రాడ్యుయేట్స్ అయిన మహిళలకు 30 శాతం రిజర్వేషన్ అమలు చేస్తారా? కాంప్రెహెన్సివ్ లెజిస్లేషన్ ఫర్ ఫార్మర్స్ ద్వారా

3·20 మ·

రైతులకు లోన్స్ యిప్పించడంలో మీరు అవలంభించే విధానంవల్ల పెట్టుబడి తగ్గిపోయింది· నేడు అతను వ్యవసాయం చేసుకునే పరసస్థితిలో లేడు· కనుక సక్రమమైన కాంప్రెహెన్సివ్ లెజిస్లేషన్ మీరు తీసుకురావాల్సి వుంది· దానికి మంత్రిగారు సెప్పినట్లు సర్వేల వారీగా ఈ భూమి పథకం ముందు కష్టమైనప్పటికీ మొత్తం మండలాలలో దీనిని చేసినట్లయితే పంట నష్టపడిన రైతులకు ఇన్స్యూరెన్స్ చేసుకునే పరిస్థితి కూడా లేదు· కాబట్టి సర్వేనెంబరు వారీగా ఇన్స్యూరెన్స్‌లు అవసరం కనుక, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి దీనిపై తగు చర్యలు చేపడతారా? చివరిది ఈ డిమాండుకు సంబంధించి ఎంతోమంది మంత్రులు సభలో వుండగా కూడా, వారినందరినీ వదలిపెట్టి ఈ ఇద్దరు మంత్రులూ ఫారిన్ పోతున్నారు· విమానం వెళ్లిపోతుందన్న తొందర వల్ల వారు ఈ పద్దులపై చర్చకు తక్కువ బ్రేము యిచ్చారు· న్యాయానికి నేను దీని గూర్చి గంట మాట్లాడాలనుకున్నాను, నాకు సమయం యివ్వలేదు· కనుక నాకు ఈ చర్చ అన్నది అసంతృప్తికరంగా వుంది· రాష్ట్రంలో శాసన సభ జరుగుతున్నప్పుడు ఇద్దరు మంత్రులు మీగతా మంత్రులందరినీ వదలి విదేశాలకు ప్రయాణం చేయడం సభా హక్కులను ఉల్లంఘించడం అవుతుంది· కాబట్టి ఆ ఇద్దరిపైన వారి విమానంలో ఈరోజు వెళ్లే లోపుగా ఈ సభాహక్కుల ఉల్లంఘన చట్టం క్రింద నోటీసును యివ్వవలసిందిగా కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, I have been a Member of this House since 1978. Since 1978 this is the first tiem that I am hearing so many demands being discussed...

Mr. Speaker:- (To Sri Ch. Vidyasagara Rao) You have taken 40 minutes...

శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:- ఈ డిమాండులో మాకు సమయం యివ్వలేదు· మేము మాట్లాడుతూ వుంటే బెల్ కొట్టారు· మంత్రుల ప్రయాణం తొందర మూలంగా డిమాండు మీద చర్చ అసంపూర్తిగా మిగిలిపోతున్నది

Sri P. Ashoka Gajaptathi Raju:- Sir, as far as the second point of Breach of Privilege is concerned.

Mr. Speaker:- That does not arise.

Sri P. Ashok Gajapathi Raju:- Yes, Sir, you have put it in a nutshell.

శ్రీ ఎన్. అంజనేయులు:- అధ్యక్షా...

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:- మేము కోపరేట్ చేయబట్టే మీరు ఈ పద్దులను త్వర త్వరగా ముగించుకోగలుగుతున్నారు. మేము కోపరేట్ చేయకపోతే అది జరగదు. మా ప్రతిపక్షాలంతా కోపరేట్ చేయడం వల్లనే యివి కొనసాగుతున్నాయి.

Sri P. Ashok Gajapathi Raju:- Nobody can deny that we are receiving co-operation from all sides. We have also a role. Becasuse this Government is responsive there is definite co-operation. It take two hands to lacp. I thank you for your co-operation.

శ్రీ ఎన్. అంజనేయులు:- అధ్యక్షా, రాష్ట్రంలోనే అత్యధికంగా పసుపు పండించే ప్రాంతం నిజామాబాద్ ప్రాంతం. ఇక్కడ ఆర్మూర్ ప్రాంతంలో మొత్తం రాష్ట్రంలోకెల్లా ఎక్కువ పసుపు పండించబడుతూ వుంది. అందుకోసం యిక్కడ ఒక పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఇదివరలో అడగడం జరిగింది. దానిని ఏర్పాటు చేయవలసిందిగా మంత్రివర్యులను తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. కనక సుందరరావు (తాడేపల్లిగూడెం):- అధ్యక్షా, వ్యవసాయ శాఖామంత్రిగారిని రైతులకు యిచ్చే ఇన్సూరెన్స్ గూర్చి నేను అడుగుతున్నాను. ఏ ప్రభుత్వం అయినా ప్రజల అవసరాలను తీర్చడానికే వుంది. మరి ఈ ఇన్సూరెన్స్ అన్నది మండలాల వారిగా చేయాలని అంటున్నారు. ఉదాహరణకు నామండలం తాడేపల్లిగూడెం రూరల్ మండలం అందులో కొంత ఆఫ్ ల్యాండ్. కొంత డెల్టా ప్రాంతమువుంది. కనుక మండలాలను ఏరియా వైజ్‌గా తీసుకుంటే బాగుంటుందని నా సలహా. ఈ విషయమ్మీన కేంద్రంతో మాట్లాడి పై విషయాన్ని ఆలోచించవలసిందిగా తమద్వారా కోరుతున్నాను. అలాగే సాయిల్ టెస్టింగ్ సెంటర్ తాడేపల్లిగూడెం వుంది. గతంలో దానిని మారుద్దాము అనుకున్నారు. దానిని తీసి వేయకుండా వుంచవలసిందిగా కోరుతున్నాను. యిక మార్కెట్ యార్డులగూర్చి....

(అంతరాయం)

శ్రీ కె. శ్రీహరి:- గౌరవ సభ్యులు శ్రీ బాపిరాజుగారు, లింక్ రోడ్స్‌కు 20 శాతం ఈ బడ్జెట్టులో ఇయర్ మార్క్ చేస్తున్నాము. ఈ వేసవిలోనే మార్కెటింగ్ ఇన్‌కంలో దానిని రిలీజ్ చేయవలసిందిగా వారుకోరారు. వెంటనే చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. బాపిరాజు:- మీరు అమెరికా వెళ్లే ముందే చెప్పండి.

శ్రీ కె· శ్రీహరి:– గౌరవ సభ్యుల సూచన మేరకు, డైరెక్టరేట్‌లో వున్న ప్రాజెక్ట్‌లను వెంటనే రిలీజ్ చేయడం జరుగుతుందనీ, ఫండ్స్‌కూడా రిలీజ్ చేస్తామని హామీ యిస్తున్నాను· అలాగే పెద్దలు రాఘవరెడ్డిగారు మార్కెట్ యార్డులలో రైతులకు న్యాయం జరగడం లేదని, మార్కెటింగ్ అధికారులూ, వ్యాపారస్తులూ కూడా రైతులకు అన్యాయం చేస్తున్నారనీ, వారిని దోచుకుంటున్నారని అన్నారు· కొంతవరకు వారు సభా దృష్టికి తెచ్చిన విషయంలో నేనూ ఏకీభవిస్తున్నాను· అయితే రైతులను దోచుకునే అధికారులను, మార్కెట్ యార్డులలో రైతులకు సహాయపడని అధికారులనుగూర్చి మా దృష్టికి తెచ్చినట్లయితే వారి విషయంలో కఠిన చర్యలు తీసుకుంటాము· అలాగే సిపెచ్· రాజేశ్వరరావుగారు శీతల గిడ్డంగుల గూర్చి అడిగారు· ఆల్ రెడీ విజయవాడలో ఒక శీతల గిడ్డంగి వున్నది· దానితో బాటు అవసరం అయితే ఇతర మార్కెట్‌లలో కూడా ఈ కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణం కోసం తప్పకుండా చర్యలు తీసుకుంటాము·

3·30 | శ్రీ కె· విద్యాధరరావు:–నేషనల్ అగ్రికల్చర్ పాలసీ గురించి విద్యాసాగరరావు చెప్పారు· వారికి తెలిసిందే· క్యాబినేట్‌లో అప్రూవ్ చేసినా, పార్లమెంటులో చర్చ జరగనిదే దానిని పాస్ చేయలేము· కన్నా లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు నుంచీ 1090 కోట్ల రూపాయలతో వ్యవసాయం అభివృద్ధికి కేంద్రం సహాయం కోసం సిఫారసు చేశామన్నారు· దాని విషయం మేమేమి చేశామని అడిగారు· 1090 కోట్ల రూపాయలు ప్రూవింగ్‌చేసి 430 కోట్ల రూపాయలకు దించారు· ప్రపంచ బ్యాంకు వారు నేషనల్ అగ్రికల్చరల్ పాలసీ ద్వారా కేంద్ర ప్రభుత్వం అమోదం తెలియజేయని కారణంగా మనకు భారతదేశంలోని ఏ రాష్ట్రానికి ఒక రూపాయి కూడా భవిష్యత్తులో యివ్వమని స్పష్టంగా తెలియజేశారు· నేను కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రిగారు శ్రీ బలరాం జక్కర్‌గారితో ఈవిషయాన్ని గూర్చి తెలుపడం జరిగింది· ప్రపంచ బ్యాంకు వారు ఈవిధంగా అంటున్నారనీ, కనుక త్వరలో పార్లమెంటులో ఈ విషయం చర్చించి బిల్ పాస్ చేయమని చెప్పాను· అలాగే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి ఈనాడు గ్రామస్థాయిలో అమలు చేయడానికి కృషి చేయవలసిందిగా కోరాను· సాధ్యమైనంతవరకూ మేము ప్రయత్నాలు చేస్తాము· పరిశీలిస్తాము· కనక సుందరరావుగారు అప్‌ల్యాండ్, డెల్టా ల్యాండ్స్ గూర్చి చెప్పారు· మెట్ట ప్రాంతంతోబాటు ప్రక్కనున్న ప్రాంతాల పరిస్థితులను మెట్ట ప్రాంతాలకు ప్రక్క వున్నప్రాంతాలకు కూడా వర్తింప చేస్తాము· తాడేపల్లిగూడెంలో సాయిల్ టెస్టింగ్ కేంద్రాన్ని మార్చడం గురించి ఆయన అగిగారు· ప్రస్తుతానికి అటువంటి ఆలోచన ఏదీలేదు· తరువాత మహిళా అగ్రికల్చరల్ గ్రాడ్యూయేట్స్‌కు 30శాతం రిజర్వేషన్ కల్పించడంగూర్చి అడిగారు· తప్పకుండా వారికి రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తాము· ఏవైనా ఏవిషయాలలో అయినా లోపాలుంటే మా దృష్టికి తీసుకురండీ· మేము తప్పనిసరిగా వెంటనే ఆయా శాఖలలోని లోపాలను సరిచేస్తాము· మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ప్రజారంజక విధానాలను అమలు చేయడం కోసమే· దీనిని అందరూ గుర్తించాలి· ఈనాడు అంజనేయులుగారు చెప్పారు· నీజామాబాదులో పసుపు పండుతుంది కాబట్టి రీసెర్చి పరిశోధనా కేంద్రం కావాలని చెప్పారు· రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చి స్టేషన్ జగిత్యాలలో

ఉంది, అక్కడ పరిశోధన జరుగుతున్నది, అందుకని ఈనాడు నిజామాబాదులో పెట్టే ఆలోచన లేదని మనవిచేస్తున్నాను. విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ ఈనాడు చర్చ అసంపూర్ణంగా మిగిలిపోయింది కాబట్టి ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను అని చెప్పారు. ఆయన సోర్సిస్‌వ్‌గా తీసుకొని ఒకవేళ ఆయన ప్రివిలేజ్ మోషన్ ఇచ్చి ఉంటే విత్‌డ్రా చేసుకొంటారని ఆశిస్తున్నాను. ఈనాడు దానిపై చర్చించడానికి అవకాశం లేకపోయినప్పటికి, వ్యవసాయ శాఖలో కేటాయింపులు తక్కువగా ఉన్నాయని చాలామంది సభ్యులు ఆంధోళన వ్యక్తం చేశారు. ఈనాడు మేము తీసుకొన్నటువంటి చర్యలను బట్టి ప్రకటనలను బట్టి నాకు పూర్తి విశ్వాసం ఉంది, సభ్యులందరూ నాతో ఏకీభవిస్తారని అనుకొంటున్నాను. వ్యవసాయ శాఖలో ఏనాడు లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు రైతు పక్షపాతి అని కొందరి సభ్యుల అభిప్రాయంగా ఉంది. ఆ మాటకు భిన్నం జరగకుండా వ్యవసాయ రంగంలో మెట్ట ప్రాంతంలో కాని పల్లపు ప్రాంతంలో కాని లోటు జరగకుండా ఆహార ధాన్యాల ఉత్పత్తిలో, పండ్ల తోటల పెంపకంలోకాని చర్యలు తీసుకొంటున్నాము ఈనాడు సమగ్రంగా నాజవాబులో సభ్యులు అడిగిన అన్ని పాయింట్లకు ప్రత్యేకంగా విద్యాసాగరరావుగారు ఏదో ఒకటి పెడతారు అనే ఆలోచనతోనే పేరు పేరునా. వారి ప్రశ్నలు అన్నిటికీ సమాధానాలు చెప్పాను. ఇది మంచి సాంప్రదాయం అని నేను భావిస్తున్నాను. మీకు ఎటువంటి అనుమానం ఉన్నా నా ప్రయాణాన్ని సహితం ఉపసంహరించుకొనే దానికి సిద్ధంగా ఉన్నాను. కాని ఈనాడు రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు కోరిన మీదట వెళ్లడం జరుగుతోంది. వేరే ఆలోచనతో కాని ఈ శాసన సభ పట్ల నాకు గౌరవం లేక కాని సహచర మంత్రిగా గౌరవం లేకకాని ముఖ్యమంత్రిగారిపై గౌరవం లేక కాని కాదు అని చెప్పి మనవి చేస్తున్నాను. అందుచేత మిత్రులు విద్యాసాగరరావుగారు ఏది అయితే అరోపణ చేశారో ఉపసంహరించుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అందరూ నాతో సహకరించినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ కట్ మోషన్స్ అన్నీ విత్‌డ్రా చేసుకొని ముక్త కంఠంతో అందరూ దీనిని ఏకీభవించి ఈపద్దు మీద ఆమోదం తెలియపరచమని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- Now, I will take-up for voting on Cut-Motions numbering from 121 to 132 and they are before the House.

Mr. Speaker:- The question is:

DEMAND NO. XXXI - Agriculture Department Rs. 222,74,89,000/-

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by. Rs. 100/-

For the efforts in A.P. Agricultural University to continue the merit promotion scheme disregarding the recommendations of the House committee on the Implementation

of Merit Promotion Scheme in A.P. Agricultural University, and for the ineffective defence of the related case in the Hon. High Court.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by. Rs. 100/-

For the failure of the Government to enforece the recommendations of the House Committee on implementation of Merit Promotion Scheme in A.P. Agricultural University though the recommendations were unanimous.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో ఆచంట మండల వ్యవసాయ అధికారి ఆఫీసు పడిపోయే పరిస్థితి ఉన్నది, కొత్తగా నిర్మాణం చేయమని కోరినను యింతవరకు చేయనందుకు నిరశనగా.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-

రాష్ట్రంలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు సరఫరా అరికట్టకుండా రైతులకు అన్ని రకాల విత్తనాలు, పురుగు మందులు సరఫరా చేయనందుకు నిరశనగా.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-

రాష్ట్రంలో తెగుళ్లు, వర్షాలు, తుఫానులకు పంటలు నష్టం జరిగిన రైతులకు పంటల భీమా పథకము గ్రామాలు యూనిట్‌గా తీసికొని చర్య తీసికోమని కోరినను యింతవరకు చేయనందుకు నిరశనగా.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by Rs. 100/-

ఎ.జి. విశ్వవిద్యాలయాలలో – పరిశోధన-- అభివృద్ధి కొరకు తక్కువ డబ్బు కేటాయించినందులకు నిరశనగా.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by. Rs. 100/-

విశ్వ విఖ్యాతిగాంచిన పశ్చిమ గోదావరి జిల్లా – మారుటేరు అగ్రికల్చర్ ఫారంలో, అగ్రికల్చర్ కాలేజీని, నిర్మాణం చేయనందులకు నిరశనగా.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by. Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములోని రసాయన ఎరువుల డీలర్లు రైతులకు పంట సమయములో రసాయన ఎరువులు అందించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by. Rs. 100/-

నల్గొండ నియోజకవర్గంలో రబ్బీలో అవసరమైన రసాయనిక ఎరువులు సరఫరా చేయనందుకు, నల్గొండలోని అగ్రికల్చర్ గోదాము స్థలములో మంజూరి అయిన లాబ్ భవనము నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by. Rs. 100/-

కరీంనగర్ జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి మొట్టాపాయింతాలకు నీరందించబడుటలేనందుకు, గిట్టుబాటు ధరలు అందించబడుట లేనందుకు, పంటల భీమా పథకం ప్రతి రైతుకు కల్పించుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by. Rs. 100/-

నల్గొండ నియోజకవర్గంలో ఖరీఫ్, రబ్బీలో 1994-95లో నాణ్యమైన వరి, అముదము విత్తనములు సరఫరా చేయకుండా రైతాంగాన్ని నష్టపెట్టినారు. దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 222,74,89,000/- for Agriculture Department by. Rs. 100/-

కొన్ని జిల్లాలలో వ్యవసాయ శిక్షణ కేంద్రం వద్దను కేటాయింపులులేనందున, వ్యవసాయాభివృద్ధికై ప్రత్యేక కేటాయింపులు లేనందుకు నిరసనగా.

Mr. Speaker:- All the Cut-Motions were lost.

Sri K. Vidyadhara Rao:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 222,74,89,000/- under Demand No. XXXI- Agriculture."

Mr. Speaker:- Motion Moved.

The Question is:

"That the Government be granted a sum not exceeding Rs. 222,74,89,000/- under Demand No. XXXI-Agriculture."

(Pause)

The Motion was adopted and the Demand was Granted.

Mr. Speaker:- The House is adjourned to meet again at 8-30 A.M. tomorrow.

(The House then Adjourned at 3-34 P.M. to meet again at 8-30 A.M., on Tuesday, the 18th of April, 1995.)

పేజీ నెం.

8. రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకు వచ్చిన విషయము:
కె.సి. కాలువకు, తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీరు విడుదల చేయుటను గూర్చి. .. 353

9. సభా సమక్షములో ఉంచిన పత్రము. .. 378

10. ప్రభుత్వ బిల్లు: .. 378
1995, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన (మార్కెట్ల (సవరణ) బిల్లు.

–(ప్రవేశపెట్టబడినది)

11. 1995–96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయవ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన: .. 379

అభ్యర్థన నెం. XLVIII – పౌరసరఫరాల పరిపాలన
అభ్యర్థన నెం. XXXV – సహకారం
అభ్యర్థన నెం. XXXI – వ్యవసాయం (ఆమోదించబడినది)
అభ్యర్థన నెం. XXXII –పశు సంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి.
అభ్యర్థన నెం. XXXIII – మత్స్యాగారములు.
అభ్యర్థన నెం. XXXIV – అడవులు.